Reffered Journal &
Peer Reviewed Journals

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

RNI No.
APTEL/2003/12253

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study
Web : www.bhavaveena.com

Vol : 23 Issue No. 03 Monthly March 2026 ISSN No. 2456-4702 Rs. : 15/-



## పద్య కవి
## తుమ్మల సీతారామమూర్తి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(SPECIAL MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **ఫిబ్రవరి - 2026** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***

Kolla Sri Krishnarao (Late)

***E-mail :***

bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 23 - Issue. 02 - February 2026 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**
**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**

**EDITORIAL BOARD**

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Former Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** (Rtd.) M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHU BABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. CHINTHAM PRAVEEN KUMAR**
HOD, Dept of Telugu
University Arts & Science College (UASC),
Kakatiya University Subedari - 506001
Hanumakonda,Warangal, Telangna.

7. **Prof. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu
Central University, Gachibowli, Hyderabad,
Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Associate Professor, Dept. of Telugu
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11 Brodipet, Guntur - 522 002,
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# పద్య కవి తుమ్మల సీతారామమూర్తి

(జననం : 25 డిసెంబరు 1901 - మరణం : 21 మార్చి 1990)

తెలుగు సాహిత్యానికి సేవ చేసిన ఎంతోమంది అరుదైనటువంటి సాహితీ వ్యక్తులు ఉన్నారు. వారిలో ఒకరు తుమ్మల సీతారామ మూర్తి ఒకరు. వీరు బహు శతక కర్త, పద్యకవి అభినవ తిక్కన బిరుదాంకితుడు.

తుమ్మల సీతారామమూర్తి 1901, డిసెంబర్ 25న గుంటూరు జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా) కావూరులో తుమ్మల నారయ్య, చెంచమాంబ దంపతులకు జన్మించాడు. వీరిది ఆదర్శ రైతు కుటుంబం. వీరు కావూరి శ్రీరాములు, జాస్తి సుబ్బయ్య, తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి మొదలగు గురువులు చేతిలో మలిచిన శిల్పం. వీరు 1930లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఉభయ భాషా ప్రవీణ పట్టా అందుకున్నాడు. తరువాత తన స్వగ్రామమైన కావూరులోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడుగా పనిచేశాడు. ఆ తరువాత 1930 నుండి 1957 వరకు దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశాడు. గ్రామ జీవనం, గాంధీ తత్వం, సర్వోదయము, ఆంధ్ర అభ్యుదయము, తిక్కన కవిత మార్గము చిన్నయా సూరి సిద్ధాంతము ఆయనకు ఎంతో అభిమానం.

తుమ్మల సీతారామమూర్తి అచ్చమైన తెలుగుతనం మూర్తీభవించిన వ్యక్తి. గాందేవాది జాతియోద్యమ కవి మహాత్మాని ఆస్థాన కవి అని కొట్టుమంచిచ రామలింగారెడ్డిచే పలికించు కున్న వ్యక్తి తుమ్మల. "అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లా కలిగిన ఆధునిక కవుల్లో తుమ్మలను మించిన వారు లేరంటే అతిశయోక్తి కాదు" గాంధీ భక్తి తెలుగు భాషను రక్తి కలిగిన జాతీయోద్యమ కవి సామ్రాట్ తుమ్మల.

తుమ్మల సీతారామమూర్తి లక్షణమైన రచయిత ఎన్నో వైవిధ్య ఫలితమైన రచన చేశారు.వారీ రచనలను స్థూలంగా ఈ క్రింది విధంగా విభజించవచ్చు

| | | |
|---|---|---|
| 1. కావ్యాలు | 2. శతకముల | 3. జంగం కథలు |
| 4. నాటకాల | 5. హరికథలు | 6. కృతులు |

మొదలగు రచనలు గలవు. తుమ్మల సీతారామమూర్తి 1990 మార్చి 21న బాపట్ల జిల్లా, బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో మరణించాడు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | అయినవోలు మల్లన్న జాతర - చారిత్రక ప్రాధాన్యత | - డా॥. గడ్డం వెంకన్న | 8 |
| 2. | ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి తాత్వికత వివేచన | - డా॥. జీకేడీ ప్రసాదరావు | 16 |
| 3. | పోతన భాగవత భక్తి విశేషాలు - ఒక పరిశీలన | - డా॥. లెంక సత్యనారాయణ | 21 |
| 4. | తెలంగాణ జానపద కళలు - తెలంగాణ ప్రజల సాంస్కృతిక వికాసం | - డా॥. నిదానకవి నిర్మల | 34 |
| 5. | తెలంగాణ ఉద్యమ సినీ పాటలు - నందిని సిధారెడ్డి | - డా॥. కడివెండి మమత | 38 |
| 6. | అతడు అడవిని జయించాడు నవల - పాత్ర చిత్రణ | - డా॥. దొప్పలపూడి సుజాత | 41 |
| 7. | గోర్కి మార్గంలో రంగాచార్య నవలా ప్రస్థానం | - డా॥. వి. వి. సుబ్బారావు | 45 |
| 8. | తెలుగు తమిళ భాషల అనుసంధాన కర్త - శ్రీ ముదునూరి | - డా॥ యం. ప్రసాద్ | 50 |
| 9. | గురజాడవారి ముత్యాల సరాలు - సామాజిక సందేశం | - డా॥. జి. తిరుమల రెడ్డి | 55 |
| 10. | NEP 2020లో మాతృభాషల ప్రాముఖ్యత అమలు-సవాళ్ళు | - డా॥. రాజారాం భూక్యా | 61 |
| 11. | శ్రీ కొట్టి రామారావు 'చదువుకుంటే' కథ - సమాజ స్వభావ చిత్రణ | - డా॥. బలరామ్ కచ్చళ్ల | 67 |
| 12. | బతుకమ్మ గేయాల్లో తెలంగాణ సంస్కృతి - స్త్రీల ఐక్యత | - పాపయ్య మంచాల | 72 |
| 13. | తెలంగాణ రాష్ట్ర జలసంబంధ ప్రణాళికలు (మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ) కవిత్వం - విశ్లేషణ | - గుంటి రోహిత్ కుమార్ | 78 |
| 14. | జాషువా - విశ్వజననీయత | - వేపాడ మమత<br>- ఆచార్య జర్రా అప్పారావు | 84 |
| 15. | ఓటరు కళ్ళు తెరిపించే-'ఏడుకోలల బాయి ఎన్నికల శతకం' | - పి. మృదుల | 92 |
| 16. | విజయ విలాసం - సుభద్ర పాత్ర ఆధునిక సమన్వయం | - గొడుగులూరి గాయత్రి | 95 |
| 17. | 'బతుకుతాడు' నవల - గౌడుల జనజీవన చిత్రణ | - దావనపెల్లి అనూష | 102 |
| 18. | కుతుబ్‌షాహీల కాలంలో తెలుగు సాహిత్యాభివృద్ధి - ఒక పరిశీలన | - కొడుపుగంటి సంతోష్ | 109 |
| 19. | పోతన శబ్దాలంకార ప్రయోగము - గజేంద్ర మోక్షణ కథ | - మాచిరాజు దుర్గ | 114 |

| | | |
|---|---|---|
| 20. వాడ్రేవు వీరలక్ష్మీ దేవి 'వెల్లువ' నవలిక - సామాజికాంశాల పరిశీలన | - హిమబిందు వేదుల<br>- ఆచార్య జర్రా అప్పారావు | 120 |
| 21. ఆదూరి సత్యవతీ దేవి కవిత్వం - శైలీ విశిష్టత | - నిర్మల ఒంగోలె<br>- డా॥. వి. నాగరాజ్య లక్ష్మీ | 125 |
| 22. వివాహ బంధాన్ని బలపరిచే సిరివెన్నెల సినీ గేయ సాహిత్యం | - జి. పద్మ కళ<br>- ఆచార్య ఎన్. వి. కృష్ణారావు | 131 |
| 23. కొండముది శ్రీరామచంద్రమూర్తి 'కలియుగ స్త్రీ' నవల - సామాజిక చైతన్యం | - సునీత దాసి<br>- ఆచార్య ఎన్. వి. కృష్ణారావు | 137 |
| 24. బేతాళ కథల్లోని "యజ్ఞభంగం" కథ - ప్రకృత శక్తుల ప్రాధాన్యత | - ఆకురాతి వెంకటేశ్వర్లు<br>- ఆచార్య ఎన్. వి. కృష్ణారావు | 142 |
| 25. Reading Bama's Karakku : Intersecting Feminism, Caste and Religion | - Perumalla Mrunal Kumar Rana | 147 |

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# అయినవోలు మల్లన్న జాతర - చారిత్రక ప్రాధాన్యత



డా॥. గడ్డం వెంకన్న
అసోసియేట్ ప్రొఫెసర్, జానపద గిరిజన విజ్ఞాన పీఠం, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.
చరవాణి : 9441305070; ఇ-మెయిల్ : gaddamvenkannatu@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.A.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

ఈ పరిశోధనా వ్యాసం వరంగల్ జిల్లాలోని ప్రసిద్ధ అయినవోలు మల్లన్న జాతర యొక్క చారిత్రక నేపథ్యం, నిర్మాణశైలి మరియు సాంస్కృతిక విశిష్టతను వివరిస్తుంది. జాతర అనే పదం క్రీ.శ. 950 నాటి బెజవాడ యుద్ధమల్లుని శాసనంలోనే ప్రస్తావించబడినట్లు తెలుస్తుంది. కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుని మంత్రి అయ్యన్న దేవుడు ఈ ఆలయాన్ని నిర్మించారని, ఆయన పేరు మీదగానే ఈ గ్రామానికి 'అయ్యన్న ప్రోలు' (అయినవోలు) అని పేరు వచ్చిందని చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా క్రీ.శ. 1369 నాటి అనపోతానాయకుని శిలాశాసనం ద్వారా ఈ ఆలయ సరిహద్దులు మరియు నిర్మాణంలో 108 స్తంభాలు, కాకతీయ శైలి ఏకశిలా తోరణాలు మరియు సైనికుల పహారా కోసం నిర్మించిన ప్రత్యేక ప్రాకార గోడలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. సంక్రాంతి నుండి ఉగాది వరకు జరిగే ఈ జాతరలో భక్తులు వేయించే పట్నాలు, సమర్పించే బోనాలు మరియు ఒగ్గు పూజారులు ఆచారాలు తెలంగాణ జానపద సంస్కృతికి అద్దం పడతాయి.

**ముఖ్య పదాలు :**

అయినవోలు మల్లన్న, మైలారదేవుడు, అనపోతానాయకుని శాసనం, ఏకశిలా తోరణం, పట్నాలు, మొక్కుబడులు, మన్యం భూములు.

## 1. ప్రవేశిక :

జాతర విభిన్న సంస్కృతులను, సమూహాలను ఏకం చేసి సంస్కృతీ మూలాలను తెలియజేస్తుంది. సమాజంలోని ప్రతి వ్యక్తి నూతనోత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించడమే కాక, మనిషి జీవించటానికి కావాల్సిన మనోధైర్యాన్ని నమ్మకాన్ని కలిగిస్తుంది. అంతేగాక గతంలోని అనుభవాలను, ఆచార సంప్రదాయాలను జాతర సందర్భంగా అనుస

రించడమవుతుంది. తరతరాలుగా సంస్కృతిలో జాతరలు భాగమై మనిషి మనుగడలో భాగస్వామ్యం ఏర్పరచుకున్నాయి.

జాతర శబ్దం చాలా పురాతనమైంది. యాత్ర యొక్క శబ్దం నుండి పుట్టింది జాతర శబ్దం. జాత్ర యొక్క రూపాంతరమే జాతర. ఈ పదం మొదట క్రీ.శ. 950లోని బోజవాడ యుద్ధమల్లుని శాసనంలో ''జనసుత చేబ్రోలు నుండి బెజవాడ జాత్రకు వచ్చి'' అని జాత్ర శబ్దం పేర్కొనబడింది. జాత్ర శబ్దానికి ఎంతటి పురతనమైన చరిత్ర ఉందో అంతటి పురాతనమైన చరిత్ర కలిగి తెలంగాణలోని జాతరలకు కూడా అంతే విశిష్టత ఉంది. తెలంగాణ వ్యాప్తంగా వివిధ రకాల జానపద, గిరిజన జాతరలు ఘనంగా జరుగుతాయి. వీటిలో చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం ఉన్నశైవ, వైష్ణవ సంప్రదాయాన్ని ప్రతిబింబించేవి ఎక్కువగా ఉన్నాయి. ఈ జాతరలు తరతరాలుగా ఒక నియమమైన పద్ధతిలో గత సంస్కృతిని అనుసరిస్తూ ఆయా కాలాల యందు నిర్వహించబడుతున్నాయి. ఇవి విభిన్న సంస్కృతులను ఏకం చేసి సంస్కృతి మూలాలను తెలియజేయడమే కాక సమాజంలోని ప్రతీ వ్యక్తికి నూతనోత్తేజాన్ని, ఆనందాన్ని కలిగిస్తూ మనిషి జీవించడానికి కావాల్సిన మనోధైర్యాన్ని, నమ్మకాన్ని కలిగిస్తాయి. ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు గోండు గిరిజనులు ఆరాధ్యంగా భావించే నాగోబా జాతర, జానపద జాతరలుగా పేరొందిన ఏడుపాయల జాతర, లింగమంతుల స్వామి జాతర, మన్యంకొండ జాతరతోపాటు అనేక జాతరలు ఇక్కడ జరుగుతాయి. కళలకు సంస్కృతికి కాణాచిగా పేరొందిన వరంగల్ జిల్లా మల్లన్న ఆలయాలకు ప్రాముఖ్యత ఉన్నది. అయితే ఈ మల్లన్న ఆలయాలలో ఐనవోలులో వెలిసిన మల్లన్న జాతరకు చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పడమే ఈ వ్యాసోద్దేశం...

**2. ఉమ్మడి వరంగల్ జిల్లా మల్లన్న ఆలయాలు – విశిష్టత :**

ఆంధ్రదేశాన్ని పరిపాలించిన కాకతీయుల రాజధాని ఓరుగల్లులో జాతరల స్థానం ప్రత్యేకమైనది. రెండు సంవత్సరాలకొకసారి వివిధ ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలతోపాటు ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండగ నుండి ఉగాది వరకు జరిగే మల్లన్న జాతరలు ఇక్కడ ప్రసిద్ధి చెందాయి. వీటితోపాటు హెూలీ మరియు మహాశివరాత్రి పర్వదినాలలను పురస్కరించుకొని కూడా ఇక్కడ సంబంధిత పండుగల రోజు కూడా జాతరలు జరగడం విశేషం.

మల్లన్న దేవునికి సంబంధించిన ఆలయాలు ముఖ్యంగా గుట్టల మీద నిర్మించబడి ఉంటాయి. మల్లన్న దేవుడినే మల్లిఖార్జునస్వామిగా కూడా పేర్కొంటారు. ప్రతీ ఆలయంలోను భక్తులు దేవునికి మొక్కుబడిగా ఒగ్గు పూజారులతో పట్నం వేయించటం, బోనాలు సమర్పించటం ప్రధానంగా ఉంటుంది. ఏ మల్లన్న దేవుని ఆలయంలో నైనా ఒగ్గు పూజారులకు ప్రత్యేకమైన స్థానం కనిపిస్తుంది. వీరు మల్లన్న కథ చెప్పి, భక్తుల మొక్కులు తీరుస్తారు. ప్రతీ ఆలయంలోను ఒగ్గు పూజారులకు హక్కులున్నాయి. గర్భగుడిలో మాత్రం మల్లన్నస్వామికి పూజారులుగా తమ్మళ్ళు, గొల్ల, బలిజ కులస్థులు వ్యవహరిస్తుంటారు. మల్లన్న జాతరలు ప్రధానంగా సంక్రాంతి నుండి మొదలయ్యి ఉగాది వరకు జరుగుతాయి. కొన్ని ఆలయాల్లో మాత్రం శివరాత్రికి మొదలయ్యి ఉగాది వరకు జరుగుతాయి. ఆయా ఆలయాలను మల్లిఖార్జునస్వామి ఉన్న ఊరు పేరు మీద లేదా ఆలయం ఉన్న ప్రదేశాన్ని బట్టి వివిధ పేర్లతో పిలుస్తారు. ఉదాహరణకి కొమురెల్లి మల్లన్న, కట్టమీది మల్లన్న మొదలైన పేర్లతో ప్రసిద్ధి పొంది ఉన్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లా మల్లన్న జాతరలకు ప్రసిద్ధి. ఇక్కడ 14 జాతరలు మల్లన్న దేవుని పేరు మీద జరుగుతాయంటే ఈ జిల్లాలో జాతరలకు ఎంత పేరుందో చెప్పకనే తెలుస్తుంది.

1. కొమురెల్లి మల్లన్న జాతర
2. పేర్కేడు మల్లన్న జాతర
3. కొమురెల్లి మల్లన్న జాతర (కామారెడ్డి పల్లి)
4. కట్ట మల్లన్న జాతర
5. గట్టు మల్లన్న జాతర (నారాయణ గిరి)
6. గట్టు మల్లన్న జాతర (కొండాపురం)
7. దన్నసరి మల్లన్న జాతర
8. కట్రియాల మల్లన్న జాతర
9. అయినవోలు మల్లన్న జాతర
10. దుబ్బ మల్లన్న జాతర
11. బెక్కర్లు మల్లన్న జాతర
12. గట్టు మల్లన్న జాతర (తిరుమలగిరి)
13. మాలగాని మల్లన్న జాతర
14. దూడల మల్లన్న

**3. అయినవోలు మల్లన్న జాతర – వివరణ :**

మల్లన్న జాతరల్లో శ్రీశైలం మల్లికార్జునస్వామి, కొమురెల్లి మల్లికార్జునస్వామి తర్వాత చెప్పుకోదగ్గ జాతర ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే ఐనవోలు మల్లన్న జాతర. ప్రాచీనమైన చరిత్ర కలిగి అనేక మహిమలు కలిగి భక్తులను ఆకర్షించి వారి కోరికలు తీర్చేస్వామిగా అయినవోలు మల్లికార్జునస్వామి ప్రసిద్ధి చెందాడు.

ఇక్కడ ఆలయం పురాతనమైనదే కాక, చారిత్రకంగా కూడా ప్రత్యేకతను నిలుపుకుంది. అంతేకాక జాతర సందర్భంగా ఆలయంలో భక్తులు సమర్పించే మొక్కుబడులు, ఒగ్గుపూజారులు వేసే పట్నాలు, అర్చకులు చేసే పూజలు, భక్తుల నమ్మక వ్యవస్థ గత సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

అయినవోలు ఆలయం అష్టోత్తర స్తంభాలతో, విశాల ప్రాంగణంతో, విశాల నృత్య మండపంతో ఉంటుంది. కాకతీయ పరిపాలన కాలంలో అయ్యన్న దేవుడనే మంత్రి ఉండేవాడు. ఆయన ఆలయం నిర్మించినట్లుగా శాసనముల ద్వారా తెలుస్తుంది. అయ్యన్న ఈ ఆలయం నిర్మించడం వల్ల ఈ గ్రామానికి అయ్యన్నప్రోలు అనే నామము కలిగి, అది అయ్యన్నవోలు, అయినవోలు (ఐలోని)గా రూపాంతరం చెందింది.

ఆలయ ప్రాంగణంలో క్రీ.శ. 1969 సంవత్సరంలో అనపోతానాయకుడు అయినవోలు గ్రామాన్ని దర్శించి మైలారదేవునికి అంగరంగ వైభోగంలకు పూజాది కార్యక్రమాలకు అయినవోలు గ్రామాన్ని దానంగా ఇచ్చినట్టు శాసనం తెలుపుతుంది. ఇందులో రేచర్ల పద్మనాయకుల చరిత్రతోపాటు అయినవోలు గ్రామ సరిహద్దులు కూడా వర్ణింపబడ్డాయి.

**4. అయినవోలు – గ్రామ చరిత్ర :**

వరంగల్ పట్టణానికి 19 కి.మీ. దూరంలో అయినవోలు గ్రామం ఉంది. వరంగల్, ఖమ్మం ప్రధాన రహదారిలో వరంగల్ నుండి 13 కిలోమీటర్లు ప్రయాణించి అక్కడి నుండి కుడివైపుగా తిరిగి రోడ్డు మీదుగా ఆరు కిలోమీటర్లు ప్రయాణిస్తే అయినవోలు గ్రామం వస్తుంది. ఈ గ్రామం ప్రారంభంలోనే ఎల్లమ్మ చెరువు ఉండి, గ్రామం చూడటానికి పునాతనమైనదిగా కనిపిస్తుంది.

అయ్యన్నబ్రోలు అనే పేరు ‘అయినవోలు’, ఐనవోలుగా రూపాంతరం చెందింది. అయ్యన అనేది పేరు. బ్రోలు లేదా ప్రోలు అంటే పట్టణం. అయ్యన్న దేవుడు చాళుక్యరాజులలో మొదటివాడు. ఈ ప్రాంతం మొత్తం రాష్ట్ర కూటుల పరిపాలనలో ఉంది. ఆ తరువాత రాష్ట్రకూటుల రెండో కృష్ణుడు ఈ పట్టణాన్ని చాళుక్యరాజు మొదటి అయ్యన్నదేవునికి పెళ్లి కానుకగా ఇస్తాడు, అప్పటి నుండి అయ్యన దేవుడి పేరు మీదుగానే ఈ గ్రామాన్ని పిలువటం జరుగుతుంది. ప్రస్తుతం వ్యవహారంలో ‘ఐనవోలు’, ఐలోని అని ఉన్నప్పటికీ ‘అయినవోలు’గా ప్రభుత్వ రికార్డుల్లో పొందుపర్చబడింది.

అయినవోలు గ్రామం ప్రారంభంలోనే ఎడమవైపు రాతితో నిర్మించిన పురాతనమైన కేశనాధస్వామి గుడి ఉంది. దారికి కుడివైపున ఊరబండ, ఆ బండపై సాక్షాత్తు మల్లన్నస్వామి పాదాలుంటాయి. ఆ ప్రక్కనే దాసాంజనేయస్వామి, పోచమ్మ ఆలయాలున్నాయి. వీటికి ఎడమవైపు గ్రామానికి ప్రధానమైనది వ్యవసాయానికి ఆధారమైన ఊరచెరువు ఉంటుంది. ఈ చెరువును ఆనుకొని బోడగట్టు ఉంటుంది. దీన్నే మల్లన్న గుట్ట అంటారు. గ్రామంలోకి ప్రవేశించిన తరువాత మార్నేని వంశస్థుల గడి, దాని ప్రక్కనే బురుజు ఉంటుంది. దీనిని బట్టి గ్రామం పురాతనమైనదిగా చెప్పవచ్చు.

### 5. అయినవోలు మల్లన్న ఆలయ చరిత్ర – మౌలిక కథనాలు :

అయినవోలు గ్రామంలో నిర్మించబడిన మల్లన్న ఆలయ నిర్మాణ చరిత్ర గురించి వివిధ కథనాలు ఉన్నాయి. వీటిలో అర్చకులు, గ్రామస్తులు, భక్తులు చెప్పిన మౌఖిక కథనాలతో పాటు చారిత్రక ఆధరాలు కూడా ఉన్నాయి. ఈ ఆధారాలను బేరీజు వేసుకొని ఆలయ నిర్మాణం ఎంత పురాతనమైనదో అంచనా వేయవచ్చు. ఈ కథనాలు ఆలయ ప్రాశస్త్యాన్ని కూడా తెలియజేస్తాయి.

అయినవోలు మల్లన్నగా పేర్కొనే మల్లికార్జునస్వామి మొదట గ్రామం ప్రారంభంలో ఉన్న కేశనాధస్వామి ఆలయంలో ఉన్నాడని, అక్కడి నుండి స్వామి వారు బోడగుట్టపైకి వెళ్ళినట్టు, తిరిగి అక్కడి నుండ ప్రస్తుతం ఆలయం ఉన్న చోట నిలిచాడని చెపుతారు. కేశనాధస్వామి ఆలయం నుండి బోడగట్ట మీదికి వెళ్ళటానికి కారణంగా గ్రామంలోని రోకళ్ళ శబ్దం భరించలేక మల్లన్నస్వామి కేశనాధస్వామి ఆలయం నుండి బోడగుట్ట మీదికి వెళ్ళినట్లు చెపుతారు. ఇందుకు నిదర్శనంగా గ్రామం ప్రారంభంలోనే దాసాంజనేయ స్వామి ఆలయం ముందు ఊరబండ ఉంది. ఈ బండపై దేవుని పాదాల గుర్తులను నిదర్శనంగా చూపుతారు. మల్లన్నస్వామి బోడగుట్టపైకి వెళ్ళటంతో అప్పటి నుండి బోడగుట్టను మల్లన్న గుట్ట అంటారు. గుట్టపై శివలింగం, నంది, మండపాలు ఇప్పటికీ ఉన్నాయి.

మల్లన్నస్వామి బోడగుట్ట మీది నుండి ప్రస్తుతం ఆలయం ఉన్నచోటికి రావడానికి కారణంగా మరొక కథ కూడా చెపుతారు. బోడగుట్ట ప్రక్కన గ్రామానికి సంబంధించిన ఊరచెరువు ఉంది.. ఆ చెరువులో చాకలి వారు బట్టలు ఉతుకుతుంటే ఆ శబ్దం భరించలేక స్వామి వెళ్లాడని గ్రామస్తులు చెబుతారు. ఇందుకు నిదర్శనంగా గుట్టకు ఆలయానికి మధ్యలో ఒక ప్రదేశంలో దేవుని పాదాలు ఉన్నాయని చెపుతారు. ఆ గుట్టపైనే దేవుడు ఉన్నాడని భక్తులు నమ్మకంగా చెప్పడానికి ఒక ముఖ్య కారణం కూడా ఉంది. అదేమిటంటే ప్రతీ సంవత్సరం సంక్రాంతికి ముందు భోగి రోజున గుట్టపై అగ్నిగుండం మండినట్టు రాత్రి సమయంలో కాలుతూ కనిపించడం విశేషంగా చెప్పుకుంటారు. అందుకే అయినవోలు ఆలయంలో అనపోతానాయకుడు వేయించిన శిలా శాసనాన్ని బట్టి క్రీ.శ. 1369 కాలం నాటి కంటే ముందే ఆలయం నిర్మించినట్టు తెలుస్తుంది. దీనిని బట్టి ఆలయం చారిత్రకంగా చాలా పురాతనమైనదిగా చెప్పవచ్చు.

మల్లన్న గుడి నిర్మాణం గురించి మౌఖికంగా ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. చారిత్రకంగా చూస్తే హన్మకొండలోని వేయి స్తంభాల గుడి నిర్మాణం కంటే ముందే అయినవోలు మైలారదేవుని గుడి నిర్మాణం జరిగిందని తెలుస్తుంది. క్రీడాభిరామం పుస్తకంలో మైలార దేవుని గురించి ఆయనకు జరిగే జాతర గురించి ప్రస్తావన ఉంది. మైలార దేవుని జాతర సమయంలో నగరాన్ని, ఇండ్లను ఏ విధంగా అలంకరించుకునేవారో ఈ క్రింది పద్యాన్ని బట్టి తెలుస్తుంది.

> ‘‘అదిగో! యెత్తిన వారు పట్టణ మధ్య క్షోణి సింహధ్వజం
> బదిగో! కట్టినవారు నింబదళ మాల్యా తోరణ వ్రాతముల్

విదిలతంబయ్యె మహోత్సవంబు నెలయన్ వీధి విటంకంబులం
దదిగో! నిల్పినవారు పూర్ణకలశంబా బాల వృద్ధాంగనన్
మైలార దేవుని జాతరలో భక్తులు ఎంత ఉత్సాహంతో పాల్గొనే వారో పద్యం సూచిస్తుంది.
"అలలంక స్థితి శీధుపాన రుచులై యాసాదులు ప్రాంతమో
యకరో యమ్మకరో మయ్యకరో యధీ యట్టట్ట రోయంచు బా
యక తప్పెట్టును దళ్ళె తాళముల నింపై సొంపు రంజిల్లగా

ఆలయం చుట్టూ కోటలాగా విశాలమైన ప్రహరీ, ఆలయానికి తూర్పు, ఉత్తరం దక్షిణ దిక్కులలో తోరణ ద్వారాలు ఉంటాయి. ఇవి ఏకశిలానగరంలోని కీర్తి తోరణాలను పోలి ఉంటాయి. ఆ ద్వారాలకు అదోముఖ పద్మాలు అయిదు ఉంటాయి. తోరనం ద్వార స్తంభాల క్రింది భాగంలో అందమైన బలిష్టమైన వివిధ ఆభరణాలతో అలంకృతమైన స్త్రీ మూర్తుల ఆకృతులు చెక్కబడి ఉంటాయి.

**5.1 మల్లన్న గుడి చరిత్ర గ్రామస్తుల కథనాలు :**

**5.1.1 ఒకటవ కథనం :** కాకతీయుల కంటే ముందు గుడిని విక్రమాదిత్యుడు నిర్మించాడు. కాని చుట్టూ ఉన్న ప్రహరిగానీ, మంటపాలు గాని నిర్మించలేదు. విక్రమాదిత్యుని అనంతరం సుమారుగా మూడు వందల యాభై సంవత్సరాల నుండి నాలుగు వందల సంవత్సరాల వరకు గుడి ఎటువంటి పోషణ లేకుండా ఉంది. ఆ తర్వాత రాజ్యానికి వచ్చిన కాకతీయుల్లోని ప్రతాపరుద్రుని గుడి ఎటువంటి పోషణ లేకుండా ఉంది. ఆ తర్వాత రాజ్యానికి వచ్చిన కాకతీయుల్లోని ప్రతాపరుద్రుని మంత్రి అయ్యన వేట నిమిత్తం ఈ ప్రాంతానికి రావటం జరిగింది. అప్పుడు ఈ ప్రదేశం కీకారణ్యంగా ఉంది. అతను అడవి మధ్యలో ఉన్న గుడిని చూడటం, ఆంతరంగిక కార్యక్రమాలకు గుడిని వినియోగిస్తే బాగుటుందని భావించి సైన్యాన్ని రక్షణగా ఏర్పాటు చేశాడు. ఆ వెంటనే సైనికులకు అడవిలోనే కొన్ని ఇండ్లు నిర్మించి ఇచ్చాడు. ఈ రహస్య ప్రదేశానికి వరంగల్ కోట నుండి రాకపోకలు సాగించే నిమిత్తం గుడి ప్రహరీగోడ, లోపలి భాగం ఈశాన్యం వైపు ఒక నేల బొయ్యారం కూడా ఏర్పాటు చేశాడు. ఈ నేల బొయ్యారంలో బయలుదేరి మామునూరు గ్రామం చేరుకొని తిరిగి అక్కడినుండి వరంగల్ కోటకు చేరుకునేవారు. దీనికి నిదర్శనంగా మామునూరులో నేల బొయ్యారం ఆనవాళ్లు ఉన్నాయని అంటారు.

**5.1.2 రెండవ కథనం :** కాకతీయ చక్రవర్తి రాణిరుద్రమదేవి కూడా ఈ గుడిని రహస్య స్థావరంగా ఏర్పర్చుకుని ఎన్నో యుద్ధాలు చేసి ఎందరినో హతమార్చిన పాపానికి పరిహారంగా గుడిలో శివలింగాన్ని ప్రతిష్టింపచేసి, పాప పరిహారం నిమిత్తం అభిషేకాలు, పూజలు నిర్వహించిందని అంటారు. ఇదేకాకుండా కాకతీయుల కాలంలోనే ఈ గుడిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఒక మండపం నిర్మించారు. ఈ మండపాన్ని నృత్య మండపం అంటారు. ఇదేకాకుండా నాలుగు ద్వారాలు గుడిచుట్టూ నిర్మించాలని పూనుకున్నారు. గుడికి తూర్ప, దక్షిణ దిక్కుల్లో రెండు తోరణాలను నిర్మించారు. మూడవ తోరణం ఉత్తరం వైపుకు నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. కానీ తోరణానికి ఉపయోగించే మూడు స్తంభాలను తెచ్చారు. నాలుగవ స్తంభం తెచ్చే సందర్భంలో దాన్ని నిర్మించలేకపోయారు. ఆ స్తంభం ఇప్పటికీ గుడికి కిలోమీటరు దూరంలో ఉంది. మూడవ తోరణం కూడా ఎత్తలేకపోయారు. ఇదే క్రమంలో మూడవ తోరనం కూడా ఎత్తలేకపోయారని అంటారు.

**5.1.3 మూడవ కథనం :** కాకతీయుల అనంతరం వచ్చిన తురుష్కులు మంటపాన్ని మరియు తోరణాలను ధ్వంసం చేయటం జరిగింది. అయితే గుడిని చూసేసరికి వారికి కూడా రహస్య స్థావరంగా ఉంచుకోవాలని ఆలోచన కలిగింది. దానితో గుడికి ప్రహరీ నిర్మించారు. అందుకే ప్రహరీలో ముస్లిం శైలి కనిపిస్తుంది. తురుష్కులు శత్రువుల్ని హతమార్చిన తమ వారు చనిపోయినా గాని, ఈ ఆవరణలో పాతిపెట్టేవారు. దీనికి నిదర్శనంగా గుడి ప్రహరీ లోపల

కొంతలోతు తవ్వితే అవశేషాలు బయటపడినట్లు వివరిస్తారు. ఇవేకాకుండా కాకతీయుల తర్వాత యావ రాజులు ఈ ప్రదేశంలో ముస్లింలతో యుద్ధం చేయటం జరిగింది. యుద్ధానంతరం ఈ గుడి సౌందర్యానికి అబ్బురపడి దానిలోఓ తాము ఇష్టపడి ఖడ్గధారుడైన ఖండేలారాయుడిని (మల్లికార్జున స్వామిని) ప్రతిష్ట చేశారు. ఈ విగ్రమం పీలమట్టితో చేయబడింది. ఈ పీటమట్టితో తయారు చేయడాన్ని బట్టి ఇది కాకతీయుల అనంతరం ప్రతిష్టించిన విగ్రహంగా తెలుస్తుంది. ఆ తర్వాత ఖండేల రాయుని విగ్రహం ముందు శివలింగాన్ని ప్రతిష్టించారని అంటారు.

**5.2 మల్లన్న గుడి చరిత్ర – భక్తుల కథనాలు :**

**5.2.1 ఒకటవ కథనం :** అయినవోలు గ్రామం మధ్యలో రాతితో నిర్మించిన మల్లన్న ఆలయం ఉంది. దాని ధ్వజస్తంభం కూడా రాతితోనే ఉండి చూడటానికి పురాతనమైనదిగా కనిపిస్తుంది. ఆలయం వెనుకభాగంలో ఒక పెద్ద బావి ఉండేదని ప్రస్తుతం దాన్ని పూడ్చినట్లుగా చెపుతారు. ఈ ఆలయాన్ని కాకతీయులు నిర్మించినట్లుగా అందులో మల్లన్న దేవుడు ప్రతిష్టించబడినట్లుగా చెపుతారు. అయితే దేవుడు గ్రామంలోని చప్పుళ్ళు భరించలేక ఊరి బయటకు వెళ్ళి అక్కడ ఆలయం నిర్మించుకొని కొలువైనట్లు చెపుతారు.

ప్రస్తుతం గ్రామం మధ్యలో ఉన్న మల్లన్న ఆలయం పాడుబడిపోయింది. అయితే ఆ ఆలయం ప్రక్కనే నివసిస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన రుక్కమ్మ గారు గుడిలో పూజలు చేయాలని బ్రాహ్మణులను పిలిపించుకొని ఏర్పాట్లు చేస్తుండగా, అందులో పూజలు చేస్తే గుడి చుట్టూ కిలోమీటరు వరకు కీడు జరుగుతుందనే నమ్మకంతో ఆమెను శివలింగం ప్రతిష్టిచకూడదని గ్రామ ప్రజలు కోరడంతో ఆమె తన ప్రయత్నాన్ని విరమించుకుంది.

**5.2.2 రెండవ కథనం :** కాకతీయుల తర్వాత వచ్చిన ముస్లింలు షార్ (జఫర్‌గడ్)పై దండెత్తే సమయంలో ఈ ఆలయంపై కూడా దాడి చేసి కాకతీయులు నిర్మించిన మంటపాన్ని, తోరణాలను ధ్వంసం చేశారు. అట్లాగే అక్కడ ఉన్న నందిని ధ్వంసం చేశారని నందికి సంబంధించిన ఆనవాళ్ళు ఇక్కడ చెరువు కట్ట సమీపంలో గుట్ట దగ్గర ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో విరిగిన నంది తల, కాళ్ళు, తోక మొదలైన శిథిలాలున్నాయని అంటారు.

**5.2.3 మూడవ కథనం :** రేచర్ల అనపోతనాయుడు కాకతీయుల రుద్రమదేవి, ప్రతాపరుద్రుని కాలంలో దక్షిణభాగంలోని కొన్ని భూగాలు జయించి తిరిగి వరంగల్ నగరం చేరుకునే క్రమంలో విజయానికి గుర్తుగా =ఈ ఆలయాన్ని నిర్మించారు. పానవట్టం మధ్యకి పగిలి ఉండటం, విజయ తోరణాలు, మంటపం శిథిలమవటాన్ని తురుష్కులు ధ్వంసం చేశారని చెప్పారు.

**5.2.4 నాలుగవ కథనం :** కాకతీయులు ఆలయం నిర్మించే దశలో ఆలయం చుట్టూ తోరణాలు నిర్మించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆలయానికి తూర్పు, దక్షిణం తోరణాలు నిలబెట్టిన తదనంతరం ఉత్తరం తోరనాన్ని నిలబెట్టాలని తోరణానికి సంబంధించిన స్తంభాలను తీసుకువచ్చి ఆలయం ప్రాంగణంలో ఉంచారు. అప్పటికే కాకతీయుల పతనం ప్రారంభం కావటంతో ఆ తోరణాన్ని నిలబెట్టలేకపోయారని అంటారు. ఇదేకాకుండా ఉత్తరం తోరణం గురించి మరొక కథ కూడా ప్రచారంలో ఉంది. ఐనవోలు మల్లన్నస్వామి ఆరుగురితోడ నీలమ్మకు పుట్టినవాడు. ఇతను భూలోకంలో జన్మించిన నరుడు కాదు నారాయణుడు అని తల్లికి తెలియదు. మల్లన్న స్వామి భూలోకం వచ్చిన కార్యం ముగించుకొని పూజలందుకోవడానికి గుడిని నిర్మించుకుంటారు. ఈ సమయంలో గుడి నిర్మాణం జరిగి చుట్టూ ప్రహరీ రెండు తోరణాల నిర్మాణం జరిగింది. మూడవ తోరణం నిర్మించే దశలో తల్లియైన నీలమ్మ దీపం పట్టుకొని మల్లన్నను వెతుకుతూ వస్తూ ఉంటుంది. అపుడు మల్లన్నస్వామి అయ్యో! నా తల్లి నన్ను ఎక్కడ గుర్తుపడుతుందోనని గుడిలోకి వెళ్ళి శిల అయ్యాడని, అందుకే వరంగల్ వైపు ఉన్న తోరణాన్ని నిలబెట్టలేదని చెపుతారు.

**5.3 మల్లన్న గుడి – చారిత్రక ఆధారాలు :**

అయినవోలు ఆలయంలో కొలువడుతున్న మల్లన్న దేవుడు మైలార వీరభట నాయకుడవటం వల్ల ఖండేల రాయుడుగా చెపుతున్నారు. ఆలయంలో అర్ధపానవట్టం, ఇద్దరు భార్యలతో కొలువుదీరిన యుద్ధవీరుడి రూపంలో ఖండేలరాయుడు ఆలయ ప్రాంగణంలో ఉన్న పాదాల ముద్రలు కత్తి, డాలు ధరించిన వీరుని వీరగల్లు, పసుపు భాండాగారం - దీనినొక స్మారకాలయంగా నిరూపిస్తున్నాయి. కాలక్రమంలో కాకతీయులు సైనికోత్సాహం కల్గించే ఒక కేంద్రంగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. గణపతి దేవుడు, రద్రమదేవి ఈ ఆలయానికి తరచూ వస్తుండేవారట. ఆ రోజుల్లో 'లెంకల'నే ప్రత్యేక సైనిక దళం తమ ప్రభువుల కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధపడతామని ప్రమాణం చేసి, రాజుకు యుద్ధరంగంలో అంతరక్షక దళంగా ఉండేవారు. రాజు యుద్ధరంగంలో మరణిస్తే వీరు కూడా ఆ యుద్ధంలోనే వీరమరణం పొందటమో లేదా సహగమనం చేయటమో జరిగేది. బహుశా అటువంటి సైనిక ప్రమాణాలు కూడా ఇక్కడ జరిగాయని చెప్పవచ్చు.

**5.4 మల్లన్న గుడి చరిత్ర – స్థానిక రచయితల పాత్ర :**

పశ్చిమ చాళుక్య రాజైన 'ఇరవబెండగ సత్య శ్రీయని' కాలపు శాసనంలో అయినవోలు ప్రస్థావన కన్పిస్తుంది. క్రీ.శ. 1077-1129 కాలంలో రాజ్యపాలన చేసిన 'త్రిభువన మల్ల' బిరుదాంకితుడు ఆరవ విక్రమాదిత్యుడి కాలపు శాసనంలో కూడా ఈ పట్టణం అయ్యన్నవోలుగా పిలిచినట్లుగా చెప్పబడింది. ఈ శాసనం వల్ల కూడా ఐనవోలు అతి పురాతన చారిత్రక నగరంగా పరిగణించవచ్చు. అంతేగాకుండా కాకతీయుల రాజధాని నగరానికి అతి సమీపంలో ఉండటం వల్ల ఆలయానికి ప్రాముఖ్యత పెరిగింది. క్రీ.శ. 1323 ప్రాంతంలో ఆనాటి ఢిల్లీ పాదుషాయైన మహ్మద్‌బిన్ తుగ్లక్ దాడి చేసి ఓరుగల్లును వశపరచుకున్న తర్వాత క్రీ.శ. 1369 ప్రాంతంలో అనపోతనాయుడు ఎంతో భక్తితో పూజించి అనేక యుద్ధాలలో విజయం సాధించినట్టు శాసనం తెలుపుతుంది.

ప్రోలరాజు (1115-1158) బహుకాలం పరిపాలన చేసిన తర్వాత ఒకనాడు అతని పెద్దకుమారుడైన రుద్రదేవుడు దేవాలయంలో గాఢనిద్రలో ఉండగా ప్రక్కనుండి పోవుచూ అతన్ని స్పృశించాడు. రుద్రదేవుడు మేల్కొని తనను చంపడానికి వచ్చెనని భ్రమపడి కోపంతో తండ్రియైన ప్రోలరాజును మొలలోని కైజారుతో పొడుస్తాడు. తండ్రిని చంపిన పాపానికి దుఃఖిస్తూ, తనకు బదులు పితృ తర్పణాలు చేయడానికి, విశ్వేశ్వరస్వామికి అభిషేకంలు చేయడానికి నూరుగురు బ్రాహ్మనులను కాశీకి పంపడమే కాకుండా, ఓరుగల్లుకు ఆరు క్రోసుల దూరంలో ఉన్న అయినవోలు గ్రాఎమంలో మైలార దేవునికి ఆలయం కట్టించి చిత్ర చిత్రంలైన నాలుగు శిలా ద్వారాలను నిర్మిస్తాడు.

**6. మల్లన్న జాతర – మొక్కుబడులు :**

పూర్వకాలంలో దీనిని జానపదుల జాతరగా పిలిచేవారు. దీనికి కారణం 'మల్లన్న'గా పిలువబడుతున్న విగ్రహం మైలారు దేవుని విగ్రహమగుటయే. ఈ మైలారు దేవుళ్ళు కాకతీయుల పరిపాలన కాలం నుండే ఏర్పడినారు. వినుకొండ వల్లభరాయని క్రీడాభిరామమునందు వీరభద్రుని సరిజోడు మైలారు దేవుడని పేర్కొనబడింది. ఈ దేవుని యుద్ధవీరుడు ఖండేల్ రాయుడని, ఖండేల్ రావని పిలచేవారు. ఒక చేతిలో ఖడ్గం, వేరొక చేతిలో త్రిశూలం, ఢమరుకం, తలపై కిరీటం, మూతిపై మీసం, ధరించిన చొక్క మొదలగునవన్ని ఆ భావాన్నే బలపరుస్తున్నాయి.

ప్రతియేడు ఐనవోలు మల్లన్న జాతర వేడుకగా జరుగుతుంది. సంక్రాంతికి మూడు రోజుల ముందే ఉత్సవాలు ప్రారంభమై ఉగాది పండుగతో ముగుస్తుంది. ఈ మూడు నెలలలో వచ్చే సంక్రాంతి, మహాశివరాత్రి, ఉగాది పర్వదినాలలో వేలాదిమంది భక్తులు తరలివస్తారు. మొక్కులు తీర్చుకొని మల్లన్న దేవుని భక్తితో వేడుకుంటారు. జాతరలో భాగంగా ఈ పండుగల సమయంలో పండుగరోజు ఆలయ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పెద్దపట్నం వేస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు శివసత్తులు, భక్తులు తండోపతండాలుగా

తరలివస్తారు. ఇదే క్రమంలో భక్తులు ఈ పండుగ రోజుల్లో భక్తులు చెలకపట్నం, మైలపట్నం, నాగబెల్లి పట్నం అని మూడు రకాల పట్నాలు వేయించుకొని, బోనం సమర్పించుకొని మొక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా రథ శావ, పూల శావ, కోడెను కట్టడం, తొట్టె కట్టడం, పొర్లు దండాలు, పుట్టు వెంట్రుకలు తీయడం, ఒడిబియ్యం, చీరలు సమర్పించడం వంటి మొక్కుబడులు సమర్పించుకుంటారు. మహిళలు సంతానం కల్గటం కోసం వరం పడుతారు. కొంతమంది తమపై దుష్టశక్తులు ఉంటే పోగొట్టుకోవటానికి కుక్కల కొట్లాట అనే కార్యక్రమాన్ని జరిపిస్తుంటారు. ఈ విధమైన కార్యక్రమాలతో పాటు జాతర సమయంలో కాకుండా రోజువారి ప్రత్యేక పూజలు కూడా జరుగుతాయి. జాతర సమయంలో మామూలు రోజుల్లో భక్తులు తక్కువ సంఖ్యలో పాల్గొంటారు. ఈ విధంగా అయినవోలు మల్లన్న జాతర ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

**7. ఉపసంహారం :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మల్లన్న జాతరలు ఎన్ని ఉన్నప్పటికీ భక్తులు అయినవోలు మల్లన్న జాతరకే మొదటి ప్రాధాన్యమిచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఎందుకంటే అయినవోలు మల్లన్న దేవున్ని 'అన్న'గా భావించడం, కొమురెల్లి మల్లన్న దేవున్ని 'తమ్ముడి'గా భావించడం ఒక కారణం. అందుకే మొదట అయినవోలు మల్లన్న జాతరే ప్రారంభమవుతుంది. చారిత్రకంగా ఎంతో పురాతనమైన ఆలయంలో ఆచారం ప్రకారం ఒగ్గు పూజారులు మరియు తమ్మళ్ళ పూజారుల ప్రత్యేకతతో పాటు వివిధ కులాల భాగస్వామ్య నేటికి కొనసాగుతుండటం విశేషం. అంతేగాక భక్తులు తమ తమ విశ్వాసాలను బట్టి ఆనవాయితీ ప్రకారం ఇప్పటికీ మొక్కుబడులు చెల్లిస్తూ వస్తున్నారు. భక్తుల ఆత్మస్థయిర్యాన్ని పెంపొందిస్తున్న మల్లన్న జాతర భక్తుల నమ్మకాన్ని విశ్వాసాన్ని పొందుతూ రోజు రోజుకూ శోభాయమానంగా కీర్తిపొందుతూ ఉంది.

**ఉపయుక్త గ్రంథసూచి :**


1. వెంకటయ్య పంతులు ధర్మపురి, అయినవోలు మల్లన్న క్షేత్ర మహాత్మ్యం, జ్ఞానాంబికా ప్రింటింగ్ ప్రెస్, 1964.
2. హైమావతి పోలవరపు, కాకతీయ వైభవ తోరణాలు, 2005.
3. రమేష్ భట్టు, వెంకన్న గడ్డం, జానపద గిరిజన విజ్ఞానం - జాతీయ సదస్సుల పత్రాలు, జానపద గిరిజన విజ్ఞానపీఠం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2012.
4. రమేష్ భట్టు, మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర, గిరిజన అధ్యయన శాఖ, జానపద గిరిజన విజ్ఞాన పీఠం, పొట్టి శ్రీరాయులు తెలుగు విశ్వవిద్యాలయం, 2008.
5. బి.ఎన్. శాస్త్రి, రేచర్ల పద్మనాయకులు, మూసీ పబ్లికేషన్స్, 1991.
6. సూర్యరాయాంధ్ర నిఘంటువు, తృతీయ ముద్రణ, తెలుగు విశ్వవిద్యాలయం, 1998.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి తాత్వికత వివేచన

డా॥. డా॥. జీ. కే. డీ. ప్రసాదరావు
ఫ్యాకల్టీ, జర్నలిజం అండ్ మాస్‌కమ్యూనికేషన్ విభాగం,
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, చరవాణి : 9393111740.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.A.O): 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

భారతీయ జ్ఞాన వ్యవస్థలు (Indian Knowledge Systems - IKS) పట్ల ప్రస్తుత కాలంలో ఆసక్తి చోటు చేసుకుంది. ఇది భావనాత్మక స్పష్టత, విధానపరమైన క్రమశిక్షణ, తాత్విక బాధ్యత అవసరాన్ని ముందుకు తెస్తోంది. స్వదేశీ మేధో సంప్రదాయాల పునరుద్ధరణపై దృష్టి పెట్టిన ఇటీవల విద్యా, విధానపరమైన ప్రయత్నాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. మరోవైపు తత్వశాస్త్రాన్ని భావజాల పునరుజ్జీవనానికి పరిమితం చేసే ప్రమాదం తీసుకొస్తోంది. ఇటువంటి సంక్లిష్టమైన మేధో వాతావరణంలోనే ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి (1924-2011) తాత్విక కృషి నూతన ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఆచార్య సచ్చిదానందమూర్తి భారత తాత్విక సంప్రదాయాన్ని కేవలం రక్షించడమే కాకుండా, తార్కిక విచారణ, చారిత్రక అవగాహన, నైతిక బాధ్యతల ద్వారా విమర్శనాత్మకంగా పునర్నిర్మించాలనుకున్న భారతీయ తత్వవేత్తల తరానికి చెందినవారు. వలసవాదకాలంలో భారతతత్వంపై జరిగిన అవమానాలకు ప్రతిస్పందనగా ఆధ్యాత్మిక క్షమాపణల (spiritual apologetics) దారిని అనుసరించిన పూర్వ తాత్వికుల కంటే భిన్నంగా ఈయన భారత తత్వశాస్త్రం తత్వశాస్త్రమనే హోదాను తార్కిక వాదన, సమన్వయం, స్వీయ విమర్శలతో సంపాదించుకోవాలని స్పష్టంగా నొక్కిచెప్పారు. ఎపిస్టీమాలజీ, మేటాఫిజిక్స్, హెర్మెన్యూటిక్స్, చారిత్రకతత్వం, సామాజిక తత్వం వంటి విస్తృతరంగాలను ఆయన పరిశోధన స్పృశించింది. అయినప్పటికీ సంప్రదాయాన్ని విమర్శకు అతీతంగా అంగీకరించనన్న ఒకే ధోరణి ఆయన రచనలన్నింటినీ ఏకం చేస్తుంది. అదే సమయంలో, భారతతత్వాన్ని ఉత్పన్నం కాని లేదా ప్రాథమిక ఆలోచనలుగా చూపించే బాహ్య సిద్ధాంత చట్రాలను కూడా ఆయన తిరస్కరించారు. ఆచార్య సచ్చిదానంద మూర్తి తాత్వికదృక్పథాన్ని "విమర్శాత్మక సంప్రదాయవాదం" (Critical Traditionalism) గా అర్థం చేసుకోవాలి. ఇది శాస్త్రీయ భారతీయ సంప్రదాయాల మేధో లోతును అంగీకరిస్తూనే, వాటిని తార్కికంగా, సామాజికంగా, చారిత్రకంగా కఠినంగా విశ్లేషించే దృష్టికోణం దీనిలో ముఖ్యం. ఆచార్య సచ్చిదానందమూర్తి ముఖ్య రచనలు,

ఇతివృత్తాల ఆధారంగా ఆయన తాత్త్విక చింతనను పరిశీలన జరిగింది. భారతీయ జ్ఞానవ్యవస్థల బహుళవాదాన్ని పునర్వ్యాఖ్యానించే ప్రాథమిక తాత్వికునిగా ఆయన స్థానాన్ని ఈ వ్యాసం ప్రతిష్ఠిస్తుంది. ఆచార్య సచ్చిదానందమూర్తి తాత్విక విధానాన్ని మూడు మూల సంప్రదాయాల సమన్వయంగా పరిశీలించవచ్చు. శాస్త్రీయ గ్రంథాల పట్ల విశ్వాసం, తార్కిక విశ్లేషణాత్మక పరిశీలన దీనిలో వుంది. సామాజిక, చారిత్రక సందర్భాలతో ఈ త్రిముఖ విధానం, సంప్రదాయవాద ఆర్థోడాక్స్ తత్వవేత్తల నుంచి ఆచార్య సచ్చిదానంద మూర్తిని స్పష్టంగా వేరు చేస్తుంది.

**కీలక పదాలు :**

తార్కిక వాదం, అద్వైత సిద్ధాంతం, ప్రామాణిక తత్వం, చర్వాక వాదం, భౌతిక వాదం,చతుర్వర్ణముల

## 1. ఉపోద్ఘాతం :

భారతీయ జ్ఞాన వ్యవస్థ పట్ల ప్రస్తుత కాలంలో ఎంతో ఆసక్తి చోటు చేసుకుంది. దీనిలో భావాత్మక స్పష్టత, క్రమశిక్షణ తాత్విక బాధ్యతల అవసరాన్ని ముందుకు నడిపిస్తుంది. ఒకవైపు స్వదేశీ మేధో సంప్రదాయాల పునరుద్ధరణ పై దృష్టి పెట్టి ఇటీవల విద్యా విధా విధానమైన ప్రయత్నాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. మరొకవైపు తత్వశాస్త్రాన్ని భావజాల పునర్జీవనానికి పరిమితం చేసే ప్రమాదం ముందుకొస్తుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆచార్య కొత్త సచ్చితానందమూర్తి భారతీయ భారతీయ తాత్విక సాంప్రదా యాలను రక్షించడమే కాకుండా తాత్విక విచారణ చారిత్రక అవగాహన, నైతిక బాధ్యతల ద్వారా విమర్శనాత్మకంగా పునర్ నిర్మించాలని తత్వవేత్త. ఆచార్య కొత్త చచ్చితానందమూర్తి అద్వైత వేదాంతం బాధ్యతగా నిలబడాలంటే దాని పవిత్రత మూలాల నుంచి కాకుండా దాని వాదనల సమగ్రత విశ్వజనీతతో సాధ్య మని ఆయన స్పష్టం చేశారు. వీరి యొక్క అంత సాంస్కృతిక, తార్కిక నియమములో చారిత్రక సామాజిక నిమగ్నత, కామానిక తత్వ సంప్రదాయ విస్తరణ, సామాజిక విమర్శ, అద్వైత వేదాంత నిర్మాణం మొదలగు భావాల యొక్క గొప్పతనాన్ని ఈ వ్యాసంలో చాలా స్పష్టంగా వ్యక్తపరిచారు.

## 2. ఆచార్య సచ్చిదానందమూర్తి – సిద్ధాంతం – సంప్రదాయం :

ఆచార్య సచ్చిదానంద మూర్తి సంప్రదాయాన్ని కూడా ప్రశ్నించవచ్చున్నాడు. ఇదేదో ప్రశ్నించకూడని గొప్ప విషయం కాదన్నారు. “Revelation and Reason in Advaita Vedanta (1959)”లో ఆయన శ్రుతి జ్ఞానాత్మక స్థితిని పరిశీలిస్తూ తార్కిక వ్యాఖ్యానం లేకుండా ప్రకటన (revelation) స్వతంత్ర జ్ఞాన సాధనంగా ఉండలేదని వాదించారు. అద్వైత వేదాంతం తాత్వికంగా నిలబడాలంటే, దాని పవిత్ర మూలాల నుంచి కాకుండా దాని వాదనల సమగ్రత, విశ్వసనీయతలతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ దృక్పథం ఆయనను ధార్మిక చట్రం కంటే భారతీయ సంప్రదాయంలోని కౌటిల్యుని అర్థశాస్త్రం (అన్వీక్షికి) ప్రకారం వీక్షించి తెలుసుకునే విచారణశాస్త్రం విమర్శాత్మక విచారణ పరంపరలో నిలబెడుతుంది.

## 3. ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి – అంతర సాంస్కృతిక సాధారణ తార్కిక నియమం

తర్కాన్ని పాశ్చాత్యదేశాలను నుంచి స్వీకరించినదిగా చూసే అభిప్రాయాన్ని ఆచార్య సచ్చిదానంద మూర్తి సవాల్ చేశారు. న్యాయ, ప్రాథమిక సాంఖ్య, చార్వాక తత్వాలపై ఆయన సానుకూలమైన విమర్శాత్మకమైన విశ్లేషణ చేశారు. భారత తత్వంలో తార్కికత, వాదన, సందేహం ఎప్పటి నుంచో అంతర్భాగమని స్పష్టం చేస్తుంది. భారత తత్వాన్ని మిస్టికల్ లేదా తార్కికత లేనిదిగా చిత్రించే సాధారణ మూసధారణను ఆచార్య మూర్తి ఈ విధంగా ఛేదిస్తారు.

### అ. చారిత్రక –సామాజిక నిమగ్నత

ఆచార్య సచ్చిదానందమూర్తి కృషిలో తాత్విక ఆలోచనలను వాటి సామాజిక సందర్భాల నుంచి వేరు చేయలేమనేది విశిష్ట లక్షణం. The Indian Spirit (1965), Life, Thought, and Culture in India (c. AD 300 - 1000) వంటి

రచనల్లో తత్వవ్యవస్థలను రాజకీయ అధికారం, ఆర్థిక సంబంధాలు, భాషా, ఆచారాలు, కుల నిర్మాణాలతో అనుసంధానిస్తారు. ఇది ఆధునిక సామాజిక ఎపిస్టీమాలజీ, మేథో చరిత్రకు ముందస్తు సూచనగా నిలుస్తుంది.

**ఆ. అద్వైత వేదాంతంలో ప్రకటన మరియు తర్కం :**

Revelation and Reason in Advaita Vedanta భారతీయ జ్ఞానమీమాంసపై 20వ శతాబ్దంలోని అత్యంత లోతైన విశ్లేషణలలో ఒకటి. శ్రుతి (ప్రకటన) మరియు యుక్తి (తర్కం) మధ్య ఉన్న మౌలిక ఉద్వేగాన్ని మూర్తి ఇందులో విశ్లేషిస్తారు. బ్రహ్మం నిర్గుణమని చెప్పడమే కాక, అదే బ్రహ్మంపై నిర్దిష్ట జ్ఞానం ఉందని అద్వైతం చేసే ద్వంద్వ వాదనను ఆచార్య మూర్తి తార్కికంగా ప్రశ్నిస్తారు. మాయ, అవిద్య, అద్వైత భావనల్లోని భావనాత్మక అస్పష్టతలను బయటపెడుతూ, అద్వైతాన్ని ధ్వంసం చేయకుండా తాత్వికంగా పునర్నిర్మించాలన్నదే ఆయన లక్ష్యం. అనలిటిక్ తత్వశాస్త్రంలోని గుర్తింపు (identity), సూచన (reference), ప్రతిపాదన (predication) వంటి భావనలకు సమాంతరంగా అద్వైతాన్ని విశ్లేషించడంతో సాల్ క్రిప్కే (1940 - 2022) వంటి ఆధునిక తత్వవేత్తలతో స్వతంత్రంగా ఆచార్య మూర్తి సంభాషణలను ప్రారంభించారు.

**ఇ. వేద హెర్మెన్యూటిక్స్ మరియు అర్థ సమస్య :**

ప్రాచీన గ్రంథాలను భిన్న చారిత్రక కాలాల్లో ఎలా అర్థం చేసుకోవాలన్నది జ్ఞాన మీమాంసకు ప్రధాన సమస్య. ఆచార్య మూర్తి అక్షరార్థవాదం, నిరాధార ఉపమానాత్మకత రెండింటినీ తిరస్కరిస్తూ, చారిత్రక, భాషాపర, తాత్విక దృష్టితో కూడిన వ్యాఖ్యాన విధానాన్ని ప్రతిపాదిస్తారు. మిమాంస సంప్రదాయాన్ని విశ్లేషిస్తూ, అపౌరుషేయత్వం, శాశ్వత అర్థం వంటి పూర్వనియోగాలను ప్రశ్నిస్తారు. అర్థం అనేది స్థిరమైనది కాదని, మానవ ప్రయోజనాలు, సామాజిక నిర్మాణాలు, నైతిక ఆందోళనలు దానిని ఆకృతిచేస్తాయని ఆయన వాదన.

**4. ప్రామాణిక తత్త్వ సంప్రదాయ విస్తరణ : తార్కికవాదులు, భౌతికవాదులు మరియు దేశీయ భాషా సంప్రదాయాలు**

భారత జ్ఞాన వ్యవస్థల పునర్వ్యాఖ్యానంలో ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి చేసిన అత్యంత ప్రముఖమైన కృషి, భారత తత్వశాస్త్ర 'కానన్' (ప్రామాణిక తత్వ సంప్రదాయం) పై ఆయన చేసిన విమర్శలో స్పష్టంగా కనిపిస్తుంది. తన గ్రంథాలు Evolution of Indian Philosophy (1952), Philosophy in India : Traditions, Teaching, and Research (1985)లో ఆచార్య మూర్తి భారతతత్వ చరిత్రలో జరిగిన ప్రామాణిక తత్త్వసంప్రదాయ ప్రక్రియను ప్రశ్నిస్తారు. ఆయన అభిప్రాయం ప్రకారం, చార్వాక వంటి భౌతికవాద పాఠశాలలు, ఇతర హెటెరోడాక్స్ (వైదికేతర) సంప్రదాయాలు, అలాగే ప్రాంతీయ భాషల్లో వెలిసిన తత్వ విమర్శలను ప్రధాన తత్వచరిత్ర నుంచి తప్పించడం ఒక తీవ్రమైన వక్రీకరణ (distortion). ఈ విస్మరణ కేవలం పాఠ్య పరిమితి కాదు. అది జ్ఞాన నిర్మాణంలో జరిగిన ఆధిపత్య రాజకీయ ఫలితం. ఆచార్య మూర్తి దృష్టిలో భౌతికవాదం (Materialism) అనేది తత్వశాస్త్ర విపథం (aberration) కాదు.

అది అతిశయ metaphysical ఊహాగానాలకు వ్యతిరేకంగా ఉద్భవించిన ఒక సముచిత తార్కిక ప్రతిస్పందన. ఈ దృష్టితో ఆయన చార్వాక సంప్రదాయాన్ని మళ్లీ గౌరవప్రదమైన తత్వస్థానంలో ప్రతిష్ఠిస్తారు.అదేవిధంగా, సంస్కృత భాషలో మాత్రమే తత్వం ఉందని భావించే అభిప్రాయాన్ని ఆయన ఖండిస్తారు. ప్రాంతీయ భాషల్లో, బ్రాహ్మణేతర సామాజిక సందర్భాల్లో పుట్టుకొచ్చిన తాత్త్విక ఆలోచనలు కూడా సమానంగా "తత్వం" గానే పరిగణించబడాలని ఆయన వాదిస్తారు. తత్వవిమర్శ అనేది భాషా, సామాజిక పరిమితులకు అతీతమైన మానవ చైతన్య ప్రక్రియ అని ఆయన స్పష్టం చేస్తారు. ఈ విధమైన బహుస్వర (pluralistic) దృక్పథం ఆధునికకాలంలో "జ్ఞాన అసమానత" (epistemic injustice) మరియు 'జ్ఞాన ఉత్పత్తి రాజకీయాలు' (politics of knowledge production) వంటి

సమస్యలను ముందుగానే ఊహించినట్లుగా కనిపిస్తుంది. అంటే ఎవరి జ్ఞానం ప్రమాణికం? ఎవరి వాక్యం తత్వం? అనే ప్రశ్నలను ఆయన ముందుగానే ప్రతిపాదించారు. మొత్తంగా ఆచార్య సచ్చిదానందమూర్తి దృష్టిలో భారతతత్వం అనేది ఒక మూసబద్ధమైన, ఏకరూప సంప్రదాయం కాదు. అది విభిన్న స్వరాల సమ్మేళనం. కానన్ విస్తరణతో ఆయన తత్వాన్ని సమానత్వపూర్వకమైన, సమగ్ర విమర్శాత్మక జ్ఞానపరంపరగా పునర్నిర్మించడానికి ప్రయత్నించారు.

**5. సామాజిక విమర్శ : కులం – అధికారం – తత్వశాస్త్రం**

ఆచార్య సచ్చిదానంద మూర్తి తత్వశాస్త్రం, కుల వ్యవస్థ మధ్య సంబంధాన్ని నేరుగా ప్రశ్నించారు. చాతుర్వర్ణ భావన ఎలా చారిత్రకంగా కఠిన కులవ్యవస్థగా మారిందో, ఆ మార్పులో తత్వం ఎలా సమర్థనగా మారిందో విశ్లేషించారు. డాక్టర్ అంబేద్కర్, నారాయణగురు వంటి ఆలోచనాపరుల్ని కేంద్రంగా తీసుకొని భారతతత్వాన్ని విముక్తి, గౌరవం, న్యాయం దిశగా మలుస్తారు. ఆచార్య మూర్తి మానసిక విశ్లేషణ, ఆధునిక విజ్ఞానం, విశ్లేషణాత్మకతత్వంతో చేసిన సంభాషణల్ని మేధో ప్రపంచంతో అనుసంధానిస్తుంది. విమర్శాత్మక పునరుద్ధరణతోనే భారతతత్వం సమకాలీనచర్చల్లో భాగస్వామ్యం కావచ్చని ఆయన చూపించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, దాస్‌గుప్త, దయాకృష్ణ, బి.కే. మతిలాల్ వంటి పండితులతో పోల్చినప్పుడు ఆచార్య సచ్చిదానందమూర్తి ప్రత్యేక స్థానం కలిగి వుంటారు. ఆధ్యాత్మిక విశేషత్వాన్ని ఆయన తిరస్కరించారు. తార్కికతను సామాజిక విమర్శతో కలిపారు. అయినప్పటికీ ఆచార్య మూర్తిపై ద్వితీయశ్రేణి సాహిత్యం ఇప్పటికీ చాలా పరిమితంగా వుంది.

**6. అద్వైత వేదాంత పునర్నిర్మాణం**

శ్రుతి స్వతంత్ర ప్రమాణం కాదని, తర్కంతో మాత్రమే అద్వైత సిద్ధాంతాలు నిలబడతాయని సచ్చిదానందమూర్తి వాదన. అనుభూతి, తాత్విక ప్రకటన మధ్య తేడా స్పష్టం చేసి, అద్వైతాన్ని తాత్విక సంభాషణ మార్గం వేస్తారు.

**7. అ. అన్వీక్షికీ, తార్కికత, భారతతత్వస్థానం :**

భారతతత్వాన్ని విమోచనాత్మకంగా కాక, విమర్శాత్మక విచారణగా పునఃస్థాపించడమే సచ్చిదానందమూర్తి ప్రధానకృషి. న్యాయ, సాంఖ్య, చార్వాక సంప్రదాయాల పునరుద్ధరణతో తార్కిక బహుళత్వాన్ని ప్రతిపాదిస్తారు.

**8. ఆ. కులం, కానన్, జ్ఞానాధికారం :**

తత్వం సామాజిక శూన్యంలో ఉండదని సచ్చిదానందమూర్తి స్పష్టం చేస్తారు. బౌద్ధ తత్వం, ఆత్మ నిరాకరణ, సమానత్వ నైతికతతో కుల ఆధారిత మేటాఫిజిక్స్‌ను ఎలా ఛేదించిందో ఆయన విశ్లేషణ అత్యంత ప్రాముఖ్యత కలిగింది.

**9. భారతీయ జ్ఞానవ్యవస్థలు (IKS) మరియు సమకాలీన విద్యపై ప్రభావాలు**

ఆచార్య సచ్చిదానందమూర్తి తాత్విక ప్రాజెక్ట్, జాతీయ విద్యావిధానం 2020 సందర్భంలో IKSకు బలమైన బోధనా చట్రాన్ని అందిస్తుంది. IKSను స్థిర వారసత్వంగా కాక, చారిత్రకంగా మారే, అంతర్గతంగా వివాదాస్పదమైన జ్ఞాన రంగంగా బోధించాలన్నదే ఆయన దృష్టి. అంతేగాక ఆయన ప్రాచీనత, ఆధునికతల మధ్య వారధిగా నిలుస్తారు. సమకాలీన భారత జ్ఞాన వ్యవస్థ (IKS) దిశగా సచ్చిదానంద మూర్తి శాశ్వత ప్రాసంగికత ఆయన ప్రాచీన తాత్విక సంప్రదాయాలను ఆధునిక సమస్యలతో సృజనాత్మకంగా అనుసంధానించగలిగిన సామర్థ్యంలో ఉంది. భారతతత్వాన్ని కేవలం సాంస్కృతిక వారసత్వంగా కాకుండా, విమర్శాత్మక పరిశీలనకు లోనయ్యే సజీవ మేధోసంపదగా ఆయన చూశారు. సైకోఅనాలిసిస్, ఆధునిక విజ్ఞానం, విశ్లేషణాత్మక తత్వశాస్త్రం వంటి సమకాలీన మేధోప్రవాహాలతో ఆయన చేసిన సంభాషణ, భారత జ్ఞాన వ్యవస్థలు (IKS) ప్రపంచ మేధోచర్చల నుంచి వేరుపడవలసిన అవసరం లేదని స్పష్టం చేస్తుంది. అంతేగాక అవి అంతర్జాతీయ తాత్విక సంభాషణలో సార్థకంగా భాగస్వామ్యం కావచ్చని ఆయన

ఆలోచనలు సూచిస్తాయి. భారత తత్వ బలం దాని పురాతనత్వంలో మాత్రమే లేదు; దానిని విమర్శాత్మక పునరాలోచన (critical renewal) ద్వారా సమకాలీన సమస్యలకు అన్వయించగలిగే సామర్థ్యంలో ఉంది. ఆత్మపరిశీలన, తార్కిక విశ్లేషణ, ఆధునిక విజ్ఞానపద్ధతుల సమన్వయంతో భారత తత్వం నూతన అర్థవ్యాఖ్యానాలను సృష్టించగలదని ఆయన చూపించారు.

**10. ముగింపు :**

ఆచార్య సచ్చిదానందమూర్తి ఆలోచనలు సమకాలీన భారత జ్ఞాన వ్యవస్థ నిర్మాణానికి ఒక మార్గదర్శక చట్రంగా నిలుస్తాయి. ఈయన ప్రాచీన జ్ఞానాన్ని విమర్శనాత్మకంగా పునర్నిర్మించారు. ఆధునిక ప్రపంచ సవాళ్లతో IKS సజీవమైన, సార్థకమైన మేధోప్రవాహంగా అవతరిస్తుందని ఆయన తాత్త్వికత స్పష్టం చేస్తుంది. ఈయన భారత తత్వాన్ని నైతికంగా, సామాజికంగా బాధ్యతాయుతంగా పునఃస్థాపించిన అసాధారణ తత్వవేత్త. సంప్రదాయం విమర్శ ద్వారానే జీవిస్తుందన్న ఆయన వారసత్వం, భారతీయ జ్ఞాన వ్యవస్థలను భావజాల సాధనాలుగా కాక, అజన్మాంతం మేధో ఆచరణగా నిలబెడుతుంది. నేటి యువతరం సైతం ఆదర్శ తాత్త్విక సమాజ నిర్మాణం కోసం ఆచార్య సచ్చిదానందమూర్తి తాత్త్విక దృష్టిని అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

**రిఫరెన్స్ :**


1. కె. సచ్చిదానంద మూర్తి (1971) నాగార్జున, ప్రచురణ: నేషనల్ బుక్‌ట్రస్ట్, బొంబాయి.
2. జె.డి.మార్నెఫ్ (J. De Marneffe) "రివ్యూస్" (సమీక్షలు) Savitribai Phule Pune University.
3. కె. సచ్చిదానంద మూర్తి (1991) ఎథిక్స్, ఎడ్యుకేషన్, ఇండియన్ యూనిటీ అండ్ కల్చర్. 1980-89 మధ్య కాశీ నుంచి కాశ్మీర్ వరకు విశ్వవిద్యాలయాల్లో ఇచ్చిన ప్రసంగాల సంకలనం. ప్రచురణ : Ajanta Publications.
4. కె. సచ్చిదానంద మూర్తి (1967)- రీడింగ్స్ ఇన్ ఇండియన్ హిస్టరీ, పాలిటిక్స్ అండ్ ఫిలాసఫీ, ప్రచురణ: Allen & Unwin.
5. కె. సచ్చిదానంద మూర్తి (1985) ఫిలాసఫీ ఇన్ ఇండియా: ట్రడిషన్స్, టీచింగ్ అండ్ రీసెర్చ్

ప్రచురణ: వీశీఅశ్రీఖశ్రీ దీఖఅఖతీంఅఖుం మరియు Indian Council of Philosophical Research.

6. ది ఫిలాసఫీ ఆఫ్ కె. సచ్చిదానంద మూర్తి, 1995, ప్రచురణ : Indian Council of Philosophical Research: Indian Book Centre.
7. పి. బోయాజ్ (2013), ఫిలాసాఫికల్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ కె. సచ్చిదానంద మూర్తి.
8. "సచ్చిదానంద మూర్తి కన్నుమూశారు" - వార్తా కథనం, ప్రచురణ : The Hindu.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# పోతన భాగవత భక్తి విశేషాలు - ఒక పరిశీలన

డా॥. లెంక సత్యనారాయణ
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు, కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ,
తెలంగాణ - 506 001. సెల్ నెం. 9989732382,
Email ID : lenkasatayanarayana@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**
"సహజ పండితుడు" బిరుదాంకితుడైన బమ్మెర పోతన 15వ శాతబ్ధికి చెందిన వాడని ప్రసిద్ధి. ఓరుగల్లు సమీప బమ్మెర గ్రామ నివాసి. పోతన వీరభద్ర విజయం, భోగినీదండకాదులను మొదటరాసి, ఆ తరువాత వ్యాసుని సంస్కృత భాగవతాన్ని తెలుగులోకి అనువదించెను. పోతనకు పూర్వికులైన నన్నయ, తిక్కనాదులు భారతాన్ని తెలుగు భాషలోకి అనువదించిరి, కాని భాగవతాన్ని తెలుగు భాషలోకి అనువదించలేదు. పోతన భాగవతాన్ని తెలుగుభాషలోకి అనువదించడం తన పూర్వజన్మ సుకృతంగా భావించాడు. భాగవత అనువాద లక్ష్యం పునర్జన్మ లేకుండా ఉండడమని పేర్కొనెను. భా అనగా భక్తి, గ అనగా జ్ఞానం, వ అనగా వైరగ్యం, త అనగా తపస్సు, ము అనగా మోక్షం. అనగా భక్తి, జ్ఞానం, వైరగ్యం, తప్పస్సు, మోక్షం ఈ ఐదింటిని భాగవతం మనకు అందిస్తుంది. అందుకే పోతన మోక్షప్రదాయి అయిన భాగవతాన్ని నరులకు, రాజులకు అంకితం చేయ్యలేదు. నారాయణునికి అంకితం చేసెను. దాని ప్రధాన కారణలు రెండు. 1. తనకు మోక్షం, (2) లోకకళ్యాణం.

ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి, పురంబులు వాహనంబులున్
సొమ్ములు గొన్ని పుచ్చుకొని, చొక్కి శరీరము వాసి కాలుచే
సమ్మెట వ్రేటులం బడక సమ్మతితో హరికిచ్చి చెప్పెనీ
బమ్మెర పోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్. (ఆం.మ.భా. 1-30)

భక్త మహకవి పోతన తెలుగుజాతి నోముపంట. పోతన ఆంధ్రుల పుణ్యపేటి. పోతన సంస్కృతవ్యాస మహా భాగవతాన్ని ఆంధ్రీకరించినపుడు శ్రీధరీయవాఖ్యను అనుసరించినట్లు పండిత, పరిశోధకుల అభిప్రాయం.

పోతన భక్త మహకవి కాలంతో పాటు పరుగులెత్తే ఈనాటి అవిశ్రాంత మానవ సమాజానికి ఆధ్యాత్మిక సంపద

ఎంతో అవసరం. ఎందుకంటే మనిషి ఎంత అభివృద్ధి చెందిన మానవ మేధస్సుకు అందని వైజ్ఞానికంగా భాష అతీతమైన శక్తి ఈ ప్రపంచాన్ని నడిపిస్తుందని ఈనాటికీ మానవుడు బలంగానమ్ముతున్నాడు. ఆ శక్తి భగవంతుడు ఆ భగవంతున్ని అనేక రూపాలలో మానవుడు ఆరాధిస్తున్నాడు. అందుకనే పోతన శ్రీకైవల్యాన్ని కోరుకున్నాడు.

శ్రీకైవల్య పదంబు చేరుటకునై చింతించెదన్ లోక ర
క్షైకారంభకు భక్తపాలన కళాసంరంభకున్ దనావో
ద్రేకస్తంభకు కేళిలోల విలసద్దృగ్జాల సంభూత నా
నాకంజాత భవాండకుంభకు మహానందాంగనాడింబకున్ (ఆం.మహా.భాగ - 1-111).

భగవంతుడైన మహావిష్ణువును చింతించుట ద్వారా శ్రీకైకవల్య పదములభిస్తుందని పోతన ప్రగాఢ విశ్వాసం. అందుకే అతడు చింతనా భక్తి మార్గమును అవలంబించి భక్తమహాకవిగా నుతించబడెను. మహాభాగవతం సర్వజన సుభోదకమై ఆంధ్రుల పూజామందిరమున కొలువై ఉన్నది. భాగవత ప్రసిద్ధి, భాగవతపద్య రత్నాలు ఇతర కావ్య పురాణాల కంటే ఎక్కువగా ప్రసిద్ధిమై జనసామాన్యులలోకి ప్రవేశించి వారి హృదయాల్లో సుస్థిర స్థానం దక్కించుకోవడానికి కారణం పోతన ధారాశుద్ధి, భక్తితతర్పరత. అందుకనే కరుణ శ్రీగారు.

ఎండిన మ్రోడులే కిశలయించెనొ యేకశిలాపురమ్ములో
బండలు పుల్కరించెనొ! అపార ముదమ్మున తెల్గుతల్లికిన్
గుండెలు పొంగిపోయి కనుగొల్కులునిండెనొ!

ఓ బమ్మెర పోతనామాత్యా! ఏకశిలానగరంలో మీరు భాగవత పురాణం ఆంధ్రీకరిస్తుండగా మీ యొక్క అమృత కవితలలో నుండి జాలువారిన భక్తి అను వర్షపు ధారలలో తడిసి ఎండి మోడువారిన చెట్లు కూడ చిగురించి ఉంటాయి. తెలుగు తల్లి గుండెలు అనంతమైన ఆనందంతో పొంగిపోయి, కనులు చెమరించి ఉంటాయి. కొత్తగా మొలకలెత్తి ఇంకా పండని పంటలు పండిపోయి ఉంటాయి అని కరుణశ్రీ గారు అభివర్ణించిరి.

పోతన సాత్విక ప్రవృత్తి కలవాడు. వ్యాస ప్రణీతంబైన సంస్కృత భాగవతాన్ని సకల భక్తుల సమ్మతంగా తెలుగులోకి అనువదించెను.

భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు
శూలికైన దమ్మిచూలికైన
విభుధజనులవలన విన్నంతకన్నంత
దెలియవచ్చినంత దేటపఱుతు (ఆం.మ.భాగ. 1-17)

భాగవత కథలు చెప్పడం శూలికి, తమ్మిచూలికి కూడ కష్టతరమని, తాను విబుధుల ద్వారా తెలుసుకున్న భాగవతుల కథలను తన శక్తి మేరకు మేధస్సు మేరకు భాగవతంలో చెబుతానని పోతన వినమ్రుడై పలికెను.

భగవత: ఇదమ్ భాగవతమ్'' అని భాగవత శబ్దానికి వ్యుత్పత్తి భగవంతుడంటే భగం కలవాడని అర్థం. అతనికి సంబంధించినది భాగవతం

''ఐశ్వర్యస్య సమగ్రస్య ధైర్యస్యయశసశ్రియ:
జ్ఞానవైరాగ్యయో శ్చైతషణ్ణాంభగ ఇతీరత:''1

సమగ్రమైన ఐశ్వర్యము, ధైర్యము యశస్సు, నిశ్రయం జ్ఞానవైరాగ్యలనే ఆరింటిని భగంగా విష్ణుపురాణం పేర్కొన్నది.

సృష్టి ఉత్పత్తి వినాశాలు ప్రాణుల గమనాగమనాలు, విద్యావిద్యలు తెలిసినవాడు భగవంతుడని విష్ణుపురాణంలో

చెప్పబడింది.

"ఉత్పత్తిం నిధనంచైవ భూతానామగతింగతిమ్
వేత్తివిద్యామ విద్యాంచసవాచ్యో భగవానితి"2

ఈ విధమైన గుణవిశేషాలు గల భగవంతుని కథామృతం భాగవతం. భగవంతుని యందు ఆసక్తులు భాతవతులు, వారి చరిత్ర భాగవతం "భగవతి రతా: భాగవతా: తేషాంచరితం భగవతమ్ అని పండితులు భాగవతంను నిర్వచించినది.

"నిగమములులు వేయి జదివిన
సుగమంబులుగావు ముక్తి సుభగత్వంబుల్
సుగమంబంగు భాగవతమను
నిగమంబు పఠింప ముక్తినివసనముబుధా" (అం.మ.హ.భా. 1 - 40).

భాగవతం భక్తజనైకలభ్యం. అమృతాధికఫలప్రదీం. భాగవత కథామృతాన్ని (శుకమహర్షిద్వారా) ఆశ్వాదించిన పరీక్షిన్మహారాజు మోక్ష సామ్రాజ్యాని పొందెను. వేదాలు ఎన్ని చదివిన లభించని మోక్షప్రాప్తి భాగవతం చదవడంవలగాని, వినడంవలగాని కలుగుతుంది. ఇది భాగవప్రాశస్యం.

భగవంతుండంటే అవ్యక్తుడైన పరమాత్మ. వ్యక్తమైన చరాచర జగత్తు అంతాప్రకృతి. ఈ ప్రకృతి యొక్క సృష్టిస్థిలయలు ఆ భగవంతుని లీలలు, ఇవి భగవంతుని అదీనంలో ఉంటాయి. పరమాత్మ అదీనమైన ఈ ప్రకృతిలో సర్వప్రాణికోటిలో మానవ జన్మ ఉత్తమమైనది. ఈ ప్రకృతిలో పుట్టిన ప్రతి పాణి ప్రకృతి ధర్మాన్ని అనుసరించి జీవించాలి. దానిని అతిక్రమిస్తే ప్రకృతి ప్రకోపించి విలయతాండవం చేస్తుంది. అదే ప్రళయం. ఆ ప్రళయము నుండి కాపాడడం భగవంతునికి తప్ప ఎవరికి సాధ్యం కాదు. అలాగైతే ఆ పరమాత్మ ఎవరు? ఎక్కడుంటాడు? అతని తత్త్వమేమిటి? అతనిని ఎలా దర్శించగలం? సమస్త జగత్తును రక్షించి, దుష్ట సంహారం చేసే ఆ భగవంతుడిని చేరుటకు మార్గమేది? అను ప్రశ్నలు మానవ మేధస్సులో ఉద్భవిస్తాయి. ఈ ప్రశ్నల సమహారానికి భక్తి ఒక్కటే సమాధానం. భగవందుని భక్తుడు దర్శించడానికి భక్తి ఒక సాధన లేదా ఉపకరణ. నిర్మలమైన భక్తి సాధనతో భగవంతుని భక్తుడు ఆరాధిస్తే అతడు మోక్ష ప్రాప్తి పొందగలడు. మానవుడు తను కర్మకు బద్ధుడై ఉంటాడు. మానవుడు తన కర్మలకు తాను హేతువుకాడు. కర్మ ఫలితాన్ని నిర్ణయించలేడు. అతడు కేవలం ద్రష్ట మాత్రమే. భగవదారాధన వలన మనిషికి చిత్త శాంతి లభిస్తుంది. కామం మొదలైన ఐహిక సుఖభోగలను త్యజించి ఆత్మ సాక్షాత్కారాన్ని పొందడం భక్తి వలననే సాధ్యం. ఈ భక్తి ద్వారా భగవంతుని దర్శించిన భాగవతులు, వారి భక్తి విధానాలు చెప్పడం ఈ వ్యాసం లక్ష్యం.

**కీలక పదాలు :**

పోతన, భాగవతం, వ్యాసభాగవతం, కరుణశ్రీ, భక్తి, భగవంతుడు, భక్తుడు, ఇహము, పరము, శ్రీకైవల్యం, నవవిధ భక్తి మార్గాలు, సఖ్యం, శ్రవణం, దాసత్వం, వందనం, అర్చనం, ఆత్మనెరుక, చింతన, నామసంకీర్తనం, అక్రూరుడు, కృష్ణుడు, గోపికలు, భగవత్‌త్తత్వం, అంబరీషుడు, ధ్రువుడు, బలిచక్రవర్తి, కుంతి, భీష్ముడు, అర్జునుడు, ధర్మరాజు, భగవద్గీత, జ్ఞానం, కర్మ, మోక్షం, ఆత్మ, పరమాత్మ.

## 1. ఉపోద్ఘాతం :

భక్తికి సంబందించి అనేక నిర్వచరనాలు గలవు. "పరానురక్తిరీశ్వరే", "సాత్వస్మిన్‌పరమప్రేమరూపా" అని పూర్వీకుల భక్తి నిర్వచనాలు వీటిని అనుసరించి భక్తులకు భగవంతునిపట్ల ఉన్న ప్రేమానురాగాది భావాల అతిశయమే భక్తి అని తెలుస్తుంది. లోకములో సమస్త ప్రజలు అనుసరించదగిన సాధన భక్తి మార్గము భగవంతుని భక్తుడు చేరుకోవడానికి, మోక్షాన్ని పొందడానికి భక్తి మార్గమే ఉత్తమమైనదని ఆదిశంకరాచార్యులు భక్తి ప్రాశస్త్యాన్ని వెల్లడించారు.

మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసి
స్వస్వరూపాను సంధానం భక్తి రిత్యభిదీయతే (శ్రీ వివే.చూ.ఆదిశం.శ్లో.32)3

'భజసేవాయాం అనుధాతువు నుండి భక్తి అనే శబ్దము నిష్పన్నమైనది. సేవా ప్రాధాన్యము గల ఈశ్వరారాధన భక్తిగా పరిగణింపబడుతుంది. ఈ సృష్టి భగవంతునిచే నిర్మితమైనది. భగవంతుని శరీరమగు ఈ జగత్తును సేవించుట బాహ్య భక్తి అగును. జగత్తునకు అంతరాత్మగా ఉన్న భగవంతుని పట్ల అచంచల విశ్వాసంతో ప్రవర్తించి ఆత్మార్పణం చేసుకొనుట అంతర్భక్తి. భగవంతుని సర్వకాల సర్వావస్థల యందు అంటిపెట్టుకొని ఉండడం దీని ప్రధాన లక్షణం. ఈశ్వరునితో ఒకక్షణమైన ఎడబాటును సహించలేకపోవుట భక్తులకు నిత్యానుభవసిద్ధము.

**2. విషయ విశ్లేషణ :**

"చతుర్విధా భజంతేమాం జానా:సుకృతినో2ర్జున
ఆర్తోజిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ"4

ఓ అర్జునా! ఈ లోకంలో నన్ను నాలుగు రకాలైన భక్తులు ఆరాధిస్తారు. ఆర్త: - ఆపదలో ఉన్నవాడు జిజ్ఞాసువు - భగవంతుని తత్వాన్ని తెలుసుకోవాలనే కోరిక కలవాడు. అర్థార్థీ - సంపద ఐహిక సుఖాలను కోరుకునేవాడు, జ్ఞానీ - జ్ఞాన మార్గం ద్వారా భగవంతుని చేరుకొనేవారు. ఈ విధంగా నాలుగు రకాలైన భక్తులు తనను పూజిస్తారని భగవద్గీతలో అర్జుననకు కృష్ణుడు నాలుగు రకాల భక్తి మర్గాలను చెప్పెను. కాని భాగవతములో నవవిధ భక్తి మార్గాలు పోతనచే చెప్పబడినవి.

"తనుహృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయునాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బనునీతొమ్మిది భక్తి మార్గముల నర్వాత్మున్ హరిన్ నమ్మిస
జ్జనుడైయుండుట భద్రమంచుదలతున్ సత్యంబుదైత్యోత్తమా"! (ఆం.మ.భాగ. 7-167)

మహాభక్తాగ్రేసరుడగు ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశిపుతో పలికిన మాటలివి

సఖ్యము, శ్రవణము, దాసత్వము, వందనము, అర్చన, సేవ, ఆత్మలోనెఱుక, సంకీర్తనల్, చింతనము ఇవి నవవిధభక్తి మార్గాలు. జీవాత్మ పరమాత్మలో ఐక్యము చెందుట మోక్షము. ఈ మోక్షసాధనకు భక్తి ఒక మార్గం. భాగవత భక్తులు అనేకులు ఈ మార్గమునుసరించి, సాధన చేసి భగవంతుని సన్నిధిని చేరుకున్నట్లు ఐతిహ్యము.

**3. సఖ్యభక్తి :**

భగవంతుని సఖ్యతతో ఆరాధించిన ప్రముఖులు కుచేలుడు, అర్జనుడు మొదలగువారు. శ్రీభగవంతుడైన శ్రీకృష్ణ నిర్యాణంలో అర్జునుడు కృష్ణునితో గల సఖ్యతను ఈ విధంగా పలికెను.

"మనసారథి మనసచివుడు
మానవియ్యము, మనసఖుండు, మనబాంధవుడున్
మనవిభుడు గురుడు దేవర
మనలను దిగనాడి చనియె మనుజాదీశా!" (ఆం.మ.భాగ. 1-359)

విజయునికి విజయాన్ని అందించింది, ధర్మాన్ని రక్షించింది పరమాత్ముడైన కృష్ణుడు. ఆ భగవంతుని అర్జునుడు ఆరాధించింది కేవలం సఖ్య భక్తితోనే. కృష్ణుని అర్జునుడు వియ్యము, సఖుడు, బాంధవుడుగా పేర్కొనెను.

"పాండవ కృష్ణులయానము
పాండు రమతినెవ్వడైన బలికినవిన్నన్

ఖండితభవుడై హరిదా
సుండై కైవల్యపదము సొచ్చు నరేంద్ర'' (ఆం.మ.భాగ. 1-390)

పాండవుల మహాప్రస్థానము, కృష్ణుని పరమ పదయానము చదివిన, స్వచ్ఛమైన హృదయాంతో విన్న మానవుడు భవబంధ విముక్తుడై పరమేశ్వరుని భక్తుడై కైవల్య పథాన్ని పొందును అని చెప్పబడింది. కావున కృష్ణుని సఖ్య భక్తితో ఆరాధించిన పరమ భాగవద్భక్తుడు అర్జునుడు.

''చెలికాడ రమ్మని చేరునన్నొకవేళ
మన్నించునొకవేళ్మఱదియనుచు
బంధు భావంబున బాటించునొకవేళ
దాతయై యొకవేళ ధనము లిచ్చు
మంత్రియై యొకవేళ మంత్రమాదేశించు
బోధియై యొకవేళ బుద్ధిసెప్పు
సారథ్యమొనరించు జనువిచ్చియొకవేళ
గ్రీడించునొకవేళగేలిసేయు

నొక్కశయ్యాసనంబుననుండ, గన్న
తండ్రికైవడిజేసిన తప్పుగాచు
హస్తము వట్టిపొత్తున నారగించు
మనుజవల్లభ! మాధవు మఱవరాదు'' (ఆం.మ.భాగ. 1-370)

వాసుదేవుడు తనకు చెలికాడని, ఒకసారి ముద్దు చేసే వాడని, తనకు ఆత్మబంధువని, ఔదార్యంతో బహధనాలు సమకూర్చేడని, వేరొక మారుమంత్రిగా, గురువుగా, ఆత్మీయుడుగా, ఒకేపక్కపై కూర్చుండబెట్టుకొని కన్న తండ్రివలె తన తప్పులను సరిదిద్దే మాధవుణ్ణి మరిచిపోలేనని కృష్ణ నిర్యాణ సమయంలో అర్జునుడు పలికినది. అంటే భగవంతుడైన కృష్ణుడే అర్జునునికి సమస్తమని తెలియుచున్నది. అర్జునుడు ఈ విధంగా సఖ్యాభక్తితో కృష్ణుణి ఆరాధించెను.

భగవంతుడైన శ్రీకృష్ణుని సఖ్యతతో ఆరాధించిన అభిమానవంతుడు, మానుధనుడైన కుచేలు సుచేలుడై ఇహపరాలను సాధించెను. మిత్రుడైన కుచేలునికి ద్వారాకాలో భగవంతుడే అతిధిమార్యాదలు చేసాడు. తన పాన్పుపైకూర్చుండబెట్టుకొని ఆరాధించెను.

''ఏమితపంబు సేసెనొకొ! యీధరణీదివిజోత్తముండుతొల్
బామున! యోగివిస్ఫురదుపాస్యకుడైతనరారునీజగ
త్స్వామి రమాధినాధునిజతల్పమునన్వసియించియున్నవా
డీమహనీయమూర్తికెనయే మునిపుంగవులెంతవారలన్''.

ఎన్నోనోములు, ఎంతో తపస్సుచేస్తే కాని కృష్ణదర్శనం లభించదు. అటువంటి కృష్ణుడు తన పాన్పు పైకుచేలుని కూర్చుండబెట్టుకొని సేవలు చేస్తున్నాడు. ఈ లోకంలో మునిపుంగవులు ఎవరు కుచేలునికి సాటిరారు. కుచేలుని సఖ్యభక్తి అంతగొప్పది.

**4. శ్రవణము :**

భాగవత భక్తి మార్గాలలో రెండవది శ్రవణము. భగవంతుని కథాశ్రవణము చేసి మోక్షప్రాప్తి పొందినది పరీక్షన్మహారాజు. శుకమహర్షి 7 రోజుల్లో భాగవత కథలు పరీక్షిత్తుకు వినిపించి మోక్షకారకుడైనాడు.

"గోవిందనామ కీర్తన
గావించి భయంబుదక్కి ఖాట్వాంగధరి
త్రీవిభుడు సూఱగొనియెను
కైవల్యము తొల్లిరెండుగడియలలోన్" (ఆం.మ.భాగ. 2-11)

పరీక్షన్మహారాజా! పూర్వం ఖాట్వాంగుడనే మహారాజు గోవిందుని నామాన్ని జపించి, సంసారభయాన్ని పోగొట్టుకొని రెండు గడియలలో ముక్తినిపొందెనని శుకుడు ఉపదేశించెను. అదేవిధంగా పరీక్షితు చేసిన అపరాధము నుండి పరీక్షిత్తును రక్షించిమోక్షాన్ని ప్రసాదించినది శుక్ర మహర్షిచే చెప్పబడిన భాగవతకథలు. కాబట్టి పరీక్షిత్తు శ్రవణ భక్తుడు.

"హరిమయము విశ్వమంతయు
హరి విశ్వమయుండు సంశమము పనిలేదా
హరిమయముగాని ద్రవ్యము
పరమాణువు లేదు వంశపావన! వింటే"

హరివిశ్వవ్యాపకుడు, ఈవిశ్వమంతయు హరిమయమేనని అటువంటి విశ్వవ్యాపకుని లీలా మాహాత్మ్య కథలు విని పరీక్షిత్తు మోక్షాన్ని సాధించెను. అందుకే పరీక్షితు శ్రవణభక్తుడు. భాగవతంలో ధర్మరాజు కూడా శ్రవణ భక్తుడు. ధర్మరాజు అనేక కష్టాలు పొంది, సజ్జన సాంగత్యంతో భీష్మ, నారదాదులనుండి ఎన్నో ధర్మాలను గ్రహించి నిర్మల చిత్తుడైనాడు.

**5. దాసత్వము :**

దాసత్వము భక్తిమార్గలలో మూడవది దాసత్వం. దాసోహమనగా ఆపరమాత్మునకు నేను దాసుడునని భావించడం. ఇది ద్వైతం సోహమనగా ఆపరమాత్మయే నేను అను భావము. ఇది అద్వైతం. భక్తుడు భగవానుని గురించి తెలుసుకొన్నప్పటి, చూసినప్పుటి పరిస్థితి దాసోహం. అతని యందు ప్రవేశించునప్పటి స్థితి సోహం, దాసత్వ భక్తుడు అంబరీషుడు. ఇక్ష్వాకరాజైన అంబరీషు జితేంద్రియుడు, తాను మహారజైనప్పటికి రాజులకు రాజైన విష్ణుమూర్తికి తానుదాసుడనిభావించెను. దుర్వాసుని శాపము నుంచి రక్షించుకోటానికి విష్ణువును ప్రార్థించగా విష్ణుచక్రము దుర్వాసుడు వెంబడించింది. దుర్వాసుడు అంబరీషుని శరణువేడగా, అంబరీషుడు తన భక్తితో విష్ణువును ప్రార్థించగా ఆప్రార్థనతో విష్ణు చక్రం శాంతించింది. అంబరీషుడు నభాగుని కుమారుడు. అంబరం అంటే ఆకాశం. ఈశ: అంటే ఈశ్వరుడు. భగవంతుడు అంతటా వ్యాపించి ఉన్న ఆకాశం వలె విష్ణువుని సర్వత్రలోపల వెలుపల వ్యాపకంగా వీక్షించేవాడు అంబరీషుడు. అంబరం అనగా వస్త్రమని కూడా అర్థం. విష్ణువును వస్త్రంవలె కప్పుకొని, ఆ స్వామి రక్షణలో ఉన్న నాకు ఎప్పటికి ముప్పువాటిల్లదనే అఖండ విశ్వాసం కలవాడు అంబరీషుడు. భగవన్నిష్టుడు, సంసార బంధాలకు చిక్కకుండా విషయలోలత్వం విడించి అవన్నీ భారాన్ని తన భుజస్కంధాలపై మోసినాడు.

"చిత్తంబు మధురిపు శ్రీపాదములయంద
పలుకులు హరిగుణ పఠనమంద
కరములు విష్ణుమందిర మార్జనములంద
శ్రవణములు హరికథాశ్రవణమంద
చూపులు గోవిందరూపవీక్షణమంద
శిరము కేశవనమస్కృతులయంద

పదములీశ్వరగేహ పరిసర్పణములంద
కామంబుచక్రికైంకర్యమంద
(తే) సంగమచ్యుత జనతనుసంగమంద
ఘ్రాణమసురారి భక్తాంఘ్రికమలమంద
రసన తులసీదళములంద, రతులుపుణ్య
సంగతుల యంద యారాజ చంద్రమునకు'' (ఆం.మ.భాగ.9-821)

ఈ విధంగా అంబరీషుని చిత్తం, దేహములో ప్రతి అణువణువు సర్వాంతర్యామి అగువిష్ణువుకొరకే పరితపించు చున్నవి.

''నాకు మేలుగోరు నాభక్తుడగువాడు
భక్తజనులకేన పరమగతియు
భక్తుడెందుజనినబఱితెంతువెనువెంట
గోవువెంట దగులుకోడిభంగి'' (ఆం.మ.భాగ. 9-118)

శ్రీహరి దుర్వాసునితో విష్ణు భక్తులకు తనకు గల సంబంధాన్ని ఈ విధంగా చెప్పెను. ఓ మహర్షి నిర్మలమైన భక్తితో ఎల్లప్పుడు నన్ను అర్చిస్తున్న విష్ణు భక్తులకు ఎటువంటి ఆపద వాటిల్లిన వారిని ఆపదల నుండి నేను రక్షిస్తాను. గోవు వెంట వెళ్ళే కోడెవలె నాభక్తులు ఎక్కడకు పరిగెడితే అక్కడకు నేను వెళ్తానని, పాడి ఆవువెంటె పరిగెత్తే లేగదూడవలెనని చెప్పెను. కాబట్టి అంబరీషుడు దాసత్వభక్తుడు.

**6. వందనం :**

భక్తి మార్గాలలో నాల్గవది వందనం. ద్రౌపది, కుంతి మొదలైన సాధ్వులు, ధృవుడు మొదలైన భక్తులు వందనాలతో నందనందుని దయా విశేషాన్ని చూరగొన్నారు. వందనం అహంకార వినాశక చిహ్నము. ద్రౌపదిని అధర్మ విజేతయై పరాభవించబడి ఎవరూ తనను రక్షించనపుడు కృష్ణుని శరుణువేడి నమస్కరించింది. న-అనగా జీవుడు, మ-అనగా శివుడు నమస్కారమనగా జీవ బ్రహ్మసమైక్యము. కుంతీదేవి కృష్ణునకు ఎల్లప్పుడు వందనాలుగావించి మనసులో కృష్ణునికొలిచేది. కృష్ణునితోగల ఈఅవిభాజ్య సంబంధము పరిపుష్టి వహించి ఆమెకు జ్ఞానం కరతలామలకమైనది.

''ఓ కృష్ణ! యదుభూషణా! నరసఖా/శృంగారత్నాకరా!
లోకద్రోహినరేంద్రవంశదహనా! లోకేశ్వర! దేవతా
నీక! బ్రాహ్మణగోగణార్తి హరణా! నిర్వాణ సందాయకా!
నీకుమ్రొక్కెదద్రుంపవేభవలతల్ నిత్యాను కంపానిధీ. (ఆం.మ.భాగ. 1-201)

ఎన్నో కష్టాలను అనభవించిన కుంతి క్రమంగా భక్తిలతా నిబద్ధమగు బుద్ధిచే కృష్ణునకు వందనాలు సమర్పించి మోహలతావిచ్ఛేదనము పొందెను.

దృవోపాఖ్యానం చతుర్థస్కంధములోని ధృవుడు తండ్రి ప్రేమను పొందలేక ధృడసంకల్పంతో విష్ణువును పూజించి ''ధ్రువపదం'' పొందెను. ఉత్తానపాదునికి సునీతి, సురుచి ఇద్దరు భార్యలు. ధృవునకు జన్మనిచ్చిన సునీతి పై రాజు మక్కువలేదు.

''ధనహీనుండు నృపాలు జేరిమిగులన్ థాటన్ ఫలీకారమి
మ్మనియర్థించిన రీతి ముక్తిఫలదుండైనట్టి పంకేజలో

చనుడే చాల ప్రసన్నుడైన నతనిన్ సాంసారికంబర్థిగో
రిన నావంటి మూడమానసులు ధాత్రింగల్గిరే యెవ్వరున్'' (ఆం.మ.భాగ. 4-300)

పేదవాడు రాజును సమీపించి ఊకతో కూడిన నూకలు ఇమ్మనికోరినట్లు మోక్షప్రదాతయైన కమలాక్షుడు నాకు ప్రసన్నుడైనా అతనిని నేను సాంసారాన్ని అర్థించను. నా వంటి మందబుద్ధులు ఈ లోకంలో ఎవ్వరూ ఉండరని చివరకు దేవదేవుని తన తపోబలంతో మెప్పించి ధృవపదమును పొందెను.

**7. అర్చనము :**

భక్తి మార్గాలలో ఐదవది అర్చనము. అర్చనతో ఎందరో భక్తులు చరితార్థులైనారు. పృధుచక్రవర్తి దుష్టరాజు వేనుడి కుమారుడు పృథువు తండ్రి దుర్గారం వలన విసుగు చెంది, భూమిని పాలించేందుకు విష్ణు అంశముతో సునీతి గర్భంలో జన్మించాడు. భూమి పృధు చక్రవర్తి కోరిక మేరకు గోరూపాన్ని ధరించింది. చివరకు పృదువు భూమిని దాన్యవంతం చేసి ప్రజలకు ఆహారం, సంపదలనిచ్చాడు. అందుకే భూమికి ''పృధ్వి'' అనే పేరు వచ్చింది. ఇతనిది ధర్మపాలన.

''ధరణీనోత్తమ! సర్వభూతహితచేతస్కుండవై
స్థిరభాగ్యోదయశాలివై యెసగునీచే సాధులో కొత్తరో
త్తర సంప్రశ్నము చేయగాబడె మహాత్మ! సాధులోకైకస
చ్చరితంబుందలపోయ నిట్టిదకదా, చర్చింపలోకత్రయిన్'' (ఆం.మ.భాగ. 4-614)

రాజోత్తమా! నీవు సర్వప్రాణుల హితాన్ని కోరే మనస్సుకల వాడవు. ధర్మ మార్గంలో సుస్థిరమై పాలనచేస్తున్న మహాభాత్యవంతుడువు. నీకు తెలిసిన తెలియనట్లు అడిగావు. పుణ్యపురుషా! లోకంలో సత్పురుషుల స్వభావం ఇలాగే ఉంటుంది. అని పృధు చక్రవర్తి గోప్పతనాన్ని సనకననందాదులు (సనకుడు, సనందుడు, సనత్కమారుడు, సనత్సుజాతుడు) పృధి చక్రవర్తిని ప్రశంసించింరి.

''నారాయణుండు జగదా
ధారుండగు నీశ్వరుండు, దలపనతనికిన్
లేరెందుసములు నధికులు
ధీరోత్తముడతడు నద్వితీయుండగుటన్'' (ఆం.మ.భాగ. 4-579)

నారాయణుడు జగత్తుకు ఆధారమైన భగవంతుడు. ఆయనతో సమానులు కాని, ఆయన కంటే అధికులు లేరు. ఆయన మహాధీరుడు, అద్వితీయుడు. పృధు చక్రవర్తి ఉత్తమ భాగవతుడు. రాజ్యగర్వం లేనివాడు. తపోధనులను, అతిథులైన ఋషులను, మునిపుంగవులను గౌరవించి ధర్మ బద్ధమైన పాలన చేస్తు సమస్తజనుల మన్ననపొందెను.

''ఏను నీలోకవినుతానంబునెల్లను
శాసించి భూ ప్రజాసంతతులను
దత్తద్విహిత వృత్తిదానంబులను జేసి
రక్షింప వివిధ మర్యాద దప్పి
పోకుండ నిలుపుటకై కమలజుచే ని
యోగింపబడితి, నిట్లొనరియుండ

అట్టి ప్రజాపాలనాద్యనుష్ఠానవ
శంబునఁబ్రాక్కర్మ సాక్షియగు యీశు
డెట్టివానికి సంతుష్టినెసగుచుండు
నట్టి వానికి నే లోకమంద్రుబుధులు
కామదుఘములునైనలోకములునాకు
సరవిగలగుననుష్ఠాన పరుడనగుట" (ఆం.మా.భాగ. 4-569)

పృథు చక్రవర్తి నిగర్వి. తాను విష్ణుమూర్తి కృపచే రాజుగా నియమించబడ్డానని, ధర్మాన్ని రక్షించడం, లోకరంజకంగా పరిపాలిస్తు రాజ్యప్రజలకు తగిన వృత్తులను సమకూర్చడం తన ధర్మంగా భావించెను. ధర్మ బద్ధమైన పాలన నాశించే రాజులకు ఎటువంటి పుణ్యలోకాలు లభిస్తాయో, కర్మ సాక్షి భగవంతుడు తనకు అట్టి పుణ్యలోకాలను సదాచారపరుడునైన తనకు అనుగ్రహిస్తాడని భావించెను.

**8. సేవ :**

సేవా తత్పరతతో భగవంతు సేవించి తరించిన ధన్యులలో ప్రముఖులు అక్రూరుడు, ఉద్ధవుడు. అక్రూరుడు క్రూరుడైన కంసునికి మంత్రి. కంసుని దుర్మార్గాలు అలవరుచుకోకుండా హరిసేవాపరుడై, సద్గుణసంపన్నుడై కాలం గడిపెను. కోమలమైన మనస్సు, వినయసంపన్నమగు ప్రవర్తన, గుణవరేణ్యమైన చిత్తముతో అతడు సార్థక నామధేయుడు. బలరామకృష్ణుల పరాక్రమం అక్రూరునికి తెలుసు. అతనికి వారిపై అపారమగు వాత్సల్యం, అనన్యమైన భక్తి కలదు. కంసుడు బలరామకృష్ణులను తోడ్కొనిరమ్మని పంపినపుడు భగవంతుడైన కృష్ణు దర్శించి, స్పృశించి, సంభాషించి తోడ్కొని వచ్చే భాగ్యము తనకు కలిగినందుకు పరమానంద భరితుడైనాడు. సంధ్యావార్చుటకు జలమును స్పృసించినపుడు నీటిలో తనబింబముకు బదులుగా బలరామకృష్ణుల ప్రతిబింబము కనిపించింది. భగవంతుడు బింబము. జీవుడు ప్రతిబింబము. కృష్ణుడు బింబము, అక్రూరుడు ప్రతి బింబము. కీటకం భ్రమరము చుట్టూ తిరిగి భ్రమరముగా శేషించినట్లు అక్రూరుడు కృష్ణుని సేవించి కృష్ణునిగానే శేషించెను. కృష్ణుడు తన ఆంతరంగిక సమస్యలను అక్రూరుడు, ఉద్ధవునితో సంప్రదించి వారి సేవలు వినియోగించుకొనెను. కృష్ణుని అక్రూరుడు కంసుని వద్దకు (మధురకు) తొడ్కొని వెళ్ళినప్పుడు గోపికలనిందలను తాను భరించెను.

"అక్రూరుండని పేరుపెట్టుకొని నేడస్మన్మనోవల్లభుం
జక్రిన్ మాకడబాపికొంచునరుగం చర్చించియే తెంచినా
డక్రూరుండటక్రూరుడీతడు నిజంబక్రూరుడౌనేనిని
ర్వక్రత్వంబున గృష్ణుబెట్టి తనత్రోవంబోవ విచారింపడే" (ఆం.మ.భాగ. 10-121)

అక్రూరుడని పేరు పెట్టుకున్న క్రూరుడు ఇతడు. ఈ రోజు కృష్ణుని మా వద్ద నుండి దూరము చేసి తీసుకొని వెళ్తున్నాడు. నిజంగా ఇతడు అక్రూరుడైతే కృష్ణుని మా వద్దనే పెట్టి వచ్చిన త్రోవనే తిరిగి వెళ్ళవచ్చుకాదా అని గోపికలు అక్రూరుని నిందించిరి.

"నీలోన లేని చోద్యములు/లే
లోకములందు జెప్పరీశ్వర! నీటన్,
నేలన్, నింగినిదిక్కుల,
నీలోచోద్యంబులు లెల్లనెగడు మహాత్మ. కృష్ణస్తుతి" (అం.మ.భాగ. 10-1241)

ఓ ఈశ్వరా! నీలోలేని అద్భుతాలు ఈ లోకాలలో ఎక్కడున్నాయి? నీళ్ళలో, నేలలో, ఆకాశంలో, దిక్కులలో అన్నిచోట్లనీ అద్భుతాలే. ఈ సృష్టిలో సమస్త అంశాలలో భగవంతుని అక్రూరుడు దర్శించెను.

"ఏపుణ్యాతిశయ ప్రభావమునన్యోయీజన్మమందిక్కడన్
నీపాదంబులు గంటి నిన్నెఱిగితిన్ నీవుంగృపాళుండవై
నాపైనర్మలిజేసి మాన్పదగవే నానాధనాగారకాం
తా పుత్రాదులతోడి బంధనము భక్తవ్రాతచింతామణి".(ఆం.మ.భాగ. 10-1248)

కృష్ణుని పాదాలను దర్శించడం తన పుణ్యము వలన జరిగిందని, అది తన భాగ్యమని దయతో తనను సంసార బంధాలనాల నుండి, ఐహిక వాంఛలనుండి దూరముచేసి మోక్షప్రాప్తి కల్గించమని అక్రూరుడు ప్రార్ధించెను.

**9. ఆత్మలో నెఱుక :**

ఈ భక్తిభావాన్ని ఆత్మజ్ఞానం అంటారు. ఆత్మజ్ఞానం భక్తునకు క్రమపరిణిచేత హస్తగతమవుతుంది. బలిచక్రవర్తి, భీష్ముడు మొదలైనవారు ఆత్మజ్ఞాన భక్తులు, బలిచక్రవర్తి విష్ణువిరోదిగా ఉంటూ రాజ్యపాలన చేసి క్రతువును నిర్వహించెను. వామనుడు మూడడుగుల నేల యాచించిగా అందుకు అంగీకరించెను. రాక్షస గురువు వామనుడు మూడడుగులతో ముల్లోకాలను ఆక్రమిస్తాడని. రాజ్యాన్ని వంశాన్ని కాపాడమని, మూడడుగుల నేల ఇవ్వవద్దని దీని వలన ఏ పాపము అంటని వారిజాక్షులందు వివాహం, ప్రాణవిత్తమానభంగములో బొంకవచ్చని అఘము ప్రాప్తించదని శుక్ర నీతిని చెప్పెను. జ్ఞానియైన వారు ఆత్మగ్లాని కంటే ధర్మాగ్లానికి, సత్యగ్లానికి భయపడతారు. అందుకే చేసిన వాగ్దానాని కట్టుబడి ఉంటారు.

"కారేరాజులు? రాజ్యముల్‌గలుగవే? గర్వోన్నతింబొందరే?
వారేరి?సిరి మూటగట్టుకొనిపోవంజాలిరే? భూమిపై
బేరైనంగలదే? శిబిప్రముఖులుంబ్రీతిన్‌యశఃకాములై
యీరేకోర్కెలు? వారలన్ మఱచిరేయిక్కాలమున్ భార్గవా!" (ఆం.మ.భాగ. 8-590)

బలిచక్రవర్తి సత్యసంధుడు. రాజ్యము అశాశ్వతమని కీర్తి శాశ్వతమని ఎంతోమంది రాజ్యగర్వంతో మరిణించారని, సంపదను మూటగట్టుకొనిపోలేదని శిబి మొదలైన చక్రవర్తులు తనకు ఆదర్శమని పలికెను.

"ఆదిన్ శ్రీసతికొప్పుపై దనువుపైనంసోత్తరీయంబుపై
బాదాబ్జంబులపై, గపోలతటిపై, బాలిండ్లపై నూత్నమ
ర్యాదంజెందుకరంబు క్రిందగుట మీదైనాకంరబుంటమేల్
గాదే? రాజ్యము గీజ్యమున్‌సతతమే? కాయంబు నా పాయమే. (ఆం.మ.భాగ. 8-592)

శ్రీమహాలక్ష్మి శరీరమును స్పృశించు పవిత్రమైన విష్ణుమూర్తి హస్తం తన హసంత కిందకు చేరి యాచించుట తన భాగ్యమని, ఐహిక బోగలాంఛనాలు అశాశ్వతమని పలికెను.

"నిరయంబైన, నిబంధమైన, ధరణీ నిర్మూలనంబైనదు
ర్మరణంబైన కూలాంతమైన నిజమున్‌రానిమ్ము కానిమ్ము పో
హరుడైనన్, హరియైన నీరజభవుండ భాగ్యతుండైననౌ
దిరుగన్ నేరదునాదు జిహ్వవినుమా ధీవర్య! వేయే టికిన్.(ఆం.మ.భాగ. 8-593)

కులము నాశమైన, రాజ్యము పతనమైన, దుర్మరణము వచ్చిన దానము కోరినది బ్రహ్మ, విష్ణువు ఎవరైనకాని నేను సత్యమునకు కట్టుబడి ఉంటాను. ఆడిన మాటను తప్పనని దానము చేసెను. కారణం ఆత్మజ్ఞానం.

భీష్ముడు ఆత్మజ్ఞానం కలవాడు. ఆత్మజ్ఞానంతో భగవంతుని సదాసేవించి ధర్మబద్ధుడై జీవించి పరమాత్మునిలో ఐక్యము చెందెను.

"ఒక సూర్యుండు సమస్తజీవులకు దానొక్కొక్కడైతోచుపో
లికనేదేవుడు సర్వకాలము మహాలీలన్ నిజోత్పన్నజ
న్యకదంబంబుల హృత్సరోరుహములన్ నానావిధానూనరూ
పకుడై యొప్పుచుండునట్టి హరినేబ్రార్థింతుశుద్ధుండనై" (ఆం.మ.భాగ. 1-227)

భీష్ముడు పరిశుద్ధితో ఒకేసూర్యుడు సమస్త జీవుల హృదయాలలో తాను ఒక్కొక్కడుగా కనిపించేటట్లు- ఏ దేవుడు సర్వకాల సర్వావస్థలలో శాశ్వతమై వెలుగొందుతాడోఅట్టి భగవంతుని ప్రార్థిస్తున్నాని పలికెను.

**10. సంకీర్తనము :**

సంకీర్తనము అనగా నిరంతరము హరినామాన్ని స్మరించి తరించడం, ప్రహ్లాదుడు సంకీర్తన భక్తుడు, గోపికలు, నారదు సంకీర్తన భక్తులు.

ప్రహ్లాదుడు తన తండ్రియైన హిరణ్యకశిపుడు వారించినా, విష్ణునామస్మరణ చెయ్యవద్దని భయంకరంగా శిక్షించినా లెక్కచేయకుండా హరినామ సంకీర్తన నిరంతరము కావించి హరికృపవడసి కృతార్థుడయ్యెను.

"పానీయంబులు ద్రావుచుంగుడుచుచున్-భాషించుచున్హాసలీ
లా నిద్రాదులు చేయుచుం దిరుగుచున్ లక్షించుచున్ సంతత
శ్రీ నారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాదసం
ధానుడైమఱచెన్ సురారిసుతుడే తద్విశ్వమున్ భూవరా!" (ఆం.మ.భాగ. 7-123)

ఓ రాజా! నీ కుమారుడు నీళ్ళు త్రాగేటప్పుడు, నిద్ర పోయేటపుడు, తిన్నపుడు, మాట్లాడినపుడు, నవ్వేటపుడు ఏమరపాటు లేకుండా శ్రీ హరిధ్యాన నిమగ్నుడై ఈ ప్రపంచాన్నే మరిచిపోతున్నాడని ప్రహ్లాదుడు గురించి గురువులు చెప్పింది. ప్రహ్లాదుడు ఈ విశ్వాన్ని మరిచి పోవుటకు కారణం నిరంతర హరినామ సంకీర్తన.

"అజ్ఞుల్ కొందరునేము దామనుచుమాయంజెంది సర్వాత్మకుం
బ్రజ్ఞాలభ్యు దురన్వయ క్రమములన్ భాషింపగా నేరరా
జిజ్ఞాసాపథమందు మూఢులు గదాచింతింప బ్రహ్మదివే
దజ్ఞుల్ తత్పరమాత్ము విష్ణునితరుల్ దర్శింపగా నేర్తురే?" (ఆం.మ.భాగ. 7-129)

ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశపునితో చెప్పిన విషయమిది. ఓ తండ్రి కొందదు అజ్ఞానంలో పడి తాము వేరు, పరులు వేరు అనే మాయభ్రాంతిలో ఉంటారు. దీనివలన సర్వాత్మకుడైన భగవంతుని ఎంత తెలివి, పాండిత్యము ఉపయోగించిన కూడా తెలుసుకోలేరు. పరమాత్ముడైన విష్ణుమూర్తిని గూర్చి బ్రహ్మవంటి వేదవిజ్ఞాన మూర్తులే తెలుసుకోలేరు. ఒక సామాన్యులు విష్ణుమూర్తిని ఏ విధంగా దర్శించగలరు.

ఈ విధంగా భాగవతంలో ఎల్లపుడు హరినామ సంకీర్తనచేయు వాడు ప్రహ్లాదుడు.

భాగవంతంలో గోపికలు కూడా నిరంతర విష్ణునామ సంకీర్తనచే చరుతార్థులైనారు. గోపాల బాలకునియందు మరులుగొని పిల్లలు, భర్తలు, అత్తమామలను విడనాడి రాసక్రీడా మానసులై తదేక సంకీర్తనముగావించిరి. చివరకు కృష్ణుడు దూరమైనపుడు తదేకంగా విలపించిరి.

"నల్లనివాడు పద్మనయనంబులవాడు గృపారసంబు పై
జల్లెడువాడు మౌళిపరిసర్పితపింఛమువాడు నవ్వురా
జిల్లెడుమోము వాడొకడు చెల్వలమానధనంబు దెచ్చినో!
మల్లియలార! మీపొదల మాటున లేడుగదమ్మ చెప్పరే!" (ఆం.మ.భాగ. 10-1-1012)

నల్లని రూపాన్ని కలిగి, కృపారసము వెదజల్లి, పింఛముతో కూడిన కృష్ణుడు మా మానధనాలను దోచుకున్నాడని అటువంటి కృష్ణ ఇప్పుడు ఎక్కడున్నాడు అని ప్రకృతిలో పరవశిస్తు ఆ ప్రకృతినే గోపికలు ప్రశ్నిస్తున్నారు కాబట్టి గోపికలు నిత్యసంకీర్తన భక్తులు.

**11. చింతన :**

భాగవత భక్తి మార్గాలలో చివరి మెట్టు చింతన. సత్యము మొదలైన ఎనిమిది అంగములు చింతనతో పర్యవసించి, చింతనతోనే భక్తునకు భగవంతునకు గల సంబంధము అవిభాజ్యము కావించును. రుక్మిణీదేవి నిరంతరమగు హరిచింతనచే అనేక కష్టాలు దాటి అతనినే చేపట్టినది. రుక్మిణీ ద్వారకలో గల కృష్ణునికి పంపిన బ్రాహ్మణ సందేశమిది.

"ఏ నీగుణములు గర్ణేంద్రియంబు సోక,
దేహతాపంబులు దీఱిపోవు
నేనీ శుభాకారమీక్షింపగన్నుల
కఖిలార్థలాభంబులు గలుగుచుండు
నేనీ చరణసేవలే ప్రొద్దుచేసిన
భువనోన్నతత్త్వంబు బొందగలుగు
నేనీలసన్నామ మే ప్రొద్దుభక్తితో
దడవిన బంధసంతతులు వాయు
అట్టి నీయందు నాచిత్తమనవరతము
నచ్చియున్నది నీయాననానలేదు
కరుణజూడుము కంసారి!ఖలవిదారి!
శ్రీయుతాకార! మాననీచిత్తచోర!" (ఆం.మ.భాగ. 10-1-1701)

భగవంతుడైన కృష్ణుని గుణాలు చెవులను తాకిన వెంటనే దేహతాపము తీరిపోవును. అతని రూపాన్ని చూస్తే కన్నులకు ఫలితం సిద్ధిస్తుంది. పాదాలను సేవిస్తే మోక్ష ప్రాప్తి కలుగును, అతని శుభ నామాన్ని పాడితే సంసార బంధాలు తొలిగిపోతాయని అట్టి భగవంతునిపై నిరంతరం తన చిత్తమును రుక్మిణీ నిల్పెను.

"ఘనులాత్మీయ తమోవృత్తికొఱకై గౌరీశుమర్యాదనె
వ్వని పాదాంబుజతోయమందుమునంగన్ వాంఛింతురే
యనుకంపన్ విలసింపనేని నట్టి నీ వ్రతచర్యన్నూఱుజన్మంబులన్
నినుజింతించుచుబ్రాణముల్ విడిచెదన్ నిక్కంబు ప్రాణేశ్వర." (ఆం.మ.భాగ.10-1-1707)

కన్యగా రుక్మిణి కోరుకున్నది తమోని వృత్తి. దానికై ఆదిశంకరాచార్యాది మహాత్ములు శ్రీహరి పాదాలను ఆశ్రయించారు. అందుకొఱకు నూఱుజన్మలైన పొంది అతని కరుణనను పొందుతానని రుక్మిణీ చెప్పెను.

ఇవి భాగవతంలో చెప్పబడిన నవవిధ భక్తి మార్గాలు. ఈ భక్తి మార్గాలు భక్తుడు భగవంతుని చేరుటకు సాధనాలు. కాని వీటితో పాటు మరికొన్ని మార్గాల ద్వారా భగవంతుని భక్తుడు చేరవచ్చునని నారదుడు ధర్మజునితో పలికెను.

"కామోత్కంఠ గోపికల్, భయమునం గంసుండు వైరిక్రియా,
సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్, సంబంధులై వృష్ణులున్
ప్రేమన్ మీరలు, భక్తినేము, నిదె చక్రింగంటి మెట్లైనను
ధ్యామ ధ్యాన గరిష్టుడైన హరిజెందన్ వచ్చు దాత్రీశ్వరా!" (ఆం.మ.భాగ. 7-18)

ఓ ధర్మరాజా! మన్మథ వికారంతో గోపికలు, ప్రాణ భయంతో కంసుడు, విరోధంతో శిశుపాలుడు మొదలైన రాజులు, దాయాదులు అయ్యి యాదవులు, బంధుప్రీతితో మీరు భక్తితో మేము నిరంతర విష్ణు స్మారణ చేసి విష్ణు సాయుజ్యం పొందామని భాగవతంలో ధర్మరాజుకు నారదుడు చెప్పబడింది. పైన చెప్పబడిన నవవిధ భక్తి మార్గాల ద్వారానే కాకుండ అనేక మార్గాలలో భగవంతుని భక్తుడు చేరవచ్చును.

**12. ముగింపు :**

ఏ మానవుడైన సాధారణంగా కోరుకొనేది ఇహలోక సుఖం. ఈ లోకంలో మానవుడు సుఖంగా జీవించుటకు చేయు ప్రయత్నమంతా అతని కర్మ పరిధిలో వస్తుంది. ఇహలోక సుఖమే అతని అభ్యుదయం. పరలోక సుఖాన్ని నిశ్రేయసమాంటారు. మానవుడు విహిత కర్మలనాశ్రయించి, నిషిద్ధ కర్మలను త్యజించి జీవన యాత్ర సాగించి ఇహము నుండి పరలోకానికి చేరుకుంటాడు. కర్మాచరణ భకిసాధన వాటికి ఊతకర్రలు. చివరకు మానిషికి మోక్షప్రాప్తిని కలింగేవి కర్మ, భక్తి, జ్ఞాన మార్గాలు. ఇటు కర్మను, అటు జ్ఞానాన్ని చీలవలె కలిపేది భక్తి. ఈ భక్తి మార్గం మాధవు నకు, మానవునకు మధ్య అగాధమును పూడ్చుడానికి వంతెన వంటిది. ఇహమందు మానవుడు చేసే కర్మలకు, మానవుడు సంపాదించిన జ్ఞానన్నికి ఒక అనుసంధానం భక్తి. భక్తిలేని కర్మ నిష్కామమైన దానికి అర్థం లేదు. కర్మవల్లనే మోక్షం సిద్ధించుట అసంభవం. కర్మకు దైవ భక్తి జోడించినప్పుడు అది జ్ఞానంగా పరిణమించును. కాబట్టి జ్ఞానంలో భక్తి భాగమే. జ్ఞానము ఒక దేహమైతే అందు ప్రవహించే రక్తం భక్తి. రక్త ప్రసారం ప్రాణపోషణకు ఎంత అవసరమో, భక్తిరస ప్రసారం జ్ఞానపోషణకు అంతే అవసరం. భక్తిలేనిదే జ్ఞానం లేదు. కాబట్టి భాగవత భక్తులు విహిత కర్ములై, జ్ఞానార్జన సంపన్నులై ఆత్మసాక్షాత్కారం పొంది చివరకు భక్తి మార్గం ద్వారా భగవంతుని చేరుకున్నారు.

**పాదసూచికలు :**

1. విష్ణుపురాణం, అధ్యాయం 6, శ్లో॥576.
2. విష్ణుపురాణం.
3. ఆదిశంకరాచార్యులు, శ్రీ వివే.చూ.అదిశం, శ్లో॥32.
4. భగవద్గీత, జ్ఞాన విజ్ఞానయోగం, 7, శ్లో॥16.
5. ఆంధ్ర మహాభాగవతం, పోతన.

**ఆధార గ్రంథాలు :**


1. పోతన భాగవత నీరాజనం - టి.టి.డి. ప్రచురణ
2. భాగవతానుశీలం - ధూళిపాళ శ్రీరామమూర్తి
3. భాగవత ఉపన్యాసాలు, తెలంగాణ ఆకాడమీ ప్రచురణ
4. శ్రీమాద్భాగతం శ్రీధరీయ వ్యాఖ్య.
5. ఆంధ్ర మహా భాగవతం - బమ్మెర పోతన.
6. ఆంధ్ర భాగవత విమర్శనము - డా॥ప్రసాదరాయ, కులపతి.
7. భాగవత రహస్యం - ఎక్కిరాల కృష్ణమాచార్యులు
8. ఆంధ్ర వాఙ్మయం కృష్ణ కథ - డా॥ధారా రామనాధశాస్త్రి
9. ఆంధ్ర మహాభాగవతోపన్యాసాలు - పుట్టపర్తి నారాయణాచార్యులు


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** https://www.bhavaveena.com/



# తెలంగాణ జానపద కళలు - తెలంగాణ ప్రజల సాంస్కృతిక వికాసం

నిదానకవి నిర్మల
సంస్కృత అధ్యాపకురాలు, బిజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నారాయణగూడ, హైదరాబాద్.
చరవాణి : 8639684536; ఇ-మెయిల్ : nirmala.ravi99@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

పూర్వకాలంలో పల్లెటూర్లనే జనపదాలు అనేవారు. జానపదాల్లో నివసించే వారినే జానపదులు అంటారు. జన వ్యవహారంలో వీరిని గ్రామీణులు అని కూడా పిలుస్తారు.

జానపదులు ప్రదర్శించే కళలనే జానపద ప్రదర్శన కళలు అంటారు. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయ పనులు చేసేటప్పుడు శ్రమ తెలియకుండా అనేక జానపద గీతాలను ఆలపిస్తారు.

**వ్యవసాయానికి సంబంధించిన పాటలు :**

- నాట్ల పాటలు
- కలుపు పాటలు
- కోతల పాటలు
- దంపుడు పాటలు

ఇవి కాకుండా పండుగ సందర్భాల్లో ప్రదర్శించే సామూహిక కళలు కూడా ఉన్నాయి, ఉదాహరణకు :

- బుర్రకథలు
- కోలాటాలు
- చెక్క భజనలు
- తుపాకీ రాముడు
- వీధి నాటకాలు
- బైండ్ల కథలు

- జంగం కథలు
- ఒగ్గు కథలు

జానపద బిక్షక కులాలు ప్రదర్శించే కళలనే జానపద కళలు అంటారు. అనేక కులాల ప్రజల సమాహారమే తెలంగాణ. ఇక్కడ బైండ్లు, పిచ్చగుంట్లు, బుడగజంగాలు, గంగిరెద్దులవారు, చిందులు, ఒగ్గుకథకులు మొదలైనవారు తమతమ కళలను ప్రదర్శిస్తారు.

**ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం**

తెలంగాణ ప్రజల సాంస్కృతిక వికాసంలో జానపద కళల ప్రాముఖ్యతను వివరించడం.

**కీలక పదాలు :**

**పండుగలు – జాతరలు – ఉత్సవాలు – విషయ వివరణ**

**1. తెలంగాణ – వ్యవసాయ ప్రధాన రాష్ట్రం**

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ప్రధాన రాష్ట్రం. ప్రజలంతా వ్యవసాయ సంబంధమైన పండుగలను పూర్వం నుంచే ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ వచ్చారు. పంట కోతల తర్వాత లభించే విరామ సమయంలో వారు బుర్రకథలు, జంగం కథలు, భాగవతాలు వంటి జానపద ప్రదర్శన కళలను ఆస్వాదించేవారు.

**2. వ్యవసాయ సంబంధ పండుగలు**

వ్యవసాయ పండుగల్లో ముఖ్యంగా సంక్రాంతి సందర్భంగా అనేక జానపద భిక్షక కులాల వారు తమ కళలను ప్రదర్శించి ప్రజల చేత ఇనాములు పొందేవారు.

**ఉదాహరణలు :**

- **గంగిరెద్దులవారు** : గంగిరెద్దుతో విన్యాసాలు చూపించి ఇనాములు పొందేవారు.
- **బుడగజంగాలు, బైండ్లు, చిందులు** : పండుగల సమయంలో ప్రజలను అలరించి బహుమతులు పొందేవారు.

**3. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలు**

తెలంగాణకే ప్రత్యేకమైన పండుగలు

- బోనాలు
- బతుకమ్మ

ఈ రెండు పండుగలు తెలంగాణ సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే ముఖ్య జానపద ప్రదర్శనలు.

జానపద కళలు ఒక తరం నుంచి తర్వాతి తరాలకు సంస్కృతి వారసత్వాన్ని అందజేసే మూలాధారంగా నిలుస్తున్నాయి.

**4. చారిత్రక నేపథ్యం**

తెలంగాణ చరిత్రలో జరిగిన అనేక సంఘటనలు ఈ కళల్లో ప్రతిబింబించాయి.

**ఉదాహరణకు :**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక బుర్రకథలు ఊరూరా ప్రదర్శించబడి ప్రజలను జాగృతం చేశాయి. జానపద కళలు ప్రజల ఐకమత్యానికి, సాంస్కృతిక పునర్జీవనానికి కీలక పాత్ర పోషించాయి.

**బోనాలు**

బోనాల పండుగను "తెలంగాణ గుండె చప్పుడు" అని అంటారు.

ఈ పండుగ ఆషాఢ మాసంలో ప్రారంభమై శ్రావణ మాసం వరకు కొనసాగుతుంది.

**పండుగ ప్రత్యేకత**

- గ్రామదేవతలైన పోచమ్మ, మైసమ్మ, మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు.
- మహిళలు బెల్లం, పెరుగు, అన్నం, కూరగాయలతో కూడిన నైవేద్యాన్ని బోనంగా సమర్పిస్తారు.

**జానపద ప్రదర్శనలు**

- ఊరేగింపులు
- పోతురాజుల నృత్యాలు
- డప్పు వాయిద్యాలు
- కోలాటాలు

ఈ పండుగలో ప్రజలు శివశక్తులను స్మరించుకుంటూ భక్తి ప్రపత్తులతో పాల్గొంటారు. బోనాలు అంటేనే గ్రామదేవతల పండుగ.

**బతుకమ్మ**

బతుకమ్మ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సంస్కృతికి చిహ్నం. ఇది స్త్రీశక్తి, భక్తి, ఐక్యతకు ప్రతీక.

**పండుగ విశేషాలు**

- దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందు అమ్మవారిని ప్రతిష్ఠించి పూజిస్తారు.
- దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ఆడతారు.
- ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.

**ఉపయోగించే పూలు**

తంగేడు, గునుగు, గుమ్మడి, బంతి, చామంతి మొదలైన పువ్వులు. మహిళలు ఈ పూలతో బతుకమ్మను తయారు చేసి దాని చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. చివరిగా బతుకమ్మను చెరువుల్లో లేదా నదుల్లో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ఐక్యతకు చిహ్నం.

## 5. జాతరలు

### 5.1 మేడారం జాతర

- వరంగల్ జిల్లా ఏటూరు నాగారం మండలంలోని మేడారం గ్రామంలో జరుగుతుంది.
- సమ్మక్క - సారలమ్మ జాతర ఆసియాలో ప్రసిద్ధి పొందిన అతిపెద్ద జాతర.
- కోట్లాది భక్తులు ఇక్కడికి వచ్చి దేవతల దర్శనం పొందుతారు.
- దేవతలకు బెల్లం నైవేద్యంగా సమర్పిస్తారు.

### 5.2 ఏడుపాయల జాతర

- మెదక్ జిల్లాలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరుగుతుంది.
- భక్తులు స్వామివారిని దర్శించి మంజీరా నదిలో స్నానం చేస్తారు.
- జాతర సందర్భంగా గ్రామీణ సంస్కృతి, జానపద కళలు, ఊరేగింపులు, ఉత్సవాలు జరుగుతాయి.

### 6. జాతరల ప్రాముఖ్యత

జాతరలు తెలంగాణ ప్రజల భక్తి, ఐక్యత, సాంస్కృతిక వికాసానికి దోహదం చేస్తాయి. జానపద కళలు, నాటకాలు, హస్తకళ ప్రదర్శనలు విస్తృతంగా కనిపిస్తాయి.

### 7. ఉత్సవాలు

**తెలంగాణలో జరిగే ముఖ్య ఉత్సవాలు**

- యాదాద్రి నారసింహుడు బ్రహ్మోత్సవాలు
- ముచింతల్ సమతామూర్తి బ్రహ్మోత్సవాలు
- రాష్ట్ర అవతరణ దినోత్సవం
- గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవాలు

ఈ వేడుకల్లో కూడా జానపద కళల ప్రదర్శనలు విస్తృతంగా జరుగుతాయి. ఇవి తెలంగాణ సాంస్కృతిక కూడలిలా పనిచేస్తాయి.

### 8. ముగింపు

ఈ విధంగా జానపద కళలు తెలంగాణ సాంస్కృతిక పునర్జీవనంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.

గ్రామీణ జీవన విధానానికి, సామాజిక ఐక్యతకు, భక్తి-భావనలకు జానపద కళలు మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి.

**ఆధార గ్రంథాలు**

1. తెలుగువారి జానపద కళారూపాలు - డా. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
2. జానపద కళాసౌరభాలు - డా. భాసాని సురేష్
3. కళా తెలంగాణ - సంపాదకులు : డా. మామిడి హరికృష్ణ

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# తెలంగాణ ఉద్యమ సినీ పాటలు – నందిని సిధారెడ్డి

డా॥. కడివెండి మమత
తెలుగు అధ్యాపకురాలు, బద్రుకా వాణిజ్య మరియు కళల కళాశాల, కాచిగూడ, హైదరాబాద్. మొబైల్ : 9440402691, Email : bccatelugu@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

తెలంగాణ భాషలో ఉన్న పరిమళాన్ని వెలికి తీసిన కవి. పరాయిభాషలోనే కవిత్వం రాయలన్న సాంప్రదాయ సిద్ధాంతానికి స్వస్తి చెప్పి తెలంగాణ యాసను, భాషను శ్వాసించి నాగేటి సాళ్లలో తెలంగాణ భాష విత్తనాలు నాటిన కవి నందినిసిధారెడ్డి. ఆంధ్రభాషనే అసలైన తెలుగు భాష అని చెప్పుకునే వారు, తెలంగాణ భాషను చిమ్మచీకట్లో వదిలేశారు. ఆ చీకట్లో చిక్కుకున్న తెలంగాణ ఆత్మకు వెలుగు దివిటీనందించిన కవి నందిని సిధారెడ్డి. ఆయన నాగేటి సాల్లల్లో నా తెలంగాణ అని రాసినా.. ఇది చరిత్ర ఇది పవిత్ర జన విముక్తి సమరం అని రాసినా... ఒక పువ్వు ఒక నవ్వు అని ప్రేమ పాటలు రాసిన వినసొంపుగా వుంటాయి. నదిపుట్టుబడి వంటి సాహిత్యాన్ని ప్రవాహ ప్రాణహితగా మలిచి నాగేటి చాళ్ళకు మల్లించి ఇక్కడి చెట్లగాలికి మన మట్టి పరిమళాలు అద్దారు. నాలుగున్నర దశాబ్దాలుగా సాహితీ సాగుకే జీవితాన్ని అంకితం చేసి సఫలీకృతులయ్యారు.

**కీలక పదాలు :**

భాష, యాస, తెలంగాణ ఆత్మఘోష, పువ్వు, నవ్వు, మట్టి పరిమళం, నాగేటి సాల్లు...

## 1. ఉపోద్ఘాతం :

నందిని సిధారెడ్డి కలం నుండి అనేక రచనలు జాలువారాయి. భూమి స్వప్నం, సంభాషణ, ప్రాణహిత, ఒక బాధ గాదు, నది పుట్టువడి, ఇక్కడి చెట్ల గాలి మొదలైన కవితా సంపుటాలలో తెలంగాణ ఆత్మ కనిపిస్తుంది. హృదయం, ఆటా కథలు, అలాగే చిత్రకన్ను కథల సంపుటి సమ సమాజాన్ని సజీవంగా చిత్రించాయి. ఇగురం, ఆవర్ధనం మొదలైన వ్యాససంపుటులు తెలంగాణ భాష, సంస్కృతిని సమగ్రంగా విశ్లేషించాయి. ఆధునిక తెలుగు కవిత్వంలో సూర్యుడు, ఆధునిక కవిత్వంలో వాస్తవికత అధివాస్తవికత అనే సిద్ధాంత గ్రంథాలు కవిత్వంపై పరిశోధన చేస్తున్న విద్యార్థులకు ఒక దిక్సూచిగా కనిపిస్తున్నాయి.

**2. తెలంగాణ ఉద్యమ సినీ పాటలు :**

నందిని సిధారెడ్డి పాటలు తెలంగాణ ఆత్మగౌరవానికి, శ్రమ సౌందర్యానికి ప్రతీకలు. ప్రజల యాసే ఆయన శ్వాస. అందుకే నాగేటి సాల్లల్ల నా తెలంగాణ నా తెలంగాణ అంటూ తెలంగాణ ఆర్తిని, ఆకాంక్షను, సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిండు. తన పాటల్లో తెలంగాణ పౌరుషాన్ని పులకింపజేసి తెలంగాణ ఇజాన్ని సగర్వంగా నిలబెట్టిండు.

1977లో షేక్ బాబా అనే గాయకుడి కోరిక మేరకు తెలంగాణ ఉద్యమంలో తన తొలి గీతాన్ని రాశారు. ఈ గీతం తెలంగాణ ఉద్యమాన్ని బలంగా ప్రభావితం చేసింది. ఈ పాటనే ఆర్.నారాయణమూర్తి తన దర్శకత్వంలో వచ్చిన వీరతెలంగాణ అనే సినిమాలో వాడుకున్నారు. ఆయన రాసిన మొదటి గీతం ఉత్తమ సినీ గీతంగా ఎంపికైంది. ఈ పాటకు నందిని సిధారెడ్డి నంది అవార్డు అందుకున్నారు.

> "నాగేటి సాల్లల్ల నా తెలంగాణ నా తెలంగాణ
> నవ్వేటి బతుకుల్ల నా తెలంగాణ నా తెలంగాణ
> పారేటి నీళ్ళల్ల పానాదుల్లల్ల స
> పూసేటి పువ్వుల్ల పునాదుల్లల్ల"

అనే పాట యావత్ తెలంగాణను ఒక ఊపు ఊపిన పాట. మలిదశ తెలంగాణ ఉద్యమ తొలినాళ్లలో ఈ పాటను ఆలపించని మనిషి మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సినీ ప్రపంచంలో కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్న పాట ఇది. అటు పండితులకు ఇటు పామరులకు కూడా అర్థమయ్యే భాషను ఇందులో వాడటం ఈ పాటకు ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. తెలంగాణాలో జరిగే బోనాలు, బతుకమ్మ పండుగ సంస్కృతిని, ఆటపాటలను, శివసత్తుల ఆటలతో పాటు దసరా పండుగను. కూడా సమగ్రంగా ఆవిష్కరించారు. తెలంగాణ వీరత్వాన్ని ఆలపించే కథలను, నిత్యం కష్టించే కర్షకుల శ్రమను, ఉద్యమ వీరుల వీరత్వాన్ని రికార్డ్ చేశారు. అందుకే ఈ గీతం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక.

వీర తెలంగాణ కీర్తిస్తూ సిధారెడ్డి రాసిన పాటను లక్ష్మణ్ మురారి బందూకు చిత్రంలో వాడుకున్నారు. ఇది పూర్తిగా తెలంగాణ చరిత్రను ఆవిష్కరించింది.

> "ఇది చరిత్ర ఇది పవిత్ర అన విముక్తి సమరం
> సాయుధ రైతాంగ పోరు సాహసమే అమరం.
> ఇది చరిత్ర ఇది పవిత్ర జన విముక్తి సమరం
> తెలంగాణ రైతాంగ తెగువ సదా అమరం
> మమకారం విరబూసిన మహామహులు మణులు"

అనే పాటలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. దొర ఆరాచకాల నుండి జనాలను విముక్తి చేయాలని జరిగిన సాయుధ పోరులో కొమురం భీం. చాకలి ఐలమ్మ, రావినారాయణరెడ్డి మొదలైన త్యాగధనుల శౌర్య ప్రతాపాలను గురించి రాశారు.

> "పుడమి పండుగ పువ్వుల జాతర
> మగువల పండుగ మమతల జాతర"

అనే పాటను కొలిమి సినిమాలో నందిని సిధారెడ్డి రాశారు. ఇది తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండుగ అయిన బతుకమ్మను గురించి వర్ణించబడిన పాట. ఇందులో బతుకమ్మ పండుగను పుడమికే పండగగా కీర్తించిన తీరు ప్రత్యేకంగా కనిపిస్తుంది. నా భూమి సినిమాలో సిధారెడ్డి, రాసిన గీతం భూమిని చక్కగా ఆవిష్కరించబడింది.

నా భూమి ననుగన్న నా భూమి
గిరీ హార ఝరీ తార విరీ సిరీ పరివృత్తం

ఈ గీతంలో తెలంగాణ మట్టిని, భూమిని మహోన్నతంగా కీర్తించారు. తెలంగాణ నేల చారిత్రక వైభవాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. వీరాధివీరులను, మహనీయులను తలుచుకుంటూ. వీర తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ అస్తిత్వం పై పాటలు రాసిన సిధారెడ్డి ప్రేమపై, విరహంపై కూడా గీతాలు రాసి విజయం సాధించారు. నిమ్మల శంకర్ దర్శకత్వంలో వచ్చిన జై బోలో తెలంగాణ సినిమాలో ఓ ప్రణయ గీతం రాశారు.

"ఒక పువ్వు ఒక నవ్వు ఉయ్యాలలూగేనా
ఒక నువ్వు ఒక నేను ఊహల్లో తేలేమా
ఊరంత జాతరయ్యే సంబూరమాడేనా
గుండెల్లో తలుపులు గువ్వల్లే ఎగిరేనా"

అంటూ ప్రణయ సౌందర్యాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ అంటే త్యాగాలకు పుట్టినిల్లు. అలాంటిది త్యాగాల మనుషుల మధ్య తపసల మధ్య బతికాను, కష్టసుఖాలు కలిసి ప్రకృతి, బతుకు దిద్దిన పసిడి సంస్కృతి అంటూ రాసిన లైన్లో ఎంతో అర్థం ఉంది అని కందికొండ అంటారు. ఇందులో ఉన్న ప్రధాన విషయం ప్రణయమే అయినా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా రాశారు.

"చెలియా చెలియా విడిపోకె
కలలా కదలే విడిచి మనలేనే అలలా"

అంటూ ప్రేయసీప్రియుల విరహ వేదనను చక్కగా వర్ణించారు. ఈ పాట టూ కంట్రీస్ సినిమాలో సిధారెడ్డి రాసినది.

ఇంత అద్భుతమైన సినీ గేయాలు అందించిన నందిని సిధారెడ్డి పేరు వెనక ఒక ఆసక్తికరమైన అంశం ఉంది. నందిని సిధారెడ్డి అసలు పేరు నర్ర సిధారెడ్డి. ఆయన కవిత్వం రాస్తున్న రోజుల్లో నర్ర సిధారెడ్డి పేరుతో నలుగురు వ్యక్తులు ఉండేవారు. పేరు విషయంలో గందరగోళం ఏర్పడింది. నర్ర అంటే ఎద్దు. దానిని నంది అన్న తేడా రాదు. అంతేకాక నందితిమ్మనలా వినూత్నంగా కూడా ఉంటుందని తన పేరులో నంది కలుపుకొని కొన్ని రోజులు కవిత్వం రాశారు. అయితే సిద్ధిపేట కవి పండితుడైన ఉమాపతి పద్మనాభశర్మ నంది అంటే నిండుగా లేదని నందికి "ని" జోడించాడు. దాంతో నందిని సిధారెడ్డి అయ్యాడు.

### 3. ముగింపు :

నందిని సిధారెడ్డి రాసిన గీతాలు అన్నింటిలోనూ తెలంగాణ ప్రజల భాషకు పట్టం గడుతూ, సినీ తెరపై ఆవిష్కరించారు. సినీ గేయాలలో ఆయన రాసిన ప్రతీ వాక్యం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలుగా చరిత్రలో నిలిచిపోతాయి. తెలంగాణ ఉద్యమ కోణంలోంచి రాసిన పాటలే ఆయనను ప్రఖ్యాత సినీ రచయితగా నిలబెట్టాయి. ఆయన రాసిన పాటలు కొన్ని అయినా గంగిగోవు పాలు గరిటడైన చాలు అన్న చందంగా ప్రసిద్ధి చెందాయి. పాట ద్వారా తెలంగాణ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాలనే ఉద్దేశ్యమే ఆయనను పాటలు రాయడానికి పురిగొల్పింది. పాటను ఆయుధంగా చేసుకుని బలమైన ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నం చేసి సఫలీకృతులయ్యారు.

**ఆధార గ్రంథాలు :**

1. నాగేటి సాల్లల్లో నా తెలంగాణ- నందిని సిధారెడ్డి. 2. తెలంగాణ సినీగేయ వైభవం - డాక్టర్ కందికొండ.
3. సాక్షి, 25 నవంబర్ 2019.

★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# అతడు అడవిని జయించాడు నవల - పాత్ర చిత్రణ

డా॥. దొప్పలపూడి సుజాత
తెలుగు లెక్చరర్, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, యర్రగొండపాలెం, మార్కాపురం జిల్లా.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.A.O) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**కథా సంగ్రహం :**

తెలుగులో ప్రసద్ధి చెందిన నవలల్లో డా॥. పెనుమూరు కేశవరెడ్డి గారు రచించిన "అతడు అడవిని జయించాడు" అనే నవల ఒకటిగా చెప్పవచ్చు. ఈ నవల అంత ప్రసిద్ధి చెందడానికి కారణం సమాజంలో సామాన్య మానవుడు బ్రతుకు బండిని నడపడానికి అనునిత్యం, అనుదినం ఎదురయ్యే సమస్యల్ని, బీదవారి భారమైన బ్రతుకుల్ని రచయిత చెప్పన విధం. పేదవాడైన ఒక పందుల కాపరి ఒక రాత్రంతా అడవిలో గడిపిన తీరును, అతని ఆవేదనను రచయిత కన్నులకు కట్టినట్లు చెప్పిన తీరు పల్లె జీవన విధానం, అందునా వెనుకబడిన జాతుల బ్రతుకు పోరాటం పాఠకుని ఆలోచింపజేస్తుంది. 60 సంవత్సరాలున్న ముసలి కామందు రాత్రంతా పోరాడి చివరకి వట్టి చేతులతో ఇంటికి వచ్చి పడిపోయిన తీరు అయ్యో! పేదవారి బ్రతుకు అంతేగదా అని బాధ కలుగుతుంది. అంతా పోగొట్టుకున్నా అతని మనో నిబ్బరాన్ని చూస్తూ అచ్చెరువు కలుగుతుంది. అతను పోరాడి ఓడినా మళ్లీ జీవనం కొనసాగిస్తాను అనుకోవడం నిరాశ నిస్పృహలో ఉన్న అతనిలా ధైర్యంగా జీవించాలి అని కేశవరెడ్డి గారు ఈ నవలకి 'అతను అడవిని జయించాడు" అని పేరు పెట్టారు. కారణం సమస్తం కోల్పోయి నిరాశ, నిస్పృహలు తనను అలుముకున్నా దుఃఖ సాగరంలో మునిగినా, వయస్సు మళ్ళిన స్థితిలో అతని ఆత్మస్థయిర్యం మనల్ని అబ్బురపరుస్తుంది, ధైర్యాన్నిస్తుంది. ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా మానవుడు నిలదొక్కుకొని జీవించాలని చెప్పే గొప్ప నవల ఇది. అందుకే అంత ప్రజాదరణ పొందిందని చెప్పవచ్చు.

**కీలక పదాలు :**

| | | |
|---|---|---|
| నలుగురు | : | పందిపిల్లలు |
| హుచ్, హుచ్ | : | పందులను తోలే విధానం |
| సుక్క పంది | : | పందుల జాతిలో ఒక రకమైనది |

ఓరంతసేపు : కొంత సమయం
రాబందులు : కళేబరాలపై వ్రాలే పక్షులు
స్వస్తి :ముగింపు

**1. ప్రవేశిక :**

**1.1 కవి పరిచయం :**

డా॥. పెనుమూరు కేశవరెడ్డి చిత్తూరు జిల్లాలోని తులపుల పల్లె గ్రామంలో 10-3-1946లో జన్మించారు. తండ్రి రంగారెడ్డి మధ్య తరగతి రైతు, తల్లి సాధారణ గృహిణి, ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే కొనసాగించి ఉన్నత విద్యను తిరుపతిలో చదువుకున్నారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయములో ఎం.బి.బి.యస్. పూర్తిచేసి పి.జి. వెల్లూరులోని క్రిస్టియన్ కళాశాలలో పూర్తిచేశారు. నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లిలో వైద్య అధికారిగా పనిచేశారు. ది. 13-2-2015న అనారోగ్యంతో కాలం చేశారు. వీరు వృత్తిరీత్యా డాక్టరే అయినా మధురాంతకం రాజారాం ప్రభావంతో సాహితీ క్షేత్రంలోకి అడుగుపెట్టి ఎన్నో కథలు, నవలలు రాశారు.

**1.2 రచనా శైలి :**

సమాజంలో కనిపించే వైరుధ్యాలకు కళాత్మకంగా అభివ్యక్తీకరించడం వీరి రచనాశైలిలో కనిపిస్తుంది. వీరి రచనలన్నింటిలోనూ పీడితులు, అంతరానివారు, గిరిజనులు, వివక్షకు గురైన వారు, వారి జీవన పోరాటాలే కథా వస్తువుగా కనిపిస్తాయి. అటువంటి వాటిలో మేటియైన నవల "అతడు అడవిని జయించాడు" ఈ నవల 14 భారతీయ భాషల్లోకి అనువాదం చేయబడింది. 1984లో ఆంధ్రజ్యోతి పత్రికలో 1988లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ నవల పురస్కారం పొంది ప్రచురితమై ప్రజాదరణ పొందింది. ఒక ముసలి పందుల కాపరి తన తప్పిపోయిన పందిని వెతుక్కుంటూ అడవిలో చేసిన సాహసోపేతమైన ప్రయాణం, జీవన పోరాటాన్ని అస్తిత్వవాద కోణంలో అద్భుతంగా చిత్రీకరించారు.

**1.3 నేపథ్యం :**

మంద నుండి తప్పిపోయిన సూడి పందిని వెతుకుతూ 60 సంవత్సరాలు పైబడిన ముసలి వ్యక్తి రాత్రంతా అడవిలో తిరుగుతూ తన మనవడు అడవిలో పడే కష్టాన్ని, తాను పడుతున్న కష్టాన్ని, అడవి జంతువులతో, ప్రకృతితో వారి జీవన పోరాటాన్ని, అతని ఆత్మ స్థైర్యాన్ని రచయిత ఈ నవలలో పాఠకుని కళ్ళు చమర్చే విధంగా చిత్రీకరించారు. ఈ కథ ప్రత్యేకత ఏమంటే ఒక రాత్రి నుండి సూర్యోదయంలోపే జరగడం. ప్రకృతిపై మనిషి సాధించే విజయానికి, మానవుని ఆత్మ విశ్వాసానికి ప్రతీక ఈ నవల. ఇందలి నాయకుడు అనామకుడు. అతనికి పేరు లేదు. ఆ పాత్ర ద్వారా రచయిత సమాజానికి ఎన్నో జీవన పోరాటాలను గుర్తు చేశారు.

**2 విషయ వివరణ :**

డా॥. కేశవరెడ్డి గారు ఈ నవలలో కేవలం రెండే పాత్రలతో మానవ జీవన పోరాట పటిమను చిత్రీకరించారు. 60 సంవత్సరాలు ఉండే ఒక ముసలాయన, అతని మనవడు, వీరిద్దరే ఈ నవల మొత్తంలో పాత్రలు. అందులోను ప్రధాన పాత్ర పేరు లేని ముసలివ్యక్తి నాయకుడుగా కనిపిస్తాడు. ఊరి చివర గుడిసెలో పందులు మేపుకుంటూ జీవన సాగించే ముసలాయన. అతని మనవడు. వారికి 20 పందులున్నాయి. వారి గుడిసెపై తాటాకులు లేవు. మట్టిగోడలు బీటలు వారాయి. ఎండా, గాలి నిత్యం వారినని పలుకరిస్తూ ఉంటాయి. వానా, చలి వారితో దోబూచులాడుతుంటాయని చెప్పవచ్చు.

ఒకరోజు పెద్దాయన మనవడు పందులు మేపడానికి అడవికి వెళ్ళాడు. రాత్రి అవుతున్నా ఇంటికి రాలేదు. కొన్ని దినాల నుండి అనారోగ్యంతో ముసలాయన బాధపడుతున్నాడు. రెండు సుక్క పందుల్లో ఒక పంది ఈని 12 పిల్లల్ని

పెట్టింది. ఆ సంతోషంలో పాటలు పాడుతూ, చింతులు తొక్కి గొంతురాపిడై ప్రానం బాగోక పడుకున్న ముసలివాడు మనవణ్ణి, పందుల్ని వెతుక్కుంటూ అడవికి వెళ్ళాడు. చుక్క పంది తప్పిపోయిందని తెలుసుకొని మనవణ్ణి జాగ్రత్తగా ఇంటికి పొమ్మని చెప్పి రాత్రి సమయంలో అడవిలో పందిని వెదుకుతూ ఎన్నో ఊహలు, సందిగ్దాలు, ఇబ్బందులు, సంఘర్షణలకు లోనౌతూ రాత్రంగా అడవిలో గడిపిన తీరు, పోరాడి ఓడిన పరిస్థితులను రచయిత అద్భుతంగా తెలిపారు.

అనాగరికుడైన ఆ ముసలివాడు ప్రకృతిని, అడవిని తల్లిగా భావించాడు. అడవి అందాలను ఆశ్వాదించాడు. పందిని వెతికే క్రమంలో అడవిలోకి దూరంగా వెళ్ళాడు. మధ్య రాత్రిలో ఒంటరి ప్రయాణం. అది కూడా అడవిలో ఒక ప్రక్క ఆకలి, ఒక ప్రక్క అలసట, మరోవైపు పంది ఏమయ్యిందో? ఏ వార్త చూడవలసి వస్తుందో? అన్న భయం, బెంగ మనస్సుని చుట్టుముట్టాడుతున్నాయి. అనార్యోగం, వయస్సు మళ్ళిన దేహం నిస్సత్తువని కలిగిస్తున్నా తనకు తన పందిపై ఉన్న ప్రేమ అతన్ని అలుపెరగనివ్వడం లేదు.

ఒక కత్తి, ఈటెతో రాత్రంతా అడవిలో పయనిస్తూ ఉన్నాడు. అడవి అందాన్ని చూసి పరితపిస్తున్నాడు. పాము కుబుసం విడవడానికి పడే బాధ, జంటకుందేళ్ళ పయనం, అడుగు ముందుకు పడనివ్వకుండా అడ్డుపడుతున్న పాముపిల్ల, ప్రకృతి ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ ఎంతో మానసిక వేదతో సాగుతున్న అతనికి జంటగువ్వ అరుపులు, గాలిపటం పంది ఈనిన చోటికి నడిపాయి. నక్కల బారి నుండి పందిని కాపాడడానికి చేసే ప్రయత్నంలో తన సొంత పందే అతన్ని బీభత్సంగా కరిసింది. దేహమంతా గాయాలు, రక్తం కారుతుంది. తన చేతిలో ఈటె ఉన్నా దాన్ని ఉపయోగించలేదు. కారణం తను పెంచుకున్న పందిపై ఉన్న ప్రేమ. తన కష్టార్జితం దక్కించుకోవాలనే తపన అతన్ని ఎంత బాధనైనా ఓర్చుకునేలా చేశాయి.

తన శరీరంలో రక్తం ధారలుగా కారుతున్నా, చెట్టు పైకెక్కి పంది పిల్లల్ని ఈనడం చూసి సంబరపడ్డాడు. బాధలో కూడా పాటలు పాడుకున్నాడు. కానీ అతని సంతోషం కొంతసేపటికే కరిగిపోయింది. నక్కలు వచ్చి రెండు పిల్లల్ని నోట కరుచుకుపోయాయి. పంది నక్కలతో పోరాడినప్పుడు గంతులు వేశాడు, సంబరపడ్డాడు, మెచ్చుకున్నాడు. 50 నక్కలు వచ్చి పంది ఈనిన పొదని చుట్టుముడితే వాటి నుండి తన సొత్తుని కాపాడుకోవటానికి దిక్కుతోచని స్థితిలో పందిపైకి ఈటె బలంగా విసిరాడు. తన చేతులతో పెంచుకున్న పందిని చంపుకున్నానని బోరున విలపించాడు. పిల్లలన్నా ఉన్నాయని సంతోషించాడు. పందిని, పిల్లల్ని గంప అల్లుకొని దానిలో పెట్టుకుని తెచ్చుకుందామని తట్ట లేపలేక తోడుంటే బాగుండేది అనుకుని చచ్చిన పందిని అక్కడే వదలి పిల్లల్ని తెస్తూ ఉన్న క్రమంలో రాత్రంతా తిరిగి, తిరిగి అలసిపోయి శరీరం సహకరించక తెల్లవారుతుండగా ఒక మడుగు దగ్గర గుక్కెడు నీళ్ళు తాగి నిద్రించిన క్రమంలో నాలుగు రాబందులు ఎనిమిది పంది పిల్లల్ని పొడుచుకుతిన్నాయి. అతని ఆవేదనకు అంతు లేదు.

**2.2 పాత్ర - చిత్రణ - సజీవ కథ :**

ఏ పందిని కాపాడుకోవటానికి ప్రాణానికి తెగించి సాహసం చేశాడో దానిని పూర్తిగా కోల్పోయాడు. కన్నీటి వ్యధతో గుడిశకి వెళ్ళి బోర్లా పడిపోయాడు. తనని చూసి తన మనవడు బోరున విలపించాడు. అంతా పోయినా తన జీవితం మళ్ళీ మొదలు పెట్టాలి అనుకున్నాడు. ఈ నవలలో 60 సంవత్సరాల ముసలాయన సాహసం, ధైర్యం, ఆత్మ విశ్వాసం గిరిజనులు మరియు ఆటవిక జాతుల జీవన పోరాటాన్ని తెలియజేస్తుంది. ఆటవిక జాతులు ప్రజలు జీవించడానికి అనునిత్యం పడేపాట్లు పాఠకుని ఆలోచింపచేస్తాయి. మిత్రుడి భావించి మెచ్చుకున్న జంటగువ్వ అరుపే తనకు కష్టాన్ని తెచ్చిపెట్టింది. దాని అరుపుకి నక్కలో లోయలో నుండి వచ్చాయని నా మిత్రుడన్న గువ్వనే కత్తితో చంపాల్సిన పరిస్థితి వచ్చింది. మానవ జీవితంలో కొన్నిసార్లు అటువంటి పరిస్థితులు వస్తాయి. గుంట నక్కలు, రాబందుల వంటి మనుష్యులున్న సమాజంలో సామాన్య మానవుని జీవన పోరాట పఠిమ ఈ నవలలో స్పష్టంగా

కనిపిస్తుంది. పేరు లేని ముసలిదాని పాత్ర ద్వారా రచయిత సామాజిక స్థితిగతులను అనాగరికుల జీవన విధానాన్ని వర్ణించిన తీరు అద్భుతం. బీదవాడికి ఆపదలో కూడా సహాయకులు ఎవరూ ఉండరు. ఊరి చివర జీవనం. అడవి జంతువుల పోరాటం ఎంత వ్యధనైనా తన గుండెల్లో దాచుకుంటూ తనకంటూ ఎవరూ లేకపోయినా, తన సొత్తు సంపూర్తిగా పోయినా జీవితం కొనసాగించాలి. మళ్ళీ ప్రారంభించాలి అనుకోవడం గొప్ప ఆత్మస్థయిర్యానికి నిదర్శనంగా నిలిచిన పాత్రగా పేరులేని నాయక పాత్రను సృష్టించి రచయిత ఆ పాత్రకు జీవం పోశారు.

**3. ఉప సంహారం :**

ఒక రాత్రి అడవిలో తన పిల్ల పందుల్ని కాపాడుకోవాలనే తపనతో పందుల కాపరి వయసు మళ్ళిన స్థితిలో పడిన శారీరక, మానసిక సంఘర్షణ, పేదరికం, నిస్సహాయత, దైనందిన పోరాటాన్ని పేరులేని ఒకే ఒక్క ద్వారా కళ్ళకు కట్టినట్టు చూపించారు. అనామకుడైన ఒక పల్లెటూరి పేదవానికి ప్రకృతికి మధ్య జరిగిన నిరంతరం సంఘర్షణకు ప్రతీకగా పాత్ర చిత్రణ చేశారు. ముసలివాడు పందిని, పిల్లల్ని రక్షించుకోలేక విఫలమయ్యానని బాధపడ్డప్పటికి తన సంకల్ప బలం, సాహసంతో అడవిని జయించాడు. ఆకలి వస్తేనే తినడం. ఎంత ఆకలి వేసినా జంట కుందేళ్ళను చంపకూడదనుకోవడం అతని నీతిని నిదర్శనం. ఈ పాత్ర ద్వారా మనం ఎన్నో విషయాలను గుణపాఠాలను నేర్చుకుంటాము. అంత అద్భుతంగా రచయిత పాత్రను తీర్చిదిద్దారు.

**ఆధార గ్రంథాలు :**

1. అతడు అడవిని జయించాడు నవల - డా॥. కేశవరెడ్డి - నవోదయ పబ్లిషర్స్, విజయవాడ.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# గోర్కి మార్గంలో రంగాచార్య నవలా ప్రస్థానం

**డా॥. వి. వి. సుబ్బారావు**
సహాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ), ఖైరతాబాద్.
చరవాణి : 9492030012, మెయిల్ : vvsraovempati@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.A.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

దాశరథి రంగాచార్య రాసిన నవలాత్రయం, చిల్లరదేవుళ్ళు, మోదుగుపూలు, జనపదం వరుసగా నిజాంపాలనలోని అరాచకం, భూస్వామ్య వ్యవస్థ లను తెలియచేశాయి. చిల్లర దేవుళ్ళు, మోదుగుపూలు 1940లకు ముందు, తర్వాత 1948 భారత సమాఖ్యలో నైజాం రాజ్యం విలీనం అయ్యేవరకు కథన నేపథ్యం కాగా, 1948 నుండి 1960 వరకు, తెలంగాణ సాయుధ పోరాటం, తీవ్రవాద ఉద్యమ ఆవిర్భావం వంటి విషయాలను తెలిపారు.ఆయన ఆదర్శం సామ్యవాదం. దాని ఆవిర్భావానికి పడే తపనగా ఈ నవలా త్రయానికి ఉపసంహారంగా వచ్చినదే 'రానున్నది ఏది నిజం'. రష్యన్ రచయిత మాక్సిమ్ గోర్కిలో సామ్యవాద వాస్తవికత,ఆలోచనాశైలి, కథనశైలిని పుణికిపు చ్చుకొన్నట్లుగా సాగుతుంది రచన.. 1951 వరకు సాయుధపోరాట యోధునిగా అజ్ఞాతంలో కాలంగడిపిన రంగాచార్య " చిక్కులోనే మనిషి ఎదుగుతాడు, ఆపదల్లోనే ఉన్నతుడవుతాడు -మని షైనా, జాతైనా అంతే " అని అంటాడు. దానినే నవళ్ల ద్వారా చెప్పాలి అని అనుకున్నాడు.

మాక్సిమ్ గోర్కి వలె అట్టడుగు వర్గాల సంఘర్షణ చిత్రించినా, వారిలోని సాంప్రదాయకత తొలగిపోలేదు.సామజిక గతి, సంప్రదాయకతల ఘర్షణ వల్ల ఏర్పడిన వైరుధ్యాలను,సమన్వయాలను లీనం చేసుకుని 7 దశాబ్దాల కాలాన్ని కథనరూపం ఇచ్చిన వ్యాసుడు, అక్షర వాచస్పతి రంగాచార్య.వాల్మీకి, వ్యాసుడు, గోర్కి, ప్రేంచంద్ ల మేలుకలయిక, మానవతా బింబం రంగాచార్య.. గోర్కి మదర్ మరియు ద లోయర్ డెప్త్, ద్వారా రష్యన్ విప్లవం పూర్వదశలో సమాజిక వాస్తవాలను తెలియ చేస్తే, రంగాచార్య మొదటి రెండు నవలలు నైజామ్ వ్యతిరేకత పోరాటకాలపు కష్టజీవనాన్ని తెలియజేస్తున్నాయి. గోర్కి నవలల విప్లవం, సాంఘిక మార్పు మరియు మనస్తత్వం తెలియచేస్తూ ఉంటాయి. దాశరథి నవలలు అటువంటివే. ఈ సారూప్య వైరుధ్యాల చర్చ చేయటమే ఈ వ్యాస లక్ష్యం.

**కీలక పదాలు :**

సామ్యవాద వాస్తవికత, సాంఘిక మార్పు, సాయుధ పోరాటం, రష్యా విప్లవం, వెట్టి చాకిరీ మొదలైనవి.

## 1. ఉపోద్ఘాతం :

"సాహిత్యం సామాజిక ప్రతిబింబం" అని నిర్వచించారు. బ్రిటీషు అజ్ఞేయవాద,జీవ మరియు మానవ శాస్త్రవేత్త థామస్ హెన్రీ హక్స్లే. 'జగద్ధితార్థంబుగా' ఆధునిక కాలంలో స్వాప్నించి రచించిన రచయితలు కోకొల్లలుగా వున్నారు. రష్యాలోని దోపిడి జార్ పరిపాలన పై విప్లవ పోరాట స్థితిని చిత్రించిన మహా రచయిత మాక్సిం గోర్కి. అమానుష వెట్టిచాకిరిలో మునిగిపోయిన నిజాం పాలనను చిత్రించిన స్వయం ఉద్యమకారుడు దాశరథి రంగాచార్య.

- ప్రపంచంలో, సాహిత్య చరిత్రలలో వివిధ భౌగోళిక సాంస్కృతిక నేపథ్యాల నుండి ఉద్భవించినా, ఒకే విధమైన సామాజక దృష్టిని, మానవతా దృక్పథాన్ని కలగివున్న రచయితలు మనకు కనిపిస్తారు. వారి కోవలోకి వస్తారు. రంగాచార్య గోర్కి.
- ఇద్దరూ తమ రచనల ద్వారా అట్టడుగు వర్గాల జీవనాన్ని, వారి శ్రమను, వారి శ్రమ దోపిడిని, అణచివేతను, వాటికి వ్యతిరేకంగా విముక్తి పోరాటాన్ని అత్యంత వాస్తవికత మరియు విప్లవాత్మక దృక్పథంతో చిత్రకరించారు. రచయితల సాహిత్యం అర్థం చేసుకోవడానికి వారి కాలం నాటి సామాజిక రాజకీయ సాంస్కృతిక నేపథ్యాలను పరిశిలించడం అత్యంత అవసరం.
- రష్యన్ విప్లవ ప్రతిధ్వని గోర్కి రచనలు. 19వ శతాబ్దం చివరిలో మరియు 20వ శతాబ్దం తొలి దశకాల్లో జారిస్ట్ రష్యాలోని నిరంకుశపాలన , పారిశ్రామికీకరణ, పెరిగి పోతున్న శ్రామిక వర్గం (Proletariat) అలజడి, పోరాటాలు నేపథ్యంగా రూపు దిద్దుకున్నాయి.
- రష్యన్ సాహిత్య చరిత్రలో నవ్య భావ కవిత్వ వాదంతో ఆయన రచనలు ప్రారంభం అయ్యి, 20వ శతాబ్దం తొలినాళ్ళలో శ్రామిక వర్గ కవితాధోరణి ( Proletarian Literature) గా బలం పుంజకుని, 1920-30 మధ్యల్లో ఆధునికత/ సామ్యవాద వాస్తవికత/ సామాజిక వాస్తవికత రచనలుగా రూపుదిద్దుకున్నాయి. 1868 సంవత్సరంలో జన్మించిన గోర్కి, 1892 - 1936 మధ్య విస్తృతంగా రచనలు చేసారు. మార్క్సిస్ట్ సోషలిస్ట్ ఉద్యమ కార్యకర్తగా, జార్ ప్రభుత్వ బద్ధ విరోధ బద్ధ విరోధిగా, బోల్షివిక్ విప్లవ సమర్ధకునిగా పేరుపొందారు మాక్సిం గోర్కి.
- జార్ చక్రవర్తుల కాలంలో రష్యాలో అధికారం కేంద్రీకృతం కావడం, భూస్వామ్య వ్యవస్థ కొనసాగతూనే ఉండడం, పారిశ్రామీవాడలలో కార్మికుల దుర్భరమైన జీవనం ఇవే గోర్కి నవలలకు ప్రధాన భూమికలు.
- 1930 నాటికి వికసించిన 'సోషలిస్ట్ రియలిజం'కు పితామహునిగా గోర్కిను భావించి వచ్చు. కేవలం వాస్తవికతను చిత్రకరించడమే కాకుండా, విప్లవాత్మక మార్పు దిశగా నిర్దేశించే పాత్రలు ఆశావాద దృక్పథాన్ని జోడించారు.
- 1905లో, జపాన్తో యుద్ధంలో, రష్యా ఓడి పోయిన తర్వాత వచ్చిన విప్లవం ప్రేరణతో గోర్కి రాసిన నవల 'అమ్మ'. అమ్మ పాత్ర (పెలాజియా నీలోవ్నా) ఒక అణగారిన తల్లి స్థితి నుండి విప్లవ భావజాలాన్ని స్వీకరించి, పోరాటంలో చైతన్యశక్తిగా ఎలా మారిందో చిత్రించారు. నైరాశ్యదశ నుండి చైతన్యస్థితికి మారుతున్న శ్రామికవర్గ సజీవ రూపకాలు వీరి రచనలు
- దాశరథి రంగాచార్య నిరుపేద సంప్రదాయ కుటుంబంలో నైజాం రాష్ట్రంలో జన్మించారు. బాల్యం సంప్రదాయంలో గడచిపోయినా, యువకునిగా ఉద్యమకారుడై, మధ్య వయస్సులో ప్రభుత్వ ఉద్యోగిగా వున్నా సోషలిస్టు సమాజ స్వాప్నికునిగా, మరి జీవనంలో మరల సంప్రదాయ ఆరాధకునిగా వివిధ దశలను తన సుదీర్ఘ జీవనయానంలో అనుభవించారు. 1940 ల కాలానికి నిజాం నిరంకుశ పాలన, రజాకర్ల దురాగతాలు, జాగిర్దారి

మరియు దేశముఖి వ్యవస్థ, వెట్టి చాకిరి వీటి నేపథ్యంలో వీరి రచనలు రూపుదిద్దుకున్నాయి. నిజాం పాలనలో దేశముఖ్లు, జాగీర్దారులు ప్రజల మాన, ధన, ప్రాణాలను ఎలా దోచుకున్నారో, ప్రజలపై వెట్టిచాకిరి భారాన్ని ఎలా నిలిపారో అత్యంత శక్తిమంతంగా చిత్రించారు రంగాచార్య.

- తెలంగాణ సాయుధ పోరాటం, భారత ఆధునిక చరిత్రలో 'సభూతో నభవిష్యతి' ఖ్యాతిని పొందింది. ఆయన స్వయంగా ఈ పోరాటంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమ తాలుకు స్ఫూర్తిని, పోరాట నేపథ్యాన్ని, ప్రజల్లో రగిలించే లక్ష్యాన్ని కలిగి ఉంటాయి వీరి రచనలు
- పాత్రలు తీర్చిదిద్దిన విధానంలో ఇద్దరి రచయితల గొప్పదనం ఇమిడి ఉంది. వారి పాత్రలు కేవలం కల్పిత పాత్రలు కావు. ఆనాటి సామాజిక వర్గాలకు,నాటి చారిత్రక పరిణామానికి ప్రతీకలు. పేదకార్మికుల నివాసాలు, చీకటి నేల మాలిగలు గోర్కి చిత్రిస్తే, దొరల గడీలు, వెట్టిచాకిరి చేసే గ్రామాలు, పేదరికం రంగాచార్య చిత్రంచారు. కర్మాగారాల్లో పని చేసే కార్మికులు, కూలీలు నైరన్ల మొతలో కూరుకుపోయిన దారిద్ర జీవులను గొర్కీ వర్ణిస్తే, మోదుగుపూలలో రంగాచార్య వ్యవసాయ కూలీలు, వడ్డెరలు, మంగళ్ళు, వెట్టిచాకిరి చేసే సహస్రవృత్తుల ప్రజల్ని మన కళ్ళ ముందు నిలిపారు.లోయర్ డెప్త్ నవలలో 'ది యాక్టర్ 'వంటి పాత్రలు తమ కష్టాల్లోనూ, ఆశను,మానవత్వాన్ని కోల్పోకుండా ఉంటారు, లూకా పాత్ర అబద్ధపు ఓదార్పుని, కఠినమైన ఆనాటి సమాజ సామాజిక సత్యాన్ని ఎదుర్కొనే పాత్రగా 'సాటిన్' పాత్ర కనిపిస్తారు. చిల్లర దేవుళ్లలోని వనజ, మోదుగుపుల్లోని జానకి పాత్రలు అణిచివేతకు గురైనప్పటికీ, ప్రేమ, ధైర్యం, పోరాటస్ఫూర్తిని ప్రదర్శిస్తాయి
- ఇద్దరు రచయితలు స్త్రీ పాత్రలకు ఉదాత్తను కల్పించడం వారి వాస్తవిక మరియు అద్భుత సారూప్యత. గోర్కికి అమ్మలోని అమ్మ పాత్ర పిలాజియ నీల్వోవ మోదుగుపుల్లోని జానకి చిల్లర దేవుళ్ళని మహిళా పాత్రలు అత్యంత ముఖ్యమైనవి. నిల్వోవా మొదట్లో భయపడే నిరక్షరాస్యురాలు,సాధారణ గృహిణి,కొడుకు అతని స్నేహితుల పట్ల మొరటుగా వ్యవహరిస్తూ ఉంటుంది. కొడుకు చేస్తున్న విప్లవ కార్యక్రమాల పట్ల క్రమంగా ఆకర్షితురాలై రాజకీయ చైతన్యాన్ని పొంది ఆమె తన నుండి మాతృత్వాన్ని శ్రామిక వర్గం పట్ల ప్రేమగా విస్తరిస్తుంది.రంగాచార్య స్త్రీల పాత్రలు కూడా దైనందన జీవితంలో దొరల లైంగిక ఆర్థిక దోపిడీకి గురైన వారు.నిజాం వ్యతిరేక పోరాటంలో చురుకైన పాత్ర పోషిస్తారు. జానకి విప్లవ కారుడి ఆయన రఘు కి త్రికరణాలతో సహకరిస్తుంది. ఇద్దరు రచయితలు రచనలలో తల్లి లేదా స్త్రీల పాత్రలు కేవలం భావోద్వేగాల కేంద్రంగా గాక సామాజిక మార్పుకు విప్లవానికి గట్టి పునాదులుగా చిత్రించబడటం అద్భుత సారూప్యత.
- గోర్కి 'నా బాల్యం' తన కఠినమైన బాల్యాన్ని అమ్మమ్మ అకులినా యొక్క అంతులేని దయను తాత వాసితి యొక్క కఠినత్వాన్ని చిత్రించారు. ఇది కేవలం ఆత్మ కథ కాదు. జారిస్ట్ రష్యాలోని మధ్యతరగతి కుటుంబాలు ఏ విధంగా దీనంగా జారిపోయాయో పేదరికంలో ఎలా నెట్టు వేయబడ్డాయి చూపించే సామాన్య సామాజిక డాక్యుమెంటరీ. రంగాచార్య 'జానపదం 'నవల భారత స్వాతంత్ర పోరాట తర్వాత కూడా తెలంగాణ పల్లె జీవితం, నగరాలకు వలసలు, భూమికోసం పోరాటాలు, రాజకీయ చైతన్యం, ఎలా కొనసాగిందో చూపిస్తుంది. ప్రత్యక్షంగా ఇది ఆత్మ కథ కాకపోయినా ఆయన జీవిత అనుభవాలు పోరాట స్ఫూర్తి ఇందులో నిక్షిపతమై ఉన్నాయి. నైజాం అనంతరం నగరీకరణ మరియు మారుతున్న గ్రామీణ వాస్తవాల చిత్రణ ఉన్నది.
- గొర్కీ మరియు రంగాచార్య రచనలలో కనిపించే తాత్విక అంశాలను పరిశీలిస్తే వారిద్దరు సోషల్టి భావజాలంలో మునిగితే తేలినట్టు తెలుస్తుంది. రంగాచార్యులు గూర్చి వాస్తవికతను మరియు విప్లవత్మక ఆశావాదం పట్ల ప్రభావితులైనట్లు వారి రచనల ద్వారా తెలుసుకోవచ్చు. నైజాం రాష్ట్రంలో గోర్కికి రచనలపై నిషేధం ఉన్న

కాలంలో రహస్యంగా దాని చదివి స్ఫూర్తి నింపుకున్నారు రంగాచార్య.

- దారిద్ర్యం, దుఃఖం చిత్రిస్తూనే దాని అంతం కోసం విప్లవం, చైతన్యాలను ఆశాపుంజాలుగా చూపించారు ఇద్దరు. 'లోయర్ డెప్త్' నవల్లో పాత్ర అయినటువంటి 'సాటిన్' కఠిన సత్యాన్ని నమ్ముతుంది. "మనిషి మనిషి" అని సాటిని చెప్పే మనిషి, మనిషి అంతర్గత శక్తికి ప్రతీక ఈ నాటకం 'ది కన్సోలింగ్ లై' మరియు 'ది హార్డ్ ట్రూత్' ను చిత్రిస్తూ నాటి తాత్విక సంఘర్షణ తెలియచెప్పేది. 'చిల్లర దేవుళ్ల' లోని దౌర్జన్యం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా,సారంగపాణి,రఘు తిరగబడే చిత్రణ చేసి చైతన్యానికి ఆశావాదానికి పెద్ద పీట వేసి ప్రజలకు బాసటగా నిలిచారు.
- రంగాచార్య తన నవలలు తెలంగాణ మండలికాన్ని వాడటం వల్ల, అది వారి వాస్తవిక దృక్పథాన్ని అద్దం పడుతోంది. ఈ నవలల్లో పాత్రలు సామాన్య ప్రజలవి.వారు చదివి అర్థం చేసుకొని చైతన్యవంతులు కావటానికి నిర్దేశించబడ్డాయి. తెలంగాణ భాష, పలుకుబడి నుడికారమైనా నవలలో కనిపించేది కేవలం భాషా సౌందర్యం మాత్రమే కాదు అది ప్రజల ఉనికికి ఆత్మగౌరవం. గోర్కి కూడా తమ రచనల్లో అట్టడుగు వర్గాలు ప్రజలు మాట్లాడే మాండలికాలు వీధుల భాష 'స్లాంగ్'ని వాడారు. సంప్రదాయ రష్యా . నాటకాల భాషకు భిన్నంగా ఉంటుంది గోర్కి భాష. ఇద్దరు భాష విషయంలో వాస్తవికతకే పట్టం కట్టారు.
- మోదుగుపులు నవల పేర్లు ఉన్నట్లే మోదుగు పూలు గ్రామాల్లో కాకుండా అడవుల్లో వికసిస్తాయి అవి పోరాటానికి సంకేతం ఈ ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు ఒక అగ్ని పుష్పంలా ఏలా వికసిస్తుందో చూపిస్తుంది. గోర్కికి అమ్మలోని విప్లవం ప్రధానంగా సోషల్ ఆదర్శలాతో నడుస్తుంది. నీల్నోవా విప్లవాన్ని తన మత విశ్వాసంగా స్వీకరిస్తుంది.తన మాతృత్వ ప్రేమను విశాల పరచుకుని ఆదర్శ పాత్రగా నిలిచిపోతుంది
- వీరిద్దరి రచనలను తరచి చూస్తే మనకు మూడు ప్రధాన అంశాలు కనపడతాయి

**2. సాహిత్య సారూప్యత :**

ఇద్దరు తమ సాహిత్యాన్ని సామాజిక మార్పుకు ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారు నిరంకుశత్వం భూస్వామ్య వ్యవస్థ మరియు పెట్టుబడిదారీ దోపిడీలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడమే వీరి రచనల అంతిమ లక్ష్యం.ఒకరు రష్యా విప్లవం శ్రామిక వర్గాన్ని చిత్రిస్తే మరొకరు తెలంగాణ సాయుధ పోరాటంలో సాహితీకరించారు ఇద్దరు సామాన్య లక్షణం అణగారిన మానవుని విముక్తి (emancipation of oppressed man).

**3. ప్రపంచ దృష్టి కోణం:**

అద్భుత కల్పనలు కాకుండా వాస్తవవికతకు దగ్గరగా చిత్రించారు ఇద్దరు. కానీ వారి వాస్తవీకత నిరాశవాదంతో కూడుకున్నది కాదు. వారి రచనలు మానవుల్లోని అంతర్లిన శక్తి,స్వీయ గౌరవం మరియు పోరాట స్ఫూర్తిని ఉద్దీపిస్తూ భవిష్యత్తుపై ఆశావాదాన్ని నిలుపుతాయి.

**4. ప్రాంతీయత మరియు సాంస్కృతిక భిన్నత్వం:**

గోర్కి నేపథ్యం పారిశ్రామిక రష్యా పట్టణ కార్మికులు, దారిద్రంలో కురుకుపోయిన అట్టడుగువర్గం. పోరాటమంతా సామ్యవాద సిద్ధాంతాలు చుట్టుతనే కేంద్రీకృతమై ఉంటుంది.రంగాచార్య రచనలకు నేపథ్యం వ్యవసాయదారిత తెలంగాణ గ్రామం భూస్వామ్య వ్యవస్థ,పెట్టుబడిదారి వ్యవస్థ , నిజాం వ్యతిరేక పోరాటం.ఆ పోరాటం నుండి ఉద్భవించాయి వీరి రచనలు.

- ఈ ఇద్దరు రచయితలు వేరువేరు ఖండాల్లో వేరువేరు భాషల్లో రాసినా, ప్రపంచంలోని పేద ప్రజల భాష ఒకటేనని దానికి పరిష్కారం కేవలం ప్రజా చైతన్యం,ప్రజా పోరాటం అని నిరూపించారు. 'రానున్నది ఏది నిజం'

సోషలిజం అని నమ్మి ఆయన చేసిన రచనలు దాశరథిని 'ఆంధ్రా గోర్కి'గా నిలిపింది. రంగాచార్య జీవన వికాసంలో ప్రథమ ప్రధాన భాగం గొర్కీ రచనలతో ప్రభావితం, అందుకే చంద్ర రాజేశ్వరరావు గారు మొదట అన్నట్లు ఆయన తెలుగువారి గోర్కి.

**ఆధార గ్రంథాలు :**

**తెలుగు :**

1. గోర్కి, మాక్సిమ్. అమ్మ. అనువాదం: క్రొవ్విడి లింగరాజు, నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2015.
2. రంగాచార్య, దాశరథి. చిల్లర దేవుళ్ళు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1999.
3. రంగాచార్య, దాశరథి, జీవన యానం. సాకేత ప్రచురణలు, 2003.
4. రంగాచార్య, దాశరథి., మోదుగుపూలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1999.
5. రంగాచార్య, దాశరథి.,జనపదం,విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1999

**English :**

6. Gorky, Maxim. The Lower Depths. Translated by Jenny Covan, Samuel French, 1922.( Internet Archives)
7. Lukcs, Georg. Studies in European Realism. Hillway Publishing Co., 1950.(Internet Archives)

★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# తెలుగు తమిళ భాషల అనుసంధాన కర్త - శ్రీ ముదునూరి

డా॥. యం. ప్రసాద్
పాఠశాల సహాయకులు (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆత్మకూరు, నెల్లూరు.
చరవాణి - 9440465435.

సమర్పణ (D.O.S) : 20-02-2026   ఎంపిక (D.O.A): 28-02-2026   ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

తెలుగు రాష్ట్రాన్ని, తెలుగు భాషను వదిలి వెళ్లి, ఐదు శతాబ్దాలు గడిచింది. అయినా ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగు భాషకు జీవం పోస్తున్న తెలుగేతర రాష్ట్రంలో జీవిస్తున్న వీరి సాహిత్యసేవ సాటి తెలుగు వారికి కనువిప్పు కలిగించక మానదు. అంతటి భాషాభిమానం కలిగిన వారే రాజపాళయానికి చెందిన రాజులు. వీరు తమిళనాడు రాష్ట్రంలో ఉంటూ, తెలుగు భాషను, పూర్వకాలం నాటి అచ్చ తెలుగు పద సంపదను కాపాడుతున్న రాజవంశీయులు. వీరు తమిళనాడు రాష్ట్రంలోని మధురై ప్రాంతానికి సమీపాన ఉన్న రాజపాళయంలో వీరు నివసిస్తున్నారు. ఆ రాజపాళయంలో జన్మించిన వారే తెలుగు తమిళభాషల అనుసంధాన కర్త, పన్మొళిపుల్వర్ (బహుభాషాప్రవీణ)శ్రీముదునూరి జగన్నాథరాజావారు. రాజా వారు కేవలం ఆరవ తరగతి వరకు మాత్రమే తమిళ మాధ్యమంలో చదివారు. వారి మాతృభాష తెలుగు. కానీ తెలుగ అక్షరాలు ఎలా ఉంటాయో, వాటిని ఎలా రాయాలో తెలియదు. మాతృభాష మీద మమకారంతో తమిళం, తెలుగు కలిసిన తెలుగు మాట్లాడగలరు. అయితే వీరు మాటాలడుతుంటే నేటి తెలుగు వారికి కూడా తెలియని, వినని అచ్చతెలుగు పదాలు ఎన్నో లభిస్తాయని, రాజ పాళయాన్ని రాజావారిని సందర్శించిన ప్రముఖ తెలుగు రచయిత తిరుమల రామచంద్ర వేరొక సందర్భంలో ప్రస్తావించారు. రాజా వారు తెలుగు, తమిళం భాషల్లో పాండిత్యం సంపాదించారు. అంతే కాకుండా స్వయం కృషితో మలయాళం, కన్నడం, సంస్కృతం, ప్రాకృతం, పాళీ, హిందీ, ఆంగ్ల భాషలను నేర్చుకున్నారు. డిగ్రీలు లేని పాండిత్యం వీరిది. ఆయన ప్రతిభను గుర్తించి, తంజావూరు విశ్వవిద్యాలయం వారు రాజావారిని అతిథి ఆచార్యులుగా నియమించుకున్నారు. ఆయన సేవలను వినియోగించుకుంది. జగన్నాథరాజు తెలుగు, తమిళ సాహిత్యాలకు చేసిన సాహిత్య సేవను గురించి ఈ వ్యాసంలో తెలియజేస్తాను.

**కీలక పదాలు**

బహు భాషాప్రవీణ, పాళెగాళ్లు, సఖ్యత, సామంతరాజులు, ఆముక్త మాల్యద, ముత్తొళ్ళాయిరం.

## 1. ప్రవేశిక

ఐదువందల సంవత్సరాల క్రితం 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయులు ఆంధ్ర ప్రాంతాన్ని పరిపాలిస్తున్న కాలంలో తమిళనాడులోని మధురై ప్రాంతాన్ని నాయకరాజులు పరిపాలించేవారు. ఇక్కడున్న సామంతరాజుల మధ్య సఖ్యత లేక తరుచుగా తగాదాలు జరుగుతుండేవి. వాటిని నిలువరించడం నాయకరాజులుకు సాధ్యం కాలేదు. అందువలన నాయకరాజుల అభ్యర్థన మేరకు శ్రీకృష్ణదేవరాయులు ఆంధ్ర ప్రాంతం నుండి పాళెగాళ్ళను (సేనా నాయకుల్ని) మధురైకి పంపారు. పాళెగాళ్లు మధురై సమీప ప్రాంతాల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొన్నారు. సామంతరాజుల మధ్య తగాదాలు తీర్చి, వాళ్ల మధ్య సఖ్యత కుదిర్చారు. వారు తాత్కాలిక నివాసాలు ఏర్పరుచుకున్న ప్రాంతం వారికి నచ్చడంతో అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా ఆంధ్ర ప్రాంతంలోని రాయలసీమ ప్రాంతానికి చెందిన రాజవంశానికి చెందిన పాళెగాళ్ళు కావడంతో వారు నివాసించిన ప్రాంతం కాబట్టి అది రాజ పాళయంగా మారిందని ప్రతీతి. రాజపాళయంలో స్వాతంత్ర్య సమర యోధులు శ్రీముదునూరి గురుస్వామిరాజు, అమ్మణ్ణియమ్మల్ దంపతులకు మూడవ సంతానం జగన్నాథరాజావారు.

## 2. విషయ వివరణ

### 2.1 తెలుగు సాహిత్య సేవ

రాజా గారి మాతృభాష తెలుగు. తెలుగు. చదవడం, రాయడం, వారికి తెలియదు. రాజపాళయంలో తెలుగు భాషోద్ధారకులు శ్రీసాధు వరదరాజం పంతులుగారు, మద్రాసు ప్రధానిగా పనిచేసిన శ్రీ పూసపాటి కుమారస్వామి రాజుగార్ల చొరవతో రాజపాళయంలోని తెలుగు వారందరికి తెలుగు నేర్పించేవారు. రాజా వారు కూడా అక్కడ తెలుగు నేర్చుకున్నారు. తెలుగులో పాండిత్యం సంపాదించారు.

రాజావారు నేర్చుకున్న తెలుగు వారికే సొంతం కాకూడదని పదిమందికి నేర్పించాలనే ఉద్దేశంతో రాజపాళయంలోని ఆయన ఇంటిలో 'తెలుగు విద్యాలయం' ఏర్పాటు చేసి, అక్కడి తెలుగు వారందరికి శని, ఆదివారాల్లో తెలుగు నేర్పించేవారు. ఆంధ్ర ప్రాంతం నుండి తెలుగు పండితుల్ని పిలిపించి వారిచే తెలుగు పాఠాలు, పద్యాలు చెప్పించేవారు. అలా రాజపాళయంలోని తెలుగు వారందరికీ తెలుగు నేర్పించుటలో సఫలీకృతులయ్యారు.

### 2.2 రచయితగా ఇతరులకు ప్రేరణ

రాజాగారు తెలుగులో పాండిత్యం సంపాదించి మంచి రచయితగా పేరు పొందారు. రాజపాళయంలోని తెలుగు వారికి తెలుగు నేర్పడమే గాకుండా తెలుగు విద్యాలయంలో తెలుగు నేర్చుకున్న కోమా కోదండం, కోదండం రాజేశ్వరి, వేలాయుధ రాజా వంటి వారు పదిమంది రచయితలుగా ఎదగడానికి ప్రేరకులు కాగలిగారు. కోమా కోదండం తెలుగులో ప్రసిద్ధ గ్రంథం అయినటువంటి 'ఆముక్త మాల్యద'లోని కొన్ని భాగాల్ని తమిళంలోకి అనువదించారు. అబ్బూరి ఛాయాదేవి 'తన మార్గం' గ్రంథాన్ని తమిళంలోకి అనువదించారు. తమిళంలో సుమారుగా 130 పుస్తకాలు రచించారు. రాజేశ్వరి కోదండం 'అల్లూరి సీతారామరాజు చరిత్ర'ను తెలుగు నుండి తమిళంలోకి అనువదించారు. బద్దెన రచించిన సుమతీ శతకాన్ని, వేమన శతకాన్ని తెలుగు నుండి తమిళంలోకి అనువదించారు. వేలాయుధ రాజా కూడా తెలుగు గ్రంథాల్ని తమిళంలోకి అనువదించారు.

### 2.3 తెలుగు తమిళ భాషల అనుసంధాన కర్త

గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం' నాటకాన్ని రాజుగారు తమిళంలో అదే పేరుతో అనువదించారు.

ఉన్నవ లక్ష్మీనారాయణ రావుగారి 'మాలపల్లి' నవలను 'చేరి' పేరుతో తమిళంలోకి అనువదించారు. శ్రీకృష్ణదేవరాయులు రచించిన 'ఆముక్తమాల్యద' గ్రంథాన్ని తమిళంలోకి అనువదించారు. ఈ గ్రంథ అనువాదానికి గాను రాజుగారికి ఉత్తమ అనువాద గ్రంథాలకు ఇచ్చే కేంద్రసాహిత్య అకాడమీ అవార్డుని కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేసింది. పింగళి సూరన గారి 'కళాపూర్ణోదయం' గ్రంథాన్ని తమిళంలోకి అనువదించారు. తెలుగులో ప్రసిద్ధి పొందిన శతకాలైన సుమతీ, వేమన శతకాలను తమిళంలోకి అనువదించారు. స్వామి అనుభవానందం గారి తెలుగు వేదాంత గ్రంథమయిన 'సాధన రహస్యం', దేవులపల్లి కృష్ణశాస్త్రి 'కృష్ణపక్షం' గ్రంథాన్ని తమిళంలో 'తేయ్‌పిరై' పేరుతో, కందుకూరి వీరేశలింగం వ్యాసాల్ని 'కందుకూరి వీరేశలింగం కత్తురాయకళ్' అను పేరుతో, టంగుటూరి ప్రకాశం పంతులు గారి 'నా చరిత్ర'ను తమిళంలో 'ఎనదు వఴలారు' పేరుతో, ఈ గ్రంథాలు అన్నింటిని తమిళంలోకి అనువదించారు. ఈ రచనలు తమిళ సాహితీవేత్తల, పాఠకుల ఆదరాభిమానాలు పొందాయి.

తమిళంలో ప్రసిద్ధి పొందిన అతి ప్రాచీన తమిళ గ్రంథం అయినటువంటి 'ముత్తొళ్ళాయిరం' గ్రంథంలోని ముఖ్యమయిన పద్యాల్ని తియ్యనైన తేటగీతి ఛందంలో తెలుగులో 'ముత్యాలహారం' పేరుతో రచించారు. ఈ గ్రంథంలో చోళ, చేర, పాండ్య రాజులకు సంబంధించిన ప్రేమ గీతాలు, వీర గీతాలు ఉన్నాయి. కపిలర్ తమిళంలో రచించిన 'కుఱింజి ప్పాటు' గ్రంథాన్ని 'శైలగీతం' పేరుతో తెలుగులోకి అనువదించారు. అదే విధంగా తమిళ ధార్మిక గ్రంథమైన 'తిరుక్కురళ్' పద్యాలను తేటగీతి పద్యలక్షణంలో తెలుగులోకి అనువదించారు. తెలుగు తమిళుల మధ్య గల అనుబంధాన్ని తెలియజేస్తూ, సుబ్రహ్మణ్య భారతి తాను రాసిన 'కన్నయ్య గీతం'లో ఇలా అంటారు.

"నిన్న మొన్నటి చుట్టరికం కాదది
ఎన్నో యేండ్లుగ పెన వేసుకున్నదిది"

అని ఎలుగెత్తి సాటిన గొప్ప వ్యక్తి, రచయిత సుబ్రహ్మణ్య భారతి గురించి 'భారతి సమకాలీన భావములు' అనే గ్రంథాన్ని తెలుగులోకి అనువదించారు. తమిళనాడులోని ప్రసిద్ధ శైవ పుణ్య క్షేత్రాల విశిష్టతను, ఆ పుణ్యక్షేత్రాలను సందర్శించడానికి, అక్కడికి వెళ్ళడానికి మార్గాలు మొదలైన విషయాలను భక్తులకు తెలియజేయాలనే సంకల్పంతో మరో నలుగురు ప్రముఖ రచయితలతో కలిసి 'పుణ్య క్షేత్రాలు' అనే గ్రంథాన్ని తమిళంలోకి అనువదించారు.

### 2.4 తాళపత్ర గ్రంథాల సేకరణ – పరిష్కరణ

రాజావారు తాళపత్ర గ్రంథాల్ని సేకరించడం. వాటిని పరిష్కరించడం, ప్రచురించడంలో నిర్విరామ కృషి చేశారు. తెలుగు సాహిత్య చరిత్రలో పేరు ప్రఖ్యాతలు పొందిన ప్రముఖ కవులు నిడదవోలు వెంకట్రావు, ఆరుద్రలు నష్ట గ్రంథంగా ప్రకటించిన 'నాంచారు పరిణయం' గ్రంథ తాళపత్ర ప్రతిని సేకరించి, పరిష్కరించి, ప్రచురించి, పాఠక లోకానికి అందజేశారు. రాజపాళయం రాజులు రచించిన పారిజాతాపహరణం, సీతాకళ్యాణం, సావిత్రీ యక్షగానాల తాళపత్ర ప్రతులను సేకరించి, పరిష్కరింపజేసి, 'రాజపాళయం రాజకవుల యక్షగానాలు' పేరుతో ప్రచురించారు. 'దశవతార చరిత్ర' ఇది ద్విపద కావ్యం ఇది కూడా నష్ట గ్రంథం. దీనిని రాజావారు పరిష్కరించి, మళ్ళీ ప్రచురించారు. రాజపాళయం లో రాజావారి గ్రంథాలయంలో ఇప్పటికీ తాళపత్ర ప్రతులు ఉన్నాయి. వీటిని భద్రపరిచి ఉంచడం అనేది తెలుగు వారందరూ గర్వించదగిన విషయం.

### 2.5 సాహిత్య తత్త్వశాస్త్ర గ్రంథాల పరిరక్షణ

సాహిత్య గ్రంథాలను సాహితీ ప్రియులకు అందించాలనే ఆశయం, భావి పరిశోధకులకు అవి ఉపయోగ పడాలనే ప్రగాఢ వాంఛ, జాతీయ సమైక్యతా భావంతో శ్రీ ముదునూరి జగన్నాథరాజా వారు 'జగన్నాథరాజా లిటరరీ

ఫిలాసఫికల్ రిసర్చ్ అండ్ ట్రాన్స్‌లేషన్' అనే సంస్థను ఏర్పాటు చేశారు. సాహిత్య గ్రంథాలని సేకరించి, భద్రపరచడం, అనువాద గ్రంథాల్ని ప్రచురించడం, వాటిని పుస్తక ప్రియులకు అందించడం ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుంది. ఇక్కడ 3000 పై చిలుకు ప్రసిద్ధ తెలుగు గ్రంథాలు ఉన్నాయి. వీటితో పాటు తాళపత్ర ప్రతులు, తమిళం, కన్నడం, మలయాళం, ప్రాకృతం, పాళీ, సంస్కృతం, హిందీ, ఆంగ్ల గ్రంథాలు, ప్రాచీన సాహిత్య పత్రికలు, నిఘంటువులు, లాంటి సాహిత్య సంపదను అంతా ఒక చోట భద్రపరిచి, పాఠకులకు విజ్ఞానాన్ని పంచుతున్నారు. ఈ జె.ఆర్.యల్.ఆర్ ట్రస్టులోని గ్రంథాలు మధురై పరిసర ప్రాంతాలలోని తమిళ, తెలుగు పరిశోధక విద్యార్థులకు, ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి.

తెలుగు సాహితీవేత్తలు ఆత్రేయ, తిరుమల రామచంద్ర, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీపాద కృష్ణమూర్తి, ఆరుద్ర, తూమాటి దోణప్ప, అక్కిరాజు రమాపతి రావు, కొర్లపాటి శ్రీరాములు, గుర్రం జాషువా, గుంటూరు శేషేంద్ర శర్మ, ఆచార్య సింగిరెడ్డి నారాయణ రెడ్డి, పూతలపట్టు శ్రీరాములు రెడ్డి, మరుపూరు కోందడ రామిరెడ్డి, తిమ్మావజ్జల కోదండ రామయ్య, వంటి ఆనాటి కవులు, రచయితల నుండి నేటి ఆధునిక విద్యావేత్తలు, రచయితలు, విశ్రాంతాచార్యులు ద్రావిడ సాహిత్య సేతువు కీర్తిశేషులు ఆచార్య చల్లా రాధాకృష్ణ శర్మ, ఆచార్య గిరిప్రకాష్, ఆచార్య జయప్రకాష్, ప్రస్తుతం మధురై తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ జె. వెంకట రమణ గారు రాజపాళయాన్ని సందర్శించారు. వీరికి అవసరమైన గ్రంథాల్ని ఈ జె.ఆర్.యల్.ఆర్ ట్రస్టు నుండి స్వీకరించి, ఉపయోగించుకుంటున్నారు.

**2.6 బహు భాషా ప్రవీణగా ముదునూరి**

శ్రీముదునూరి జగన్నాథరాజా గారి మాతృ భాష తెలుగు. వీరు ఆరవ తరగతి వరకు మాత్రమే చదివారు. వీరి విద్యాభ్యాసం అంతా తమిళ మాధ్యమంలో జరిగింది. తెలుగు భాషోద్ధారకులు సాధు వరదరాజంపంతులు, కుమార స్వామిరాజా వారి సహకారంతో తెలుగు నేర్చుకున్నారు. స్వయం కృషితో తెలుగు గ్రంథాలు చదివి పాండిత్యం సంపాదించారు. అంతే గాకుండా తెలుగులోని ప్రసిద్ధ గ్రంథాల్ని తమిళంలోకి, తమిళంలోని ప్రసిద్ధ గ్రంథాల్ని తెలుగులోకి అనువదించారు. సాహిత్యం పట్ల ఆయనకు ఉన్న అభిరుచి వలన పలు భాషలు నేర్చుకోవడానికి ప్రేరణ కలిగించింది. ఆ ప్రేరణతో ఆయన స్వయం కృషితో మలయాళం, కన్నడం, సంస్కృతం, ప్రాకృతం, పాళీ, హిందీ, ఆంగ్ల భాషలు నేర్చుకున్నారు. 1963వ సంవత్సరంలో 'తావతిరి కుంద్రక్కుడి అడిగలర్' గారిచే 'పన్‌మొళి పుల్వర్' (బహుభాషా ప్రవీణ) బిరుదుని పొందారు.

తమిళంలో సృజనాత్మక రచనలు, అనువాద రచనలు 50 పైగా రచించారు. ప్రాకృతంలో సుప్రసిద్ధ రచనలు అయినటువంటి గాథా సప్తశతి, కర్పూర మంజరి, వజ్జాలగ్గం, సన్మతి సూత్రం వంటి రచనలను తమిళంలోకి అనువదించారు. దీఘనికాయమ్, ఉదానమ్, మిళిందపన్హా, వంటి పాళీ భాషలోని గ్రంథాల్ని తమిళంలోకి అనువదించారు. సంస్కృతంలో ప్రసిద్ధ గ్రంథాలైన నాగానందం, కుందమాల, విజ్ఞప్తి మాత్రా సిద్ధి, ఔచిత్య విచారచర్చ, చాణక్య నీతి, చారుచర్య వంటి రచనలను తమిళంలోకి అనువదించారు. శివ శరణాన్ వచనంగళ్, పంపా భారతం వంటి కన్నడ గ్రంథాల్ని తమిళంలోకి తర్జుమా చేశారు. మళయాళంలో కె.యం. పణిక్కర్ రాసిన 'ప్రేమగీతం' ను తమిళంలోకి అనువదించారు.

తమిళంలో ప్రసిద్ధి పొందిన అతి ప్రాచీన తమిళ గ్రంథం అయిన 'ముత్తొళ్ళాయిరం' గ్రంథాన్ని ద్రావిడ భాషలైన తెలుగు, కన్నడం, మలయాళం భాషల్లోకి 'ముత్యాల హారం' పేరుతో అనువదించారు. రాజా వారి పలు తమిళ రచనలు రష్యన్, జర్మనీ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లోకి అనువదించబడ్డాయి.

**3. ఉపసంహారం**

శ్రీ ముదునూరి జగన్నాథ రాజా గారు ఆంధ్ర, తమిళనాడు, కేరళా, కర్ణాటక, శ్రీలంక మొదలైన ప్రాంతాల్లో

జరిగిన జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, ఆంగ్ల భాషల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు. తమిళ విశ్వవిద్యాలయంలో వీరు గౌరవ ఆచార్యులుగా పనిచేశారు. తమిళ, తెలుగు రచయితల సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి వంటి మొదలైన పదవులు అలంకరించారు. తమిళనాడు, కేరళా, కర్ణాటక, రాష్ట్రాల వివిధ సాహితీ సంస్థలనుండి సత్కారాలు, పురస్కారాలు అందుకున్నారు.

బహుభాషా కోవిదులు, తెలుగు తమిళ భాషల అనుసంధాన కర్త అయిన శ్రీ ముదునూరి జగన్నాథరాజు గారు ద్రావిడ సాహితీ ప్రియులకు తీరని లోటును మిగిల్చి, డిసెంబరు 2వ తేది 2008వ సంవత్సరంలో స్వర్గస్తులైన్నారు. వీరు సాహిత్యానికి చేసిన సేవ వెలకట్టలేనిది.

**ఉపయుక్త గ్రంథాలు**

1. రాజపాళయం రాజుల యక్షగానాలు - శ్రీ ముదునూరి జగన్నాథరాజు
2. తెలుగు తమిళుల సంబంధాలు - ఆచార్య చల్లా రాధాకృష్ణ శర్మ
3. రాజపాళయం కవులు - తెలుగు సాహిత్య సేవ - శ్రీ ముదునూరి జగన్నాథరాజు

★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# గురజాడవారి ముత్యాల సరాలు - సామాజిక సందేశం

**డా॥ జి. తిరుమల రెడ్డి**
పాఠశాల సహాయకులు (తెలుగు), ఆత్మకూరు, నెల్లూరు జిల్లా.
సంచారవాణి - 9490945268.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

గురజాడ వేంకట అప్పారావు గారు సామాజిక నేపథ్యం కల్గిన రచయిత. వీరి రచనల్లో వాస్తవిక జీవితం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. సామాజిక దృక్పథం కలిగిన ఆధునిక రచయితల్లో ముఖ్యులు. వీరు సమాజంలోని దురాచారాలను రూపుమాపడానికి తన రచనల ద్వారా నడుంకట్టి సఫలీకృతులయినారు. గురజాడ వారు సమకాలీన చైతన్యంతో కూడిన కవితా వస్తువును సమాజం నుంచే గ్రహించి సగటు మనిషికి అర్థమయ్యే విధంగా రాశారు. ఇలా రాయడానికి ఆయన ఒక కొత్త చంధస్సుని రూపొందించుకున్నారు. ముత్యాలు పొదిగిన సరం అందంగా, ఆకర్షణీయంగా ఉన్నట్లుగా గురజాడ వారు తన కొత్త చంధస్సుకు 'ముత్యాల సరాలు'అని పేరు పెట్టుకున్నారు. ఈ ముత్యాల సరాలు గేయ రూపంలో ఉంటాయి. ఇవి పాడుకోవడానికి అనువుగా ఉండడమే గాకుండా వీటిని పాడిన వెంటనే భావం స్ఫురించడంతోపాటుగా గేయం మొత్తం మనస్సులోతుల్లో నిలిచిపోతుంది. ముత్యాల సరములు, కాసులు, కన్యక, లవణరాజుకల, పూర్ణమ్మ, దేశభక్తి, మనిషి అనేవి 'ముత్యాల సరాలు' లోని ముఖ్య ఖండికలు. ఈ ఖండికల ద్వారా గురజాడ వారు సమాజానికి అందించిన సందేశం గురించి చర్చించడమే ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

**కీలక పదాలు :**

కాసులు, ముత్యాల సరాలు, ఖండిక, మూఢనమ్మకాలు, అభిమతం, ఆత్మార్పణ, పంచములు, సహపంక్తి భోజనం, కులగజ్జి, సతీసహగమనం, సంస్కర్త హృదయం, మానవాళికి, వట్టి మాటలు.

## 1. ఉపోద్ఘాతం :

గురజాడ అప్పారావు రాసిన "ముత్యాల సరాలు" అనే గేయ రచన తెలుగు సాహిత్యం లో బహుళ ప్రోత్సహించండి. దీనిలోని గేయాలు పాడుకోవడానికి చాలా అనువుగా ఉండటమే కాకుండా పాడిన వెంటనే భావం స్మరించే విధంగా ఉంటుంది. కాసులు, కన్యక లవణ రాజు, పూర్ణమ్మ దేశభక్తి మనిషి అనేవి ముత్యాల సరాలలోని ముఖ్య

ఖండికలు. ముత్యాల సరాలు రచన ద్వారా గురజాడ వారు ఆనాటి సమాజంలోని దురాచారాలు, అంటరానితనం ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నాయో చాలా స్పష్టంగా తెలియజేశారు అంతేకాకుండా సమాజంలోని మూఢనమ్మకాలు అంటరానితనం తొలగిపోయి, నూతన సమాజం ఏర్పాటు కావాలని ఈ రచన ద్వారా వారు వ్యక్తపరిచారు.

ఆడపిల్ల పుడితే అదృష్టం కాదు అరిష్టంగా భావించే ఆ రోజులలో గురజాల వారు స్త్రీ శక్తి యొక్క ప్రాముఖ్యతను ఈ రచన ద్వారా వ్యక్తపరిచాడు.

## 2. విషయ వివరణ

### 2.1. ముత్యాల సరములు ఛందస్సు

గురజాడ రచనల కవితా సంపుటిని శెట్టి ఈశ్వరరావుగారు సంపాదకత్వం వహించిగా దీనిని విశాలాంధ్ర వారు ప్రచురించారు. ఈ ముత్యాల సరములు తెలుగు సాహిత్యంలో మార్పులను తీసుకురావడానికి నాంది పలికింది. దీనిలో గురజాడవారు వస్తువు, కవిత్వం యొక్క విశిష్టతను గురించి ఇలా తెలిపారు.

'గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకొని తేటైన మాటలు
క్రొత్త పాతల మేలుకలయిక
కొమ్మెరుంగులు చిమ్మగా'

అంటూ గేయ కవితను ప్రారంభించారు. ప్రాచీన కాలం నాటి పద, భాషాడంబరం ప్రదర్శించకుండా నూతన ఛందస్సును నిర్మించుకొని, కొత్త, పాత విధానాన్ని కలుపుకొని తేనెలొలుకు తేటైన తెలుగు మాటలతో కవిత్వం చెప్పారు. ప్రాచీన కాలంలో పాల్కురికి సోమనాథుడు ప్రజలకు ప్రాధాన్యతనిచ్చి కావ్య వస్తువు ఛందస్సులోను గేయరూపంలో ఉండే ద్విపద, రగడ వంటి వాటితో రచనలు చేశారు. దీనిని స్ఫురించేవే కొత్తపాతల మేలుకలయిక. గురజాడవారు జానపదగేయ బాణిలో ముత్యాల్లాంటి పదాలను ఏర్చి, కూర్చి, ముత్యాల సరాలు రచించారు.

'మెచ్చునంటా నీవు నీవిక
మెచ్చుకుంటే మించిపాయెను
కొయ్యబొమ్మలె మెచ్చు కళ్ళకు
కోమలులు సౌరెక్కునా?'

గురజాడవారు పై కవితా పంక్తులలో నూతన కవితా విధానం గురించి ప్రస్తావిస్తూ నాటి సంప్రదాయవాదులకు చెదరకుండా వారి కవిత్వంతో సమాధానం చెప్పారు. వారి నూతన కవిత్వాన్ని సమర్థించకపోయిన నష్టం ఏమిలేదు అని భావించారు. నూతన కవితా దృక్పథం ప్రతిష్ఠించారు. వీరి ముత్యాల సరాలు కథాత్మక గేయ కవితలో వస్తువు ముఖ్యంగా నాటి కులం మూఢనమ్మకాలపై వ్యతిరేకతను నూతన హేతువాద దృక్పథంతో సాగింది.

## 3. సామాజిక సందేశం

ముత్యాల సరాలు ద్వారా గురజాడ వారు ఆనాటి సమాజంలోని దురాచారాలు, అంటరానితనం ఎంత తీవ్రస్థాయిలో ఉండేవో తెలిపారు. అంతే గాకుండా సమాజంలోని మూఢనమ్మకాలు, అంటరానితనం తొలగి పోయి సమసమాజం ఏర్పాటు కావాలని ఈ ఖండిక ద్వారా తెలిపారు.

## 4. కాసులు

గురజాడవారి 'కాసులు' గేయకవితలో నూతన ప్రేమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ముఖ్యంగా దీనిలో స్త్రీ, పురుషుల మధ్య ఉండవలసిన ఐక్యతను గురించి తెలిపారు. భర్త దైవంతో సమానం అనే పాత మాటలు వద్దని,

భార్యాభర్తలు ఇద్దరు సమానమే అని ఎవరి గొప్ప వారిదన్నారు. ఇద్దరు కలిసి మెలసి ఉండడం వలన ఇద్దరి మధ్య అనురాగం, ఆప్యాయతలు పెరుగుతాయని కాసులు ఖండిక ద్వారా సమాజానికి సందేశం అందించారు.

'ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును
ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును'

భార్యాభర్తలు ఇద్దరు అన్యోన్యంగా ఒకరిపై మరొకరు ప్రేమను చూపించుకున్నట్లయితే ఆ ప్రేమ జీవితాంతం వరకు నిలిచి ఉంటుందని గురజాడ వారు రెండు పంక్తుల్లో నే నూరేళ్ళ జీవితసారాన్ని ప్రబోధించారు.

**5. కన్యక**

గురజాడవారి 'కన్యక' కవితలో అధికారం ఉందనే గర్వంతో ఏమి చేసినా తనను ఎవరూ ఏమీ చేయలేరనే రాజు గర్వం, కోటలు మట్టి కలిసిన విధానం కళ్ళ ముందు కదిలాడుతున్నట్లు అక్కడ జరిగిన సంఘటనలను కరుణ రసాత్మకంగా తెలిపారు. శెట్టిగారి ఇంట పుట్టిన కన్యకను రాజు ఆశించడం. రాజు తన అభిప్రాయాన్ని కన్యకకు తెలియజేస్తాడు. రాజు అభిమతానికి కన్యక అంగీకరించదు. కన్యకను రాజు బలత్కరించడానికి ప్రయత్నిస్తాడు. తన వారు ఎవరూ కూడా రాజును ఎదిరించే సాహసం చేయరు. చివరికి కన్యక గుడి ముందు కాలుతున్న అగ్ని గుండంలో దూకి ఆత్మార్పణ చేసుకుంటుంది.

**6. సామాజిక సందేశం**

రాజును ఎదిరించే ధైర్యం ఎవరికీ లేదని తెలిసిన కన్యక వారి బంధువులను ఉద్దేశించి ఇలా అంటుంది.

'పట్టమేలే రాజు అయితే
రాజునేలే దైవ ముండదే
పరువు నిలుపను పౌరుషము
మీకేల కలగదొకో!'

రాజ్యాన్ని పరిపాలించే రాజు అని రాజుని చూసి భయపడుతున్నారు. రాజుని పరిపాలించే దైవం ఉంది కదా! ఆ దైవం చూస్తూ, ఊరుకోదు. సాటి కలానికి చెందిన స్త్రీని పరాయి పురుషుడు బలవంతంగా చెరబట్టాలని అనుకుంటుంటే మీరు ఎలా చూస్తూ ఉంటారు. పరువు నిలుపుకోవడానికి కొంచెం అయినా పౌరుషం కలిగి ఉండాలి కదా అంటూ కన్యక తమ వారిని ఉద్దేశించి మాట్లడుతుంది. ఆ రాజుని ఆనాటి రాజుల దుశ్చర్యలను గురించి తెలిపారు. స్త్రీలకు స్వేచ్ఛ లేకుంటే సమాజంలో వారి పరిస్థితి ఎలా ఉంటుందో విశదీకరించారు. ఎదుటి వాళ్లకు భయపడుతున్నంత కాలం వాళ్ళు భయపెడుతూనే ఉంటారని, ఎదురు తిరిగి పోరాడితే ఎంతటి శత్రువునైనా జయించవచ్చనే దృఢసంకల్పాన్ని కల్గిస్తుంది. బలవంతంగా ఇతరులకు సంబంధించిన దానిని ఆశించి పొందాలని అనుకుంటే దాని ఫలితము ఎంత దారుణంగా ఉంటుందో కన్యక పాఠం ద్వారా రచయిత తెలిపారు. అత్యాశ పరుడైన రాజు కన్యకను కోరుకొని, ఆమె ఆత్మార్పణకు కారణమవుతాడు. చివరికి రాజు మరణించడం, రాజ్యాం సర్వనాశం కావడం ఈ గేయం ద్వారా తెలుస్తుంది.

**7. లవణరాజు కల**

1911వ సంవత్సరంలో గురజాడవారు లవణరాజు కల అనే గేయ రచన చేసి ఆంధ్ర భారతిలో ప్రచురించారు. డామన్ పితియస్ కథలో గ్రీకు దార్శనిక సిద్ధాంతాలకు నూతన వ్యాఖ్యానం చేసి అంటరానితనాన్ని నిరశించారు. మానవతా వాదము ఇందులో మనకు కనిపిస్తుంది. వర్ణ కట్టుబాట్లకు కట్టుబడకుండా గుణానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు ఆశించి సమాజానికి హితువు పలికారు. ఆనాటి సమాజంలో అంటరానితనం అధికంగా ఉండేది. పంచముల

గాలి కూడా ఇతర కులాల వారికి సోకేది కాదు. గుడిలోకి, బడిలోకి రానిచ్చేవారు కాదు. అలాంటి పరిస్థితుల్లో గురజాడ వారు వర్ణ వ్యవస్థను రూపు మాపేందుకు నడుం కట్టారు.

## 8. సామాజిక సందేశం

సమాజంలో అంటరానితనం అమానుషంగా తయారయింది. దీనిని గమనించిన గురజాడ వారు ఈ దరాచారాన్ని రూపుమాపడానికి తన రచనల ద్వారా ప్రయత్నం చేసి, సఫలీకృతుడైనాడు. మనిషిలో గుణాలను చూడాలే కానీ కులం ప్రధానం కాదని సమాజానికి హితువు పలికారు. అగ్రకులాల వారు వారి అవసరాలకు పంచముల శ్రమను దోచుకుంటారు. రాజకీయ అవసరాలు వచ్చినప్పుడు సహపంక్తి భోజనాలు చేయడం లాంటివి చేస్తారు. అలా చేస్తే కులం అనేది సమసిపోదని, పంచములకు చెందిన అమ్మాయిని వివాహం చేసుకుంటే నిజమైన ఐక్యమత్యం కలుగుతుందంటారు. ఆ విషయం గురించి గురజాడవారు ఇలా అంటారు.

‘కలసి మెసగిన యంత మాత్రనె
కలుగబోదీ యైక్యమత్యము
మాలమాదిగ కన్నె నెవతినో
మరులు కొనరాదా’

అంతేగాకుండా మంచితనం అనేది ఎక్కడ ఉంటుందో అక్కడ కులాల ప్రస్తావన తీసుకురాకూడదని విశ్వసించారు. ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, మంచి అనేది మాల అయితే ఆ మాల కులానికి చెందిన వ్యక్తిని నేనే అవుతానని గురజాడ కులగజ్జి లేని సమాజం కోసం ఆరాటపడినట్లు తెలుస్తుంది. ఆ విషయాన్ని గురించి ఇలా అంటారు.

‘మంచి అన్నది మాల అయితే
మాల నే అగుదున్’

## 9. పూర్ణమ్మ

ఆనాటి సమాజంలో బాల్య వివాహాలు అధికంగా జరిగేవి. ముక్కు పచ్చలు ఆరని ఆడపిల్లలకు కూడా వావాహాలు చేసే వారు. ఈ దురాచారం ఎంతో  పసిమొగ్గలను సతీసహగమనం, ఆత్మార్పణకు బలిగొన్నాయి. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి, సమాజంలో మార్పుకోసం సమాజానికి కనువింపు కలిగించడానికి గురజాడ వారు కరుణ రసాత్మకంగా ‘పూర్ణమ్మ’ గేయ రచన చేశారు. ఇది పాడుకోవడానికి అనువుగా ఉండి చక్కటి భావాలను కలిగి ప్రతి శ్రోత హృదయాన్ని ద్రవింప చేస్తుంది.

## 10. సామాజిక సందేశం

ఆడపిల్ల పుడితే అదృష్టం అని కాకుండా అరిష్టంగా భావించే రోజులవి ఆ సమయంలో గురజాడ వారు వారి రచనల ద్వారా సమాజంలోని దురాచారాలను రూపుమాపడానికి ఉద్యమించారు. ఆడపిల్ల తల్లిదండ్రులు ధనానికి ఆశపడి పదహారేళ్ళ ప్రాయం గల పూర్ణమ్మను ముదుసలి వాడికి ఇచ్చి పెళ్ళి చేసిన సంఘటన గురించి గేయంలో ఇలా అంటారు.

‘కాసుకు లోనై తల్లిదండ్రీ
నెనరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మ పూర్ణమ్మను వొక
ముదుసలి మొగుడుకు ముడివేసి’

పూర్ణమ్మకు ముదుసలి వానితో వివాహం చేసిన తరువాత  ఆమె ఆడుకోవడానికి వెళ్ళేది కాదు. తనతోటి పిల్లలు

మొగుడు తాతయని అంటూ ఉంటే పూర్ణమ్మ తన ఇష్టదైవం అయినటువంటి దుర్గను చేరి ఏడుస్తుంది. చిన్న పిల్లలు మనస్సులు గాయ పడినప్పుడు వారు ఎలాంటి మానసిక క్షోభకు గురవుతారో గురజాడ వారు తెలియజేశారు. పూర్ణమ్మ తన అన్నదమ్ములతో, పిల్లలతో మాట్లాడుతూ, తల్లిదండ్రులను జాగ్రతగా చూసుకోండి, దుర్గాదేవిని పూజించండి అని చెబుతుంది. సాధరణంగా ఆడవాళ్ళు తమకు వచ్చిన కష్టాలను ఎదుటి వాళ్ళకు చెప్పేటప్పుడు అసలు విషయాన్ని దాచిపెట్టి, ఇతర విషయాలు చెబుతుంటారు. పూర్ణమ్మ కూడా అలాగే ప్రవర్తించింది. తాను ఆత్మార్పణ చేసుకుంటున్నాను అనే విషయాన్ని దాచిపెట్టి, ఇతర విషయాలు తన అన్నదమ్ములతో పంచుకుంటుంది. ఇక్కడ గురజాడ వారు నేర్పుగా పూర్ణమ్మ చే మాట్లాడించిన పద్ధతి ఆయన సంస్కర్త హృదయాన్ని తెలియజేస్తుంది.

'కన్నుల కాంతులు కలువల చేరెను
మేలిమి చేరెను మేని పసల్
హంసల జేరెను నడకల బెడగుల్
దుర్గను జేరెను పూర్ణమ్మ'

పూర్ణమ్మ దుర్గలో లీనమై పోయిన క్రమాన్ని వర్ణించే ఘట్టము పాఠకుల మనస్సును ద్రవింపజేస్తుంది. 'దిక్కులేని వారికి ఆ దేవుడే దిక్కు' అనే సామెతలాగా పూర్ణమ్మ తన ఇష్టదైవ సన్నిధిలో ఆత్మార్పణ చేసుకుంటుంది. తీ గేయం బాల్యవివాహాలకు తెరదించడానికి కొంతవరకు దోహదపడిందనుటలో అతిశయోక్తి లేదు.

## 11. దేశభక్తి

గురజాడ వారి 'దేశభక్తి' గేయం ద్వారా ప్రపంచ మానవాళికి గొప్ప విశ్వమానవత ప్రేమను పంచారు. దీని ద్వారా మానవతా వాదం, దేశభక్తి, మరియు జాతీయత అన్ని రంగాల అభివృద్ధిని కాంక్షించారు. ఈ గేయంలో ఎక్కడా కూడా దేశము పేరు కానీ మతము పేరు కానీ లేకుండా ప్రపంచంలోని అన్ని దేశాల వాళ్ళు ఈ గేయాన్ని పాడుకొనే విధంగా రచించారు. ఈ గేయంలో అన్ని వర్గాల వారి గురించి వాళ్ళ యొక్క విశిష్టతను గురించి తెలిపియున్నారు. దేశభక్తి గేయాన్ని అర్థం చేసుకోవడానికి పాండిత్యం అవసరం లేదు. సగటు మానవుడు చదివి అర్థం చేసకోగలడు. అంతటి సులువైన పదజాలంతో గురజాడ వారు రచించారు. ఈ గేయంలోని ఒక్కొక్క పద్యం ఒక ఆణిముత్యమై 'ముత్యాల సరాల'ను ముచ్చట గొలుపుతాయి.

## 12. సామాజిక సందేశం

ప్రతి భారతీయ పౌరుడు తనకు దేశభక్తి ఉందని గొప్పలు చెప్పుకుంటుంటారు. అలాంటి వారిని ఉద్దేశించి గురజాడ వారు ఇలా అంటారు.

'దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టి వోయి
గట్టి మేల్ తలపెట్టవోయ్'

కొంతమంది గొప్పలు చెప్పుకుంటూ, కాలం గడుపుతుంటారు. అలాంటి వాళ్ళను గురించి గురజాడ వారు పై విధంగా అంటారు. వట్టి మాటలు చెప్పకుండా ఏదైనా ఒక పని చేసి చూపించ మంటాడు. ప్రతి మనిషిలో మంచి అనేది పెంచాలని, ఎదుటి వాళ్ళలో మంచిని పెంచాలంటే మనం మంచి వారిగా ఉండాలనే విషయాన్ని నిగూఢంగా ధ్వనింపజేశాడు.

**13. మనిషి**

గురజాడ వారి 'మనిషి' గేయం హేతువాద దృష్టితో రాసిన గేయం మనిషి చేసిన రాయిరప్పకు మహిమ కలదని సాగి మొక్కడం అనేది మనిషి, రాయికన్నా తక్కువగా చూడడమే అని విమర్శించారు. మనిషి యొక్క మనసు అని పనులకు ఆధారం. మానవ సేవయే మాధవ సేవ అని మనిషి యొక్క విశిష్టతను ఎలుగెత్తి చాటారు.

**14. సామాజిక సందేశం**

గురజాడ వారు మనిషి గొప్పతనాన్ని గురించి 'మనిషి' గేయంలో ఇలా అంటారు.

'యెల్ల లోకములొక్కయిల్లై
మతములన్నియు సమసిపోవును
జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును'

గురజాడ అప్పారావుగారు మనిషి విశ్వ ప్రేమికుడు కావాలని ఆకాంక్షించాడు. అలాంటి రోజులు రావాలని ప్రగాఢంగా వాంఛించారు. ఆ దిశగా రచనలు రాస్తూ, సమాజాన్ని సంస్కరించడానికి పూనుకున్నాడు.

**15. ఉపసంహారం**

ప్రస్తుత సామాజిక, ఆర్థిక, రాజకీయ, పరిస్థితులలో గురజాడవారి దేశభక్తి గీతం నేటి యువతకు భవితకు స్ఫూర్తిగా నిలుస్తుంది. వారి హేతువాద దృక్పథం నవ్యకవితా విధానాలు తెలుగు సాహిత్య వినీల ఆకాశంలోని ముచ్చట గొలిపే తారకల్లాగా సుస్థిరంగా నిలిచి ప్రకాశిస్తుంటాయి. గురజాడ వారు వారి ముత్యాల సరాలు ఛందస్సు ద్వారా సమాజాన్ని సంస్కరించడానికి నడుంకట్టి తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడులు సృష్టించారు.

**ఉపయుక్త గ్రంథసూచి**


1. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు - ప్రయోగములు - సినారె
2. గురజాడ రచనలు - ఈశ్వరరావు సెట్టి
3. తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య 2వ సంపుటం


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# NEP 2020లో మాతృభాషల ప్రాముఖ్యత అమలు - సవాళ్ళు

డా॥. రాజారాం భూక్యా
తెలుగు ఉపాధ్యాయులు, ఎం.జే.పి.టి.బీ.సీ. వెల్ఫేర్ గురుకులపాఠశాల, ఐనవోలు, హనుమకొండ. చరవాణి - 9949219961.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

భాష మనిషికి జీవనాడి వంటిది. మనిషి బ్రతకడానికి శ్వాస ఎంతఅవసరమో, జీవన వ్యవహారానికి భాష అంతే అవసరం. సమస్త జీవకోటి నుంచి మనిషినివేరు చేసేదే భాష. ఈ భాషతోనే నేడు మానవుడు ప్రపంచాన్నేలుతున్నాడు. భాషలేకపోతే మనిషి మనుగడ ప్రశ్నార్థకం. జ్ఞానార్జనలో భాష ఎంతో కీలకం. విద్యాబోధన, అభ్యాసనలో భాష ప్రధానమైన భూమిక పోషిస్తుంది. భాషలేకుండా ఏరకమైన విద్యఅయిన సాధ్యపడదు. ఏమాత్రం శ్రమ లేకుండా తల్లి ఒడిలో నుంచి అలవోకగా శిశువుకుఅలవడే భాషే మాతృభాష. తాను నేర్చుకుంటున్నాననే స్పృహ లేకుండా ప్రతి మనిషికిసహజంగా అలవడేదే మాతృభాష. భూ ప్రపంచంలో వేల భాషలు ఉన్నాయి. అవి నేడు ఆధునికసాంకేతిక, ఆంగ్ల భాష ప్రభావంతో అనేక భాషలు ప్రమాదంలో ఉన్నాయి. మాతృభాషలప్రాముఖ్యతను వాటిని బోధన భాషగా కొనసాగించాల్సిన ఆవశ్యకతను భాషావేత్తలునొక్కి చెప్తున్నారు.

భారతదేశం అనేక భాషలు, మహత్తర సంస్కృతి, సాహిత్యాలకునిలయం. భారతదేశంలో విద్యా విధానం గురించి పేర్కొన్నకమిషనులన్ని మాతృభాషలప్రాముఖ్యతను తెలుపుతూనే ఉన్నాయి. భారత దేశంలో సమగ్రమైన జాతీయ విద్యావిధానం 1986లో వచ్చింది. దాదాపు 34 సంవత్సరాలకు భారత దేశ ప్రధాన మంత్రినరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మానవ వనరుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీనినికస్తూరి రంగన్ కమిషన్ ఆధారంగా రూపొందించారు. ఈ విద్యా విధానం ద్వారాదేశంలోని విద్య వ్యవస్థలో ఆధునికతను జోడిస్తూ, సంపూర్ణమైన సరికొత్తమార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో అన్ని అంశాలను పేర్కొంటూనే మాతృభాషకువిశిష్టమైన స్థానాన్ని కల్పించింది. ఈ నూతన జాతీయ విద్యా విధానంలోపేర్కొన్న మార్పులు దీనిలో మాతృభాషకు ఇచ్చిన ప్రాముఖ్యతను వాటి అమలులో ఉన్నసాధ్యసాధ్యాలను, ప్రస్తుతం మాతృ భాషలు ఎదుర్కొంటున్న సవాళ్లనువిశ్లేశించడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.

**ముఖ్యాంశాలు :**

నూతన జాతీయ విద్యా విధానం 2020. మాతృభాష. మాతృభాష ప్రాముఖ్యత. మాతృభాష ఎదుర్కొంటున్న సవాళ్లు. క్షేత్రస్థాయిలో తెలుగు అమలవుతున్న తీరు.

## 1. ప్రవేశిక

భాష మానవజాతికి లభించిన గొప్ప వరం. ఈ భాషలోనే ప్రతివ్యక్తి సంస్కృతి, సాహిత్యం, కళలు అన్ని దాగి ఉంటాయి. అయితే వ్యక్తిశిశువుగా ఉన్నప్పుడు తన తల్లి ఒడిలో పాలు తాగుతూ తన తల్లి నోటి నుండివెలువడే శబ్దాల ద్వారా, తన చుట్టూ ఉండే కుటుంబం, సమాజం ద్వారా భాషను వినిసులభంగా, సహజంగా నేర్చుకుంటారు. ఇదే ఆ వ్యక్తి యొక్క మాతృభాష అవుతుంది.అందుకే ప్రతి వ్యక్తికి తన మాతృభాషపై బలమైన పట్టు ఉంటుంది. ఎన్ని భాషలునేర్చినా తన మాతృభాషలోనే మొదటగా ఆ భావాన్ని అన్వయించుకొని తిరిగి తానుచెప్పదలుచుకున్న భాషలోకి ఆ భావాన్ని వ్యక్తపరుస్తాడు. అందుకే మాతృభాష ఏదైనాతల్లితో సమానం. మనం తల్లిని ఎంత గౌరవిస్తామో మన మాతృ భాషను కూడా అంతేగౌరవించాలంటారు భాషావేత్తలు. అది తెలుగు కావచ్చు, ఆంగ్లం కావచ్చు, హిందీకావచ్చు, మరేదైనా భాష కావచ్చు. అందుకే ఎవరి భాష వారికి గొప్ప అంటారు.

## 2. మాతృభాష నిర్వచనం

'పిల్లల మనుషులు వికసించి విద్యను స్వతంత్రంగాఅవగాహన చేసుకునే పరిపక్వత వచ్చేవరకు మాతృభాషలోనే విద్యను బోధించాలి.తద్వారా పిల్లల మానసిక శక్తులను పరిపూర్ణ వికాసం కలుగుతుంద'ని ప్రముఖ కవిసామ్రాట్ విశ్వనాథసత్యనారాయణ అభిప్రాయపడ్డారు.

'మాతృభాషను ప్రేమించడం మన జాతి పట్ల మనకున్న ప్రేమనుసూచిస్తుంది' అన్నారు మహాత్మా గాంధీ. 'మాతృభాష తల్లిపాల వంటిది, పర భాషపోత పాల వంటిదని' ప్రముఖ భాష తత్వవేత్త కొమ్రరాజు లక్ష్మణరావుపేర్కొన్నారు. 'మాతృభాష కంటిచూపు వంటిది మిగతా భాషలు కళ్ళజోడు వంటివని'మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

### 2.1 మాతృభాష పై వివిధ కమిషన్లు పేర్కొన్న అంశాలు

భారతదేశంలో విద్య వ్యవస్థపై వెలువడిన ప్రతి కమిషన్మాతృభాష యొక్క ప్రాముఖ్యతను బలంగా నొక్కి చెబుతూనే ఉన్నాయంటే మాతృభాష ఎంతప్రాముఖ్యత గలదో అర్థమవుతుంది. భారత దేశంలో విద్యపై వచ్చిన 1854లో వచ్చినఉడ్స్ డిస్పాచ్ కమిషన్ మొదలుకొని 1882 హంటర్ కమిషన్, 1937లో వచ్చిన బేసిక్విద్యా విధానం కూడా కుట్లు అల్లికలతో కృత్యాదార విద్యను మాతృ భాషలోబోధించాలని పేర్కొన్నది. 1944 సార్జెంట్ కమిషన్, 1948 రాధాక్రిష్ణ కమిషన్, 1952 మొదలియార్ కమిషన్లు సహితం మాతృభాష ప్రాముఖ్యతను గురించి ప్రత్యేకంగాపేర్కొన్నాయి. 1964లో వచ్చిన కొఠారి కమిషన్ త్రిభాషా సూత్రాన్నిప్రతిపాదించింది. ప్రథమ భాషగా మాతృభాషను కొనసాగించాలని పేర్కొంది. ద్వితీయభాషగాజాతీయ భాష అయిన హిందీని, తృతీయ భాషగా అంతర్జాతీయ భాష అయిన ఆంగ్లమునుఅమలు చేయాలని ప్రతిపాదించినది. భారత దేశంలో 1968లో వచ్చిన మొదటి జాతీయవిద్యా విధానం ఈ త్రిభాషా సూత్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు కచ్చితంగాఅమలు చేయాలనీ పేర్కొంది. 1986లో వచ్చిన రెండవ జాతీయ విద్యా విధానం కూడా ఈత్రిభాష సూత్రాన్ని సమర్థిస్తూ ప్రాథమిక దశలో మాతృభాషలో బోధనా ప్రాధాన్యతనుతగ్గించకూడదని పేర్కొంది. తర్వాత 1993లో వచ్చిన భారరహిత విద్యా కమిషన్కూడా మాతృభాష ప్రాముఖ్యతను తెలిపింది.

**2.2 పాఠ్య ప్రణాళికలలో మాతృ భాష ప్రాముఖ్యత**

1961లో ఏర్పడిన ఎన్సీఈఆర్టీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ దేశంలో విద్యా విధానాలను రూపొందించడం, అమలు చేయడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు, సలహాలు ఇవ్వడంచేస్తుంది. భారత దేశంలో పాఠ్య ప్రణాళికలను తయారు చేసి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు అందించేవి ఎన్సీఈఆర్టీ, ఎస్సిఈఆర్టీ సంస్థలు. ఈ సంస్థలుభారతదేశంలో విద్యా వ్యవస్థకు మార్గనిర్దేశం చేస్తూ, బట్టీ పద్ధతి నుంచికృత్యాదార వైపుగా, అప్పచెప్పడం, మార్కుల కోసం చదవడం కాకుండా ఆలోచింప చేయడం వైపుగాఎప్పటికప్పుడు నూతన పాఠ్య ప్రణాళికలను రూపొందిస్తూ ఉంది. ఈ ఎన్సీఈఆర్టీసంస్థ జాతీయ పాఠ్య ప్రణాళికను ఎప్పటికప్పుడు సవరిస్తూ విద్యా విధానంలోఇప్పటివరకు అనేక మార్పులను సూచించింది. దేశంలో 1975లో ప్రకటించిన తొలిజాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం. 2005లో వచ్చిన జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం (ఎన్.సి.ఎఫ్) బట్టీ పద్ధతి నుంచి కృత్యాధార విద్యను ప్రతిపాదించినది. ఇదిజాతీయ పాఠ్య ప్రణాళిక చట్రాలలో అతి ముఖ్యమైనది. ఇందులో ప్రతి సబ్జెక్టుకిప్రత్యేకమైన కాలంశాలు పతిపాదించడంతో పాటు భాషకు ప్రత్యేకమైన కాలంశాలు, పాఠ్య ప్రణాళికను పేర్కొనడం జరిగింది. అందులో మాతృభాషకు ప్రతి స్థాయిలోప్రత్యేకమైన సమయం కాలంశాలను పేర్కొనడం జరిగింది. ప్రాథమిక విద్యా విధానంలోకచ్చితంగా బోధన మాధ్యమంగా మాతృభాషనే ఉండాలని పేర్కొంది. భారరహిత విద్యకు ప్రాధాన్యమించింది. ప్రాథమిక దశలో వారానికి మూడు గంటలు, ప్రాథమికోన్నత దశలోవారానికి ఐదు గంటలు, ఉన్నత దశలో వారానికి 6 గంటలు మాతృభాషకు కేటాయించడంజరిగింది.

**2.3 నూతన జాతీయ విద్యా విధానం 2020.**

భారతదేశ స్వాతంత్రానంతరం మొదటి విద్యాశాఖ మంత్రిఅయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశమంతటా విద్యపై బలమైన కేంద్ర ప్రభుత్వనియంత్రణను, ఏకరీతి విద్యా విధానాన్ని రూపొందించారు. భారతదేశంలో సమగ్రమైనజాతీయ విద్యా విధానం 1986లో ప్రకటించగా 34 సంవత్సరాల తర్వాత 2020లో జాతీయవిద్యా విధానాన్ని భారత ప్రభుత్వం కేంద్ర మానవనుల శాఖ (ఎంహెచ్ఆర్ డి)ప్రకటించింది. ఇది నేటి ఆధునిక విద్యా పోకడలను, సాంకేతిక విద్యను, విద్యావ్యవస్థలో ఉన్న అనేకమైన అంతరాలను తొలగిస్తూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది.

జాతీయ విద్యా విధానం దేశంలో సమగ్రమైన విద్యావ్యవస్థను నిర్మించడానికి చేయబడింది. ఈ కమిషన్లు చేసిన ప్రతిపాదనలుదేశంలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకుఅమలు చేయబడతాయి. భారత దేశంలో మొదటి జాతీయ విద్యా విధానాన్ని 1968లో భారతప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రకటించగ, 1986లో ప్రధానమంత్రి రాజీవ్ గాంధీఆధ్వర్యంలో రెండవ జాతీయ విద్యా విధానం ప్రకటించబడింది. మూడవ జాతీయ విద్యావిధానం 2020ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రకటించబడింది.

కొఠారి కమిషన్ 1964 -66 లో భారత దేశంలోని విద్యావిధానంపై సమగ్రమైన మార్పులను సూచిస్తూ సిఫారసు చేసింది. ఇది విద్యావ్యవస్థలో రాడికల్ పునర్నిర్మాణంకై పిలుపునిచ్చింది. అందరికీ సమానఅవకాశాలను 14 సంవత్సరాల వరకు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించాలనిపేర్కొంది. ఇది పాఠశాల విద్యలో త్రిభాషా సూత్రాన్ని ప్రతిపాదించినది.విద్యావ్యాయం జాతీయ ఆదాయంలో ఆరు శాతానికి పెంచాలని సూచించింది. తర్వాతవచ్చిన 1986 జాతీయ విద్యా విధానం భారత దేశంలో సామాజిక అసమానతలను తొలగిస్తూదేశంలో మహిళలు, షెడ్యూల్ కులాలు, తెగల విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టినిసారించాలని పేర్కొంది. విద్యార్థి కేంద్రీకృత విధానానికి ప్రాధాన్య మిచ్చింది. ప్రపంచ వేదిక మీద నాయకత్వం వహించేందుకు నాణ్యమైనవిద్యను అందరికీ అందుబాటులో ఉండేలా విద్యలో సమూల మార్పులను తీసుకురావడమేలక్ష్యంగా ఎన్ఈపి 2020ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.

వ్యక్తి, సమాజం, దేశం, ప్రపంచ శ్రేయస్సు కోసం దేశ సుసంపన్న సామర్థ్యాలు, వనరులను అభివృద్ధిపరుచుకుంటూ ముందుకు వెళ్లడానికి సర్వశ్రేష్ఠ విద్య ఉత్తమైన మార్గం అనిపేర్కొంది. 2030 నాటికి సమ్మిళిత, నిష్పాక్షిక, నాణ్యమైన విద్యనుఅందుబాటులోకి తీసుకురావడం. నిలకడతో కూడిన అభివృద్ధి (సస్టైనబుల్డెవలప్మెంట్ గోల్స్, ఎస్.డి.జి) లక్ష్యాలను సాధించడమే దీని ఉద్దేశమనిప్రకటించింది. 'మన దేశంలో పెరుగుతున్న అనేక అభివృద్ధి సవాళ్లను, అవసరాలనునెరవేర్చడమే లక్ష్యంగా 21వ శతాబ్దంలో తొలి ఎన్ఈపి 2020 వెలువడింది. బట్టిపట్టడం ద్వారా నేర్చుకోవడం, పరీక్షల కోసం నేర్చుకోవడం కాకుండా భావనాత్మకతతోతార్కిక విమర్శనాత్మక ఆలోచనలతో నేర్చు కోవడమే ప్రధాన అంశంగా ఈ విద్యావిధానం రూపుదిద్దుకొన్నది'.

**2.4 పాఠశాల విద్య**

పాఠశాల విద్యలో మాతృభాష అత్యంత ప్రాముఖ్యమైనది. దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి పాఠశాలలో ప్రవేశించిన మొదలు ప్రాథమిక స్థాయిపూర్తిగా తన మాతృభాషలోనే విద్య, బోధన సాగాలని, వీలైతే ఎనిమిదవ తరగతి వరకు ఆపై కూడా బోధన మాధ్యమంగా ఇంటి భాష/ మాతృభాష/ స్థానిక భాష ఉండాలని నొక్కిచెప్పింది. ఆ తదనంతరం కూడా మాతృ భాషను ఒక ప్రత్యేకాంశంగా కొనసాగించవచ్చుఅని ఎన్ఈపి 2020 పేర్కొంది. ఈ విధానాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలుపాటించాలని దిశానిర్దేశం చేసింది. పిల్లలు మాట్లాడే భాషకు బోధన మాధ్యమంగా ఉన్న భాషకు ఎలాంటి అగాధం ఉండకూడదని పేర్కొంది. పాఠశాలలో ఇప్పటికే అమలులోఉన్న 10 + 2 పాఠశాల విద్యా ప్రణాళికను ఎన్ఈపి 2020 మార్చాలని సూచించింది. దాని స్థానంలో 3 నుంచి 18 సంవత్సరాల వయస్సు వరకు విద్యార్థుల కోసం 5+3+3+4 పద్ధతిలో నాలుగు స్థాయిలలో పాఠ్యప్రణాళికను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

**2.5 ప్రస్తుతం దేశంలోని పాఠశాలలో మాతృ భాషల బోధన**

ఆంగ్ల భాష ప్రభావంతో ప్రపంచమే కుగ్రామంగా మారింది.దీనితో ఈ సమాజంలో మాతృభాషకు తీవ్రమైన ప్రమాదం వాటిల్లుతుంది. ప్రజల ఉపాధి, అవకాశాల దృష్ట్యా ఆంగ్ల భాషని అభ్యసించడం కోసం ఆరాటపడుతున్నారు. ఆ తరుణంలోతమ తల్లి వంటి మాతృభాషకు ప్రాధాన్యతను తగ్గిస్తున్నామనే విషయాన్నిమరిచిపోతున్నారు. అయితే మాతృభాషను కచ్చితంగా పాఠశాలలో అమలయ్యే విధంగాచూడవలసిన బాధ్యత మాత్రం ప్రభుత్వాల మీద ఉంది.

ప్రస్తుతం కనీసం ప్రాథమికదశ లోనైనా మాతృభాషను బోధనమాధ్యమంగా కొనసాగిస్తున్న పాఠశాలలు అటు ప్రభుత్వ పాఠశాలల్లోను, ప్రైవేట్పాఠశాలల్లోను కనిపించడంలేదు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అయితే ప్రాథమిక దశ నుంచి బోధన మధ్యమంగా ఆంగ్లభాషను నేర్చుకుంటున్న విద్యార్థి తెలుగును కేవలం మొక్కుబడిగా మాత్రమేనేర్చుకుంటున్నారు. అతి కష్టం మీద ప్రాథమిక, ఉన్నత దశలలో తెలుగు ఒకసబ్జెక్టుగా మాత్రమే బోధించడం జరుగుతోంది. తెలుగు మాధ్యమంగా బోధనజరగడంలేదు. అటు తర్వాత ఉన్నత దశలలో తెలుగు కనిపిస్తేనే భయపడే పరిస్థితికివిద్యార్థి చేరుకుంటుంన్నాడు.

**2.5.1 మాతృభాషల అమలు తీరు**

దేశంలోని ఈనాటి పాఠశాల విద్యా వ్యవస్థను ఒక్కసారి గమనించినట్లయితే మాతృభాష అనేది కేవలం మాటలలో కమిషన్ల ప్రతిపాదనలలో మాత్రమే కనిపిస్తూ ఉంది. కచ్చితంగా అమలు చేయవలసిన ప్రభుత్వాలే ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక దశ నుంచి ఆంగ్ల మాధ్యమంలోనే బోధనను కొనసాగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో మాతృభాష ఏవిదంగా మనగలదో ఆలోచించాలి. అయితే అసలు మాతృభాషనిబంధనల ప్రకారం మాతృభాషగా గల విద్యార్థికి ఆ భాషను ప్రథమ భాష కిందికి బోధించాలి. కానీ పాఠశాలలో మాతృభాషకు ప్రాధాన్యత తగ్గిపోవడంతో అటుఇంటర్మీడియట్,

డిగ్రీలలో కూడా ప్రథమభాష కిందికి బోధించవలసిన మాతృభాషను ద్వితీయ, తృతీయ భాషల కిందికి బోధిస్తున్నారు. ఇది మాతృభాషలకు గొడ్డలిపెట్టు వంటిది.

**2.5.2 మాతృభాషలు అమలులో ఉన్న సవాళ్లు**

మాతృభాష ప్రాథమిక ప్రాథమికోన్నత మాధ్యమిక ఉన్నతస్థాయిలలో బోధన మాధ్యమంగా కచ్చితంగా మాతృ భాషను గురించి ఇప్పటి వరకు తెలిపిన విద్యా కమిషన్ల నిబంధనలు, ఎన్ఈపి 2020 ప్రతిపాదనలను అమలు చేస్తామని ఏరాష్ట్రం ప్రకటించలేదు. ఏ రాష్ట్రంలో కూడా మాతృ భాష ప్రాథమిక స్థాయిలో సంపూర్ణంగా అమలు జరగలేదు. కనీసం ఆ వైపుగా ఆలోచనలు కూడా ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలు చేయటం లేదు. అటువంటప్పుడు ఈ ప్రతిపాదనలు ఎంత మేరకు భాషనురక్షిస్తాయో చూడవలసి ఉంది. పిల్లలకు మాతృభాషలో బోధించడం ఎంతో అవసరం. ఎందుకంటే సహజంగా సులభంగా నేర్చుకున్న భాషలోనే శిశువు తన ఆనందాన్నిసంతోషాన్ని సృజనాత్మకతను వ్యక్తపరచగలడు. కానీ నేడు మాతృభాషను ప్రాథమిక దశలోనే చెప్పకుండా అ ఆ లు నేర్పే కంటే ముందే ఏబిసిడిలు నేర్పుతున్నారు. అటువంటి సంతోషకరమైన ఆహ్లాదకరమైనటువంటి వాతావరణాన్ని విద్యార్థులకు పాఠశాలలోదూరం చేస్తున్నారు.

**2.5.3 తెలుగు భాష బోధన సవాళ్లు**

కొఠారి కమిషన్ ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని భారత దేశంలో మొట్టమొదట సంపూర్ణంగా అమలు చేసిన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్.తెలుగు భాష ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రాంతీయ భాష. తెలుగు భాషరెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపుగా 10 కోట్ల మంది ప్రజల మాతృభాష. భారతదేశభాషలలో అత్యధికలచే మాట్లాడబడుతున్న భాషలలో హిందీ, బెంగాలీ, మరాఠీ భాషలతర్వాత తెలుగు భాష నాలుగో స్థానంలో ఉంది. పాఠశాలలో విద్యాబోధన అభ్యాసనవిషయంలో తెలుగు భాషను ప్రథమ భాష, ద్వితీయ భాష, తృతీయ భాషలుగా బోధిస్తారు.మాతృభాష తెలుగు అయిన వారికి తెలుగు భాషను ప్రథమ భాష కిందికి బోధిస్తారు. ఈప్రథమ భాషగా బోధించే తెలుగులో తెలుగు సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు చాలాలోతైన విశ్లేషణలతో కూడి ఉంటుంది.

మాతృభాష కానీ వారికి వారి మాతృభాషతో పాటు తెలుగునుకూడా బోధించవలసి వచ్చినప్పుడు వారికి బోధించే తెలుగు భాషను ద్వితీయ భాషగాబోధిస్తారు. ప్రాంతీయ భాష వేరే అయినప్పుడు ఆ ప్రాంతంలోని తక్కువ ప్రజలుమాట్లాడే భాష మాతృభాష వేరే అయినప్పుడు ఎక్కువ ప్రజలు మాట్లాడే ప్రాంతీయభాషను వారు ద్వితీయ భాష కిందకి నేర్చుకోవాల్సి వస్తుంది. ఇది వారి జీవనవ్యవహారాల కోసం ఆ ప్రాంతీయ భాషను తప్పక నేర్చుకోవాల్సి ఉంటుంది. అటువంటివారికి తెలుగు భాష లేదా ఆ ప్రాంత స్థానిక అధికార భాషను ద్వితీయ భాషగానేర్చుకుంటారు.

ఉదాహరణకు తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ భాష, అధికారభాష తెలుగు. ఇక్కడి ఎక్కువ ప్రజల మాతృభాష తెలుగు కావడంతో అల్ప సంఖ్యాకంగా ఉన్న ఉర్దూ భాష మాట్లాడే ప్రజలు తెలుగు భాషను ద్వితీయ భాష కిందికినేర్చుకుంటున్నారు. అయితే ద్వితీయ భాషగా బోధించే తెలుగు చాలా సులభంగా, ఇది జన వ్యవహారానికి సరిపోయే విధంగా ఉంటుంది. ఈ భాషలో సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సాహిత్యాలకు సంబంధించి లోతైన అధ్యాయాలు, పాఠ్యంశాలు, విశ్లేషణలు ఉండవు.

నేటి ఆధునిక పోకడలతో శాస్త్ర సాంకేతిక, ఆంగ్లభాష ప్రభావంతో బడిలో అడుగుపెట్టిన మొదలు ఆంగ్ల భాషకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతూఉంది. దీనితో తెలుగు భాషా సాహిత్యంపై పాఠశాల విద్యార్థులకు సరైన పట్టులేకుండా పోతుంది. తద్వారా ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్న విద్యార్థులకు తెలుగుభాషపై పట్టు లేకపోవడంతో మాతృభాష వేరే భాషగా ఉన్నవారికి ద్వితీయ భాషగా బోధించవలసిన తెలుగును మాతృభాష తెలుగు అయిన వారికి ప్రథమ

భాషగా బోధించవలసినతెలుగుకు బదులు ద్వితీయ భాష తెలుగును బోధిస్తున్నారు. ఇది మాతృభాష తెలుగు అయినవారు ఏమాత్రం హర్షించదగ్గ అంశం కాదు.

## 3. సూచనలు

మాతృభాషను రక్షించుకోవాలంటే ఎన్ఈపి 2020లో చెప్పినవిధంగా మాతృభాష పాఠశాలలో బోధన మధ్యమంగా ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల్లోకచ్చితంగా అమలు జరిగేలా చూడాలి. ప్రభుత్వ ఉత్తర్వులు, కోర్టు తీర్పులు మాతృభాషలో వెలువడాలి. ప్రజలకు మాతృభాష యొక్క ఆవశ్యకతను తెలపాలి. వారి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను, భాషను తగ్గిస్తే జరగబోయే పర్యావసానాలను ప్రజలకు తెలియజేయాలి.

తెలుగు భాషాభివృద్ధికి ప్రతిఒక్కరు కృషి చేయాలి. తమదైనందిన జీవితంలో తెలుగును తప్పనిసరిగా ఉపయోగించాలి. ఇంట్లో తెలుగులోమాట్లాడటం, పిల్లలకు తెలుగులో చదవడం, రాయడం నేర్పించడం, తెలుగు పుస్తకాలుచదవడం, తెలుగు సినిమాలను చూడటం, తెలుగు పాటలు వినడం, తెలుగు కార్యక్రమాలలోపాల్గొనడం, తెలుగు సాహిత్యం, భాషాభివృద్ధికి సంబంధించిన వెబ్సైట్లను, యాప్లను ఉపయోగించడం, తెలుగు భాషాభివృద్ధి కోసం పనిచేసే సంస్థలకు మద్దతుగానిలవడం వంటివి చేస్తే మాతృ భాష నాలుగు కాలాలపాటు వర్ధిల్లుతుంది.

## 4. ఉపసంహారం

మనిషిని మహోన్నతుడిని చేసే అత్యున్నతమైన ఆయుధం భాష. అందున తల్లి ఒడిలో సులబంగా నేర్చుకున్న అమ్మ భాషా వ్యక్తి సంపూర్ణమనోవికాసానికి ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మాతృభాషను పిల్లవానికి ప్రాథమిక దశలో కచ్చితంగా అమలు చేయాలి. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో గత దశాబ్దం వరకు కొంత మేరకు త్రిభాషా సూత్రంలో పేర్కొన్న విధంగామాతృభాషలో బోధనను అమలు చేయడం జరిగింది. నేటి ఆధునికత, విపరీతంగా పెరిగినసాంకేతిక, ఆంగ్లభాష ప్రభావం వల్ల మాతృభాషలకు విపరీతమైన నష్టంవాటిల్లుతుంది. విద్య కమిషన్లు ఈ మాతృభాష ప్రాముఖ్యతను ఎంతగాపేర్కొన్నప్పటికిని అది క్షేత్రస్థాయిలో అంతగా అమలు జరగడం లేదని చెప్పాలి.కచ్చితంగా అమలు జరగకపోవడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు పూర్తిగా ఆంగ్లమధ్యంలో కొనసాగడం ఒక కారణమైతే. ప్రభుత్వ విద్యాసంస్థలలో సహితం ఆంగ్లమాధ్యమంలో బోధనను అమలు చేయడం మరో కారణం.

**పరామర్శ గ్రంథాలు :**


1. తెలుగు సాహిత్య బోధనా పద్ధతులు బిఎడ్. తెలుగు అకాడమి.
2. జాతీయ విద్యా విధానం 2020 రిపోర్ట్.
3. భాషా, సమాజం సంస్కృతి - బద్రిరాజు కృష్ణమూర్తి


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# శ్రీ కొట్టి రామారవు 'చదువుకుంటే' కథ - సమాజ స్వభావ చిత్రణ

డా॥. బలరామ్ కచ్చళ్ల
అతిధి అధ్యాపకలు, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం - 522510, ఫోన్ నెం : 9705250027
ఈ మెయిల్ : balaram.katchalla@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

తెలుగు సాహిత్యంలో అపూర్వమైన సాహిత్య ప్రయోగాలు చేసి చూపిన అత్యంత ప్రతిభాశాలి శ్రీ కొట్టి రామారావు. కవిత్వం, కథ, నవల, నాటకం, వ్యాసం, స్వీయ రచన వంటి సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేయటం సాహిత్యం పట్ల తనికి గల జ్ఞాన పటిష్టతను తెలియజేస్తుంది. సమకాలీన రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలోని మంచి చెడులనే గాక, వాటి పరిణామాల దృష్ట్యా, వ్యక్తులలో ఏర్పడే మానసిక సంక్షోభాన్ని, సంఘర్షణను, అపూర్వ రచనా నైపుణ్యంతో తమ రచనల్లో చిత్రించి మన ముందుంచారు. ముఖ్యంగా వారి సాహిత్యంలో సాంఘిక విషయాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వటం జరిగింది. మనిషి స్వభావాన్ని ఆశ్రయించుకొని ఉన్న మానవ సమస్యలకు రూపకల్పన చేసి, వాటికి పరిష్కారాలు చూపించడంలో రామారావు గారి పరిజ్ఞానం అమోఘం.

కొట్టి రామారావు రచించిన కథా సంపుటాలు మొత్తం మూడు ఉన్నాయి. అవి- రెక్క తెగిన చైతన్యం, కంచికి చేరిన కతలు, జీవన మాధుర్యం. 'చదువుకుంటే' కథ 'కంచికి చేరిన కథలు' కథా సంపుటి లోనిది.

**ప్రధాన అంశాలు :**

నేటి సమాజంలో విద్య, వివాహ వ్యవస్థ, తల్లి దండ్రులు-పిల్లలు స్వభావాలు..

## 1. పరిచయం :

పెద్దవాళ్ళు పిల్లలను ఏ ఆశలు పెట్టుకొని చదివించి వారి నుంచి ఎలాంటి ప్రతిఫలం ఆశిస్తారో తెలియ జెప్పేకథ ఇది. సాధారణంగా పిల్లలకు పెద్ద చదువులు అబ్బితే వాటితో పెద్ద ఉద్యోగాలు సంపాదించి సుఖపడతారని ఆశతో తల్లిదండ్రులు చదివిస్తారు. అలాగే వారు ప్రయోజకులు అయితే తమకు పెద్ద తనంలో సహాయంగా ఉంటారని ఆశిస్తారు. అది కూడా సహజమే. కానీ ఈ కథ కేవలం విదేశీ మోజుతో చదివించి కట్నాలు రాబడదామనుకున్న

తండ్రి కథ. కనుక ఇది వరకట్న సాంఘిక సమస్యకు సంబంధించిన కథ. దీనిలో కూడా ఆడపిల్లకు ఆలోచించకుండా సంబంధాలు చేస్తే ఆమె జీవితం ఏమౌతుందో అనే విషయం పై ఆలోచింపజేసే కథ. కనుక స్త్రీ వాదం కూడా ఇమిడి ఉన్నది. దానితో పాటు ఇప్పటి కార్పోరేట్ విద్యా విధానాన్ని కూడా విమర్శించారు.

## 2. 'చదువుకుంటే' కథ – సమాజ స్వభావ చిత్రణ :

### 2.1 'చదువుకుంటే' కథ– ఇతివృత్తం:

తండ్రి పాత్రకు పేరు లేదుగానీ ఆయన ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి ప్రిన్సిపాల్ ఆయన కొడుకు జగదీష్. జగదీష్ పెళ్ళిరోజు పెళ్ళిపందిరి నుంచే కథ మొదలైంది. పెద్ద క్యాష్ బ్యాగ్ దగ్గర పెట్టుకొని పెళ్ళి పందిరిలో దర్జాగా కూర్చొన్న ప్రిన్సిపాల్ గారిని చూసి పెళ్ళికి వచ్చినవాళ్ళ చర్చల రూపంలో ఈ కథ నడుస్తుంది. జగదీష్ కుమార్ ఇప్పటి పెండ్లికొడుకు అతని తండ్రి 10వ తరగతి క్లాస్‌లోనే సైన్స్ లో గట్టి పునాది వేశారు. అక్కడ మార్పురాకపోతే ఇంటర్ మీడియట్ లో ఎమ్. బి. బి. ఎస్.కు ఎంట్రన్స్ వ్రాయడానికి కూడా కోచింగ్ సెంటర్లో లేదా కార్పొరేట్ కాలేజీలో సీటు లభించదు. ప్రిన్సిపాల్ గారు జగదీష్ ను ఒక పెద్ద కాలేజీలో ఇంటర్లో చేర్చారు. ఇంటర్ ఫస్ట్ క్లాస్ చూచి సంతృప్తి పడక, ర్యాంక్ రాలేదని విసుక్కున్నాడు. అయితే జగదీష్ కు క్లాస్ వస్తుందని ఆయనకు ముందే తెలుసు గనుక విజయవాడలో ఎంసెట్ కు అడ్వాన్స్ కోచింగ్ ఇచ్చే షూర్ టుటోరియల్ లో చేర్చారు. అలా ఒక్కొక్క బ్యాచ్‌లో మూడు చోట్ల ట్రయినింగ్ అయ్యేట్టుగా మూడు సంస్థల్లో శిక్షణ ఇప్పించారు. వైజాగ్‌లో ఎమ్.బి.బి.ఎస్. సీటు వచ్చింది. ప్రిన్సిపాల్ గారు మొదటి నుంచి కట్నం దృష్టితో ఉన్నారు గనుక ఐదేళ్ళ ఎమ్.బి.బి.ఎస్.కి ఇంతని లెక్కగట్టి ఎమ్.బి.బి.ఎస్. పూర్తి అయ్యేప్పటికి కొడుకు కట్నం రేట్ పెంచేశారు. హౌస్ సర్జన్ కూడా అయ్యాక(పి.జి.) చెయ్యడానికి ఆమెరికాలో సీటు వచ్చింది. కొడుకు ఆమెరికా ప్రయాణానికి కూడా ఏర్పాట్లపూర్తి చేశాడు. ఆమెరికాలో చదవబోతున్నాడు. కనుక ఒక కాంట్రాక్టర్ 60 లక్షల కట్నంతో పిల్లని ఇస్తానన్నాడు. కట్నం భారీగా ఉన్నట్టే పెళ్ళి కూతురు కూడా భారీగానే ఉన్నది. పెళ్ళి అయ్యింది. కానీ జగదీష్ అమెరికా వెళ్ళాక అతనితో పాటు వెళ్ళినవాళ్ళంతా తిరిగి వచ్చారు అందరూ జగదీష్ మరింత పెద్ద చదువులు చదవడానికి ఉన్నాడనుకున్నారు. ఇంతలో జగదీష్ అమెరికాలో ఒక పిల్లను ప్రేమించడని అక్కడే పెళ్ళికూడా చేసుకున్నాడని తిరిగివచ్చిన వాళ్ళు చెప్పారు. జగదీష్‌ది తండ్రికంటే గొప్ప వ్యాపార దృష్టి అందమైన నాజూకైన పిల్ల ఆమెరికాలోనే దొరికింది సంపాదన అంతులేకపోయింది. ఇక అమ్మానాన్న ఇండియా ఇవన్నీ వదిలేశాడు. ఇక ప్రిన్సిపాల్ గారికి దక్కింది ఏమిటి. పెళ్ళి కూతురు పేరుమీద ఉన్న 40 లక్షల ఇల్లు ఎలాగూ రాలేదు. ఇచ్చిన 20 లక్షల నగదు పెళ్ళి ఖర్చులు పెళ్ళి కూతురు తండ్రి పరపతి ఉన్నవాడుగనుక తప్పని సరై ఇల్లూ పొలం అమ్మి తిరిగి చెల్లించాడు. ఇలా గొప్ప యోగాన్ని ఆశించి అన్యాయంగా ఆశిస్తే ప్రిన్సిపాల్ గార్కి క్షేమం (ఉన్నది) కూడా పోయింది. అత్యాశ అనర్ధకరమైయింది.

### 2.2 'చదువుకుంటే' కథ – పాత్రల స్వభావ చిత్రణ :

ఈ కథను ప్రత్యేకించి చిత్రించిన పాత్రలంటూ లేవుగానీ కథకుడు వర్ణనలో మూడు పాత్రలకు ప్రాధాన్యం కనిపిస్తుంది. అవి- 1. పెళ్లికొడుకు, 2. పెళ్ళి కూతురు, 3. పెళ్ళికొడుకు తండ్రి.

వీటిలో కూడా పెళ్ళికొడుక్కి పెళ్ళికూతురికి కథలో ప్రత్యక్ష సంబంధం లేదు. పెళ్ళి కొడుకు తండ్రి ప్రత్యక్ష పాత్ర. కొత్త పెళ్ళి పందిరిలో ఉన్నవారి సంభాషణలతో కథకుడు ఈ పాత్రలను గురించి వర్ణన ఉంటుంది. ఇంటర్ మీడియట్ అయిన దగ్గర నుంచే అయిన పెట్టబడినే తిరిగి రాబట్టుకుందామనే ఆలోచనతో చదివించాడు. తండ్రిగా చదివించడం బాధ్యత. ఇంకా కొంచెం ఉదారంగా ఆలోచిస్తే కొడుకు సంపాదించిన దానిలోంచి ప్రతిఫలంకూడా ఆశించకూడదు. తల్లిదండ్రులకు జరుగుబాటు లేనప్పుడు పిల్లల మీద ఆధారపడవచ్చు కానీ అది పెళ్ళిందుకు ప్రతిఫలంగా రావాలని ఆశించకూడదు. ఈయన ప్రతిరూపాయి నుంచి ఎంతవస్తుంది అని ఆలోచించారు. ఈ

ఆశను రచయిత ఇలా వర్ణిస్తారు. అలాంటి ఆశతో పిల్ల అందంగా లేకపోయినా పెద్ద కట్నం రావడం చూసి ఒక్క చదువు మిగిలి ఉండగానే కొడుక్కి పెళ్లి చేశాడు. ఆమెరికా చదువు పూర్తి అయ్యి అబ్బాయి తిరిగి వచ్చి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదేమో. ఆమెరికాకి వెళ్ళే ముందే బంజారా హిల్స్ లో ఇల్లూ 20 లక్షల క్యాష్ చొకే అయినా పెళ్లికి ఒప్పుకున్నాడు. కథ అడ్డం తిరిగింది. ఉన్నది పోయింది. రచయిత దృష్టిలోనే ఈ పాత్రకు ఏమాత్రం జాలి చూపించాల్సిన అవసరం కలుగలేదు. పైగా కొడుకు కూడా తండ్రి ఆశను గుర్తించలేదు. కథను అసమాపక క్రియతో పూర్తి చేసిన రచయిత జీవితంలో ఇంకా అదనంగా ఎదుర్కొవలసి వచ్చిన కష్టాలను కూడా సూచిస్తారు. అ పెళ్ళికూతురు - తండ్రి సంపనునడు గనుక ఆమె తన ఆకారం మీద పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. ఎంతైనా ఇవ్వగలడు గనుక హొదా ఉన్న ఎవ్వరైనా చేసుకుంటారనే భరోసా ఉండి ఉండవచ్చు. ఆ నిర్లక్ష్యం ఆమె సంసార జీవితాన్ని కూడా అడ్డమైయ్యింది. ఈ భారీ పిల్ల వద్దనుకున్న పెళ్ళికొడుకు ఈ సంగతి దాచి వేరే తెల్లపిల్లను చేసుకున్నాడు పాపం మరి పెళ్ళి చేసుకున్న ఈ అమ్మాయి సంగతీ అనే ప్రశ్నతోనే ఆమె పరిస్తితి పై జాలికలిగెట్లు రచయిత వదిలేస్తారు.

**2.3 'చదువుకొంటే' కథ– సమాజంపై కార్పొరేట్ విద్య ప్రభావం :**

ఈ కథలో మూడు సమస్యలను కలబోసి రచయిత వర్ణిస్తారు. వీటిలో వేరుగా ఉంటే ఆ సమస్య విడిగా ఉంటుంది గానీ ఒక్కసారి కలిపేసాక ఒకదాని నుంచి మరొక దాన్ని విడదీయడం కష్టమే. మొదట చదువు సమస్య కార్పొరేట్ విద్యను పిల్లల క్షేమానికో, అభివృద్ధికో ఉపయోగించుకుంటే తప్పులేదు, కానీ దానిపై పెట్టిన పెట్టుబడి కట్నంగా తిరిగి రావాలనుకుంటే పెట్టుబడి స్వరూపం మారుతుంది. ఆశలు కూడా మారుతాయి. కార్పొరేట్ విద్య పిల్లలపై ఎలాంటి ఒత్తిడి చూపిస్తోందో, పిల్లలను గ్రైండర్లుగా మార్చి , మౌళిక జ్ఞానంను నశింపజేస్తుందని రచయిత వివరిస్తారు. కార్పొరేట్ విద్యలో ఉన్న లోపాలను కాలేజీల వాళ్ళు డబ్బులు సంపాదించే విధానాన్ని రచయిత చాలా వివరంగా వర్ణించారు. దాన్ని వివరించడం కంటే రచయిత మాటల్లో చెప్తే కొంత హాస్యం కూడా జోడించినట్లువుతుంది.
" అరె మీకు తెలియదా లేక నన్ను తమాషా పట్టిస్తున్నారా?

ఎంతమాట! ఛైర్మన్ గారా?, ఎమ్మెల్యే గారా?
ఓసి మీ అమాయకంగూలా! ఆయనే నండి, శ్రీమాన్ పెళ్లికొడుకు గారి తండ్రి..

వారు! ఆదర్జా చూస్తేనే తెలుస్తోంది గదండీ..! జగదీష్ కుమార్.. అదే ప్రస్తుతపు పెళ్లికొడుకు పేరు. ఇతని భవిష్యత్తు చిన్నప్పుడే నిర్ణయం చేశారు, వాళ్ల డాడీ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్.. టెన్త్ క్లాసులోనే కుర్రాడికి సైన్సులో గట్టి పునాది.. ఆరిసి అంత గట్టిది... వేసేశారు. అక్కడ మార్కులు బాగా రాకపోతే ఇంటర్ లో 'యంబిబియస్' సీటివ్వరు! ఇంటలో యంబిబియస్ సీటేమిటి బాబూ?. వచ్చింది, మీకీ అనుమానం.. అసలు మీకీ అనుమానం రాకూడదు. రానే వచ్చింది గనుక క్లారిఫై చేసి ప్రొసీడవుతాను' అంటే అదుంటేనే యంబిబియస్‌లో అడుగు పెట్టడానికిఎంట్రెన్సు టిక్కట్టు ఇస్తారన్నమాట! జగదీష్ కుమార్ ఇంటర్ లో చేరాడు, కార్పోరేట్ కాలేజీలో ! అనగా చదువుల గ్రౌండింగ్ మిల్! పగలూ రాత్రీ చదువే చదువు. రాత్రి పన్నెండు వరకూ చదివి, చదివి.. ఇంటర్ రిజల్టు వచ్చాయి.. జూ.కా. ప్రిన్సిపాల్ గారు పేపరు చూసి ప్రక్కన పెట్టారు. 'మీ వాడికి క్లాసేనా'? ఆయన పరధ్యానంగా ఉన్నారా ? ధ్యానంలో ఉన్నారా ? సమాధానం రాలేదు. బహుశా క్లాసు రాలేదేమో అని మీ అనుమానం... మరలా రెట్టించారు.. ఆయన చికాకు పడ్డారు.. 'ఆ! బోడిక్లాసు.. వస్తుందయ్యా, రాకెక్కడికి పోతుంది.. ర్యాంకు రావాలి' ఆయన మరలా తలపంకిస్తున్నారు.. మన వాడికి క్లాసు వచ్చింది. ఎకౌంటులో అయిదు లక్షలు పడ్డాయి. 'మీ వాడెక్కడా కన్పించడేమిటండీ ?' మీ అమాయకత్వానికి అంతులేదు. ఆయన పెద్ద మనిషి గనుక విసుక్కోలేదు ! మావాడా? విజయవాడలో స్క్వేర్ ట్యుటోరియల్స్ లో ఫస్టు బ్యాచిలో ఉన్నాడండి ! ఒక నెలయ్యింది వెళ్లి. అరె

రిజల్ట్సు నిన్ననే గదండీ వచ్చాయి? మిమ్మల్ని చూస్తే నవ్వొస్తుంది నాకు ! సమాధానం నేను చెబుతాను రండి !..'' అంటూ సాగిన సభాషణ నేటి సామాజిక స్వభావం ఎలా ఉందో తెలియజేస్తుంది.

ఇక కట్నం కూడా ఎలా ఖర్చుతో పాటు పెరిగిందో రచయిత వివరించిన తీరు ప్రిన్సిపాల్ పాత్రలో చాలావరకు కలిసిపోతుంది. ఈ మూడు సమస్యలతో పాటు సంప్రదాయంతో జరగాల్సిన పెళ్ళి ఆర్భాటాలతో ఎలా ప్రక్కదారి పెడుతుందో కూడా రచయిత సూచిస్తారు. పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు.

''అబ్బబ్బ పంతులుగారూ, ఫొటోలకి మీరట్టిస్తున్నారండీ, ఆ ప్రక్కకు జరగండి , అని ఒకడు.

''పంతులుగారు వీడియోకి ఫోకస్ దొరకడం లేదండీ - కొంచెం తప్పుకోండీ ఈ పక్కకు... అని మరొకడు.

అదేంటి బాబూ, ఆ ప్రక్కకి తప్పుకొమ్మని ఒకరూ, ఈ ప్రక్కకి జరగమని మరొకరూ.. అవతల ముహూర్తం...?

ముహూర్తం ఎక్కడికి పోతుందయ్యా.. అదిగో.. కొంచెం అటు జగదీష్ ఫ్రండ్సురేష్.. 'ఇటు' మరొక ఫ్రండ్ సురేష్, అటు'. ఆయన అవస్థ దేవుడికెరుక ! మిరుమిట్లుగొలిపే లైట్ల కాంతిలో.. ఫ్లాష్ ప్రాధాన్యతకి లోబడి... పెళ్లి వైభవంగా జరిగిపోయింది!''

**2.4 చదువుకుంటే' కథ-సమీక్ష :**

శ్రీ కొట్టి రామారావు గారు రచించిన 'చదువుకుంటే' కథ, ప్రస్తుత సమాజంలోని కార్పొరేట్ విద్యా విధానం, వరకట్న సమస్య మరియు తల్లిదండ్రుల అతిశయాలను ఎండగట్టే ఒక సామాజిక విశ్లేషణ. ఈ కథ ప్రధానంగా విద్యను ఒక పెట్టుబడిగా, వివాహాన్ని ఆ పెట్టుబడిని తిరిగి రాబట్టుకునే వ్యాపారంగా భావించే ఒక తండ్రి మనస్తత్వాన్ని చిత్రించింది. పిల్లలు పెద్ద చదువులు చదివి ప్రయోజకులు కావాలని ఆశించడం సహజమే అయినా, ఈ కథలోని తండ్రి కేవలం విదేశీ మోజుతో, భారీ కట్నాలు రాబట్టాలనే ఉద్దేశంతో కొడుకును చదివిస్తాడు. ఇందులో వరకట్న సమస్యతో పాటు, స్త్రీ వాద దృక్పథం కూడా అంతర్లీనంగా ఉంది.

రచయిత ఈ కథలో కార్పొరేట్ విద్యార్థులపై చూపే ఒత్తిడిని చాలా లోతుగా వివరించారు. పిల్లలను కేవలం 'గ్రైండర్లుగా' మార్చి, వారిలో మౌలిక జ్ఞానాన్ని నశింపజేస్తున్న తీరును రచయిత విమర్శించారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా చదివించే ఈ విధానాన్ని 'చదువుల గ్రౌండింగ్ మిల్' అని అభివర్ణించారు. ర్యాంకుల కోసం తల్లిదండ్రులు పడే ఆరాటం, పిల్లల సహజత్వాన్ని ఎలా దెబ్బతీస్తుందో ప్రిన్సిపాల్ పాత్ర ద్వారా చూపించారు.

పాత్రల చిత్రణలో తండ్రి (ప్రిన్సిపాల్) ఈ కథలో కీలక పాత్ర. కొడుకు చదువు కోసం పెట్టే ప్రతి రూపాయికి ప్రతిఫలం ఆశించే స్వార్థపరుడు. ఐదేళ్ల వీదీదూ చదువుకు ఎంత ఖర్చవుతుందో లెక్కగట్టి, దానికి అనుగుణంగా కొడుకు కట్నం రేటును పెంచేస్తాడు. జగదీష్ (కొడుకు) తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ, మరింత గొప్ప 'వ్యాపార దృష్టి' కలిగినవాడు. తండ్రి ఆశించిన కట్నాన్ని, సంప్రదాయాన్ని కాదని, అమెరికాలో తనకు నచ్చిన పిల్లను పెళ్లి చేసుకుని తల్లిదండ్రులను వదిలేస్తాడు. పెళ్లికూతురు ధనవంతుడి బిడ్డ కావడం వల్ల తన రూపంపై శ్రద్ధ చూపని పాత్ర. ఈమె జీవితం చివరకు ప్రశ్నార్థకంగా మిగిలిపోవడంతో ఆమె పట్ల రచయిత జాలిని వ్యక్తపరిచారు.

కథలోని మలుపు అమెరికా వెళ్లేముందే 60 లక్షల కట్నంతో, భారీగా ఉన్న అమ్మాయితో జగదీష్‌కు వివాహం జరుగుతుంది. అయితే, అమెరికా వెళ్ళిన జగదీష్ అక్కడ వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుని స్థిరపడతాడు. దీనివల్ల అత్యాశకు పోయిన తండ్రికి రావాల్సిన కట్నం (ఇల్లు, నగదు) రాకపోగా, పెళ్లి కోసం తీసుకున్న నగదును కూడా తిరిగి చెల్లించాల్సి వస్తుంది.

**3. ముగింపు :**

ఈ కథ ద్వారా రచయిత కొట్టి రామారావు గారు ''అత్యాశ అనర్థదాయకం'' అనే నిజాన్ని నిరూపించారు.

సంప్రదాయబద్ధంగా జరగాల్సిన పెళ్లిళ్లు నేడు కేవలం ఆర్భాటాలకు, ఫొటోలకు, వీడియోలకు పరిమితమై ఎలా వెలవెలబోతున్నాయో కూడా రచయిత వ్యంగ్యంగా చిత్రించారు. చదువు అనేది సంస్కారాన్ని ఇవ్వాలి కానీ, అది కేవలం ధనార్జనకు మార్గంగా మారకూడదనే సందేశం ఈ కథలో స్పష్టంగా కనిపిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**


1. 'కథానిక స్వరూప స్వభావాలు', - దక్షిణామూర్తి పోరంకి,
2. కొట్టి రామారావు, కంచికి చేరని కథ - నవల - సుశీల దేవి చారిటబుల్ ట్రస్ట్ మచిలీపట్నం.
3. కొట్టి రామారావు, కంచికి చేరిన కథలు, కథ సంపుటి, సుశీల దేవి చారిటబుల్ ట్రస్ట్ మచిలీపట్నం.
4. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న
5. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
6. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య
7. 'కథలెలారాస్తారు' - నాగేశ్వరరావు తాళ్ళూరు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2005
8. 'విశ్వసాహితి' (తెలుగు విజ్ఞానసర్వస్వం)- కుటుంబరాయశర్మ బడ్డపాటి, తెలుగు భాషాసమితి, మద్రాసు.


★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal) Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# బతుకమ్మ గేయాల్లో తెలంగాణ సంస్కృతి - స్త్రీల ఐక్యత

పాపయ్య మంచాల
జూనియర్ అధ్యాపకులు, మహాత్మ జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల, నిజామాబాద్.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A): 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం**

తెలంగాణ అస్థిత్వ ప్రతీక బతుకమ్మ. దేవుళ్ళను పూలతో పుజిస్తారు కాని పూలనే పూజించే గొప్ప పండుగ బతుకమ్మ. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, సంప్రదాయాలను, భావోద్వేగాలనుప్రతిబింబించే అతి ముఖ్యమైన పండుగ బతుకమ్మ. కాకతీయుల కాలం నుంచే ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పండుగలో పాడే బతుకమ్మ గేయాలు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టడమే కాకుండా స్త్రీల ఐక్యతను తెలుపే పండుగ. వారి సామూహిక జీవన విధానం, పరస్పర అనుబంధాలను ఎంతో స్పష్టంగా తెలియజేస్తాయి. ప్రకృతి, కుటుంబం, సామాజిక సంబంధాలు, ఆచారాలు అన్ని ఈ బతుకమ్మ గేయాల్లో మనకు దర్శనమిస్తాయి. తెలంగాణకు సాంస్కృతిక చైతన్యాన్ని, ఈ ప్రాంత గొప్పతనాన్ని స్త్రీల ఐక్యతను తెలుపడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.

**ముఖ్యాంశాలు :**

బతుకమ్మ గేయాలు విశ్లేషణ, తెలంగాణ సంస్కృతి విశిష్టత, తెలంగాణ అస్తిత్వం, స్త్రీల ఐక్యత, మానవీయత.

## 1. ప్రవేశిక

బతుకమ్మ అంటే ఒక సంస్కృతి. బతుకమ్మ అంటే ఒక ఐక్యత. బతుకమ్మ అంటే ఒక చరిత్ర. బతుకమ్మ అంటే ఒక సాంస్కృతిక చైతన్యం. తెలంగాణ గ్రామీణ జీవన శైలికి సజీవ సాక్షి బాతుకమ్మ. బతుకమ్మ అంటే తెలంగాణ ఆత్మ. తెలంగాణలోని చెరువులు, పంటపొలాలు, పూలు, పండుగలు, పల్లెటూరి వాతావరణం ఈ పండుగలలో ఉట్టి పడుతుంది. గుమ్మడికాయ పూలు, తంగేడు పూలు, గున్నెపూలు వంటి స్థానిక పూలప్రాముఖ్యత తెలంగాణ ప్రకృతి సంపదను ఈ పండుగ తెలియజేస్తుంది. అలాగే అమ్మ, అన్న, తమ్ముడు, అక్కచెల్లెళ్లు వంటి కుటుంబ సంబంధాల ప్రస్తావన మన సంప్రదాయ కుటుంబవ్యవస్థ, మానవీయత ఈ పండుగలో ప్రతిబింబిస్తుంది.

## 2. విషయ వివరణ

బతుకమ్మనుచుట్టూ చేరి ఆడటం, గేయాలు పాడటం, నైవేద్యాలు పెట్టడం వంటి అంశాలు స్త్రీలఆధ్యాత్మికతను మరియు సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తాయి. ఈ గేయాల్లో దేవతారాధనతో పాటు పంటల పండుగ, వర్షాభిలాష, కుటుంబ శ్రేయస్సు వంటి ఆశయాలు కనిపిస్తాయి. ఇవి తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉంటాయి.

### 2.1 స్త్రీల ఐక్యతకు ప్రతీక బతుకమ్మ

ఏ జాతి సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలనైన ఆచరించి తరతరాలకు అందించేది స్త్రీలే. బతుకమ్మ పండుగలో ముఖ్యమైన అంశం స్త్రీల సమూహంగా చేరడం. వయస్సు, వర్గం, ఆర్థికస్థితి అనే తేడాలు లేకుండా అందరూ ఒకే చోట చేరి బతుకమ్మను ఆడటం స్త్రీలఐక్యతను తెలియజేస్తుంది. గేయాలు పాడుతూ ఒకరికొకరు ఆనందాన్ని పంచుకోవడం, బాధలను మరచిపోవడం, అనుబంధాలను బలపరచడం జరుగుతుంది. పెళ్లైన అమ్మాయిలు మాతృ గృహానికి వచ్చి ఈ పండుగలో పాల్గొనడం కుటుంబ బంధాల గాడతను మరింత పెంచుతుంది.

### 2.2 భావోద్వేగాల వ్యక్తీకరణ

బతుకమ్మ గేయాల్లో స్త్రీల మనసులోని భావాలు ప్రతిఫలిస్తాయి. తల్లి ఇంటి జ్ఞాపకాలు, అన్నదమ్ములపై ప్రేమ, భర్తింటి జీవితం, చిన్ననాటి స్మృతులు - ఇవన్నీ ఎంతోసహజంగా వినిపిస్తాయి. ఈ గేయాలు స్త్రీల భావప్రపంచానికి వేదికగా నిలుస్తాయి.

బతుకమ్మ నేను బతుకుతా నీవు బతుకమంటూ బ్రతుకు నేర్పిస్తుంది. ఇది ప్రకృతి ఇదే తెలంగాణ సంస్కృతి. పూలను పూజించే ప్రత్యేకమైన ప్రకృతి పండుగ, తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ. ఈ పండుగ బ్రతుకునిస్తుంది. బ్రతుకు నేర్పిస్తుంది. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరూ ఎంతో ఆనందంతో ఐక్యతను చూపుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ కుటుంబంతో ఎంతో సంబరంగా గడుపుతారు. బతుమ్మ పండుగంటే ఒక సంబురం, ఒక నిండైన ఆనందం. తెలంగాణ సంస్కృతిని, తరతరాల చారిత్రక విలువలను చాటిచెప్పే ఒక సాంస్కృతిక కార్యక్రమం బతుకమ్మ.

తరతరాలుగా జనసమూహంలో నిలిచి ఉన్న నమ్మకాలు, సంప్రదాయాలు ఆచారాల రూపంలో నిల్చినవే పండుగలు. ఇవి మొదట ప్రకృతి ఆరాధనతో ప్రారంభమై, వ్యవసాయ సంస్కృతిలో సమ్మేళనం చెంది, తర్వాతికాలంలో మరింత క్లిష్టస్వరూపాన్ని సంపాదించుకున్నాయి. ప్రాచీన జీవితాన్ని సూచిస్తూ ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేవిగా పండుగలు రూపొందాయి.

''సాంఘిక సంక్షేమంకోసం విశేషసందర్భాల్లో జానపద విశేషాలు, సంప్రదాయాల కలబోతగా ఆచరించే సంక్లిష్టమైన అంశమే పండుగ'' అంటారు. ఆర్.ఎస్. బాగ్స్ అనే జానపద విజ్ఞానవేత్త.

తెలంగాణాకే పరిమితమైన స్త్రీల పండుగలలో బతుకమ్మ పండుగ ఎంతో ముఖ్యమైంది. ఈ పండుగకు గ్రామాలలో ఎంతో సామాజిక ప్రాధాన్యం, శాస్త్రీయ దృక్పథం కూడా ఉన్నాయి. ఈ పండుగలో ప్రధానంగా గుమ్మడి ఆకులు, ఎర్రతంగెడి, గునుగు, పచ్చతంగడి, బీరపువ్వులు, మొదలైన పువ్వులు వాడుతారు. ఈ బతుకమ్మలను తయారు చేయడం ఎంతో కళాత్మకంగా ఉంటుంది. స్త్రీలు అందరూ కలిసి బతుకమ్మలను తయారుచేసి, ఇంటిముందు ముగ్గులువేసి, ముగ్గుపై బతుకమ్మను పెట్టివలయాకారంగా నిలబడి చప్పట్లుకొడుతూ, పాటలు పాడుతూ తిరగడంలో భక్తిభావం పెల్లుబుకుతుంది.

ఇది నిజాం కాలంనుండి బహుళప్రజాదరణలోనికి వచ్చింది. మతసామరస్యాలకు నెలవుగా నిలిచిందీ పండుగ. బొడ్డెమ్మ, బ్రతుకమ్మ పండుగలు ఆశ్వయుజశుద్ధ పాడ్యమి నుండి మహర్నవమివరకు తొమ్మిది దినాలు బ్రతుకమ్మ

పండుగ జరుగుతుంది. దీనికి పూర్వం తొమ్మిదిరోజులు బొడ్డెమ్మ పండుగ జరుగుతుంది. ఇదిమహాలయ అమావాస్యతో పూర్తి అవుతుంది. బొడ్డెమ్మ పిల్లల పండుగ, కన్యలపండుగ. 'బొడ్డెమ్మ' పండుగ తర్వాత శారదలక్ష్మితో వచ్చి పల్లెటూళ్ళను ఆనందంలో ముంచే పండుగ బ్రతుకమ్మ పండుగ. లక్ష్మీపార్వతుల పూజలందుకునే పండుగ. ఇది తెలంగాణా స్త్రీల పండుగ.

### 2.3 బతుకమ్మ పుట్టుక

బ్రతికించే అమ్మ కాబట్టి బ్రతుకు అమ్మ అయ్యిందని లేదా బ్రతికిన అమ్మ బ్రతుకమ్మ అయ్యిందని భావించవచ్చు. 'బ్రతుకమ్మ' వ్యవహారంలో బతుకమ్మగా మారింది. బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే అంశాలు బతుకమ్మ పాటలుగా తెలంగాణా స్త్రీల నాలుకలపై నర్తిస్తున్నవి. ఈ పాటలు, కథలు బతుకమ్మను లక్ష్మీదేవి, పార్వతీదేవి అంశంగానూ, పేరంటాలుగానూ, ప్రకృతికి ప్రతిరూపంగానూ, శ్రీచక్రశోభితంగానూ తెలియజేస్తాయి. బతుకునే పూలదేవతగా పూజించి పండుగ చేసుకోవడం తెలంగాణా స్త్రీల విశిష్టత. బతుకమ్మ నిండు బతుకును ప్రసాదించే దేవతే కాకుండా సౌభాగ్యం, సంపద, విద్యలను ప్రసాదించే దేవత అని స్త్రీల విశ్వాసం.

గౌరిదేవి మహిషాసురున్ని వధించి, అలసి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు స్పృహ కోల్పోతుంది. ఆమె స్పృహ నుండి తేరుకోవడానికి స్త్రీలందరూ దేవిని బతుకమ్మ అని ప్రార్థిస్తూ పాటలరూపంలో వేడుకుంటారు. దశమి రోజున దేవి తేరుకుంటుంది. దేవి పునర్జీవించిందని, నాటి నుండి ఆమెను బతికిన అమ్మ, బతుకమ్మగా కొలుస్తున్నారు. ఆమె స్పృహ కోల్పోయిన తొమ్మిదిరోజులు ఆమెను స్మరిస్తూ పండుగ చేసుకోవడం ఆచారంగా మారింది. (బతుకమ్మ పండుగ పాటలు - తాటికొండ విష్ణుమూర్తి)

బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలను తెలియజేసే ఈ క్రింది బతుకమ్మ పాటలు డా॥ బిరుదు రామరాజు సేకరించిన "తెలంగాణ పల్లెపాటలు"లో వివరించారు. ఈ పాటలు తెలంగాణంలోని ప్రతిజిల్లాలోను ప్రచారంలో నున్నది.

"ధరచోళదేశమున చందమామ ధర్మాంగుడను రాజు చందమామ
ఆ రాజు భార్యయు చందమామ అతిసత్యవతియంద్రు చందమామ
నూరు నోములునోమి చందమామ నూరుమందినిగాంచె చందమామ
వారు శూరులయ్యు చందమామ వైరులచే హతమైరి చందమామ
తల్లిదండ్రులపుడు చందమామ తరగనీ శోకమున చందమామ
ధనరాజ్యములబాసి చందమామ దాయాదులను బాసి చందమామ
వనితతో నారాజు చందమామ వనమందు నివసించే చందమామ
కలికి లక్ష్మిని గూర్చి చందమామ ఘనత పంబొనరించే చందమామ
ప్రత్యక్షమై లక్ష్మిచందమామ పలికెవరమడుగుమని చందమామ
వినుతించి వేడుచు చందమామ వెలది తన గర్భమున చందమామ
పుట్టుమని వేడగా చందమామ పూబోణి మరిమెచ్చి చందమామ
సత్యవతి గర్భమున చందమామ జన్మించె శ్రీలక్ష్మి చందమామ...

**ఈ కథా సారం**

బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ పాటపాడిన తర్వాతనే మిగిలిన బతుకమ్మ పాటలను స్త్రీలు పాడుకుంటారు. పూర్వం చోళదేశాన్ని పాలించిన రాజు ధర్మాంగుడు. అతని భార్య సత్యవతి. వారికి వందమంది కుమారులు జన్మించినా, శత్రువుల చేతిలో మరణించుట వల్ల పుత్రశోకం తప్పలేదు. ధర్మాంగుడు, అతని పత్ని సత్యవతి పుత్రశోకంతో రాజ్యాన్ని వదలి వనంలో నివసిస్తున్నారు. ఆ సమయంలో సత్యవతి "శ్రీలక్ష్మీదేవిని గురించి తపస్సు చేసింది. అమ్మవారు

సత్యవతి తపస్సుకు మెచ్చి నీకు ఏమి వరంకావాలి? కోరుకోమనగా నీవు నాగర్భమందు పుత్రికవై జన్మించు" అని కోరింది. లక్ష్మీదేవి అనుగ్రహించి సత్యవతి కుమార్తెగా జన్మించింది. ఆ శిశువును చూచిదేవతలు, మునిపుంగవులు చల్లంగ బ్రతుకమని "బ్రతుకమ్మగా దీవించారు. అందుకేఆమె"బతుకమ్మ"అయ్యింది. శ్రీమహావిష్ణువు కూడా చక్రంగుడనే పేరుతో జన్మించి, రాజువేషంతో వచ్చి బ్రతుకమ్మను పెండ్లాడి ఆ యింటికి ఇల్లరికం అల్లుడుగా ఉన్నాడు. వీరికి ఆరువేలమంది సుందరాంగులు జన్మించారు. ఈ విధంగా ఆ రాజదంపతులు సిరిసంపదలతో, సంతానంతో సుఖంగా ఉన్నారు.

శ్రీలక్ష్మీదేవియే బతుకమ్మగా జన్మించి, శాశ్వతమైన కీర్తిని పొందినందున ఆమెను దేవతాకన్యలు, ప్రజలు పూజించారు. కట్లపూవులతో గద్దెవేసి గోరింట, దానిమ్మ, కానుగ, తుమ్మి, గునుగు, వావిలి, యిల్లెంద, పయిడి,పొన్న, బీరపూవులతో తోరణాలు కట్టి పద్మాసనంవేసి, పసుపుముద్దలను నిలిపి పూజించారు. ఆ నాటినుండి నేటివరకు ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మొదలు తొమ్మిది దినాలు "పూల గోపురంగా" బతుకమ్మను పేర్చి పండుగ జరుపుకోవడం ఆచారంగా ఉంది.

### 2.4 బతుకమ్మ గేయాలు విశ్లేషణ

బతుకమ్మ పండుగ పాటలను జానపద సాహిత్యంలోని గేయశాఖలోని స్త్రీల పాటలకు సంబంధించినదిగా చెప్పవచ్చు. తెలంగాణ సమాజంలో బతుకమ్మ పాటలు ప్రతీ ఇంట స్త్రిలనోట సహజంగా వెలువడే పాటల ఊట. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన బతుకమ్మ పాటలనుఈ క్రింది విదంగా వర్గీకరించవచ్చు.

**బతుకమ్మ ఊరేగింపు పాట**

"శ్రీలక్ష్మి నీమహిమలూ - గౌరమ్మా చిత్రమై తోచునమ్మా
భారతీ సతివయ్యు బ్రహ్మకిల్లాలివై పార్వతీదేవిపై పరమేశురాణివై
పరగ శ్రీలక్ష్మివయ్యా - గౌరమ్మ భార్యవైతివిహరికి నీ
ముక్కోటి దేవతలు చక్కనీకాంతలు మక్కువగనిను గూర్చి !! శ్రీ !!...

పార్వతీదేవిగా, లక్ష్మీదేవిగా, సరస్వతిగా గౌలమ్మను కొలుచుట ఈ పండుగలోని ప్రత్యేకత. అనేక రూపాలతో, ఏడేడు లోకాల జనుల కోర్కెలు తీర్చుతున్న తల్లి గౌరమ్మ ముక్కోటిదేవతలచే ఆరాధింపబడుతూ, సృష్టి, స్థితి, లయకారిణివైన గౌరీ నీమహిమలు విచిత్రముగా తోచును అని కవి గౌరీదేవిని స్తుతించినాడు.

**ఓల లాడించు పాట**

"కోటగదిలె కొమ్మన్నగదిలె
మున్నూరుమూకతో రామన్నగదిలె
వెండిపళ్ళెంలేక వెలుగదే కోట
రాగిపళ్ళెంలేక రగులదే కోట
పగిడిపళ్ళెంలేక పలుకదే కోట
కోటంత బొమ్మరిల్లు - గౌరమ్మా - కోడండ్లకాట పాట...

అని బ్రతుకమ్మను ఓల లాడించి పిదప గౌరమ్మ రూపముననున్న పసుపుముద్దను పరస్పరం ముత్తైదువలు వాయనములు ఇచ్చుకుంటారు.

**గౌరమ్మపాట (వాయనములిచ్చు పాట)**

జొన్నల్లపుట్టిన గౌరి - జొన్నలపెరిగిన గౌరి

అన్నలేసిన పొన్నలకింద - నేనువేసిన నిమ్మలకింద
చల్లంగుండు సంపతి గౌరమ్మా...

వాయనములిచ్చి పుచ్చుకొనే సందర్భంలో స్త్రీలుగుంపుగా ఈవాయినాలపాటను పాడుకుంటారు. గౌరమ్మను సాగనంపుతూ పాటలు పాడిన తరువాత ముత్తైదువులందరూ తమ వెంట తెచ్చుకున్న పప్పు, పంచదార, సజ్జలు, బెల్లం, మున్నగు తిను పదార్థాలను వాయినాలుగా ఇచ్చుకుంటారు. వాయినం ఇచ్చేటప్పుడు 'ఇస్తినయ్యా వాయినం', 'పుచ్చుకుంటినమ్మా వాయినం' అని పరస్పరం అనుకుంటారు. ఈ సందర్భంలో పాటలు పాడుతారు.

విశ్వస్వరూపిణియైన, సర్వమంగళయైన గౌరి నిరంతరం మాంగల్యాన్ని, సౌఖ్యాన్ని ఇస్తుందనే నమ్మకంతో తెలంగాణా స్త్రీలు ప్రకృతినే గౌరిదేవిగా ఆరాధిస్తారు. బ్రతుకమ్మ పండగవేళ, అక్కడ గుమిగూడిన స్త్రీలు, తమకువచ్చిన పాటలను పాడి, మిగిలిన వారిని అలరిస్తారు.

శ్రీరామునీ తల్లీ ఉయ్యాలో ప్రేమతో శాంతనూ ఉయ్యాలో
పిలిచి దగ్గరతీసి ఉయ్యాలో సతిధర్మములు కొన్ని ఉయ్యాలో
చెప్పెను ఈ రీతి ఉయ్యాలో - చెవులకూ ఇంపుగా ఉయ్యాలో
నా తల్లి శాంతమ్మ ఉయ్యాలో - నా ముద్దుపట్టిరో ఉయ్యాలో
అత్తవారింటికి ఉయ్యాలో - ఆనందముగ బొమ్మ ఉయ్యాలో
అత్తమామల భక్తి ఉయ్యాలో - చిత్తంబులో నిలుపు ఉయ్యాలో...

ఈ పాటలో కౌసల్య తన కూతురైన శాంతను అత్తవారింటికి పుట్టింటి నుండి వెళ్ళు సమయంలో చేసిన హితబోధ, సతిధర్మాలను అన్యాపదేశంగా జానపద స్త్రీ చేస్తున్నది. బ్రతుకమ్మ పండుగవేళ ఇటువంటి పాటలు పాడడం ద్వారా తోటి యువతులకు సంప్రదాయబద్ధమైన నీతిని బోధించి, మన సంస్కృతిని వివరించినట్లవుతుంది. స్త్రీలలో ఐక్యత ప్రదర్శింపబడుతుంది.

**గర్భిణి కోరికలు**

నెల తప్పి గర్భమేర్పడినప్పటి నుండి విచిత్రమైన కోరికలు స్త్రీలలో పుట్టుట సహజం. ఈ అవస్థలో శారీరకంగా, మానసికంగా వినూత్నమైన మార్పులు పొడసూపుతాయి. గర్భవతిగానున్న స్త్రీల కోరికలను, భావాలను చక్కగా ప్రతిబింబించే ఈ పాటను గమనించండి.

ఒకటో మాసం నెలత గర్భిణి - ఓనగాయగోరే
చెలియా - ఓనగాయగోరే (లేత చింతకాయ)
రెండోమాసం నెలతన గర్భిణి - రేగుబండ్లు గోరే
చెలియా - రేగుబండ్లుగోరే...

సులభశైలిలో, లయాత్మకమైన పాటలో గర్భిణి కోరికలు నెలవారిగా చక్కగా వర్ణింపబడినవి. వరుసగా, నెలవారీగా, లేతచింతకాయ, రేగుపండ్లు, ములకపండ్లు, నారికేళం, అరటిపండ్లు, ఆవుపాలు, వెన్నముద్ద, వెలగపండు, దోసపండ్లు కోరుకొని వాటిని తిని తృప్తిగా పదవనెలలో పండంటిబిడ్డను కన్నది ఆ జానపద స్త్రీ. ఈ పాట పండుగ సమయంలో స్త్రీలగుంపుముందు పాడినప్పుడు, తల్లులు కాబోయే స్త్రీలకు గర్భిణీస్త్రీల లక్షణాలు, కోరికలు తెలిసిపోతాయి.

**2.5 బతుకమ్మ సంస్కృతీ ప్రయోజనం**

బతుకమ్మ పండుగ సామాజిక ఐక్యతను పెంపొందించే పండుగ. తెలంగాణా సంస్కృతీ, సంప్రదాయాలకు ఆయువుపట్టు బతుకమ్మ పండుగ. అందుకే తెలంగాణ ప్రజలు మన బొట్టు, మన బోనం, మన బతుకమ్మ అని

గర్వంగా చెప్పుకుంటున్నారు. ఎటువంటి బెదబావం లేకుండా ప్రతివారు వారికున్నంతలో అలంకరించుకొని, పూలతో బతుకమ్మలను తయారుచేసుకొని ఊరిమధ్యలో, గుడిముందరకోచేరి ఒకచోట గుమిగూడుతారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడుతారు. ఆటలో, పాటలో అందరూ సమానమే అనే భావనను వ్యక్తపరుస్తారు. బతుకమ్మ పాటలవల్ల స్త్రీలమధ్య ఐక్యతాభావం పెంపొందుతుంది. స్త్రీలు ఆటపాటల్లో స్వేచ్ఛగా పాల్గొనడానికి బతుకమ్మ పండుగ అవకాశం కల్పిస్తుంది.

### 2.6 బతుకమ్మ పాటలు – స్త్రీల ఐక్యత

బతుకమ్మ ఆట క్రమశిక్షణతో కూడిన సమిష్టి నృత్యం. బతుకమ్మ చుట్టూ వలయాకారంగా నిలబడీ, వంగీ, లేవడం, చప్పట్లు చరుస్తూ తిరగడం, ఒకక్రమశిక్షణతో సాగుతుంది. దీనివల్ల శారీరక వ్యాయామం, క్రమశిక్షణ అలవడుతాయి.

బతుకమ్మ ఒకపూల గోపురం. ఇది రంగురంగుల పూలతో గుండ్రంగా త్రికోణ లేదా శంఖాకారంతో పేర్చబడుతుంది. ఈ పూలను పేర్చడంలో స్త్రీల కళాత్మకదృష్టి, నైపుణ్యం బహిర్గతమవుతాయి. బతుకమ్మను పేర్చే విధానంశ్రీచక్రంలో నిమేరుప్రస్తారంతోసమానంగాఉంటుందని శ్రీచక్రాన్ని త్రిపురసుందరికి ప్రతిరూపంగా భావించి పండితులు కొలుస్తారని కొందరు విద్వాంసుల అభిప్రాయం. దీని ప్రకారం బతుకమ్మ త్రిపుర సుందరి అవతారం. బతుకమ్మ పాటలు తెలంగాణాలోని గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, ప్రకృతిశోభను పెంపొందిస్తూ, తెలంగాణా ఆడపడచుల మనోభావాలను, ఆనందాను రాగాలను, భక్తిప్రపత్తులను, సంగీత పరిజ్ఞానాన్ని ప్రతిబింబిస్తాయి. అందుకే బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది.

### 3. ఉపసంహారం

బతుకమ్మ గేయాలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా సమాజానికి సందేశం ఇస్తాయి. పరస్పర గౌరవం, కుటుంబ ఐక్యత, ప్రకృతి పరిరక్షణ, సాంప్రదాయాల పరిరక్షణ వంటి విలువలను ఇవి తెలియజేస్తాయి. స్త్రీల సమూహ శక్తి ఎంత గొప్పదో ఈ పండుగ ద్వారా స్పష్టమవుతుంది.

మొత్తానికి బతుకమ్మ గేయాలు తెలంగాణ సంస్కృతికి జీవనాడి వంటివి. ఇవి ప్రకృతి ప్రేమను, కుటుంబ బంధాలను, సంప్రదాయాలను, ముఖ్యంగా స్త్రీల ఐక్యతను అద్భుతంగా ప్రతిబింబిస్తాయి. స్త్రీలు కలిసికట్టుగా ఆనందాన్ని పంచుకునే ఈ పండుగసమాజంలో ఐక్యత, సమానత్వం, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందిస్తుంది. కాబట్టి బతుకమ్మ గేయాలు తెలంగాణ సంస్కృతికి అమూల్యమైన వారసత్వంగా నిలుస్తాయి.

### ఆధార గ్రంథాలు


1. తెలంగాణా పల్లెపాటు డా॥. బి. రామరాజు
2. తెలుగు జానపద సాహిత్యము - స్త్రీల గేయములలో సంప్రదాయం డా॥. చింతపల్లి వసుంధరారెడ్డి.
3. తెలంగాణబతుకమ్మపాటలు - పౌరాణిక, సామాజిక, సాంస్కృతిక భాషా పరిశీలన - డా॥. బండారు సుజాత శేఖర్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# తెలంగాణ రాష్ట్ర జలసంబంధ ప్రణాళికలు (మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ) కవిత్వం - విశ్లేషణ

గుంటి రోహిత్ కుమార్
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.
చరవాణి - 9440465435 - E-mail : guntirohit0303@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

## 1. వ్యాస సంగ్రహం

ఈ పరిశోధన పత్ర లక్ష్యం తెలంగాణ ప్రభుత్వ తాగు, సాగు, నీటి కోసం చేపట్టిన పథకాల లక్ష్యాలను, ఫలితాలను తెలియజేయడం. ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలను ప్రశంసిస్తూ వాటి ఫలితాల వల్ల మిగతా ప్రాంతాల వారికి కూడా స్ఫూర్తి కలగాలని ఆశిస్తూ వ్యక్తీకరించిన కవిత్వం ఇది. ఈ కవిత్వంను విశ్లేషణాత్మక పద్ధతి ద్వారా వివరించారు. సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రధాన సంపాదకులుగా కె. వీరయ్య, వనపట్ల సుబ్బయ్య, భీంపల్లి శ్రీకాంత్, గుంటి గోపి సంపాదకులుగా వచ్చిన 'తెలంగాణ జల కవితోత్సవం' అనే కవితా సంకలనం, శ్రీధర్ రావ్‌దేశ్‌పాండే రాసిన 'సాగునీటి రంగంలో తెలంగాణ పదేండ్ల ప్రస్థానం', బెల్లంకొండ సంపత్ కుమార్ సంపాదకత్వంలో వచ్చిన 'తొలినాళ్ళ సోయి' మొదలైన గ్రంథాలను నా వ్యాసానికి ప్రథమ, ద్వితీయ ఆకారాలుగా స్వీకరించారు.

**కీలకపదాలు :**

జల సంబంధ ప్రణాళికలు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, తాగునీరు, సాగునీరు కవిత్వం.

## 2. ప్రవేశిక :

ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం నీటి ఎద్దడితో కలకటలాడిపోయింది. పంట పొలాలు నెర్రెలు వారి నోరు తెరుచుకుని పాములకు పురుగులకు నెలవైంది. కరువులతో రైతులు బతుకు తెరువులేక ఆత్మహత్యలు చేసుకునేవారు. ఆ దుస్థితి నుండి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత వచ్చిన పాలకులు తెలంగాణను సస్యశామలం చేయాలని నడుం బిగించారు. ఆ ఉద్దేశ్యంతోనే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు అమలు చేశారు. ఈ ప్రాజెక్టుల ఫలితంగా తెలంగాణా ప్రాంతంలోని చెరువులను, కుంటను నీటితో నింపగలిగారు. ఇంటింటికీ తాగునీళ్లను ఇవ్వగలిగారు. నీటి వనరులు సమృద్ధి కావడంతో రాష్ట్రంలోని రైతులు పునరుజ్జీవింపబడ్డారు. పంట

పొలాలు పచ్చగా సస్యశ్యామలమైనాయి. ఇంటికి ధాన్యం చేరే అవకాశం చిక్కింది. ఇలాగే సాలుసాలుకూ తెలంగాణ మంతటా నీళ్లుపారి రైతులు పంటెనుక పంటలు వేసి ధాన్యం పండించాలనీ, రైతుల ఆత్మహత్యలు ఆగిపోవాలనీ కవులు ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ ప్రణాళికలను ప్రశంసిస్తూ మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథాకలపై కవితలల్లారు.

### 3. మిషన్ కాకతీయ :

కాకతీయుల కాలం నుండి తవ్విన చెరువులను పూడికతీసి పునరుద్ధరించే ప్రాజెక్టే మిషన్ కాకతీయ. తెలంగాణ భారతదేశంలో విలీనమయ్యే నాటికి హైదరాబాద్ రాజ్యంలో పదహారువేల పెద్దచెరువులు, యాభైవేల చిన్నచెరువులు ఉండేవి. అందులో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిపిన సర్వే ప్రకారం నలభై ఆరువేల ఐదువందల ముప్పై ఒక్క చెరువులు గుర్తించబడ్డాయి. వీటిని మిషన్ కాకతీయలో భాగంగా సంవత్సరానికి 9306 చెరువుల చొప్పన ఐదు సంవత్సరాలలో పునరుద్ధరించాని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం చెరువుల్లో గోదావరి బేసిన్లో 23,497 చెరువులు, కృష్ణా బేసిన్లో 22,950 చెరువులను గుర్తించారు. మొదట చిన్ననీటి వనరుల పునరుద్ధరణగా పేరు పెట్టిం దానిని తరువాత మిషన్ కాకతీయగా పేరు మార్చారు. మొదటగా మిషన్ కాకతీయ ప్రాజెక్ట్‌ను 2015 మార్చి 12వ రోజున నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం, సదాశివనగరంలోని పాతచెరువు పునరుద్ధరణతో నాటి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

#### 3.1 మిషన్ కాకతీయ లక్ష్యాలు :

1. వర్షపు నీటి ద్వారా కరువును నివారించడం.
2. భూగర్భ జలాలను పరిరక్షించడం.
3. చెరువుల పారకం ద్వారా విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గించడం.
4. కృష్ణా, గోదావరి నదీ జలాలలో కేటాయించిన 265 టి.ఎం.సీ.ల నీటిని పూర్తిస్థాయిలో వాడుకోవడానికి మిషన్ కాకతీయ పేరిట చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేయటం.
5. చిన్న, సన్నకారు రైతుల ఆదాయాలను పెంచడం.
6. నీటి వనరుల నిర్వహణను సామాజికపరం చేయడం.
7. 20 వేల కోట్ల వ్యయంతో 5 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం 20 శాతం చొప్పున చెరువుల్ని పునరుద్ధరించడం.

"ఒకప్పుడు తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన కాకతీయుల కాలంలో ఇలాంటి నీటిని చెరువుల ద్వారా భద్రపరిచే వారని చరిత్ర చెబుతుంది. మరలా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మాత్రమే ఆ యుద్ధంలో గెలిచి ఆ పెద్ద చెరువులని నిండేలా ప్రతి చినుకునీ మళ్ళించగలిగి యుద్ధాన్ని గెలుస్తున్నారనే సంతోషాన్ని కవులు వ్యక్తం చేస్తున్నారు". (దార్ల వెంకటేశ్వరరావు, మిసిమి పత్రిక, ఫిబ్రవరి 2024, పుట : 24)

ఎన్నో అడుగుల లోతులో పాతాళం అంచుకు కూడా కనపడని నీళ్లకోసం అప్పులు చేసి బోర్లు వేసి నీళ్లురాక చేసిన అప్పులు కట్టనుచేతనున్న కాడెద్దులను అమ్ముకున్న రోజులుపోయి అలుగు పారే చెరువులను చూస్తున్న బంగారు తెలంగాణ వచ్చిందనీ నీటి వనరులను పెంపొందింప జేయటానికై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కాకతీయ మిషన్ ప్రాజెక్టు ఫలితాలను కవితలుగా అల్లుకున్న ఆనందం కింది కవితల్లో కనపడుతుంది. నీరు జీవకోటి నిత్యజీవన శ్రీనఅవసరాలకూ అవసరం. అవి లేని బాధల నుండి విడివడిన ఆనందాన్ని కవి కమటం వీరయ్య 'బంగారు తెలంగాణ' అనే కవితలో ఇట్లా తెలియజేస్తున్నాడు.

"కాలచక్రం తిరిగిపోయెను / తెలంగాణ రాష్ట్రమొచ్చెను
కాకతీయ మిషు ద్వారా / చెరువుల్ని అలుగుపారెను
పాడుబడ్డ భూములన్ని పచ్చని పైట వేసెను / బోరు బావులు ఉబికివచ్చెను
బర్రె గొర్రె భద్రమాయెను / పాడి పంటలు పొంగిపొర్లెను"

(కమటం వీరయ్య, జలకవితోద్యవం, పుట : 53)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వచ్చిన ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ ప్రాజెక్ట్ ద్వారా కలిగిన ఉపయోగాలను కవి చెప్తూ, కాకతీయుల కాలంలో తీసిన గొలుసుకట్టు చెరువుల పునర్నిర్మాణంలో బీడుపడ్డ పొలాలు పచ్చపడ్డాయని అంతేగాక నేలలో నీటిమట్టం పెరిగి పూర్వంవేసిన బోరుబావుల్లో కూడా నీళ్లు వస్తున్నాయని పాడిపశువులకు కూడా ఉపయోగకరం చేకూరిందని కవి పై కవితలో అడుగంటిన ఆశల నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినందున వసంతం వర్ధిల్లినట్లు ఆనందాన్ని వ్యక్తీకరిస్తున్నాడు.

"వర్రెలు మోరిన నేలతల్లి నీళ్లోసుకొని
నేలమ్మ ఆకుపచ్చని రంగేసినట్లు వరి సేలు వానలాడుతుంటే
ముక్కారు పంటలు రైతన్న మనసు ఆనందమయింది
మిషన్ కాకతీయ కాంతి స్వప్నముయి వెలిగింది
కరువు నేల పైకి నీళ్లు వస్తుంటే
పాలమూరు పసిడి పంటలతో నేడు కళకళలాడింది"

(పానుగంటి నాగన్న, జలకవితోత్సవం, పుట : 155)

జలం లేనిదే జీవం లేదన్నది జగమెరిగిన సత్యం. దప్పిక తీర్చే నీళ్లశాస్త్రం తెలుసుకున్న ప్రభుత్వాలు కరువు తీర్చే దిశలో నీటి వనరుల్ని సమకూర్చినపుడు ఆ ప్రాంతం జలసమృద్ధితో పంట పొలాలు పచ్చగామారి ముక్కారు పంటలకు దారి చూపిస్తుంటే ఆ ప్రాంత ప్రజల ఆనందాన్ని పానుగంటి నాగన్నపై కవితలో వర్ణిస్తున్నాడు.

"కాకతీయులు నాడు తోడిన చెరువులు / పూడికలు తీయక పూడిపోయెను కదా..
చెరువు కింద ఉన్న పంట పొలములు కాస్త / పర్రెలు పట్టేసి పకపకా నవ్వెగా...
చెరువు కింద రైతు పంట చేతికి రాక / పల్లె విడిచి పెట్టి పట్నమే సాగెగా...
మిషన్ కాకతీయ మళ్ళీ పూనుకొని / పూడికలు తీసేసి పుణ్యమే కట్టుకొనె
చెరువు కింద ఉన్న పంట పొలములు కాస్త / జలముతో తడిసెగా రైతన్న మురిసెగా"

(గోగులపాటి కృష్ణ మోహన్, జలకవితోత్సవం, పుట : 159)

కాకతీయుల కాలంలో కట్టిన చెరువుల పూడిక తీయకపోవటం ఫలితంగా చెరువులకింద వేసిన పంటలు ఎండిపోవటంతో ఉపాధికోసం పల్లెల్లోని రైతులు నగరాలకు వలస వెళ్లేవారని నేడు మిషన్ కాకతీయ ప్రాజెక్ట్ ద్వారా పూడిపోయిన చెరువులను పూడిక తీయడంతో వర్షపు నీళ్ళతో మరియు ప్రాజెక్టుల ద్వారా చెరువులు నింపటం ద్వారా చెరువుల కింది పొలాలకు నీరు రావడంతో వలస వెళ్ళిన రైతన్నలు తిరిగి వచ్చి చెరువుల కింది పొలాలు సాగు చేసుకుంటూ ఎంతో ఆనందంగా ఉన్నారని కవి పై కవితలో వ్యక్తీకరిస్తున్నాడు. ఇవేగాక ఈ రకమైన మరికొన్ని కవితలు ఉన్నాయి. ఎ. బాబురావు - ఊరికో చెలెమె, మావిశ్రీ మాణిక్యం - మిషన్ కాకతీయ, మన్నె లలిత - పన్నీటి సుధ, వి. యావిని - జలపంట మొదలైన కవితలలో మిషన్ కాకతీయను ఫలితాలను ప్రశంసిస్తూ తమ ఆకాంక్షను వ్యక్తీకరించారు.

**4. మిషన్ భగీరథ :**

తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ప్రాజెక్ట్ పైలాన్‌ను నాటి ముఖ్యమంత్రి 2015 జూన్ 8వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 25,139 గ్రామీణ ఆవాసాలు, 59 పురపాలక సంఘాలు, 5 నగర పాలక సంస్థల పరిధిలోని ప్రజలందరికి నిత్యం రక్షిత మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథను రూపొందించారు. "మిషన్ భగీరథ పూర్తి అయి దేశవ్యాప్తంగా గొప్ప పథకంగా ప్రశంసలు అందుకున్నది, ఎన్నో పురస్కారాలను అందుకుంది. దేశంలో వందశాతం గ్రామాలను సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించిన రాష్ట్ర తెలంగాణ అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది". (శ్రీధర్ రావ్ దేశ్‌పాండే. సాగునీటి రంగంలో తెలంగాణ పదేండ్ల ప్రస్థానం, పుట : 95)

**4.1 మిషన్ భగీరథ విశేషాలు :**

1. ఫ్లోరైడ్ బాధిత నల్లగొండ మరియు ఇతర జిల్లాలకు ఈ ప్రాజెక్ట్‌తో విముక్తి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద భారీ వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్.
2. కృష్ణ మరియు గోదావరి నదుల నుంచి దాదాపు 42 టి.ఎం.సి.ల నీటిని ఈ ప్రాజెక్ట్ కోసం వినియోగించనున్నారు.
3. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి తగినంత రక్షిత త్రాగునీటిని అందించాలన్న సంకల్పంతో చేపట్టిన మహోన్నత ప్రాజెక్టే మిషన్ భగీరథ.
4. నీటి పరిమానం గ్రామాలలో తలసరి రోజుకు 100 లీటర్లు, మున్సిపాలిటీలలో రోజుకు తలసరిగా 135 లీటర్లు, మున్సిపల్ కార్పోరేషన్‌లలో రోజుకు తలసరి 150 లీటర్లు అందించబడుతుంది.
5. ప్రాజెక్ట్ పరిధిలోని మొత్తం నీటిలో 10 శాతం పారిశ్రామిక అవసరాలకు కేటాయించారు. దీని వల్ల రాష్ట్రంలోని ఉద్యోగితను, ఆర్థిక అభివృద్ధిని పెంచుతుంది.
6. 100 శాతం గ్రామీణ కుటుంబాలకు నీటి కనెక్షన్ ఏర్పరిచారు. దేశంలోనే 100 శాతం నీటి కనెక్షన్ ఉన్న మూడు రాష్ట్రాలలో తెలంగాణ ఒక్కటి.
7. మిషన్ భగీరథ ప్రాజెక్ట్‌కు ఇప్పటివరకు 35,836 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి 2014-15, 2016-17, 2018-19 సంవత్సరాలలో హడ్కో అవార్డులు లభించాయి.
8. ఒక సంవత్సర కాలంలో నీటి వినియోగసామర్థ్యంను 20 శాతంకు పెంచినందుకు గాను కేంద్ర జలశక్తి మంత్రి గారు  మిషన్ భగీరథకు మొదటి బహుమతిని అందించారు.

మిషన్ కాకతీయ ప్రాజెక్ట్ ద్వారా చెరువు నింపిన నీటిని శుద్ధిచేసి మిషన్ భగీరథ ప్రాజెక్టుకు జతకలిపి ఇంటింటికీ తాగునీరు పంపిన వైనాన్ని తెలుపుతూ కవులు ఈ కవితలను అల్లారు.

"తాగునీరు లేక తల్లడిల్లె పల్లె / నీటికొరకు నడిచె నాలుగేసి మైళ్ళు
సంకలోన పల్లి నెత్తిపైన బిందె / నడిచినడిచి నడుము విరుగుడాయో..
ఉత్తమ గతులకై దివినుండి గంగను / తీసుకొచ్చెను నాడు  భగీరథ యత్నము
ఇంటింటికి నీరు ఇచ్చుటే లక్ష్యంగా / నేడు వచ్చెను కదా మిషన్ భగీరథ....
నడవలేనితల్లి నట్టింటిలో ఉండి / నల్ల తిప్పుకుంటూ నీళ్ళు పట్టనుండె ...
మిషన్ భగీరథతో ఇంటింట జలకళ" (గోగులపాటి కృష్ణ మోహన్, జలకవితోత్సవం, పుట : 159)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు గ్రామాలల్లో తాగునీటి కోసం కొన్ని కిలోమీటర్ల దూరం ముఖ్యంగా మహిళలు నెత్తిమీద బిందెపెట్టుకొని కొన్ని కిలోమీటర్లు తాగునీటి కోసం వెళ్ళేవారు. నేడు రాష్ట్ర ఏర్పాటు తరువాత చేపట్టిన ప్రాజెక్టులో భాగంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి నల్లా రావడంతో మహిళలకు తాగునీటికోసం నడిచే తిప్పలు తీరాయని, ప్రతి ఇంటికి నల్లా ఇవ్వడం ద్వారా ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు ఇంటింట జల సమస్య తీరిందని నాటి తెలంగాణ తాగునీటి కష్టాలు, నేడు అవి తీరిన తీరు స్పష్టంగా కనపడుతుందని పై కవితలో కవి వ్యక్తపరుస్తున్నాడు.

> "మిషన్ భగీరథ వచ్చే
> ఇంటింటికి సజల జలం వచ్చే
> ఇల్లాలికి బిందెలతో మోసం బాధ తప్పే" (తిపర్తి అనిత, జలకవితోత్సవం, పుట : 345)

గుక్కెడు నీరుకోసం మైళ్లదూరం నడచినడచి చెలెమల్లో దొరికిన గుక్కెడు నీళ్లతో ఇంటిల్లిపాది గొంతు తడుపుకుని ప్రాణాలు నిలుపుకున్న రోజులనుండి మిషన్ భగీరథ ప్రాజెక్టు నుండి ఇంటింటికి సజల జలం వచ్చి ఇల్లాలికి బిందెలమోత తప్పిందని ఇల్లాలి పక్షం నిలిచి కవయిత్రి ఈ 'జలం మనం' అనే పై కవితలో వ్యక్తీకరించింది.

> "భూగర్భ జలాన్ని కాపాడుకుంటే / భూమిని కాపాడుకున్నట్లే
> రాష్ట్ర ప్రభుత్వం రాటుతేలింది / జల సంరక్షణకు నడుం బిగించింది
> మిషన్ భగీరథ వస్తుంది / ఇంటింటికి త్రాగునీరు మోసుకొస్తుంది
> తెలంగాణ జలోత్సవంతో / నీటి కరువు కనిపించదెప్పటికీ"
> (తాండ్ర చిరంజీవి జలకవితోత్సవం, పుట : 261)

భూగర్భ జలాన్ని కాపాడుకుంటేనే భూమిని కాపాడుకున్నట్లు అని చెప్తూ అందులో భాగంగానే జలసంరక్షణ కొరకు చేపట్టిన ప్రాజెక్టుల్లో ముఖ్యమైన వాటిలో మిషన్ భగీరథ ఒకటి అని దీని ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన నీటిని అందించడం జరిగిందని దీంతోపాటు మిషన్ కాకతీయ కూడా చేపట్టడంతో నీటి కరువును పారదోలి జలోత్సవం ప్రజలు చేసుకుంటున్నారని కవి వ్యక్తీకరిస్తున్నాడు. ఇవేగాక ఈ రకమైన మరికొన్ని కవితలు ఉన్నాయి. చీదెళ్ల సీతాలక్ష్మి - మావూరి చెరువు, దాసోజు పద్మావతి - సుజలాం సుఫలాం, గన్నోజు భాస్కరాచారి - జల సంరక్షణ, నందిగామ కిశోర్ కుమార్ - జలం మా బలం మొదలైన కవితలలో మిషన్ భగీరథతో తాగునీటి తిప్పలు తీరిన వైనాన్ని వ్యక్తీకరించారు.

**5. ఉపసంహారం :**

- తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రభుత్వం కాకతీయుల నాటి సాగునీటి వ్యవస్థను ఆదర్శంగా తీసుకొని పూడిపోయిన చెరువులను పునర్నిర్మించడం కోం మిషన్ కాకతీయ అనే పథకంను చేపట్టారు.
- మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను పునరుద్ధరించి కృష్ణా, గోదావరి నీటిని చెరువుల్లోకి మళ్లించడంతో తెలంగాణలో వ్యవసాయం పురుడుపోసుకుంది. దాంతో పల్లెలు పచ్చబడ్డాయి. రైతులు, కులవృత్తులు వారికి పని దొరికింది. వలస కార్మికులు తమ పల్లెలకు తిరుగుముఖం పట్టారు.
- ఈ పథకం వల్ల వ్యవసాయంలో గతంతో పోలిస్తే గుణాత్మక మార్పు కనపడుతుంది. తెలంగాణ పల్లెలో మార్పు కనపడుతుంది. చివరగా ఈ పథకం మంచి ఫలితాలను ఇచ్చింది. ఈ పరిణామాలను స్వయంగా చూసిన కవులు వాటిని కవిత్వరూపంలో వ్యక్తీకరించారు.

- తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రభుత్వం తీసుకొచ్చిన మరో పథకం మిషన్ భగీరథ. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో కరువుతో తాగడానికి నీళ్ళులేక కొన్ని మైళ్ళు నడచి మంచినీటిని తెచ్చుకునేవారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లా నీరు రావడం ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు, పెద్దలకు ఎంతో ఉప శమనాన్ని ఇచ్చింది. ఒకప్పుడు తాగునీటి పడిన వెదలను తెలియజేస్తూ ఈ పథకం ద్వారా తమ ఇంటి దగ్గరికే నీళ్ళు రావడంతో ముఖ్యంగా మహిళల ఆనందం వర్ణనాతీతం ఈ విషయాలన్నీటిని కవులు వ్యక్తీకరించారు. ఈ పథకం దాదాపు తొంభై శాతం పూర్తి ఫలితాలను ఇచ్చింది.
- తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి సాగు, తాగునీటి పథకాల వల్ల తెలంగాణ పల్లె, పట్టణంలో రైతులు, రైతుకూలీలు కలవృత్తులవారు మహిళలు పొందిన లాభాలను తలచుకున్నారు. గతంతో పోల్చుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం ద్వారా తమ నీటిని తామే వాడుకోవటానికై వేసిన ప్రణాళికలు ఫలవంతం కావడంపై హర్షం వ్యక్తం చేసుకున్నారు. పాత అనుభవాలను నెమరేసుకుంటూ నేడు జరుగుతున్న మార్పుల ద్వారా కలిగిన ప్రయోజనాలను కవులు వారి స్వీయ అనుభవంతో చూసిన సంఘటనలను కవితల రూపంలో వ్యక్తీకరించారు.

**ఆధార గ్రంథాలు :**


1. నిరంజన్ రెడ్డి, సింగిరెడ్డి (ప్ర.సం.పా) తెలంగాణ జల కవితోత్సవం, హైదరాబాద్, తెలంగాణ రచయితల సంఘం, తెలంగాణ వికాస సమితి, సెప్టెంబర్ 2018.
2. దేశ్‌పాండే శ్రీధర్‌రావు, సాగునీటి రంగంలో తెలంగాణ పదేండ్ల ప్రస్థానం, హైదరాబాద్, తెలంగాణ, వికాస సమితి, మే, 2025.
3. సంపత్ కుమార్ బెల్లంకొండ, తొలినాళ్ళ సోయి, హైదరాబాద్, తెలంగాణ సాహిత్య అకాడమీ, డిసెంబర్, 2017.
4. వెంకటేశ్వరరావు దార్ల, జల సంరక్షణ కవిత్వం, మిసిమి పత్రిక, హైదరాబాద్, ఫిబ్రవరి, 2024.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# జాషువా - విశ్వజననీయత



వేపాడ మమత
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.
చరవాణి : 79817 58590

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

**కవి పరిచయం :**

ఆధునిక తెలుగు కవులలో ప్రముఖ స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా. ఈయన సెప్టెంబర్ 28, జూలై 24 1895లో జన్మించారు. 1971లో ఈ ప్రపంచం నుంచి దూరమైన ప్రతి తెలుగు జీవి గుండెలో వారికి తెలియకుండానే హరిశ్చంద్రుని పద్యాలను నింపి సజీవ మూర్తిగా నిలిచిపోయాడు. సమకాలీన కవిత్వ ఒరవడి భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన మధుర శ్రీనాధుడు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించినందువలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తనదైన శైలిలో తిరగబడ్డాడు జాషువ. ఎక్కడా కూడా ఇతర ఏ మతాలను, జాతులను ఆయన నిందించలేదు. తన బాధలను తన జాతి కడగండ్లను చెప్పుకున్నాడేగాని మరెవరి మనోభావాలకు మన్నంటనీయలేదు. మకుటం లేని మహారాజుగా నిలబడ్డ మానవతావాది. ఆయన కవిత్వం సమస్త మానవాళి కోసం రాసిన కవిత్వం. అందుకే జాషువా కవిత్వం మానవతా దృక్పథ కవిత్వం. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన మహనీయుడు. అతడే కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి మన జాషువ. జాషువా కవిత్వంలో జాతీయత, దేశభక్తి , స్త్రీవాదం, ప్రకృతి వర్ణనలు తాత్వికచింతన, కవితా సౌందర్యం వంటి కవితా గుణాలను మనం చూడవచ్చు. అన్నిటికంటే జాషువా తన తోటి వారిని ప్రపంచాన్ని ప్రేమిస్తూ విశ్వ నరుడుగా మానవుని ఔన్నత్యం కోసం పాటుపడిన విధానం అందరినీ ఆకట్టుకుంది. జాషువా పద్యాలు చదువుతూ ఉంటే ప్రతిభ కేవలం ఒకరి సొత్తు కాదనే సత్యాన్ని నిరూపిస్తూ కుల, మత, జాతుల మధ్యనున్న అడ్డు గీతలను నిలువునా చెరిపేస్తాయి. 'గట్టువడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగులేదు, విశ్వనరుడ నేను' అని నేను ఏ మతానికి, జాతికి కట్టుబడనని తనంతట

తానే చెప్పుకుంటాడు. తన కోసం కాకుండా ప్రపంచంలో మానవజాతి ఔన్నత్యాన్ని కాంక్షిస్తూ చేసే రచనే విశ్వజననీయత. జాషువా రచనల్లోని విశ్వజనీనమైన తత్వాన్ని చెప్పడమే ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

**కీలక పదాలు :**

మహా పరిషత్తు, తలయాచ, కండెబొట్టున, జిమ్ము నిర్గుణుండు, మాతృక్షీర, ప్రణుతించెదము, చేవమాలిన, నుతులు

## 1. ఉపోద్ఘాతం :

జాషువాలో చిన్నతనం నుండి సృజనాత్మక శక్తి ఎక్కువ. బొమ్మలు గీయడం, పాటలు పాడడం చేసేవారట. బాల్య స్నేహితుడు, రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగిందట. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. వాటిలో ప్రముఖమైనవి ఏమిటంటే ఆంధ్ర భోజుడు గబ్బిలము, కాందిశీకుడు, తెరచాటు, చిన్న నాయకుడు, బాపూజీ, నేతాజీ, స్వయంవరం, కొత్తలోకం, క్రీస్తు చరిత్ర, రాష్ట్ర పూజ, ముసాఫిరులు, నాగార్జునసాగరం, నా కథ మొదలైనవి. జాషువా అంటరానితనంపై తనదైన ముద్రను వేస్తూనే సమాజంతో పోరాటాన్ని చేసాడు. జాషువా రచనల్లో ముఖ్యంగా గబ్బిలం కావ్యంలో తాను పడిన వివక్ష తన అక్షరాల్లో బాగా కనిపిస్తుంది. ఖండకావ్యాలలో కూడా తన జాతి కడగండ్లను చెప్పటానికి కవితా వధువును ఆసరాగా చేసుకుని అంటరానితనంపై బాణాలను ఎక్కుపెట్టాడు. శిశువు పద్యాలు చదువుతూ ఉంటే తెలియకుండానే తన్మయత్వంలోకి వెళ్ళిపోతాం. మరలా చిన్న పిల్లలమై అమ్మ ఒడిలో ఆనవాళ్లను వెతుక్కుంటాం. పద్యం అంటే చిరాకు పడే ఈ ఆధునిక యుగంలో కూడా చదివే కొద్దీ చదివించేలా చెయ్యొచ్చా! ముఖ్యంగా శిశువు పద్యాలతో! పద్యాన్ని ఇంత అందంగా, రోమాంచితం అయ్యేలా రాయొచ్చా! అంటే రాయొచ్చు. జాషువా పద్యాలు వలె. నాకు ఇక్కడ రఘునాథ నాయకుడు కవిత్వానికి ఉండాల్సిన లక్షణాలు చెప్పిన పద్య పంక్తులు గుర్తుకు వచ్చాయి.

కం. "చెప్పవలలెఁ గప్పురంబులు
కుప్పలుగాఁ బోసినట్లు, కుంకుమ పై పై
గుప్పిన క్రియ, విరిపొట్లము
విప్పివగతి ఘు మ్మ నం కవిత్వము సభలన్". (వా.చ. పు.ట. 4).

పూల పొట్లము విప్పిన వెంటనే గుప్పున వచ్చే గుబాళింపులా ఉండేదే అసలైన కవిత్వంమంటాడు రఘునాథ నాయకుడు. అలాంటి పసందైన పద్యాలే జాషువా పద్యాలు. కింద వ్యాసం విశ్లేషణలో జాషువా పద్యాలను రుచి చూద్దాం! పోతన దశావతారాలను వర్ణిస్తూ రాసిన పద్యాల్లా ఎంత మధురంగా ఉంటాయో! ఎంతలా అంటే విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహా కవే దాచుకుని చదివే వారని ఒక కథ ఉంది. అది కథే కావచ్చు గాక! అది విశ్వనాథ కవిరాజుకే ఎరుక! కానీ ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే మహా కవులకు కూడా జాషువా కవితా వధువు ఆకర్షించిందనడంలో అతిశయోక్తిలేదు. అందుకే కదా తిరుపతి వేంకట కవులలో ఒకరైన, చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారు జాషువా కాలికి గండపెండేరం తొడిగి సత్కరించారు. జాషువా కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను అన్నారట!. జాషువా కూడా తనకు వచ్చిన పురస్కారాల్లో అత్యున్నత పురస్కారంగా భావించాడు. మరి మధుర శ్రీనాథుడు ఎందుకయ్యాడు? అంటే తెలుగు సాహిత్యంలో బిరుదు రావడానికి ప్రధాన కారణాలు:

### 1.1 శ్రీనాథుడితో పోలిక :

మధ్యయుగ కాలంలో శ్రీనాథుడు తన కవిత్వంతో ఎలాగైతే ఒక వెలుగు వెలిగాడో, ఆధునిక కాలంలో జాషువా కూడా తన పదప్రయోగాలతో అదే స్థాయి గౌరవాన్ని అందుకున్నారు.

కవిత్వంలోని మాధుర్యం: ఆయన పద్యాలు చదవడానికి క్లిష్టంగా ఉన్నా, వినడానికి మాత్రం ఎంతో మధురంగా ఉంటాయి. అందుకే 'మధుర' అనే పదాన్ని చేర్చి 'మధుర శ్రీనాథ' అని పిలిచారు.

గౌరవ సూచికంగా: 1947లో విజయవాడలో జరిగిన ఒక సన్మాన సభలో, పండితులు ఆయన కవితా వైదుష్యాన్ని మెచ్చి, ఆయనను "ఆధునిక శ్రీనాథుడు" అని కొనియాడుతూ ఈ బిరుదును ప్రదానం చేశారు.

**1.2 విషయం :**

'రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు' అని జాషువా అంటాడు. అయితే కవికి కుల మతాలకు అతీతుడు. కవి విశ్వ నరుడు. అతడు విశ్వ సౌభ్రాతృత్వాన్ని కోరుకునే మానవతావాది కనుక అతడికి చావు లేదు. జాషువా తనను తాను విశ్వనరుడుగా చెప్పుకున్నాడు. ఆ విశ్వనరతత్వాన్ని వివరించే ప్రయత్నమే ఈ వ్యాసం.

**2. గబ్బిలం :**

"బహుదేశ మత మహాపరిషత్తు తలయూచ
పలికి వచ్చినది మా భరతసుతుడు
కండెబొట్టున నైదు ఖండాల నోడించి
కొలువు లందినది మా కోమటన్న
సీమలో నాచార్య సింహపీఠిక మీద
నిలిచివచ్చినది మా తెలుగువాడు
విశ్వసన్మానంబు వెలయ నోబెలు కీర్తి
రంగమెక్కినది మా వంగ సుకవి
చెట్టుచేమల సుఖదుఃఖ జీవితములు
నిజము దేల్చినవాడు మా నేలవాడు
నన్ను దొలగించి లెక్కించినారు గాని
మొదట నెల్లర మన్న దమ్ములము మేము"

(గబ్బిలము, 2వ భాగము, పుట.26. 3వ ముద్రణ, 1954.)

పై పద్యంలో వివేకానందుణ్ణి, గాంధీని, రాధాకృష్ణన్‌ని, ఠాగూర్‌ని, జగదీశ్ చంద్రబోస్‌ని ఉద్దేశించి వారిని స్మరించాడు. అందులో ముఖ్యమైనది ఏంటంటే ఆఖరి భాగం తేటగీతి లోని చివరి రెండు పాదాలు : 'నన్ను దొలగించి లెక్కించినారు గాని మొదట నెల్లర మన్న దమ్ములము మేము' అనేవి. జాషువా మొదటినుంచి సమాజంలో తాను కూడా వేరుపరచబడని వ్యక్తిగా ఉండాలని, అన్ని కులాల వాళ్ళలో తను కూడా ఒకడుగా లెక్కపెట్టబడాలని, తనను అంటరానివాడిగా చూడకూడదని కోరుకున్నాడు. తను సమాజంలో భాగమని, అందుచేత దేశచరిత్రలో, సమాజ చరిత్రలో తనని వేరేగా చూడకుండా కలుపుకోవాలని పట్టుదలగా తన ప్రయత్నాన్ని మొదలుపెట్టిన వాడు. 'మొదట నెల్లర మన్న దమ్ములము మేము' అన్న మాటలో బలమైన సమైక్యతా కాంక్ష వుంది.

గబ్బిలానికి ముందు రచయిత మాటగా జాషువా స్పష్టంగా చెప్తాడు. ఇది కాళిదాసు మేఘసందేశాన్ని దృష్టిలో పెట్టుకుని రాసిన కావ్యము. కాని సమాజంలో తనలాంటి పేదవాడికి గొప్పగొప్ప సందేశవేగులు ఎవరుంటారు?. అందుచేత గబ్బిలమే భగవంతుడి దగ్గరికి సందేశం తీసుకెళ్ళగలిగినది. అది దేవాలయ శిఖరంలోకి, దేవాలయం గర్భగుడిలోకి నిరభ్యంతరంగా వెళ్ళగలదు. ఇక్కడ జాషువా ప్రతిభ పట్టుకోవాల్సి వేస్తే నిషాచరి అయిన గబ్బిలాన్ని

ఎంచుకోవడంలోనే ఉంది. దీనిలో మొదటి కొన్ని పద్యాలు తరవాత కావ్యమంతా దేశపు గొప్పతనాన్ని, పాతకాలపు కవుల, రాజుల కీర్తిని చెపుతుంది. కైలాసంలో శివుడి దగ్గరికి గబ్బిలానికి కవి వెళ్ళమని చెప్పిన దారి వంకరటింకరగా ఉండి, బోలెడు రాజ్యాలని, ఆ రాజ్యాల చారిత్రక వైభవాన్ని వర్ణిస్తూ సాగుతుంది. తంజావూరు ఈ గబ్బిలం వుండే మొదటి స్థానం. ఎందుకంటే గబ్బిలాన్ని సందేశంగా పంపుతున్న అంటరానివ్యడక్తి కూడా తంజావూరులోనే వుంటాడు. ఆ తరవాత రఘునాథరాయల ఆస్థానాన్ని కవి వర్ణిస్తాడు. సరస్వతీ మహల్‌ని చూసి తెలుగుదేశపు సరిహద్దుల్లో తెలుగువాళ్ళ శౌర్యాన్ని చూడమంటాడు. అంతకన్నా విశేషంగా సంస్కృత మహాభారతం ఒక దారీతెన్నూ లేని అడివిలాగా వుంటుందని, దాన్ని పదిహేను పర్వాల్లో తెలుగుతనం ఏర్పడేలాగా మలిచి మంచి పేరు తెచ్చుకున్న తిక్కన వుండే నెల్లూరుకి వెళ్ళి అక్కడ పెన్నా నదిలో స్నానం చేయమంటాడు. నెల్లూరి నెరజాణల గురించి వాళ్ళు గొప్ప కవుల్ని కూడా తికమక పెట్టగల జాణలు అని ఒక మాట వుంది, నిజమో కాదో తెలుసుకోమంటాడు. తప్పకుండా హంపీ క్షేత్రాన్ని చూడమంటాడు. అది ఒకప్పుడు తెలుగు రాజ్యపు వైభవానికి ఆలవాలమైన ప్రదేశమని, ఆ కాంతి అంతా ఇప్పుడు పోయిందని, అక్కడ నీ చుట్టాలు కొంపలు కట్టుకుని నివాసముంటారని, నీకు వాళ్ళని చూస్తే సంతోషంగా ఉంటుందంటాడు. అక్కడ అంగళ్ళలో కుప్పలు పోసి రత్నాలు అమ్మేవారన్నది తలచుకుంటే ఇప్పటికి కూడా నాకు ఒళ్ళు గగుర్పొడుస్తుందంటాడు. విజయనగర రాజ్యవైభవాన్ని చాలా అందమైన పద్యాల్లో వర్ణిస్తాడు.

**3. ఖండకావ్యము :**

జాషువా జీవితంలో చాలా దుర్భరమైన పేదరికాన్ని అనుభవించాడు. అతనికి ఒక పక్క పొగడ్తలు, సన్మానాలు, గజారోహణలు జరుగుతున్నా అవేవీ నిత్యజీవితానికి కావలసిన డబ్బు సంపాదించినట్లు లేదు.

“పప్పున్ బియ్యము, దానికిం దగిన సంభారంబు లెన్నాళు లి
ట్లప్పుల్ జేసి, ప్రతిష్ఠ జారని రహస్య క్లేశ సంసారపుం
దెప్పన్ ద్రిప్పెద వోయి, నీ బిరుదముల్ నీ కాలి పెండారముల్
దుప్పట్లక్కర దీర్చునా? సుకవు లెందున్ మందభాగ్యుల్ గదా?”

(ఖండకావ్యము, 6వ భాగము, పుట. 223.1962.)

తన దారిద్ర్యాన్ని భరిస్తూ, లోకానికి కవిత్వాన్ని పంచే కవి స్థితిని ఉద్దేశించి రాసినది.

బిరుదులు, కాలికి తొడిగే గౌరవ గండపెండారాలు నీ ఆకలిని తీరుస్తాయా? కేవలం పరువు కోసం లోపలున్న బాధను అనుభవిస్తూ ఈ సంసారాన్ని ఎంతకాలం లాగుతావు? అని కవి తనను తాను ప్రశ్నించుకున్న సందర్భం. మంచి కవులు ఎప్పుడూ దురదృష్టవంతులే కదా! అంటూ ఒక నిట్టూర్పుతో పద్యాన్ని ముగించారు. జాషువా శైలిలో ఉండే ఆ వేదన, సమాజంపై ఉండే నిరసన ఈ పద్యంలో అణువణువునా కనిపిస్తుంది. పై పద్యంలో ఆ ఇబ్బందిని గురించి జాషువా స్పష్టంగా చెప్పాడు. అలాగే తన క్రైస్తవ మతం కూడా అతనికి ఆసరా కాలేదని ఖచ్చితంగా తెలుస్తుంది. ఈ క్రింది పద్యంలో క్రైస్తవ మతంలో వుండే కులభేదాల గురించి బాధపడుతూ చెప్పినవే!.

‘పంచములలోన మాదిగవాడ నేను
పంచమీయులలో మాలవాడతండు
ఉభయులము క్రైస్తవమతాన నొదిగినాము
సోదరత గిట్టుబాటు గాలేదు మాకు’

జాషువా చివరికి ధైర్యంగా తన ఆర్తిని పైవిధంగా చెప్పుకున్నాడు.

"హృదయం బుండని, స్వార్ధదూషితపు సాహిత్యంబు సృష్టించి శా
రదకున్ దాతల నాటి సొమ్ము లిడు గర్వగ్రస్తవిద్వాంసులన్
గదమాయించి విదేశపండితుల సత్కారంబులంగొన్న నీ
మృదులంబౌ రచనావిధానమును మోహించు న్గవీణ్మండలుల్". (కం. కా. విశ్వకవి. పుట.207)

కేవలం డబ్బు కోసం, రాజులనో లేదా ధనవంతులనో పొగుడుతూ రాసే హృదయం లేని సాహిత్యాన్ని జాషువా ఇక్కడ తూర్పారబట్టారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కవిత్వం మృదువుగా ఉంటూనే, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, అది నిజమైన కవిత్వమని జాషువా కొనియాడాడు. కవిత్వం కఠినమైన పదాలతో కాకుండా, మనసును హత్తుకునేలా మృదువుగా ఉండాలని జాషువా ఆకాంక్ష. జాషువా పద్యాల్లో అన్యాయాన్ని ప్రశ్నించే ధిక్కారం, పీడిత ప్రజల పట్ల కరుణ రెండూ కనిపిస్తాయి.

"కులమతాలు గీచుకున్న గీతల జొచ్చి
పంజరాన గట్టువడను నేను
నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు
తరుగులేదు, విశ్వనరుడ నేను" (ఖండకావ్యము, నేను , 5వ భాగము, పుట. 168. 1962.)

అని సగర్వంగా ప్రకటించాడు. తరవాత తన పద్యాలు బాగున్నాయని మెచ్చుకున్నవాళ్ళే తన పద్యాలు వింటూ వింటూ మీదేకులం అని అడిగి ఆ కులం తెలుసుకున్న తరవాత మధ్యలో లేచి పోవడం చూసి జాషువాని చాలా బాధ పెట్టింది. నా కథ లోని పద్యం ఈ విషయాన్నే స్పష్టంగా చెప్తుంది.

"నా కవితా వధూటి వదనంబు నెగాదిగా జూచి రూపురే
ఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళియన్న వారె మీ
దే కులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచి పోవుచో
బాకున గ్రుమ్మినట్లుగున్ పార్థివచంద్ర! వచింప సిగ్గగున్"

(నేను. నాకథ. ఖండకావ్యం .5 పుట.)

జాషువా హిందూమత వస్తువులని తీసుకుని పద్యాలు రాయడం క్రైస్తవులకు నచ్చలేదు. అతనిపై ఇంకేవో అపవాదులు వేసి క్రైస్తవులు అతన్ని కులం నుంచి వెలివేశారు. చివరికి జాషువా తండ్రి వీరయ్యగారు కూడా తన ఫాదరీ ఉద్యోగం పోతుందనే భయంతో కొడుకుని ఇంటికి రావద్దని అభ్యంతర పెట్టాడు. ఈ పరిస్థితుల్లో జాషువా ఊరికి దూరంగా ఒక పాడుపడ్డ మసీదులో పగలంతా కాలక్షేపం చేసి రాత్రి చీకటి చాటుగా ఇంటికి వచ్చి తల్లి పెట్టిన భోజనం తిని మళ్ళా మసీదుకు చేరుకునే వాడట. ఈ సంగతి జాషువా కుమార్తె హేమలతగారు రాశారు (చూ. హేమలతా లవణం, మా నాన్నగారు, పుట 11). ఈ పరిస్థితుల్లో జాషువా తన చుట్టూ వుండే సాలెపురుగులు, గిజిగాడి గూళ్ళు ఇలాంటి వస్తువుల మీద పద్యాలు రాశాడు.

"మొత్తముమాెద నాంధ్రకవి ముఖ్యులు పెట్టిన కట్టుబాట్లలో
నుత్తమ మధ్యమాధమము లున్నవి, వానిని కొద్దిగా మరా
మత్తొనరింపనౌ ననెడు మాటకు నేనును సమ్మతింతు, నీ
బిత్తల తోఁకబీకుడు కవిత్వపు ఫక్కి ననాదరించెదన్." (ఖండ కావ్యము, 3వ భాగము, 1946.)

పై పద్యంలో తెలుగులో సాంప్రదాయిక సాహిత్యం మీద ఎంత పట్టు కావాలని అనుకున్నాడో అంత గాఢంగానూ ఆ సాహిత్యంలో మంచీ చెడ్డా ఉన్నాయని, దాన్ని మరమ్మత్తు చేసి ఇప్పటి వాళ్ళు వాడుకోవాలని తన అభిప్రాయం చెప్పడం చూస్తే జాషువా కవి సున్నితత్వం ద్విగునీకృతం అవుతుంది.

**4. భరతమాత– కండకావ్యం :**

"ప్రమథనాథుని నీరు ద్రావింపఁ జాలిన
వజ్రాల కొడుకులఁ బడిసినావు
నరకాధిపతి గుండె గరగింపఁ జాలిన
వెలది మిన్నెల కుగ్గుఁ పెట్టినావు
బ్రహ్మయంతటివాని వణికింపఁ జాలిన
మునుల మూఁపున నిడి మోపినావు
అంటినంతన పాపమఁడగింపఁ జాలిన
తీర్థకోటుల ముగ్గి తేలినావు
ఉర్వి బుట్టకముందే నీవుంటివేమొ
సకల శాస్త్ర పురాణముల్చదివినావు
గొనబుసిరిగల భాగ్య శాలినివినీవు
భారతాంబామణీ,నమస్కారమమ్మ" (భరతమాత - ఖండకావ్యం - 2)

భరతమాత ఔన్నత్యాన్ని, స్వరూప స్వభావాలను ఎంతో గొప్పగా వర్ణించిన కవి జాషువ. 'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ నిర్వచనానికి అనుగుణంగా భరతమాత ఎంతటి గొప్ప పుత్రులను కన్నదో అని వర్ణిస్తున్నారు. శివుని సైతం నీరు తాగించిన అర్జునుని వంటి పరాక్రమవీరులను ఎందరినో కన్నావు అని తల్లి భారతిని కీర్తించాడు. కిరాతార్జునీయం కావ్యంలో కిరాతకుని వేషంలో ఉన్న శివునికి అర్జునునికి జరిగిన ఘోర సంగ్రామం వర్ణించాడు. 'వేటు నాది పోతు నాది, నాదంటే నాది' అని ఇరువురు భయంకర యుద్ధం చేసారు. అర్జునుడు మహాశివునికి ముచ్చెమట్లు పట్టించాడు. సృష్టినంంతటినీ చేసినవాడు బ్రహ్మ అయితే విశ్వామిత్ర మహర్షి దానికి దీటుగా ప్రతి సృష్టి చేశాడు. స్వర్గానికి మారుగా త్రిశంకు స్వర్గాన్ని సృష్టించాడు. మహావీరులతో పాటు అటువంటి మహా మునులను కూడా భరతమాత కన్నది. ఇక భరతమాత పుత్రికా సంతానం మాత్రం తక్కువ తిన్నదా! హరిచంద్రునికి నక్షత్రకుడు విడవలేని విధంగా సావిత్రి భర్తప్రాణాలు తిరిగి పొందింది. సతీ సావిత్రి వంటి ఎంతో పతివ్రతలను కన్నతల్లి మన భరతమాత. సకల శాస్త్రాలకు సిరిసంపదలకు ఆటపట్టు మా భరతఖండం అని నమస్కార అక్షరాలతో తల్లి భారతిని తన సుందర కవిత్వంతో వర్ణించాడు జాషువా.

**5. శిశువు ఖండకావ్యం :**

"నవ మాసములు భోజనము నీర మెఱుఁగక
పయనించి పురిటింటి బాటసారి
చిక్కు చీఁకటి ఁజిమ్ము జేనెఁడు పొట్టలో
నిద్రించి లేచిన నిర్గుణుండు
నును ఁజెక్కిళుల బోసినోటి నవ్వులలోన
ముద్దుల చిత్రించు మోహనుండు
అక్షయంబైన మాతృక్షీర మధు ధారా
లన్నంబుగా దెచ్చుకున్న యతిథి
బట్టఁగట్టడు బిడియాన బట్టు వడఁడు
ధారుణీ పాఠశాలలోఁ జేరినాడు

వారమాయెనో లేదా? మా ప్రకృతి కాంత
కఱపియున్నది వీని కాఁకలియు నిద్ర'' (శిశువు ఖండకావ్యం- 1)

సాధారణంగా బాటసారులు తమకు కావలసిన ఆహార పానీయాలను తగినంతగా ఏర్పాటు చేసుకుని ప్రయాణం సాగిస్తారు. కానీ జాషువా ఒక బాటసారి గురించి ప్రత్యేకంగా చెబుతున్నాడు. అతను ఎవరో కాదు పురిటింటి బాటసారి. 9 నెలలు తల్లి కడుపులో ఉండి భోజనం, నీళ్ల తీసుకోక ప్రయాణిస్తున్నాడీ బాటసారి. కానీ విచిత్రంగా భూమిపై పడిన కొద్ది నిమిషాలకే ఆకలి కేక వేసే శిశువు అయ్యాడు. అసలు ఏవిధంగా మనగలిగాడని జాషువా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నాడు. 9 నెలలు తల్లిని గర్భంలో హాయిగా నిద్రించాడు. ఈ భూమిపై పడ్డప్పుడు మానవ లోకంలోగల ఏ వికారాలు లేకుండా నిర్గుణ బ్రహ్మగా అవతారం దాలుస్తాడు. తన బోసి బోసి నోటితో శిశువు చేసినవ్వుల పంట చుట్టూ ఉన్న వారందని ఆనందపరుస్తుంది. ఈ లోకంలో పడగానే శిశువును అతిథిగా పరిగణిస్తారు. అయితే అతిథిని కదా అని చుట్టూ ఉన్న వారిపై ఆధారపడక అక్షయమైన తల్లిపాలపై మాత్రమే ఆధారపడతాడు శిశువు. వేమన చెప్పినట్లుగా 'బట్టగట్టగ నెరుగడు, బట్ట కట్టలేదని సిగ్గుపడడు'. ఈ శిశువు ప్రపంచం అనే పాఠశాలలో విద్యార్థిగా చేరాడు. ప్రకృతి తల్లి వానికి ఆకలంటే ఏమిటో నిద్ర అంటే ఏమిటో తెలియజేస్తుంది. ఇవి మానవ అవసరాలు. ఈ అవసరాలు తీర్చుకోవడానికి మానవుడు ప్రతినిత్యం ప్రయత్నిస్తూ ఉంటారు. 9 నెలలు ప్రశాంత జీవనం సాగిస్తాడు. 90 సంవత్సరాలు ఎన్నో ఒడిదుడులతో జీవితాన్ని నడపవలసి ఉంటుంది. అందుకే జాషువా ఉద్దేశంలో మానవ జన్మలో శిశువుదశ ఉత్తమమైనది. శిశువు నిర్గుణబ్రహ్మ వంటివాడని, శిశువు మాసికస్థితిలో ఉన్న ఔన్నత్యాన్ని పై పద్యంలోవివరిస్తున్నాడు.

**6. కాందిశీకుడు :**

''ఆశించుచున్నారమఖిల దేశాల యు
త్తమైన నిరతి భాంధవ్య లబ్ది
వలతుమేనాఁడు వాక్స్వాతంత్ర విభవంబు
జబ్బెరుంగని గుండెనిబ్బరంబు
ప్రణుతించెదము మత స్వాతంత్ర్య, మాత్మలా
భము లేని సానందభక్తి పదము
కంటగించెదము భిక్షులకు జేతలు సాచు
చేవమాలిన దాస్య జీవనంబు
జ్ఞాన విభవమెల్ల మానవహింసకై
వ్యయమొనర్చు భూమి దయిత కోటి
తలలు వంప, శాంతి ధర్మ దయా సత్య
కార్షకతకు స్వల్పగలము నతులు.'' (కాందిశీకుడు)

కపాలానికి శాంతికి జరిగిన సంభాషణలో కాందశీకుడు ఆనాటి దేశ స్థితిగతులను వివరిస్తూ మానవతను పెంపొందించడానికి గొప్ప ధర్మ సూత్రాన్ని ప్రకటిస్తాడు. ఇప్పుడు దేశాల మధ్య పోరుకంటే అఖిల దేశాలు ఉత్తమ మైన బాంధవ్యాన్ని కలిగి మిత్ర దేశాలుగా మెలగాలని ప్రతి భారతీయుడు ఆశపడుతున్నారు. వాక్ స్వాతంత్రం మానవ జన్మహక్కు, అది మానవుని గుండె నిబ్బరాన్ని పెంచే ఆయుధం. వాక్ స్వాతంత్ర్యాన్ని లాక్కుంటే మనుషులు జీవంలేని వాళ్ళవుతారు. కేవలం యంత్రాలుగా ప్రభుత్వానికి పెద్దలకు ఊడిగం చేయవలసి వస్తుంది. వాక్ స్వాతంత్ర్యం

లాగే ప్రతి పౌరునికి తనకు నచ్చిన ఏదో ఒక మతాన్ని ఆచరించే స్వేచ్ఛ కలిగి ఉండాలి. ప్రతి ఒక్కరూ నిష్కామ భక్తిని కోరుకుంటున్నారని కాందిశీకుడు వివరిస్తున్నాడు.

ప్రస్తుత కాలంలో దేశాధిపతులు శాస్త్రవేత్తలు తాము సాధించిన విజ్ఞానాన్ని మానవహింసకే ఉపయోగిస్తున్నారు. కొత్త కొత్త మారణాయుధాలు, బాంబులు ఒక పెద్ద నగరాన్ని పూర్తిగా నాశనం చేయగలిగే అణు బాంబులను తయారు చేయడానికి ఎంత ఖర్చుకైనా దేశాధి నేతలు వెనకాడటం లేదు. శాంతి, ధర్మం, దయా దాక్షిణ్యాలు, సత్యం వంటి మానవ ధర్మాలను సంఘజీవన సూత్రాలను ఈ భూమిపై ప్రతిష్ఠించాలంటాడు కవి. మానవజాతిని రక్షించడానికి జరిగే ప్రయత్నాలను చేయాలని జాషువా కాందిశీకుడు రూపంలో కీర్తిస్తున్నాడు. మానవ లోకం ఈ భూమిపై కనుమరుగు కాకుండా నిత్యంగా విరాజిల్లాలని కోరుకుంటున్నాడు. ఈ విషయంలో జాషువా పడే తపనకు పై పద్యం తార్కాణంగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**7. ముగింపు :**

జాషువా పద్యాలు చదువుతూ ఉంటే హృదయం చాలా ఆర్ద్రతతో నిండిపోతుంది. ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది. ఇంకా మేలైన వజ్రాల తూటాల వంటి పద్యాలు ఎన్నో ఉన్నాయి. కానీ వ్యాస పరిధి రీత్యా ఇంకా చెప్పాలని ఉన్నా ముగించాల్సి వస్తుంది. బాధ అనిపిస్తున్నా తప్పడం లేదు. జాషువా రచనలు చదివిన తర్వాత మధుర శ్రీనాథుడు, కవికోకిల, నవయుగ కవిచక్రవర్తి ఎందుకు అయ్యాడు? అటువంటి బిరుదులు ఎందుకు ఇచ్చారో సగటు పాఠకునికి అర్థమవుతుంది. జాషువా రచనలు చదవకపోతే తెలుగు ఆధునిక సాహిత్య చరిత్రను అర్థం చేసుకోవడంలో విఫలం అయినట్లేనని నా ఉద్దేశం. ఎందుకంటే సాహిత్య విద్యార్థులుగా అన్ని కోణాల నుండి పరిశోధన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆధార గ్రంథాలు :**


1. పరిశోధన విధానం - జయప్రకాష్.( విశాలాంధ్ర 2003)
2. సాహిత్య వివేచన - రా.రా.(1976)
3. వాల్మీకి చరిత్రము - రఘునాథ భూపాలుడు (ప్రచురణ 1940)
3. జాషువా - గబ్బిలము - మూడవ ముద్రణ 1954
4. జాషువా - కాందిశీకుడు( 1945 - వెంకట్రామ అండ్ కో)
5. జాషువా - శిశువు (1929)
6. జాషువా - నేను- ఖండకావ్యాలు (2008)
7. జాషువా -భరతమాత- ఖండకావ్యం(1926)
8. జాషువా - గబ్బిలము (1941)
9. ఖండకావ్యాలు -1962. 6వ భాగం.
10. తెలుగులో కవితోద్యమాలు - తెలుగు అకాడమి- 2016


★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal) Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# ఓటరు కళ్ళు తెరిపించే – 'ఏడుకోలల బాయి ఎన్నికల శతకం'

పి. మృదుల
తెలుగు పరిశోధక విద్యార్థి, బెస్ట్ విశ్వ విద్యాలయం (BESTIU),
గోరంట్ల మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

భారతదేశ ప్రజాస్వామ్య పాలనకు అనుసరించే ఎన్నికల విధానంలో నేడు జరుగుతున్న దురాగతాలను, దుర్మార్గాలను, అపహాస్యాలను, ప్రజా పాలన పేరుతో నాయకులు జరిపే పరిహాసాలను వివరించే శతకం ఈ ఏడుకోలల బాయి ఎన్నికల శతకం. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల పేరుతో రాజకీయ అభ్యర్థులు ప్రజలను మోసపూరిత హామీల చేత ఓట్లను వేయించుకుంటున్నట్లు , అభ్యర్థి అనేవాడి లభ్య చరితను ఒకసారి పరికించి చూసి సత్య అసత్యాలను తేల్చుకొని ఓటును నిర్భయంగా తీర్పు చెప్పడానికి ఉపయోగించమని ఓటరుని మేల్కొల్పినట్లుగా ఉన్నటువంటి శతకం ఈ ఎన్నికల శతకం. గెలుపే అసలు లక్ష్యమని గెలిచేదాకా మాయ మాటల తూటాలతో మారువేషం వేసే నేటి కాలపు ఎన్నికల అభ్యర్థుల ప్రచారంపై వ్యంగ్యాత్మకమైన వివరణ ఈ శతకం.

**కీలక పదాలు :**

వర్తమాన ఎన్నికల నడవడిక, రాజకీయ నాయకుల వ్యవహార శైలి, అభ్యర్థుల ప్రచారంపై వ్యంగ్యాత్మకమైన విమర్శ, ప్రజాస్వామ్య పరిహాసం, స్వాతంత్ర్య భావం, ప్రజాస్వామ్య నిష్ఫలత, ఓటర్ల అమాయకత్వం... మొదలైనవి.

## 1. ఉపోద్ఘాతం :

తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులైన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి గారు ఉమ్మడి నల్లగొండ జిల్లా రామన్నపేట మండలం కల్లోనికుంట గ్రామంలో జన్మించారు. ప్రస్తుతం ఐఏఎస్ గా తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులుగా సేవలందిస్తున్న ఈయన స్వయానా కవి, రచయిత, అనువాదకులు, విమర్శకులు. ఈయన కలం నుంచి సమాంతర స్వప్నం, నేనే, మట్టి పాట, కొత్త పలక, మూలమలుపు, అంతరంగం, తెలంగాణ రుబాయిలు, నీడల దృశ్యం, పూల పూల వాన వంటి మొదలైన రచనలు వెలువడ్డాయి. ఒకవైపు పరిపాలనా రంగంలో సామాన్య ప్రజలతో మరియు రాజకీయ నాయకులతో, మరొకవైపు అసమాన్య పాండిత్యం ఉన్న రచయితలతో కలిసి పనిచేసిన అనుభవంతో

సమాజాన్ని తనదైన కోణంలో దర్శించి పంచ్ తంత్ర ఎన్నికల పద్యాలు, ఏడు కోలల బాయి ఎన్నికల శతకాన్ని రచించారు.

**1.1 వ్యాస విశ్లేషణ :**

తెలుగు సాహితీ ప్రక్రియలలో విభిన్న ప్రక్రియలను తరచి చూడాలనే నిబద్ధత గల కవిగా ఏనుగు నరసింహారెడ్డి గారు ఎన్నికల తీరును వివరించడానికి సీస పద్యాలతో కూడిన 101 పద్యాలతో" ఏడు కోలల బాయి ఎన్నికల శతకాన్ని.... మాయ మాటల హామీల మర్మమెరిగి/ గుర్తు లేకుండ ఓటెట్ల గుద్దుతావు? ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు! ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ! అనే మకుటంతో రచించారు". ఈ శతకంలో మొదటి పద్యం గా....... దేశాన స్వాతంత్ర్య వేషానికప్పుడే /మూడు పాతికలేండ్లు మూడిపాయె/ప్రజల పాలన పేర పరిహాసమప్పుడే/ఏడు పదుల యేండ్లు ఎల్లిపాయె/సకల జనులకంత సమమన్న ఓటింగు/ అడుగు వర్గము సేమ మరయదాయె/ అయిదేండ్లకొకసారి అరుగుదెంచడి నేత /తన లాభమే తప్ప తలచడాయె....... అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న లోపాలపై వ్యంగ్యమైన విమర్శ చేస్తూ ఓటర్లు తమ అమాయకత్వమును వీడి ఓటును బాధ్యతగా వేయాలని హితవు చెప్పారు.

2.2 ఎన్ని వంకర మాటలెన్ని టింకర బుద్ధు/లెన్ని కుత్సితములుఎంత బలుపు/ఎన్నెన్ని కూతలో ఎన్నెన్ని బూతులో..../ చెట్టు చెడిపోవు కాలాన ఇట్టె ఉండు/రాతలెల్ల ను నీటిపై గీతలగును/రాజకీయాలు పెంటగా రగులుకొనియె/ తుప్పుమని ఉమ్మటయె ఇక తప్పదేమొ! అని అనడంలో కవి నేటి రాజకీయాలు తప్పు పట్టేటటువంటి వాగ్దానాలతో నీటి మీద రాసిన గీతల్లా నిలవని వ్యాఖ్యానాలతో విసుగు పుట్టిస్తున్నాయని వెంకన్న దోస్తుని అబద్ధపు హామీల వెనక దాగిన ఉద్దేశాన్ని తెలివిగా తెలుసుకోమని సూచించారు.

2.3 అంతేనా..... ఆకిట్ల ముగ్గేయ అక్కయ్య నేనున్న/నని నజాకతు జేయు నష్కగొట్టు/ఇంటి లోపల దూరి చంటి పోరల గుంజి/ చంకనెక్కించుక సంబురపడు/పెరటికి పరుగెత్తి పెండకళ్ళను దీసి పసులకు మేతేసి ఫక్కుమను/ మూల్గి మంచమునున్న ముసలాయనను జేరి/ ఒగలైన కన్నీళ్లు ఒలకబోయు...... అనే పద్యం చదువుతున్నప్పుడు ఎన్నికల్లో పోటీ అభ్యర్థుల ప్రచారతీరును పాఠకులు 100% ప్రత్యక్ష అనుభూతిని పొంది హాస్య రసాన్ని అనుభవిస్తారు. ఎన్నికల సమయం వచ్చినప్పుడు రాజకీయ నాయకులు అసహజ ప్రవర్తన ప్రదర్శనను కళ్ళకు కట్టిన తీరు అద్భుతంగా ఉందని భావిస్తారు. ఎన్నికలు వస్తే ప్రతి నాయకుడు గొప్ప నటనతో నటరత్న అనేంతగా నటిస్తారని హాస్య, వ్యంగ్య వర్ణనను చేయడంతో ప్రజల కష్టాలు మారవు కానీ నాయకుల మాటలు మాత్రం కోటలు దాటుతాయని అర్థం చేసుకుంటారు.

2.4 ఇంటింటికీ బైకు నిత్తునన్ గెలిపించ/ తోడుగా పెట్రోలు తోడిపోత/ ప్రతి ఇంటికీ టీవీ పంచి పెట్టెద నేను/ టీవీ తో పాటుగా డిష్యులంకె/ ఇంటికో సెల్ఫోను ఇప్పింతు ప్రేమగా/ అదనంగ వైఫైలు పదిల పరిచి/ ఏసీలు లేనిండ్లు పీసీలు లేనిండ్లు ఉండనివ్వను నేను ఉర్విలోన/ నన్ను గెలిపించి చూడండి అన్ని సేతు....... అంటూ ఎన్నికల అభ్యర్థులు ఎన్నికల ముందు చేసే వాగ్దానాలు ఓటరుని బురిడీ కొట్టించేంత ప్రలోభాలుగా ఉంటాయని ఓరి ఎంకన్న దోస్తుగా మాయమాటలతో కూడిన హామీల వెనకున్న మర్మాన్ని తెలుసుకొని ఓటు వేయరా అని స్నేహితుని వెంటపడి మరీ తెలివి తెచ్చుకోరా, మా బాబు కాదు, ఒక్క మాటన్న వినవారా...... అని బ్రతిమాలుతున్నట్లు కొనసాగిన పద్యాలు ఊసరవెల్లి తత్వంతో ప్రవర్తించే అభ్యర్థులకు కనువిప్పు లాంటివి అలాగే పాఠకులకు తెలివిని హితబోధ చేసేటటువంటివి.

2.5 గోడెక్కి తిరుగుతూ గోచరించెడి పిల్లి/ఎటువైపు దూకునో ఎవ్వడెరుగు? లూటి బోయిన చేలు దాటుతుండెడి బర్రె ఏ చేల ఎపుడుండు ఎవ్వడెరుగు?...... అని రోజుకో పార్టీ మారే నేతల ఊసరవెల్లి తత్వాన్ని కూడా వివరించే

పద్యాలను ఈ శతకం ద్వారా తెలుగు ప్రజలకు రుచి చూపించారు నరసింహారెడ్డి గారు. మూడు నాలుగు జెండాలు ముదిరి పెట్టి/ ఎప్పుడే దక్కరుంటె దాన్నెంచి చూసి/సిగ్గు శరములు వదిలేసి అగ్గిలోన/ ఆటలాడుతుండెను కదా! అసలు నేత...... అనేటటువంటి సూటి పోటి మాటలతో అవసరాని కనుగుణంగా పార్టీ ఫిరాయించే నేతల తీరును పద్యాల రూపంలో వ్యక్తీకరించి పాఠకుల మనసును రంజింప చేయడమే కాక, లోకజ్ఞానం కూడా నేర్పించారు.

**2. ముగింపు :**

ఈ శతకంలోని నూటొక్క పద్యాలు అక్షరీకరించిన తీరు కవి ఏనుగు నరసింహారెడ్డి గారికి ప్రజాస్వామ్యం పట్ల ఉన్న గౌరవాన్ని, అమాయక ప్రజలకు ఎన్నికల వ్యవహారాన్ని తమదైన పంథాలో వివరించి వారిని చైతన్య పరచాలని ఉన్న స్పర్ధని, రాజ్యాంగం పట్ల, ఎన్నికల పట్ల ఉన్న బాధ్యతని ప్రస్ఫుటంగా తెలుపుతున్నాయి.

''పంచ్ తంత్ర'' శీర్షికన ఈ పద్యాలు నవతెలంగాణ ఎలక్షన్ పేజీలో 23 అక్టోబర్ 29 నుండి నవంబర్ 25 దాకా ప్రచురించబడడమే కాక మరికొన్ని పద్యాలు ఆంధ్రప్రభ దినపత్రికలో కూడా ఎలక్షన్ పద్యాలుగా ప్రచురితమయ్యాయి. తర్వాత నేటి నిజం డైలీ లో సీరియల్ గా, మూసి ,విశాలాక్షి, పాలపిట్ట వంటి మాస పత్రికలలో ప్రింట్ అవడం వల్ల సాంకేతిక యుగంలో పరిగెత్తుతున్న ఈ తరం వారికి నేటి ఎన్నికల తీరు, ప్రజాస్వామ్య తీరు, స్వాతంత్ర్య కాంక్షను ఎలా నిలబెట్టుకోవాలి, ఓటరుగా విచక్షణతో ఉండవలసిన విధానాన్ని నేర్చుకోవడంలో ఈ పద్యాలు ఎంతో ఉప యుక్తంగా ఉన్నాయి.

**ఆధార గ్రంథాలు :**

1. ఏనుగు నరసింహారెడ్డి గారి ఏడు కోలల బాయి ఎన్నికల శతకం.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# విజయ విలాసం – సుభద్ర పాత్ర ఆధునిక సమన్వయం

**గొడుగులూరి గాయత్రి**
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
EMail : 25htph11@uohyd.ac.in

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

ప్రాచీన సాహిత్యంలో స్త్రీల అంగాంగాలనే వర్ణిస్తారు అనే భావన ఉంది. కానీ ప్రాచీన సాహిత్యంలో స్త్రీకి ఒక మహత్తర స్థానం కల్పించటువంటి కవులు కూడా ఉన్నారు. చేమకూర వేంకటకవిచే సుభద్ర అత్యంత సౌందర్యవతిగా, ధైర్యవంతురాలిగా, రథసారథిగా, అతిథిని గౌరవించటంలో వినయశీలిగా, స్నేహితురాల్లతో అనురాగంగా మెలిగే ఉత్తమ గుణాలను కలిగిన పాత్రగా చిత్రించబడింది. అర్జునుని ప్రేమించిన సుభద్ర ఆత్మవిశ్వాసంతో, సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ శ్రీకృష్ణుని ఆశీస్సులతో అర్జునుణ్ణి వివాహం చేసుకునే పరిణయ ఘట్టంలో నాయికగా నిలుస్తుంది. ప్రస్తుత వేగవంతమైన సమాజంలో వినయం, సేవా దృక్పథం, భావోద్వేగ నియంత్రణ, స్త్రీ గౌరవం, సరళ జీవనం వంటి విలువలు ఎంతో అవసరం. కావున విజయ విలాసంలోని సుభద్ర యొక్క గుణగణలాను, ధైర్య సాహసాలను ప్రధానంగా తీసుకొని ఈ పద్యాలను ఆధునిక జీవితానికి సమన్వయం చేయాలని ఉద్దేశించి "విజయ విలాసం - సుభద్ర పాత్ర ఆధునిక సమన్వయం" అనే అంశాన్ని పరిశోధన వ్యాసంగా ఎన్నుకున్నాను.

**కీలక పదాలు :**

ప్రాచీన సాహిత్యం, దక్షిణాంధ్ర యుగం, పాత్ర చిత్రణ, అంతః సౌందర్యం, ఆధునిక సమాజం, అంతశ్శత్రువులు, సామాజిక సంబంధాలు.

## 1. ఉపోద్ఘాతం :

17వ శతాబ్దానికి చెందిన దక్షిణాంధ్రయుగ సాహిత్యంలో చేమకూర వేంకటకవిచే రచింపబడిన ఒక ప్రసిద్ధ తెలుగు ప్రబంధం విజయ విలాసం. ఈ కావ్యం శృంగార రస ప్రధానంగా, అష్టాదశ వర్ణనలతో కూడి, చమత్కారమైన శైలిలో రచించబడింది. తంజావూరు రఘునాథ నాయకుని అస్థానమును అలంకరించిన ఆంధ్ర కవులలో అగ్రగణ్యునిగా పేరుగాంచిన చేమకూర వేంకటకవి తన విజయవిలాస ప్రబంధమును రఘునాథనాయకునికి అంకితం ఇచ్చాడు.

విజయ విలాసం నరుడైన విజయుని (అర్జునుని) శృంగార చేష్టా విలాసాన్ని వర్ణించింది. అర్జునుడు ఉలూచి, చిత్రాంగద, సుభద్రలను వివాహమాడిన మూడు విధములైన శృంగార గాథలను ఈ కావ్యంలో చేమకూర వేంకటకవి వర్ణించాడు.

సుభద్ర, వసుదేవుడు, రోహిణిల కుమార్తె. "మహాభారతంలోని సుభద్ర పాత్ర ప్రియసఖి, వీరమాత అనే రెండు పదాల్లో ఇముడుతుంది, రెండు పాత్రల్లోనే ఆమెకు అన్ని రకాల అనుభవాలూ ఎదురయ్యాయి" (మృణాళిని, 2012, పుట. 87) మహాభారతంలోని సుభద్ర పరిణయం అనే ఇతివృత్తాన్ని ప్రధానంగా చేసుకొని చేమకూర వేంకటకవి విజయవిలాస కావ్యంగా మలిచాడు.

**2. విజయ విలాసం – సుభద్ర పాత్ర ఆధునిక సమన్వయం :**

**2.1 సుభద్ర సౌందర్య చిత్రణ :**

సుభద్రను చేమకూర కవి మంచి సుగుణాలు కలిగిన సౌందర్యరాశిగా వర్ణించారు. ఆమె ఆకర్షణీయమైన రూపాన్ని కవి కళ్ళకు కట్టినట్లు వివరించాడు.

కనన్ సుభద్రకున్ సమంబు గాగ నే మృగీ విలో
కనన్; నిజంబు గాగనే జగంబునందు జూచి కా
కనన్; దదీయ వర్ణనీయ హావ భావ ధీ వయః
కన న్మనోజ్ఞ రేఖ లెన్నగా దరంబె గ్రక్కనన్? (ఆశ్వాసం - 1, పద్యం - 32)

విజయ విలాసంలో సుభద్రను ఎంతో అందమైనదిగా చిత్రస్తూనే సుభద్ర యొక్క గుణాలు, జ్ఞానం, ఆలోచన విధానం, సౌమ్యత లాంటి అంతఃసౌందర్యం గురించి వివరించాడు.

ఇపుడున్న ఆధునిక సమాజంలో బాహ్య సౌందర్యానికి అధిక ప్రాధాన్యం ఏర్పడింది. సోషల్ మీడియా, సినిమాలు, ప్రకటనలు రూపాన్ని విజయవానికి సూచికగా చూపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో మనుషులను రూపం ఆధారంగా అంచనా వేస్తున్నారు. ఉద్యోగం, వివాహం, సామాజిక గుర్తింపులో కూడా రూపం ఒక ప్రమాణంగా మారింది. ఫ్యాషన్ మరియు మారుతున్న సంస్కృతి ఈ ధోరణిని మరింత బలపరుస్తోంది. కానీ బాహ్య సౌందర్యం తాత్కాలికమైనది. వ్యక్తిత్వాన్ని నిలబెట్టేది మంచి గుణాలు, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసమే. అందువల్ల సమాజంలో శాశ్వత గౌరవం పొందేది అంతః సౌందర్యం ద్వారానే అని విజయ విలాసంలో సుభద్ర పాత్ర ద్వారా తెలుసుకోవచ్చు.

ఆ॥. నలిన లీల నంచు నలినలి గావించి
నించమించు లాడు నించు మించు
లేమ నగవుజూపు లేమన నగు బాపు
జగ మెఱుంగు దాని జగ మెఱుంగు (ఆశ్వాసం - 1, పద్యం - 36)

ముఖంపై ఎప్పుడూ చిరునవ్వు కలిగి ఉండే వారిని చూడటం ద్వారా ఎంతటి కోపగ్రస్తుడికైనా ఏదో తెలియని ప్రశాంతత కలుగుతుంది. అలా చిరునవ్వు కలిగిన ముఖాన్ని 'తెలుగు వారు మహాలక్ష్మి కళ ఉట్టిపడుతుందని' అంటూ ఉంటారు. అలాంటి జగత్ప్రసిద్ధిగల లావణ్యము కలిగిన సుభద్ర చూపులు ఎప్పుడూ నవ్వుతూ ఉన్నట్టే ఉంటాయని కవి చక్కగా చిత్రించాడు.

'ఒకరిని చూస్తే పెట్టబుద్ధి అవుతుంది, ఒకరిని తిట్టబుద్ధి అవుతుంది' అని ఒక సామెత ఉంది. అలాగే మనల్ని చూస్తే చిరునవ్వుతో పలకరించబుద్ధి అయ్యేలా ఉండాలి. ఆధునిక సమాజంలో స్త్రీలు విద్య, ఉద్యోగం, నాయత్వం

వంటి రంగాల్లో ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో మన వ్యక్తిత్వమే మనల్ని సమాజంలో ప్రత్యేకంగా నిలుపుతుంది. కావున నగుమోముతో అందరినీ పలకరిస్తూ ముందుకు సాగాలి.

**2.2 సుభద్ర వ్యక్తిత్వం :**

క॥. చెలియలు సుభద్ర వచ్చెన్
జెలియలు వేయాణులు నిరుచెంతల గొలువనం
దొలకరి మెఱపో యది యని
తొలకరిదొర బిడ్డ వెఱగుతోడం జూడన్. (ఆశ్వాసం - 2, పద్యం - 98)

ఈ పద్యంలో సుభద్ర చెలికత్తెలతో కలిసి వచ్చిన సందర్భాన్ని కవి చక్కగా వర్ణించాడు. తొలకరి కాలంలో వచ్చే మెరుపు ఎంత ప్రకాశవంతంగా ఉంటుందో అంతటి ప్రకాశవంతమైన తేజస్సు కలిగిన సుభద్రను వేలకొలది చెలికత్తెలు సేవిస్తూ ఉన్నారు. ఇంతటి విలాసమైన జీవనంలలో ఉన్నా కూడా ఏ మాత్రం గర్వం లేకుండా అందరి పట్ల తగిన గౌరవ మర్యాదలను కలిగి ఉంది సుభద్ర.

ఆమె రాకను తొలకరి మెరుపుతో పోల్చడం ద్వారా ఆమె సౌందర్యం, తేజస్సు, వ్యక్తిత్వాన్ని సూచించాడు. సుభద్ర తోటి వారితో ఎంతో సన్నిహితంగా మర్యాదపూర్వకంగా మెలుగుతుంది కాబట్టి వేలమంది చెలులు సుభద్రను సేవిస్తూ, తన మంచి కోరుకుంటున్నారు. చెలికత్తెలు ఆమెపై గౌరవంతో ఎప్పుడు తన చుట్టూ ఉండటం సుభద్ర యొక్క వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది. ఈ ఆధునిక జీవనంలో తోటి వారితో సంబంధ బాంధవ్యాలు పెంపొందించుకుని మంచి స్నేహితులతో కలిసి ఉండటం అనేది జీవిత అభివృద్ధికి తోడ్పడుతుంది. కష్టసుఖాల్లో ఎప్పుడు మనతో ఉండేవాళ్ళు నేటి జీవనంలో చాలా అరుదుగా ఉంటున్నారు. అలాంటి వారిని సంపాదించుకోవడం చాలా మంచిది. కష్ట సుఖాలు పంచుకునేవారు లేక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అటువంటి పరిస్థితులను మంచి మిత్రుల ద్వారా అధిగమించవచ్చు.

**2.3 విధేయురాలు :**

'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని పెద్దలంటారు', ఆ విధంగానే సుకుమారవతి, సౌందర్యవతి అయిన సుభద్రను ఎంతో ఒద్దిక కలిగిన స్త్రీగా చిత్రించాడు కవి.

శా॥. కామాది స్ఫురణంబు లెల్ల నడగాంగా జేసి ధన్యాత్ము లౌ
స్వాముల్ వీరలు; వీరి కింపొదవు రేవన్ సేవ గావింపు; మెం
తో మోదంబున నానతిచ్చి బలభద్రుండే నియోగించినా;
డేమో చెప్పితి నంచు నుండెదవు సుమ్మీ నీ మదిన్ సోదరీ! (ఆశ్వాసం - 2, పద్యం-122)

కామ క్రోధాది అంతశ్శత్రువులను జయించిన ఈ మునికి సంతోషము కలిగే సేవ చేయమని మన అన్న బలరాముడే నాకు ఆజ్ఞ ఇచ్చి ఈ పని చేయమని నిన్ను నియమించినాడు. జాగ్రత్తగా సేవించు అని కృష్ణుడు సుభద్రకు చెప్పగా; ఎంతో సుకుమారవతి, సౌందర్యవతి నిత్యం వేలమంది చెలికత్తెలతో సేవలు సేవించుకునే సుభద్ర అన్న గారి మాట మేరకు మునికి తగిన సేవలు చేయటానికి ఏమాత్రం విముఖత చూపకుండా విధేయతతో తన అన్నగారి మాటను గౌరవించింది.

నేటి సమాజంలో కొందరు పెద్ద పెద్ద చదువులు చదువుకున్న నేను నా పనులు చేసుకోవటం ఏమిటి? ఈ పనులన్నీ చేయటానికి పనివాళ్ళు ఉన్నారు అని తమ పనులు తాము చేసుకోవడానికే అహంకారాన్ని / ధన బలాన్ని చూపుతారు. సుభద్ర ముని సేవలు చేయటానికి నియమించబడిన సంఘటన ద్వారా ఎంత ఉన్నతస్థాయిలో ఉన్న

సమయానుగుణంగా సేవా భావాన్ని కలిగి ఉండాలనే విషయాన్ని నేర్చుకోవచ్చు. అలాగే పెద్దల మాటను గౌరవించాలనే విషయాన్ని కూడా గ్రహించాలి. ఎందుకంటే 'పెద్దల మాట చద్దిమూట' అంటారు. తొందరపాటు నిర్ణయాలు, ఆవేశాల ద్వారా జీవితాలు తలక్రిందులు అవుతాయి. అటువంటి సమయంలో మంచి చెడు చెప్పటానికి పెద్దలు ఉండాలి. అందుకే వారి మాటకు ఎప్పుడూ విలువను ఇవ్వాలి.

**2.4 కర్తవ్యనిష్ఠురాలు :**

కర్తవ్యం పట్ల ధృడ నిశ్చయం కలిగిన పాత్రగా కవి సుభద్రను చిత్రించాడు. తన అన్నలు తనకి ఇచ్చిన పనిని ఎంతో శ్రద్ధగా సమయానుకూలంగా భయభక్తులతో పూర్తి చేస్తుంది.

ఆ॥ 'ఓ మహానుభావ ! యేమి కావలె? దేవ
పూజ కిపుడు పత్ర పుష్ప ఫల జ
లాదికములు దెత్తునా?' యనవుడు, నట్ల
సేయు మనుచు నతడు సేయి సూప. (ఆశ్వాసం - 2, పద్యం - 132)

మాటలో ఎంతో వినయాన్ని వ్యక్తం చేస్తూ 'ఓ మహానుభావా' అని సంబోధించటం. అంతే వినయంతో పూజకు కావలసినవి అడిగి వాటన్నింటిని ఎంతో మేలుగా (ఉన్న పువ్వులలో, కాయలలో, పత్రాలలో ఏవి మేలుగా ఉన్నవో అవి) ఉన్న వాటిని ఎంచి ఎంచి తెచ్చి ఇస్తుంది. పని పట్ల నిబద్ధతగా వ్యవహరించే తనాన్ని కవి చక్కగా పోషించాడు.

నేటి సమాజంలో సామాజిక మాధ్యమాల్లో పరస్పర గౌరవం దెబ్బతింటుంది. తెలిసిన వారితోనైనా తెలియని వారితోనైన మాట్లాడేటప్పుడు తగిన విధంగా మర్యాదపూర్వకంగా మాట్లాడాలి. గౌరవ మర్యాదలను పరస్పరం ఇచ్చిపుచ్చుకునేలా ఉండాలి. ఒకవేళ ఎదుటివారు అమర్యాదగా ప్రవర్తించిన మనం మన మర్యాదను దాటకూడదు. వినయపూర్వక ప్రవర్తన ద్వారా ఎదుటవారి నుండి మనకి మంచి గౌరవ మర్యాదలే లభిస్తాయి కానీ అవమానాలు రావు. అలా లభించాలి అంటే ముందు మనం వినయంగా ఉండాలి. నేటి సమాజంలో సహకారం, పరస్పర గౌరవం అనేవి సామాజిక సంబంధాలను అభివృద్ధి పరుస్తాయి. కావున ఆ విధమైన నడవడికను కలిగి ఉండాలి.

తే॥ వినతి జేసిన, భిక్ష గావింపు డనిన,
మాఱు వడ్డింప నివి దెత్తునా యటన్న
బల్కు, 'నారాయణా' యను భాషణంబె
యల నిజాలకు సన్యాసి వలె నతండు. (ఆశ్వాసం - 21, పద్యం - 137)

నమస్కారం చేసిన, భోజనం చేయండి అనినా, ఈ పదార్థాలు మరలా వడ్డించమంటారా అనినా అర్జునుడు నిజంగానే సన్యాసి అయినట్టు నారాయణ అను మాటను మాత్రమే పలుకుతున్నాడు. భోజన సమయంలో దగ్గర ఉండి, కావలసిన పదార్థాలను అడిగి అడిగి ఎంతో శ్రద్ధగా వడ్డిస్తుంది సుభద్ర. అతిథిగా వచ్చిన వారికి భోజనం తినేటప్పుడు మొహమాటం కలగకుండా వారు వారి సొంత ఇంటివలె భావించి కడుపార తినే విధంగా వడ్డించటం అనేది మన సంప్రదాయం. అందుకోసం దగ్గర ఉండి మరికొంత తినండి, ఇంకొంచం తినండి అని కావాల్సినవి వడ్డిస్తూ ఉంది సుభద్ర.

నేటి కాలంలో కొన్ని సందర్భాల్లో ఇంటికి వచ్చిన వారికి తగిన మర్యాదలు చేయటానికి కనీసం భోజనం పెట్టటానికి కూడ కొందరకి ఓపిక, తీరిక ఉండదు. విసుగుగా భావిస్తారు. ఒకరి బాగోగులు చూసుకోవాలనే బాధ్యత మన మీద ఉన్నప్పుడు సమయానికి తగిన విధంగా వారికి కావాల్సినవి అన్ని అందించాలి. పనిని బరువుగా భావిస్తే వ్యక్తుల పట్ల అసహనం వ్యక్తం అవుతుంది. బాధ్యతగా భావిస్తే మన అనే భావనతో పని చక్కగా పూర్తి చేయగలగుతాము.

**2.5 సమయస్ఫూర్తి :**

సుభద్ర తన ప్రేమను వ్యక్తపరచడంలో, అర్జునుడిని ఆకట్టుకోవడంలో చతురత ప్రదర్శిస్తుంది.

తే॥. 'మేరలా యివి మీ యంత వారలకును?
బెద్ద లున్నా రెఱిగి వారె పెండ్లి సేయ
గలరు; వేగిరపాటింత వల దటంచు
విన్నపము చేయరాదె? యో చిన్న చిలుక!' (ఆశ్వాసం - 2, పద్యం - 187)

తను కోరిన వాడే వచ్చి వర్తించమని అడగగా తన సమయస్ఫూర్తితో పెద్దలు మన విషయాన్ని గురించి తెలుసుకొని వారే పెళ్లి చేస్తారు. అప్పటి వరకు తొందరపడకండి అని తగిన విధంగా అర్జునుడికి నచ్చచెప్పింది. వివాహ వ్యవస్థకు, పెద్దల అంగీకారానికి ప్రాధాన్యతను ఇచ్చింది. పెళ్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అపురూప ఘట్టం. అటువంటి శుభ కార్యక్రమాన్ని పెద్దల అంగీకారంతో చేసుకోవాలనే విషయాన్ని కవి చక్కగా సుభద్ర పాత్ర ద్వారా తెలియజేశాడు. సుభద్రను బలరాముడు రాజ్యాధికారమున్న దుర్యోధనునికిచ్చి వివాహం చెయ్యాలనుకుంటాడు. కాని సుభద్ర దుష్టుడైన దుర్యోధనుని ఇష్టపడలేదు. ధర్మం కోసం నిలబడే అర్జునుడిని కృష్ణుని సహకారంతో, రోహిణి వసుదేవుల ఆశీస్సులతో వివాహం చేసుకున్నది.

నేటి సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు తొందరపాటు నిర్ణయాలతో ఆలోచించకుండా, పెద్దలను ఎదిరించి వివాహం చేసుకొని ఒకరినొకరు అర్థం చేసుకోలేక విడిపోతున్నారు. కానీ ఈ కావ్యంలో సుభద్ర పాత్ర ద్వారా కవి 'వివాహ విషయంలో కుటుంబ సలహా మరియు వ్యక్తిగత స్వేచ్ఛ రెండూ సమతుల్యంగా ఉండాలి' అనే విషయాన్ని తెలియజేశాడు. అదేవిధంగా మన వివాహ వ్యవస్థలో పెద్దలు వరుడు / వధువు యొక్క గుణగణాలను అంచనా వేయటానికి 'అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు చూసి వివాహం చేయాలని' చెప్పారు. ప్రాచీనకాలంలో కవులు కావ్యంలో అంతర్భాగంగా మనిషి జీవన విధానం ఎలా ఉండాలి అనే విషయాన్ని పూస గుచ్చినట్టుగా వివరించారు.

తే॥. అత్తవారింట సకల భాగ్యంబు లున్న
మగని మీదట దన కెంత మక్కు వున్న
నాడు బుట్టువు పుట్టింటి కాసపడును
గావున సుభద్ర యొక తీరుగాగ నుండె (ఆశ్వాసం - 3, పద్యం - 133)

ఇష్టపడిన వాడే భర్తగా వచ్చి, పెద్దల అనుమతితో వివాహం జరిగినా కూడా అత్త వారింటికి వెళ్ళేటప్పుడు పుట్టింటి మీద మమకారంతో వారిని వదిలి వెళ్ళలేక ఆడపిల్ల ఎంతో బాధపడుతుంది. కావున సుభద్ర కొంచెం విచారముతో ఉంటుంది. ఇక్కడ తల్లిదండ్రుల మీద బిడ్డలకు ఉండే మమకారం చక్కగా చిత్రించబడింది.

నేటి సమాజంలో కూడా బిడ్డలను తల్లిదండ్రుల మీద ప్రేమ అలాగే ఉంటుంది. ప్రాచీన కాలంలో స్త్రీలు వివాహ అనంతరం పుట్టింటికి దూరంగా ఉండేవాళ్లు. నేటి కాలంలో విద్యా, ఉద్యోగాల కోసం తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి దూరంగా ఉండి నేటి యువత ఎంతో సంఘర్షణకు గురౌతున్నారు. ప్రాచీనకాలం అయిన నేటికాలం అయిన తల్లిదండ్రులకు మన మీద, మనకు తల్లిదండ్రుల మీద ఉండే అనురాగం, ప్రేమ, ఆప్యాయత చిరస్థాయిగా నిలిచిపోతాయి. అత్తవారింట కొత్త జీవితం ఎలా ఉంటుందో? అనే బాధ ఒకవైపు పుట్టింటి అనుబంధం దూరం అవుతుంది అనే బాధ మరోవైపు ప్రతి ఆడపిల్లకి ఉంటుది. నేటి సమాజంలో కూడా వివాహం తరువాత మహిళలు ఈ భావోద్వేగ మార్పులను అనుభవిస్తున్నారు.

తే॥. తల్లిదండ్రులు గారాన దన్ను బెనుప
వదినె లన్నలు గడు గారవంబు నెఱప
నల్ల యూరంత బలగంబునందు నుండి
యొకతె యెడబాసి పోవ నెట్లోర్పు మనసు? (ఆశ్వాసం - 3, పద్యం - 134)

తల్లిదండ్రులు, అన్నలు, వదినెలు, 'ఊరంతా బంధుజనం' మధ్య గారాబంగా పెరిగి వారందరిని విడిచిపెట్టి వెళ్ళటానికి సుభద్రకు మనసు రావట్లేదు అని తెలుగుతనం ఉట్టిపడేలా ఈ సన్నివేశాన్ని చిత్రించాడు.

పెద్దల అనుమతితో అర్జునుని వెంట వెళ్ళి, సంప్రదాయం పట్ల మన్నన చూపిన మహిళగా నారీ లోకానికి ఆదర్శంగా నిలిచింది సుభద్ర. ఈ అంశం కుటుంబ ప్రేమ, వ్యక్తిత్వ వికాసానికి పునాది. నేటి కాలంలో కూడా ఈ విధంగా కుటుంబ అనుబంధాలను కాపాడుకోవటం అవసరం. ఆడపిల్లకి 'కొండంత అండలా' పుట్టిల్లు ఉండాలి. కావున వివాహం వ్యక్తిగత నిర్ణయమే అయిన దానిలో కుటుంబ సభ్యులను భాగం చేయాలి. ఇది కుటుంబ ప్రేమకు తార్కాణం.

**2.6 వీర వనితగా సుభద్ర :**

చేమకూర వేంకటకవి సుభద్రను అత్యంత ధైర్యసాహసాలు కలిగిన స్త్రీగా చక్కగా చిత్రించారు. అర్జునుడు సుభద్రను ద్వారక నుండి తీసుకొనిపోయే క్రమంలో యాదవ సైన్యం యుద్ధానికి తరలిరాగా రథసారథ్యం వహించి రథాన్ని అద్భుతంగా నడుపుతుంది. ఇది ఆమె ధైర్యానికి నిదర్శనం.

తే॥. తేరు గడపగ మా యన్న దిద్దె నన్ను;
నేయ నేరిపె నింట నొక్కింత నాకు
నా వదినె సత్యభామ; మున్నరక యైన
నిలిచి ము న్నరకాసురు గెలిచె గాదె? (ఆశ్వాసం - 3, పద్యం - 143)

అర్జునుడు మంచి పరాక్రమవంతుడు వచ్చిన సైన్యాన్ని అంతటిని ఓడించగలడు అని తెలిసినా, తన వంతు సహకారాన్ని కష్టకాలంలో అందించాలి అని తనకు తన అన్న, వదిన నేర్పిన విద్యల గురించి అర్జునుడికి చెప్తుంది. ఇలా కష్టాలు, ఇబ్బందులు / ఆపదలు వచ్చినపుడు భార్యాభర్తలు కలసిమెలసి చేదోడు వాదోడుగా ఉంటే ఎటువంటి ఆపదనుండైనా బయటపడగలము. ఇది చక్కని దాంపత్య జీవన విధానానికి గుర్తు వంటిది.

ప్రస్తుత సమాజంలో భార్యాభర్తలు ఇద్దరూ వారి వారి వృత్తులలో నిమగ్నం అయ్యి సరిగా సమయం లేక చిన్న చిన్న విషయాల్లో కూడా ఒకరినొకరు సహకారం అందించుకోలేక విడిపోతున్నారు. ఈ కావ్యంలో అర్జునుడు వీరుడని తెలిసినా కూడా సుభద్ర తనకి వచ్చిన విద్యతో తనకి సహకారం అందించింది. నేటి తరానికి ఎంతో ఆదర్శం అయిన విషయాన్ని కవి ఎంతో చక్కగా వివరించాడు. ఇలా కష్ట సమయంలో ఒకరికొకరు సహకరించుకోవటం ద్వారా వారి జీవితం సుఖ, సంతోషాలతో తలతూగుతుంది. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దటంలో తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి, అన్నదమ్ముల మార్గదర్శకత్వం, సహకారం ఎంతో అవసరమనే విషయాన్ని కూడా ఈ పద్యం ద్వారా తెలుసుకోవచ్చు.

మ॥. రకపుం జెయ్యుల దా వినోదముగ సారథ్యంబు గావించు క
న్యకపై బెట్టిన చూపె కాని, యిటు సేనన్ జూచుటే లేదు; సా
యక పంక్తుల్ నడుచున్ సహస్రములుగా, నయ్యారె! వివ్వచ్చు చే
తికి గన్నుల్ గల వంచు నెంచి రపు డెంతే వీర యోధాగ్రణుల్ (ఆశ్వాసం - 3, పద్యం - 154)

సుభద్ర ఆత్మవిశ్వాసంతో రథాన్ని రకరకాలైన గతులలో వినోదభరితంగా నడుపుతూ తన నేర్పును ప్రకటించి అర్జునుడి మెప్పు పొందుతుంది. ప్రాచీనంలోనూ ప్రస్తుతంలోనూ స్త్రీ యొక్క ఆత్మ విశ్వాసం ఎంతో గొప్పది. ఆపద వస్తే ఎంతటి కార్యాన్ని అయినా ఆశువుగా చేస్తుంది. పరిస్థితిని బట్టి తనలోని శక్తిని, ధైర్యాన్ని వెలికితీస్తుంది. ఇది 'మహిళలు అబలలు (బలహీనులు) కారు సబలలు' అని నిరూపిస్తూ గగన వీధుల్లో, పాతాళపు అంచుల్లో, సముద్రపు అడుగుల్లో ప్రతీ రంగంలో పురుషులతో సమానంగా ప్రతిభను, ధైర్యాన్ని కలిగి తర్వాత తరానికి ప్రేరణగా నిలుస్తున్నారు.

## 5. ఉపసంహారం :

తెలుగు ప్రబంధ సాహిత్యంలో విశిష్టస్థానం పొందిన విజయ విలాసంలోని పద్యాలు కేవలం సౌందర్య వర్ణనలే కాకుండా సమాజానికి మార్గదర్శకమైన నైతిక, సామాజిక విలువలను ప్రతిపాదిస్తున్నాయి. ఈ కావ్యంలో సుభద్ర కేవలం ఒక పౌరాణిక పాత్ర కాదు; ఆమె ఒక ఆదర్శ మహిళా మూర్తి. చేమకూర్తి వేంకటకవి ఆమెలో సౌందర్యం, సంస్కారం, ధైర్యం మరియు విజ్ఞతను మేళవించి చిత్రించారు. ప్రాచీన సాహిత్యంలో స్త్రీని కేవలం భోగవస్తువుగా చూశారు అనే వాదనను సుభద్ర పాత్ర కొట్టిపడేస్తుంది. ఆమె పాత్ర చిత్రణ నేటి ఆధునిక మహిళా సాధికారతకు ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ప్రాచీన కవిత్వం నేటి సమాజానికీ మార్గదర్శకంగా నిలుస్తుందని ఈ పరిశీలన ద్వారా స్పష్టమవుతుంది.

## ఉపయుక్త గ్రంథసూచి :


1. వెంకటకవి చేమకూర, 2005, విజయ విలాసం, విజయవాడ, ఎమెస్కో ప్రచురణలు.
2. ధర్మారావు తాపీ, 1968, హృదయోల్లాస వ్యాఖ్య, సికింద్రాబాదు, శివాజీ ప్రెస్.
3. నాగయ్య జి., 2021, తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటి), హైదరాబాదు, నవ్య పరిశోధక ప్రచురణలు.
4. వెంకట రాయశాస్త్రి వేదం, 1911, విజయవిలాసం స్వవిరచిత వ్యాఖ్య, అనంతపురం, జ్యోతిస్మతీ ముద్రాక్షరశాల.
5. మృణాళిని సి., 2012, ఇంతిహాసం, చినుకు ప్రచురణలు.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# ‘బతుకుతాడు’ నవల – గౌడుల జనజీవన చిత్రణ

దేవనపెల్లి అనూష
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A): 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**సారాంశం :**

నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రచించిన ‘బతుకుతాడు’ (2004) నవలలో ప్రతిబింబించిన సామాజిక చైతన్యాన్ని, వృత్తిపరమైన అస్తిత్వానికి ఈ పరిశోధనా వ్యాస పత్రం విశ్లేషిస్తుంది. 1970 నుండి 2000 మధ్య కాలంలో ఉత్తర తెలంగాణ (జగిత్యాల) పల్లెల్లో సంభవించిన మార్పులను ఈ అధ్యయనం చర్చిస్తుంది. ప్రధానంగా భూస్వామ్య వ్యవస్థలోని అణచివేత, నక్సలైట్ ఉద్యమ ప్రభావంతో పెరిగిన రాజకీయ చైతన్యం మరియు బతుకుదెరువు కోసం సాగిన ముంబై వలసల వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక కారణాలను ఈ పత్రం వివరిస్తుంది. నారాయణ గౌడ్ పాత్ర ద్వారా వృత్తిపట్ల ఉన్న నిబద్ధతను, లక్ష్మణ్‌గౌడ్ పాత్ర ద్వారా హక్కుల పోరాటాన్ని విశ్లేషించడం జరిగింది. గీత వృత్తికి సంబంధించిన విశిష్ట పదజాలం మరియు గౌడ పురాణ ప్రాముఖ్యతను చర్చిస్తూ, ‘మోకుతాడు’, ఎలా శ్రమజీవికి ‘బతుకుతాడు’గా మారిందో ఈ పరిశోధన వ్యాసం నిరూపిస్తుంది. చివరగా, వృత్తి గౌరవమే మనిషికి అసలైన జీవనాధారమని ఈ అధ్యయనం ద్వారా స్పష్టం చేయబడింది.

**ముఖ్య పదాలు :**

బతుకుతాడు, అస్తిత్వం, గీత కార్మికులు, జగిత్యాల జైత్రయాత్ర, వలసల వేదన, వృత్తి పదజాలం.

**పరిచయం :**

నవల అనేది ఆధునిక వచన సాహిత్య ప్రక్రియలలో అత్యంత విస్తృతమైనది. నవల అనేది సమాజానికి దర్పణం. నవల అంటే ఒక వ్యక్తి జీవితాన్ని లేదా ఒక సమాజ చరిత్రను సుదీర్ఘంగా, వాస్తవిక దృక్పథంతో చిత్రించే వచన కళాఖండం. నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన ‘బతుకుతాడు’ (2004) నవల ఈ నిర్వచనానికి సరైన ఉదాహరణ. నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన ‘బతుకుతాడు’ నవల కేవలం ఒక వ్యక్తి కథ కాదు, ఇది ఒక కులవృత్తి నమ్ముకున్న వేలాది కుటుంబాల జీవన వేదన. బి.సి. సాహిత్యంలో, ముఖ్యంగా కల్లు గీత వృత్తి నేపథ్యంలో వచ్చిన మొదటి నవలగా

దీనికి విశిష్ట స్థానం ఉంది. బి.ఎస్. రాములు గారు ఈ నవలను "బీసీ సాహిత్య ఉద్యమంలో ఒక మైలురాయి"గా అభివర్ణించారు. ఎవరి జీవితాలు వాళ్లే రాసుకోవాలనే చైతన్యం నుండి ఈ రచన వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

### నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ పరిచయం :

రచయిత నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ తెలుగు సాహిత్యంలో బి.సి. అస్తిత్వ వాదానికి ప్రాణం పోసిన వారు. తన స్వీయ అనుభవాలను, గీత కార్మికుల జీవన పోరాటాన్ని 'బతుకుతాడు' (2004) నవల రూపంలో మనముందుంచారు. ఈ నవల జగిత్యాల ప్రాంత నేపథ్యంలో, కల్లు గీత వృత్తిపై ఆధారపడిన గౌడ కులస్తుల ముప్పై ఏళ్ల చరిత్రను ఆవిష్కరిస్తుంది.

### 1. నవలా శీర్షిక – సార్థకత :

గీత కార్మికుడికి 'మోకుతాడు' ప్రాణాధారం. ఆ తాడు మీదనే అతని బతుకు ఆధారపడి ఉంటుంది. అందుకే రచయిత దీనికి 'బతుకుతాడు' అని పేరు పెట్టారు. నవలలో తాటిచెట్టు ఎక్కే ప్రతి సందర్భం ఒక మృత్యువుతో పోరాటం వంటిదే.

### 2. చారిత్రక మరియు భౌగోళిక నేపథ్యం :

నవల జగిత్యాల ప్రాంత నేపథ్యంలో సాగుతుంది. 1970ల నాటి జగిత్యాల జైత్రయాత్ర మరియు నక్సలైట్ ఉద్యమ ప్రభావం నవలలో స్పష్టంగా కనిపిస్తుంది. లక్ష్మణ్‌గౌడ్ పాత్ర ద్వారా దొరలకు, భూ స్వాములకు వ్యతిరేకంగా ఎదిగే చైతన్యం చిత్రించబడింది. ముప్పై ఏళ్ల కాల పరిమితిలో గీత కార్మికుల జీవితాల్లో వచ్చిన మార్పులను, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం నుండి అస్తిత్వ పోరాటం వరకు రచయిత అద్భుతంగా చిత్రించారు.

### 3. వృత్తి పరిభాష మరియు సాంస్కృతిక విశిష్టత :

#### 3.1 గీత వృత్తి పదకోశం :

తెలుగు సాహిత్యంలో వృత్తి పదజాలాన్ని రికార్డ్ చేయడం ద్వారా రచయిత భాషావేత్తగా నిలిచారు. నవలలో వాడిన మాండలికం మరియు వృత్తి పదజాలం అత్యంత విలువైనది.

- జివ్వి : తాటి చెట్టు కొన భాగాన్ని గీసే ప్రక్రియ.
- మిద్దె : చెట్లను పంచుకునే ప్రాథమిక ప్రమాణం. ఇది గీత కార్మికుల మధ్య ఉన్న ప్రజాస్వామ్య పంపిణీ వ్యవస్థకు నిదర్శనం.
- పనిముట్లు : మోకు, గీత కత్తి, కల్లు ముంత, బైటక్ (ప్రభుత్వ పన్ను).
- పోద్దాళ్ళు, పరుపుదాళ్ళు : లింగ భేదంతో కూడిన చెట్ల వర్గీకరణ. ఈ పదజాలం వాటం వల్ల పాఠకుడికి ఆ వృత్తిలోని శ్రమ, నైపుణ్యం అర్థమవుతాయి.
- వృత్తి నైపుణ్యం : తాటిచెట్టు ఎక్కే విధానాన్ని డాక్యుమెంట్ చేయడం ద్వారా గీత కార్మికుడికి, ప్రకృతికి మధ్య ఉన్న సహజ సిద్ధమైన అవగాహనను రచయిత అభినందించారు. గాలి దిశను బట్టి, చెట్టు పంపును బట్టి మోకును అమర్చుకోవడంలో ఉండే ఇంజనీరింగ్ అద్భుతమైనది.

#### 3.2 కథా సంగ్రహం :

ఈ నవల 15 అధ్యాయాలలో సాగుతుంది. ప్రధానంగా నారాయణ గౌడ్ కుటుంబం చుట్టూ కథ తిరుగుతుంది.

- ఆరంభం : నారాయణ గౌడ్ తన వృత్తిని దైవంగా భావించి, కష్టాలను పాటల రూపంలో పాడుకోవడంతో మొదలవుతుంది.

- మధ్య భాగం : దొరల అణచివేత, భూమయ్య గౌడ్ బొంబాయి వలస, లక్ష్మణ్‌గౌడ్ రాజకీయ చైతన్యం వంటివి కథకు బలాన్నిస్తాయి.
- ముగింపు : గీత సహకార సంఘాల ఏర్పాటు, సారా నిషేధం, నారాయణ గౌడ్ తన కొడుకు శ్రీనివాస్ గౌడ్‌కు వృత్తిని వారసత్వంగా ఇవ్వడం, వృత్తి అస్తిత్వాన్ని కాపాడుకోవడంతో కథ ముగుస్తుంది.

**4. 'బతుకుతాడు' నవల : కథా గమనం – సమగ్ర విశ్లేషణ :**

**4.1 జీవన పోరాటం – వృత్తి పట్ల ఆర్తి :**

నవల ప్రారంభంలోనే నారాయణ గౌడ్ తన దైనందిన జీవితంలోని కష్టాలను పాట రూపంలో పాడుకుంటాడు. ఇది కేవలం ఒక పాట కాదు, గీత కార్మికుల జీవితాల్లోని అనిశ్చితికి అద్దం పట్టే ఆర్తనాదం.

"నేనేమీ సేతూ... నేనెట్ల బతుకుడు..." అంటూ నవల మొదటనే పాట ద్వారా తమ జీవితాలను వివరించారు.

గీత వృత్తి ప్రకృతిపై ఆధారపడినది. కల్లు పారడం (రావడం) అనేది చెట్టు ఆరోగ్యం, వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. ఈ అనిశ్చితి వల్ల కార్మికుడు ఎప్పుడూ ఆర్థిక సంక్షోభంలోనే ఉంటాడని రచయిత ఇక్కడ స్పష్టం చేశారు.

భార్య లక్ష్మి ఆర్థిక ఇబ్బందుల వల్ల కూలి పనికి వెళ్ళమని ఒత్తిడి చేసినప్పుడు నారాయణ గౌడ్ ఇచ్చే సమాధానం కేవలం ఒక సంభాషణ కాదు, అది ఒక కులతత్త్వ తాత్వికత.

"మన గౌండ్లోల్లకు తాటిచెట్టు తల్లి లాంటిది. ఈతచెట్టు ఇల్లు లాంటిది. తాటిచెట్లు గాని ఈతచెట్లు గాని మంచిగుంటే మన జీవితాలు మంచిగున్నట్టే".

ఈ సందర్భం గీత కార్మికుడికి, ప్రకృతిచి (చెట్టుకు) మధ్య ఉన్న విడదీయలేని బంధాన్ని సూచిస్తుంది. సామాజికంగా చూస్తే, తెలంగాణ పల్లెల్లో వృత్తి అనేది కేవలం ఆదాయ మార్గం మాత్రమే కాదు, అది ఒక గౌరవం. కూలి పనికి వెళ్ళడం అంటే తన అస్తిత్వాన్ని వదులుకోవడమే అని నారాయణ గౌడ్ భావిస్తాడు. చెట్టును 'తల్లి'గా సంబోధించడం వెనుక ఉన్న కృతజ్ఞతా భావం, పర్యావరణం పట్ల వారికి ఉన్న సహజసిద్ధమైన అవగాహనను తెలియజేస్తుంది. ఆర్థికంగా చితికిపోయినా వృత్తిని వదలకపోవడం అనేది 'వృత్తి అస్తిత్వ వాదానికి' నిదర్శనం.

**5. వనరుల పంపిణీ వృత్తిలో నైపుణ్యం – 'మిద్దె'ల పద్ధతిలో ప్రజాస్వామ్యం :**

నవలలో తాటిచెట్లను పంచుకునే విధానం గురించి రచయిత వివరించిన తీరు అద్భుతం. గౌడ కులస్తులు తమ మధ్య ఉన్న తాటి, ఈత చెట్లను 'మిద్దె'ల వారీగా పంచుకుంటారు.

"మొదటి మిద్దె గల గౌడ్ మొదటి తాటిచెట్టును ఏరుకోవాలి... ఇలా చివరి మిద్దె గల గౌడ్ వరకు ఒక్కొక్క తాటిచెట్టును ఎంచుకోవాలి".

ఇది అట్టడుగు వర్గాల్లో ఉండే 'సహకార పద్ధతికి' నిదర్శనం. వనరులు తక్కువగా ఉన్నప్పుడు గొడవలు పడకుండా, అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఈ పద్ధతి నేటి ఆధునిక మేనేజ్‌మెంట్ పాఠాలకు ఏమాత్రం తీసిపోదు. ఇది వారిలోని ఐక్యతను సూచిస్తుంది.

**6. దొరల పెత్తనం – మానవ హక్కుల ఉల్లంఘన :**

తెలంగాణ సామాజిక చరిత్రలో 'దొరతనం' అనేది ఒక చీకటి అధ్యాయం. నవలలో లక్ష్మణరావు పటేల్ పాత్ర

ద్వారా ఈ అణచివేతను రచయిత కళ్ళకు కట్టారు. లక్ష్మణరావు పటేల్ అనే భూస్వామి కల్లు లేదని చెప్పినందుకు నారాయణ గౌడ్‌ను హింసించే ఘట్టం నవలలో అత్యంత కీలకమైనది.

"బుద్ధి గడ్డి తిన్నది పటేలా... పిల్లలు గల్లోన్ని... నన్నేం చేయకుంౢడి... నీ కాల్మొక్త.."

తెలంగాణ పల్లెల్లో 'దొర' అంటే ఒక భయం. గీత కార్మికుడు తన శ్రమను దొరలకు ఉచితంగా లేదా తక్కువ ధరకు ధారపోయాలనే అలిఖిత నిబంధన ఉండేది. "నీ కాల్మొక్త" (నీ కాళ్లు మొక్కుతాను) అనే పదం నాటి తెలంగాణ సామాజిక బానిసత్వానికి పరాకాష్ట. ఒక కష్టజీవి తన శ్రమకు దక్కాల్సిన గౌరవం పక్కన పెట్టి, ప్రాణ రక్షణ కోసం దొర కాళ్ల మీద పడటం అనేది నాటి భూస్వామ్య క్రూరత్వాన్ని సూచిస్తుంది. కల్లు లేదని చెప్పినందుకు గుంజకు కట్టేసి కొట్టడం అనేది మానవ హక్కుల ఉల్లంఘన మాత్రమే కాదు, అట్టడుగు వర్గాలను భయం గుప్పిట్లో ఉంచాలనే పెత్తందారీ ఆలోచనకు నిదర్శనం. ఈ ఘట్టం పాఠకుడిలో సామాజిక అసమానతలపై తిరుగుబాటు భావజాలాన్ని ప్రేరేపిస్తుంది.

**7. వలసల వేదన – ఆర్థిక పరాయికరణ :**

బతుకుదెరువు కోసం భూమయ్య గౌడ్ బొంబాయికి వలస వెళ్తాడు.

"పుట్టిన ఊరును కన్నతల్లిని వదిలి ఊరుగాని ఊరుకు యేంబోవుడు..."

1970-80ల కాలంలో తెలంగాణ గ్రామాల నుండి బొంబాయి, దుబాయ్ వంటి ప్రాంతాలకు వలసలు విపరీతంగా పెరిగాయి. దీనివల్ల కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. తల్లిదండ్రులు కొడుకులకు దూరమయ్యే ఈ ఘట్టం నాటి ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తుంది.

"భూమన్న లచ్చుమన్నను బొంబాయి తోలుకపో బిడ్డ... దొరల వల్ల బిడ్డ ప్రాణానికి ప్రమాదం వస్తుందేమోనన్న భయంతో తల్లిదండ్రులు పలికిన మాటలు."

ఇక్కడ "తోలుకపో" (తీసుకువెళ్ళు) అనే పదం గొర్రెలను లేదా పశువులను తోలుకెళ్లడం లాంటిదే. అంటే, మనుషులు కూడా బతుకుదెరువు కోసం పశువుల్లాగే వలస పోవాల్సిన దుస్థితిని ఈ భాషా ప్రయోగం ధ్వనింపజేస్తుంది. జగిత్యాల ప్రాంతంలో దొరల గడీల కింద నలిగిపోయిన సామాన్యులు, తమ బిడ్డల ప్రాణాలను కాపాడుకోవడానికి వలసను ఏకైక మార్గంగా ఎంచుకున్న తీరును ఇది వివరిస్తుంది.

**8. సాంస్కృతిక అస్తిత్వం – గౌడ పురాణం :**

నారాయణ గౌడ్ తన ఊరిలో గౌడశెట్టిలతో పురాణం చెప్పిస్తాడు.

"మనం ఆటలు ఆడిపించే స్థితిలో ఉన్నామా? అని భార్య లక్ష్మీ ప్రశ్నించినా.. నారాయణ తన స్వయంగా ఆవును అమ్మి వచ్చిన డబ్బులతో గౌడశెట్టిలతో కథ చెప్పిస్తాడు".

పేదరికం ఉన్నా సరే, తన కుల సంస్కృతిని, పూర్వీకుల చరిత్రను కాపాడుకోవాలనే తపన నారాయణ గౌడ్‌లో కనిపిస్తుంది. ఇది కేవలం వినోదం కాదు, అణగారిన వర్గాల 'సాంస్కృతిక అస్తిత్వ ప్రకటన'.

**9. రాజకీయ చైతన్యం – ఎదురుదాడి :**

నారాయణ గౌడ్ తమ్ముడు లక్ష్మణ్ గౌడ్ రాజకీయాల వైపు అడుగులు వేస్తాడు.

"భారతీయ పౌరుడిగా ఎన్నికల్లో పోటీ చేయడం నా హక్కు అంటూ కుటుంబ సభ్యులు హితబోధ చెయ్యడం..."

జగిత్యాల ప్రాంతంలో వచ్చిన సామాజిక మార్పులకు ఇది ప్రతీక. కేవలం చెట్లు ఎక్కడమే కాదు, రాజ్యాధికారం లోనూ వాటా ఉండాలని పేదలు భావించడం నాటి 'నక్సలైట్' మరియు 'బి.సి.' ఉద్యమాల ప్రభావం.

**9.1 ఎన్నికల వ్యవస్థ :**

లక్ష్మణ్‌గౌడ్ ఉప-సర్పంచ్‌గా ఎదగడం అనేది వెనుకబడిన వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని సూచిస్తుంది. అయితే, రాజకీయ నాయకులు ప్రజలను ఎలా మాయ చేస్తారో నారాయణ గౌడ్ ఆఖరున పడిన ఇబ్బందుల ద్వారా రచయిత ఎత్తిచూపారు.

**10. వారసత్వం మరియు ఆదర్శం – శ్రీనివాస్ గౌడ్ :**

కొడుకు శ్రీనివాస్ గౌడ్‌కు తండ్రి ఇచ్చే శిక్షణ, మరియు ముంబై నుండి శ్రీనివాస్ తిరిగి వచ్చే ఘట్టం.

“ముంబైలో కల్లును కల్తీ చేసి అమ్మడం పాపంగా భావిస్తాడు... తిరిగి ఇంటికి ప్రయాణం అవుతాడు...”

ఇక్కడ రచయిత ‘నైతికత’ గురించి చర్చించారు. కల్తీలేని స్వచ్ఛమైన కల్లు అమ్మడం అనేది వృత్తి పట్ల గౌరవం. వృత్తిని కేవలం డబ్బు కోసం కాకుండా, సేవగా భావించే తండ్రి లక్షణాలు కొడుకును అబ్బడం నవలలోని ఆదర్శవంతమైన ముగింపు.

**11. బతుకుతాడు సార్ధకత :**

‘మోకుతాడు’ ఎలా గీత కార్మికుడికి జీవనాధారమో వివరిస్తూ కథ ముగుస్తుంది.

“మన గౌండ్లోకు తాటిచెట్టు తల్లి లాంటిది. ఈతచెట్టు ఇల్లు లాంటిది... ఆ తాడు బలంగా ఉంటే వారి బతుకులు బలంగా ఉంటాయి..” ‘బతుకుతాడు’ అనే పేరులో ఉన్న ప్రతీకాత్మకత ఇక్కడ స్పష్టమవుతుంది. శ్రమను నమ్ముకున్న వాడు ఎప్పటికీ ఓడిపోడు అనే సత్యాన్ని ఈ నవల నిరూపిస్తుంది.

**12. పాత్ర చిత్రణ**

**12.1 నారాయణ గౌడ్ (నిజాయితీ)**

నారాయణ గౌడ్ నవలలో ఆదర్శప్రాయమైన శ్రమజీవి. ఎంత కష్టం వచ్చినా కులవృత్తిని వదలని మనస్తత్వం అతనిది. తన ఆవేదనను పాటల రూపంలో వ్యక్తం చేస్తాడు. “నేనేమీ సేతూ... నేనెట్ల బతుకుడు... పోద్దాటి కల్లు పారుతుంది అని సంబరపడేలోపే మూడు రోజులు పారి మురిపించిపోయింది”. అతని పాత్ర ద్వారా రచయిత వృత్తి పట్ల ఉండే అంకితభావాన్ని, నిజాయితీని ప్రస్ఫుటం చేశారు.

**12.2 లక్ష్మణ్‌గౌడ్ (చైతన్యం)**

లక్ష్మణ్‌గౌడ్ పాత్ర నాటి తెలంగాణ సాయుధ పోరాటానంతర చైతన్యానికి ప్రతీక. గ్రామీణ రాజకీయాల్లో పాల్గొనే ఉప-సర్పంచ్‌గా ఎదిగి, దొరలను ప్రశ్నించే స్థాయికి చేరుకుంటాడు. ఎన్నికల్లో పోటీ చేయడం తన హక్కు అని నమ్మే గుణం అతనిది.

**12.3 భూమయ్య గౌడ్ (ఆర్థిక స్థితి)**

భూమయ్య గౌడ్ పాత్ర ‘వలస జీవి’కి నిదర్శనం. ఊళ్లో బతుకుదెరువు లేక బొంబాయి వెళ్ళి, అక్కడ కల్లు వ్యాపారంలో ఆర్థికంగా స్థిరపడతాడు. అయితే, కుటుంబానికి దూరంగా ఉండటం వల్ల కలిగే వేదన అతని పాత్రలో కనిపిస్తుంది.

**13. సామాజిక మరియు తాత్విక ఫలితాలు**

ఈ నవల యొక్క ప్రధాన ఫలితాలను ఈ క్రింది విధంగా విశ్లేషించవచ్చు.

**13.1 వృత్తి అస్తిత్వం మరియు గౌరవం**

ఈ నవల అట్టడుగు వర్గాల వృత్తుల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుంది. వృత్తి అనేది కేవలం పొట్టకూటి కోసం చేసే

పని మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి అని నారాయణ గౌడ్ పాత్ర నిరూపిస్తుంది. నవల ముగింపులో, కష్టనష్టాలు ఎదురైనా తన వృత్తిని తల ఎత్తుకుని గౌరవప్రదంగా నిర్వహించవచ్చనే ఆత్మవిశ్వాసాన్ని ఈ నవల ఇస్తుంది.

**13.2 శ్రమజీవి విజయం**

నారాయణ గౌడ్ అనేక ఆర్థిక ఇబ్బందులను, దొరల హింసను ఎదుర్కొని చివరకు నిలదొక్కుకోవడం అనేది 'శ్రమ యొక్క గొప్పతనాన్ని' చాటి చెబుతుంది. మోసం, కల్తీలు చేసి సంపాదించే భూమయ్య గౌడ్ పద్ధతి కంటే, నిజాయితీగా కష్టపడి బతికే నారాయణ గౌడ్ పద్ధతే శాశ్వతమైన ఆనందాన్ని ఇస్తుందని శ్రీనివాస్ గౌడ్ పాత్ర ద్వారా రచయిత నిరూపించారు.

**13.3 సామాజిక చైతన్యం మరియు మార్పు**

నవల ఫలితంగా పాఠకుడికి తెలంగాణ పల్లెల్లో 1970-2000 మధ్య జరిగిన సామాజిక మార్పులపై అవగాహన కలుగుతుంది.

- భూస్వామ్య వ్యవస్థ (దొరతనం) ఎలా బలహీనపడింది.
- వెనుకబడిన వర్గాలు రాజకీయాల్లోకి ఎలా ప్రవేశించాయి (లక్ష్మణ్‌గౌడ్ పాత్ర ద్వారా)
- సారా నిషేధం వంటి ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల జీవితాలను ఎలా ప్రభావితం చేశాయి.

**13.4 విద్యావంతుడైన శ్రమజీవి**

శ్రీనివాస్ గౌడ పాత్ర ద్వారా రచయిత ఒక కొత్త ఫలితానిన చూపారు. చదువుకున్న వారు కులవృత్తులను వదిలిపెట్టి పట్టణాలకు పారిపోవాల్సిన అవసరం లేదు. చదువుతోపాటు వృత్తిని ఆధునీకరించి, నైతిక విలువలతో కొనసాగించవచ్చని ఈ నవల సందేశాన్ని ఇస్తుంది.

**13.5 సాంస్కృతిక వారసత్వం**

గౌడ పురాణం, ఆశ్రిత కులాల ప్రస్తావన ద్వారా అంతరించిపోతున్న జానపద కళలను, చరిత్రను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ నవల గుర్తు చేస్తుంది. గౌడ శెట్టిల ప్రదర్శన ద్వారా ఒక కులం యొక్క చారిత్రక మూలాలను గౌరవించాలనే ఫలితం ఇక్కడ కనిపిస్తుంది.

**13.6 ప్రతీకాత్మక ఫలితం : 'బతుకుతాడు'**

నవల చివరలో 'మోకుతాడు' (తాటిచెట్టు ఎక్కే తాడు) కేవలం ఒక పనిముట్టుగా కాకుండా, ప్రాణాన్ని కాపాడే 'బతుకుతాడు'గా స్థిరపడుతుంది. తన వృత్తిని నమ్ముకున్న వాడిని ఆ వృత్తి ఎప్పుడూ మోసం చేయదు అనే గొప్ప తాత్విక ముగింపు ఈ నవల యొక్క అసలైన ఫలితం.

**14. ముగింపు**

'బతుకుతాడు' నవల ఒక కులవృత్తి అంతరించిపోతున్న క్రమాన్ని, మారుతున్న కాలంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను సమగ్రంగా చర్చించింది. ఇది కేవలం సాహిత్యం మాత్రమే కాదు, ఒక సామాజిక డాక్యుమెంటరీ. అది గీత కార్మికుల సామాజిక అస్తిత్వ పోరాటం. మోకుతాడు ఎలా 'బతుకుతాడు'గా మారుతుందో రచయిత ప్రతీకాత్మకంగా నిరూపించారు. "బతుకుతాడు నవల కేవలం ఒక కులం వేదనను మాత్రమే కాకుండా, మానవ నిబద్ధతను, శ్రమ పట్ల ఉన్న అచంచల విశ్వాసాన్ని చాటిచెప్పింది. సామాజిక అణిచివేతను ఎదిరించి, తన వృత్తి అస్తిత్వాన్ని కాపాడుకోవడమే ఈ నవల యొక్క పరమార్థం".

**15. సందేశం :**

"వృత్తి అస్తిత్వమే మనిషికి అసలైన బతుకుతాడు - చెమట చిందించే ప్రతి చేతికీ, ఈ నవల ఒక ఆత్మకథ".

**ఆధార గ్రంథ సూచిక**


1. శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ళ, బతుకుతాడు, హైదరాబాద్, విశాల సాహిత్య అకాడమీ, 2017.
2. వెంకట సుబ్బయ్య వల్లంపాటి, నవలా శిల్పం, హైదరాబాద్, నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/



# కుతుబ్‌షాహీల కాలంలో తెలుగు సాహిత్యాభివృద్ధి - ఒక పరిశీలన

కొడుపుగంటి సంతోష్
పిహెచ్.డి పరిశోధకులు, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.
చరవాణి : 9010384003

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

కుతుబ్‌షాహీలు మతసామరస్యాన్ని పాటించి హిందూ మతంపట్ల స్వాభిమానం కలిగివున్నారు. వీరి కాలంలో పొన్నగంటి తెలగన 'యయాతి చరిత్ర'ను రాసి 'అమీన్‌ఖాన్'కు అంకితమిచ్చాడు. అమీన్‌ఖాన్ ఇబ్రహీం కుతుబ్‌షాహీ సామంతరాజు. అలాగే అద్దంకి గంగాధరకవి 'తపతీసంవరుణోపాఖ్యానం' రాసి ఇబ్రహీం కుతుబ్‌షాహీకి అంకితం ఇచ్చాడు. అలాగే కందుకూరి రుద్రమ కవి  కూడా ఇబ్రహీం కుతుబ్‌షాహీ ఆస్థానాన్ని సందర్శించి అతనిచే కొన్ని బహుమానాలు పొందాడు. ఈ విధంగా తెలుగు వారిని ఆదరించిన కారణంగా ఇబ్రహీం కుతుబ్‌షాను 'మల్కిభ రాముడు' అంటారు. ఒక ముస్లీం రాజును హిందూ దైవం అయినటువంటి రామునితో పోల్చడం అది కూడా ఆ రాజు స్వీకరించడం అనేది ఆనాటి మతసామరస్యాన్ని తెలుపుతుంది. ఇబ్రహీం కుతుబ్‌షాహీ కాకుండా కుతుబ్‌షాహీలు తెలుగు భాష యొక్క సంస్కృతి, సాంప్రదాయాలను, ఆచారాలను గౌరవించడమే తెలుగుకు సముచితమైన గౌరవాన్ని కల్పించారు. అలా నేటి సమాజం కూడా ఆ మతసామరస్య భావాలను అలవరచుకోవాలి అనే ఉద్దేశ్యంతోనే ఈ వ్యాసం రాయడం జరిగింది.

**కీలక పదాలు**

ప్రకృష్ట బంధం - పురాణ ఇతిహాసాల నుండి చిన్న కథను గ్రహించి చెప్పడం
నిరాధరణ - ఆదరణ లేకపోవడం
సఖ్యత - స్నేహం
భ్రష్టుడు - చెడ్డవాడు
గాథ - వృత్తాంతం
మతసామరస్యం - రెండు విభిన్న మతాల మధ్య వెల్లువిరిసే ఐక్యత

| | | |
|---|---|---|
| ఆషికాన | - | కుతుబ్‌షాహీల విద్యాసంస్థ |
| గోష్టులు | - | చర్చలు |
| ఆకళింపు | - | వంటబట్టడం |
| మల్కిభరాముడు | - | తెలుగుసాహిత్యాన్ని ఆదరించి, పోషించిన ప్రభువు |

**పరిచయం :**

రాజరాజనరేంద్రుడు భారతం రాయించినా, మనుమసిద్ధి రాజు భారత భూభాగాన్ని తెనుగింపజేసినా, ఎఱ్ఱాప్రెగడ తన రచనల్లో తెలుగుకు స్థానం ఇచ్చినా ఇవన్నీ సంస్కృతాధిపత్యానికిలోబడే. రాయల కాలంలో ప్రబంధాలు ప్రకృష్ట బంధాలై వచ్చాయి. ఇవి ప్రజల భాషను ఎప్పుడూ ఆదరించలేదు. రెడ్డి రాజులు, విజయనగర రాజుల కాలంలో తెలుగు అధికార భాషగా ఉన్నా అది సంస్కృత సమానమైన తెలుగే. ఆ తరవాత ముస్లిం రాజులు ఉర్దూను అధికార భాషగా చేసి భారతదేశాన్ని, తెలుగు సమాజాన్ని పరిపాలించారు. అటు తర్వాత వచ్చిన ఆంగ్లేయులు ఇంగ్లీషును అధికార భాషగా చేసి సువిశాల భారతదేశాన్ని ఏలారు. అయితే వీళ్ళ కాలంలో తెలుగు చదువుకునే అవకాశాలు స్వల్పంగానైనా ఉండేవి. ఇలా అన్ని కాలాల్లోనూ తెలుగు నిరాదరణకు గురయింది. చాలాకాలం సంస్కృతం, అటు తరవాత ఉర్దూ, ఇంగ్లీషులు అధికార భాషలుగా వెలిగి తెలుగును పక్కకుంచాయి. ఒకప్పుడు సంస్కృతీకరణం, ఆ తరవాత ఆంగ్లీకరణం,

**విషయ వివరణ :**

కుతుబ్ షాహీల పరిపాలనా కాలంలో తెలుగు సాహిత్యానికి అపురూపమైన ఆదరణ లభించింది. తెలుగు సారస్వతం కుతుబ్ షాహీల కాలంలో ఘనంగా వర్ధిల్లిన తీరును పరిశీలన చేయటం నా యొక్క ఉద్దేశం.

క్రీ.శ. 1526 తరవాత బహమనీ సామ్రాజ్యం ఐదు స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయింది.

1. Berar - Ruled by the Imad Shahi Dynasty
2. Ahmad nagar - Ruled by the Nizam shahi Dynasty
3. Bijapur - Ruled by the Adil Shahi Dynasty
4. Bidar - Ruled by the Barid Shahi Dynasty
5. Golconda - Ruled by the quthub shahi Dyhasty [1512-1687]

కుతుబ్ షాహీలు మధ్య ఆసియా నుండి వచ్చి గోల్కొండ ప్రాంత ప్రజలతో కలిసిపోయి గోల్కొండ పాలకులుగా గుర్తింపు పొందారు. ముస్లిం కమ్యూనిటీకి చెందిన వారైనప్పటికీ హిందూ, హిందూయేతర సఖ్యత పెంపొందటానికి ప్రోత్సాహాన్ని అందచేసారు. అన్ని రంగాలలో కుతుబ్ షాహీల సామరస్య విధానాలు మనకు కన్పిస్తాయి. తెలుగు సంస్కృతిని వీరు గౌరవించారు. తెలుగు కవులను ఆదరించి, పోషించారు. తెలుగు కవులచే కీర్తించబడ్డారు.

కుతుబ్‌షాల పాలన మీద సూఫీల ప్రభావం ప్రబలంగా ఉంది. విద్యాలయాలలో అందరికీ ప్రవేశం ఉండేది. దర్గాలు వివిధ మతాల వారి కలయికకు సఖ్యతా వాతావరణానికి వేదికలుగా వుండేవి తెలుగు కవులకు, పండితులకు అగ్రహారాలు బహుమతులుగా ఇవ్వబడినవి, లభిస్తున్న రచనలు, చారిత్రక ఆధారాలను బట్టి కుతుబ్‌షా కాలంలో అనేక శాసనాలు తెలుగు భాష నందు కూడా చేయబడినవి. ప్రభుత్వం ఆ కాలంనాటి శాసనాలను మైక్రోఫిల్మ్‌ల రూపంలో భద్రపరచటం జరిగింది. హిందూ దేవాలయాలకు రక్షణ లభించింది.

సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా కాలంలో (క్రీ.శ.1612-1626) క్రీ.శ.1619లో మాచర్లలోని చెన్నకేశవాలయంలో ఒక తెలుగు శాసనం వేయబడింది. అబుల్ హసన్ తానాషా (క్రీ.శ. 1672- 1687) తెలుగు భాషాభిమాని. తెలుగు

కవులను, పండితులను ఆదరించి, పోషించి వారినెందరినో ఉన్నత పదవులలో నియమించినాడు. మాదన్నకు మహా మంత్రి పదవిని, అక్కన్న, లింగన్నలకు ముఖ్యమైన పదవులసిచ్చినాడు. మహామంత్రి మాదన్న మేనల్లుడు, నేలకొండపల్లి నివాసి గోపన్నను భద్రాచల ప్రాంత తహసిల్దారుగా నియమించినాడు. ఇతడు భక్త రామదాసుగా ప్రసిద్ధుడై అనేక కీర్తనలు రచించినాడు.

ఫారసీ అధికార భాషగా కలిగిన కుతుబ్‌షాల కాలంనాడు సాహిత్యం సమున్నత గౌరవం పొందింది. హిందూ-ముస్లిం సఖ్యత పరిఢవిల్లింది. వారి మత సామరస్యం, ఉర్దూ, సంస్కృతం, తెలుగు, మరాఠీ, అరబ్బీ సాహిత్యానికి లభించిన గౌరవాన్ని బట్టి చూస్తే కుతుబ్ షాహీల పాలన సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కలిగినట్టిదిగా స్పష్టపడుతుంది.

**విషయం వివరణ –1 :**

పొన్నగంటి తెలగన 'యయాతి చరిత్ర'ను రచించి అమీనుఖాను అనే ఇబ్రహీం కుతుబ్షా సామంతరాజుకు అంకితమిచ్చినాడు. ఇది తెలుగులో ప్రప్రథమ అచ్చ తెనుగు కావ్యం, తెలగన అచ్చ తెనుగు ప్రబంధాన్ని వ్రాసి ఒక మహ్మదీయునికి అంకితమివ్వటం విశేషం.

ప్రజలచే 'మల్కిభరాముడు' అని పిలవబడిన ఇబ్రహీం కుతుబ్‌షా కందుకూరి రుద్రకవికి రెంట చింతల గ్రామాన్ని దానమిచ్చినాడు. రుద్రకవి రచనలలో 'సుగ్రీవ విజయం' మొదటిది, ఇది యక్షగానం, జనార్థన దేవునికి అంకితం చేశాడు. నిరంకుశోపాఖ్యానం ఇతడి రెండవ రచన. ప్రబంధ గ్రంథమైన నిరంకుశోపాఖ్యానాన్ని సోమేశ్వర స్వామికి అంకితం చేసినాడు. రుద్రకవిని చిరస్థాయిగా నిలిపినది అతని 'జనార్థనాష్టకం', 'కందుకూరి జనార్థనా' అనే మకుటంతో జనార్దనాష్టకాన్ని రచించినాడు. తెలుగులో అష్టక రచన చేసిన వారిలో మొదటివాడు కందుకూరి రుద్రకవి,

స్వతంత్ర కల్పన కలిగిన నిరంకుశోపాఖ్యానం నాలుగు ఆశ్వాసాల ప్రబంధ కావ్యం. ఇందులో తల్లిదండ్రులు ఎంతగా వారించినా విలాస భోగ జీవితానికి అలవాటు పడి, తన పద్దతి మార్చుకొని ఒక ప్రజ్ఞావంతుడి జీవితం వర్ణింపబడింది,

నిరంకుశుడు దైవ మార్గంలో సన్మార్గం పొందిన తీరు ఇలా ఉంది. నిరంకుశోపాఖ్యానం ఒక శృంగార రస ప్రధానమైన సాంఘిక ప్రబంధం, ఇందులో వేశ్యాలోలుడైన నిరంకుశుడు కథానాయకుడు. ఒక రోజు వేశ్యతో తిరస్కరించబడి అడవికి వెళ్ళి ఒక పాడుబడిన గుడిలోని శివలింగంతో జూదమాడుతాడు. నిరంకుశునితో ఆటలో ఓడిన శివుడు రంభను ఫణంగా ఇస్తాడు. నలకుబేరుల కంటే రంభ నిరంకుశున్ని మెచ్చుకున్నందుకు ఇంద్రుడు రంభను రాయిలాగా మారమని శపిస్తాడు.

ఆ సమయంలో నిరంకుశుడు ఉపాయంతో రంభకు శాపవిమోచనం కలిగించడంతో ఇంద్రుడు ప్రసన్నుడై నిరంకుశునికి రంభను ఇస్తాడు. తర్వాత రంభ అనుమతితో భార్యను ఆదరిస్తాడు. ఈ కావ్యంలోని నిరంకుశుడు గుణనిధికి, నిగమశర్మకి సమానమైన వాడు. వేశ్యాలోకం తప్ప మరో ఆలోచన లేనివాడు. ఎంత భ్రష్టుడు సైతం కూడా మోక్షం పొందవచ్చునని బోధించే ఈ కావ్యం అందించే సందేశంలో సందేహం వ్యక్తపరిచారు. పండితులు, విచ్చలవిడి ప్రవర్తకుడైన ఒక బ్రాహ్మణ యువకుని కామకేళిని అలంకారిక శైలిలో రచించిన కావ్యం. ఆ కాలపు ప్రజల భావ జాలాన్ని, బ్రాహ్మణాభిమానాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేగాక ప్రవర్తన గురించి అత్తమామలను ప్రశ్నించిన నిరంకుశుని భార్య స్వయం వ్యక్తిత్వ పాత్రగా చిత్రింపబడటం ఇందలి నవ్యత. మగడు ఇల్లు పట్టకుండా తిరిగితే ''మన గోపింపకెట్టి మగనాలుండున్'' అని స్వేచ్ఛగా తన కోపాన్ని ప్రకటిస్తుంది.

ఉదాహరణకు నిరంకుశోపాఖ్యానం' లోని రెండు పద్యాలు

'చ అడిగిన నేమి దోసమె సమస్త ధరాతలనాథ ! కోరికల్
నుడువుల నున్నవే మనసు లోపల గాక రతి ప్రసంగముల్
దడయని యంత మాత్రన విచారిత మోహుడె యీ విచారముల్
విడువుము వాగ్విశేషమును విశ్రుత వేషము మోక్ష హేతువే (పీఠిక 38)

।తరల॥ తగునె పన్నాద మీక యీ గతి దప్పు మౌనము దాల్పంగా
దగవు నీకును నాకు బెద్దల దండ బెట్టెద జండినై
గగన కేక యటంచు జందురు కావినేలు గళంబునన్
బొగడ దండ యొనర్చె వావిట భూసురాగ్రణి దిట్టయై (పీఠిక 38)

**విషయం వివరణ –2 :**

కందుకూరి రుద్రకవి పద రచనాశైలి, ప్రతిభ ఈ పద్యాల ద్వారా వ్యక్తమౌతున్నాయి.

తెలుగు సాహిత్యంలో కందుకూరి రుద్రకవి సాహిత్యంపై మొదటి సారిగా రేవూరు అనంత పద్మనాభరావు, జాస్తి సూర్యనారాయణ గారి పర్యవేక్షణలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సిద్ధాంత వ్యాసం సమర్పించారు. కందుకూరి రుద్రకవి చేసిన నూతన ప్రక్రియ సృష్టి యక్షగానం, అష్టక రచన మొదలైనవి. ఆ కవి రచనలపై సమగ్ర పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పత్ర పరిమితి దృష్ట్యా ఈ కావ్యాన్ని మాత్రమే క్లుప్త పరిచయం చేశాను.

**విషయం వివరణ – 3 :**

అద్దంకి గంగాధర కవి తపతీ సంవరణోపాఖ్యానము' అనే ప్రబంధాన్ని వ్రాసి ఇబ్రహీం కుతుబుషాకు అంకిత మిచ్చినాడు. 'శివ ధర్మోత్తరము', 'షట్ చక్రవర్తుల చరిత్రము' లను మల్లారెడ్డి అనే కవి రచించినాడు. తెలుగు నేలలో కుతుబ్ షాహీల కాలంలో 'కూచిపూడి' బాగా అభివృద్ధి చెందిన నాట్యరీతి.

మహమ్మద్ కులీ హిందూ-ముస్లిం వివాహ ఆచారాలలో వున్న సమాన లక్షణాలను గుర్తిస్తూ కొన్ని పద్యాలు వ్రాసినాడు. వివాహానికి ముందు వధూవరులకు అడ్డంగా కట్టడము వారు ప్రథమ దర్శనంగా ఒక అద్దంలో చూచుకోవడమూ వంటిది హిందూ ఆచారాల్లోనూ ఉంది. రెండు సంస్కృతులు సమ్మేళనం పొందుతున్న విషయాన్ని సుల్తాను ఈ పద్యాలలో వర్ణించినాడు. ఇరు మతాల మధ్య పెళ్ళిళ్ళు కూడా జరిగినవి. మహ్మద్ కులీ కుతుబ్ షా, భాగమతిల ప్రణయం, ఆ తర్వాత భాగ్యనగర నిర్మాణమనే వాస్తవ గాధ జగత్ప్ర సిద్ధమైనది.

ఇబ్రహీం కుతుబ్‌షా కాలంలో ఫారసీ, అరబీ, తెలుగు భాషలు ఆదరింపబడినవి. కుతుబ్‌షాహీల కాలం నాటి అషీకానాల యందు విద్యా వ్యాసంగాలు, గోష్ఠులు జరిగేవి. కవిత్వం, కళలు పోషింపబడినవి. కుతుబ్ షాల రచనలలో ఇస్లామీ ఆచార వ్యవహారాలతో పాటు తెలుగు వారి సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలు కనిపిస్తాయి. తెలుగు, ఉర్దూ, ఇరానీ భాషణ సమ్మిళిత కవితల వలన నూతన జాతీయతా భావములు ఆవిర్భవించినవని ప్రఖ్యాత చరిత్ర పరిశోధకులు బి.ఎన్.శాస్త్రి ''ఆంధ్రదేశ చరిత్ర-సంస్కృతి' అనే గ్రంథంలో పేర్కొన్నారు.

**ముగింపు :**

భారత దేశాన్ని, తెలుగు సమాజాన్ని దాదాపు నాలుగు వందలేండ్ల పాటు విదేశీ రాజులు పాలించారు. ముస్లింలు, ఆంగ్లేయులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మన దేశ భాషాసంస్కృతులపై ఆధిపత్యం వహించారు. ముస్లింల పాలన వున్న ప్రాంతంలో ఉర్దూ, ఆంగ్లేయుల పాలన వున్న ప్రాంతంలో ఇంగ్లీషు రాజ భాషలుగా ఉన్నాయి. అప్పుడు సంస్కృతానికి పట్టంగడితే వీళ్ళ పాలనాకాలంలో ఉర్దూ, ఇంగ్లీషులకు పట్టం కట్టారు. అయితే వీళ్ళ పాలనా కాలంలో తల్లి భాషను చదువుకొనే అవకాశాలు సల్పంగానైనా ఉండేవి. వీళ్ళ పాలనలో తెలుగులో ఉర్దూ, ఫారసీ, ఇంగ్లీషు,

ఫ్రెంచి పదాలు చాలా కలిసిపోయాయి. అలాగే సరిహద్దు ప్రాంతాల్లోని తమిళం, కన్నడం, మరాఠీ పదాలు కూడా తెలుగులో కలిసాయి. ఇలా అనేక భాషా పదాల మిశ్రమంతో తెలుగు సుసంపన్నమయింది.

తెలుగు సంస్కృతి, ఆచార వ్యవహారాలు కుతుబ్‌షాహీల యందు సామరస్యతా దృక్పథాన్ని కలిగించినవి. తెలుగు భాషా మాధుర్యం, కవిత్వతత్త్వములు వారి మనోవికాసానికి పరిజ్ఞానం కారణాలైనవి. తెలుగు వారి సహచర్యములో ప్రజా పరిపాలనానుభవము గడించి, రాజకీయ పరిజ్ఞానం ఆకళింపు చేసుకొన్నారు. అనటానికి తెలుగు సంస్కృతి మూర్తీభవించిన గొప్ప వ్యక్తిగా ఇబ్రహీం కుతుబ్‌షాహీల చరిత్రలో చిరస్మరణీయుడైనాడు.

వారు మహమ్మదీయులైననూ వారి ప్రజల వలె వారు ఆంధ్రులే" అని కుతుబ్‌షాహీ నవాబులను గురించి 'ఆచార్య నేలటూరి వెంకట రమణయ్య' గారు చేసిన ప్రశంసను అందరూ ఆమోదించాల్సిందే.

**ఆధార గ్రంథాలు**


1. డా॥ వి సుందరరామమూర్తి- దక్షిణ భారతదేశ చరిత్ర తెలుగు అకాడమీ ప్రచురణ, హైదరాబాద్, 1989 మే
2. ఆచార్య నాయిని కృష్ణకుమారి - తెలుగు జానపద విజ్ఞానం - సంస్కృతి - సాహిత్యం. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 2000.
3. ముత్యాల ప్రసాద్ ఆంధ్రుల చరిత్ర. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్- ఫిబ్రవరి, 1994.
4. భారతీయ చరిత్ర - వి.సుందర రామ శాస్త్రి తెలుగు అకాడమి ప్రచురణ.


★★★

**BHAVAVEENA**
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# పోతన శబ్దాలంకార ప్రయోగము-గజేంద్ర మోక్షణ కథ

మాచిరాజు దుర్గ

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A): 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

బమ్మెర పోతన రచించిన 'ఆంధ్ర మహాభాగవత' మండలి గజేంద్రమోక్ష ఘట్టమును వివరించుట. అందలి శబ్దాలంకారములు గల పద్యములను పరిశీలించుట. తెలుగు భాష సౌకుమార్యాన్ని తెలియజేయుట. తెలుగు సాహిత్యంలో మహాకవి పోతనకు విశిష్ట స్థానం ఉంది. ఆయన రచించిన ఆంధ్ర మహాభాగవతము తెలుగుబాషకు అమూల్యమైన సంపదగా భావించబడుతుంది. ఈ గ్రంథములో భావ గాంభీర్యంతోపాటు శబ్ద సౌందర్యం కూడా సమృద్ధిగా కనిపిస్తుంది. అందువల్ల పోతన పద్యాలు వినడానికి మధురంగా, పఠించడానికి లయబద్ధంగా ఉంటాయి.

**కీలక పదాలు :**

త్రికూట పర్వత వర్ణన - దిగ్గజ బృందము వనములో సంచరించు విధము - ఋతు వర్ణనలు - గజరాజు సరస్సులో సలిపిన క్రీడలు - కరి, మకరముల పోరు - మహావిష్ణువు ఆగమనం - మహావిష్ణువు వెంట తరలి వచ్చిన లక్ష్మీదేవి వర్ణన - గజరాజును రక్షించిన వైనం - గజేంద్రమోక్షము.

## 1. ప్రవేశిక :

### అలంకారము – నిర్వచనము

కావ్య సౌందర్యమును ప్రకాశింపచేయునని అలంకారములు.

భాషకు సంబంధించిన అలంకారాలు రెండు విధములు.

### అలంకారము – రకాలు :

అ) శబ్దాలంకారములు - శబ్దమే ప్రధానంగా కలిగిన అలంకారాలు "శబ్దాలంకారాలు"

ఆ) అర్థాలంకారాలు - అర్థమే ప్రధానంగా కలిగిన అలంకారాలు "అర్థాలంకారాలు".

**"శబ్దాలంకారములు"**

ఇవి మూడు విధములు :

ఎ) అనుప్రాస అలంకారము  బి) యమకాలంకారము  సి) ముక్తపద గ్రస్తము

**ఎ) అనుప్రాస అలంకారాము**

ఒక అక్షరము గాని లేక అక్షరముల సముదాయము గాని పదము గాని మరల మరల వచ్చిన 'అనుప్రాసము' అంటారు.

**అనుప్రాసము నాలుగు విధములు :**

**వృత్త్యను ప్రాసము :**

ఒకే హల్లు అనేకసార్లు రావడానిన వృత్త్యనుప్రాస అలంకారము అంటారు.

**ఛేకాను ప్రాసము :**

హల్లుల జంట అర్థభేదంతో వెంట వెంటనే వాడబడితే దానిని ఛేకాను ప్రాస అలంకారము అంటారు.

**లాటాను ప్రాసము :**

రెండు సమానమైన పదాలు అర్థభేదము లేకుండా తాత్పర్యభేదముతో ప్రయోగించబడుటను లాటాను ప్రాస అలంకారము అంటారు.

**అంత్యాను ప్రాసము :**

మొదటి పాదం చివర ముగిసిన అక్షర సమూహముతోనే తరువాతి పాదం కూడా ముగిస్తే అది అంత్యానుప్రాస అలంకారము అంటారు.

**బి) యమకాలంకారము :**

రెండు సమానమైన పదాలు అర్థభేదం కలిగి కొంత వ్యవధితో ప్రయోగించబడుటను 'యమకాలంకారము' అంటారు.

**సి) ముక్తపద గ్రస్త అలంకారం :**

వాక్యాంతము నందు గాని, పాదాంతము నందు గాని, విడిచిన పద భాగములను వ్యవధానము లేకుండా ప్రయోగింపబడినచో దానిని 'ముక్తపద గ్రస్తము' అంటారు.

**2. విషయ వివరణ :**

**శబ్దాలంకార పద్యములు :**

2.1 నీరాట వనాటములకు
బోరాటం బెట్లు గలిగే ? బురుషోత్తముచే
నారాట మెట్లు మానెను
ఘోరాటవిలోని భద్ర కుంజరమునకున్

**భావం :**

నీటిలో తిరిగే మొసలికి, దట్టమైన అడవిలో తిరిగే ఏనుగుకు పోరాటం ఎట్లా జరిగింది? విష్ణువు గజేంద్రుని సంకటాన్ని ఏ విధముగా తీర్చినాడు.

ఈ పద్యంలో 'నీరాట వనాటములకు' అనే భాగంలో

'ట' అనే అక్షరం పునరావృతమైనది. కావున దీనిలో 'అనుప్రాసాలంకారం' ఉన్నది.

2.2 తలగవు కొండకైనను
మలగవు సింగములకైన మార్కొను కడిమిం
గలగవు పిడుగుల కైనను
నిల బలసంపన్న వృత్తి నేనుగు గున్నల్

**భావం :**

గున్న ఏనుగులు ఎక్కువ బలసంపదతో ఎదిరించే శక్తి కలిగి కొండలను ఢీకొనటానికైననూ వెనుదీయవు. సింహాలను ఎదిరించి నిలుస్తాయి. పిడుగులను సైతం లెక్కచేయకుండా ముందంజ వేస్తాయి.

ఈ పద్యంలో 'తలగవు కొండలకైనా' అని చెప్పడం ద్వారా గజేంద్రుని బలం అతిశయంగా చెప్పబడింది. దీనిలో 'అతిశయోక్తి అలంకారం' ఉన్నది.

2.3 తేటి యొకటి యొరు ప్రియకును
మాటికి మాటికిని నాగ మదజల గంధం
బేటి కని తన్ను బొందెడి
బోటికి నందిచ్చు నిండు బోటు దనమునన్

**భావం :**

ఒక గండుతుమ్మెద ఏనుగుల మదజల సుగంధాన్ని మరల మరల మరియొక ఆడుతుమ్మెదకు ఇచ్చుట ఎందులకని కూడెడి తన ప్రియురాలైన ఆడు తెమ్మెదకు నిండు మగతనంతో అందించింది.

ఈ పద్యంలో ట, క అను వర్ణములు పునరావృతం అయినందున అనుప్రాసాలంకారమగును.

2.4 తొండంబుల మదజలవృత
గండంబుల గుంభములను ఘట్టన సేయం
గొండలు దలక్రిందై పడు
బెండుపడున్ దిశలు చూచి బెడుడున్ జగముల్

**భావం :**

ఆ మత్తవేదండాలు తమ తొండాలతో మదజలం నిండిన చెక్కిళ్ళతో కుంభస్థలాలతో ఢీకొనగా కొండలు తలక్రిందులయ్యేవి. దిక్కులు బ్రద్దలయ్యేవి, లోకాలు భయపడేవి.

ఈ పద్యంలో డ, ద అను అక్షరములు పలుమార్లు వచ్చినవి. కావున దీనిని అనుప్రాసమందురు.

ఈ పద్యంలో 'మత్తవేదండాలు తమ తొండాలతో మదజలం చల్లుతున్నవి అని చెప్పటం యమక సదృశ ధ్వని సౌందర్యం ఉన్నది.

2.5 ఆట గాంచెం గరిణీవిభుండు నవపుల్లాంభోజకల్హారమున్
నటదిందిర వారముం గమతమీనగ్రాహ దుర్వారమున్
వట హింతాల రసాల సాల సమనో వల్లీకుటీతీరముం
జటులోద్ధూత మరాళచక్రబక సంచారంబు గాసారమున్

**భావం :**

గజరాజు ఒకచోట ఒక మడుగు చూచినాడు. ఆ మడుగులో కొత్తగా విచ్చుకున్న కమలాలు కలువలూ ఉన్నాయి. వానిలో తుమ్మెదలు ఆడుతూ ఉన్నాయి. ఆ నీళ్ళలో తాబేళ్ళు చేపలూ గొప్ప గొప్ప మొసళ్ళూ తిరుగుతున్నాయి. హంసలూ, చక్రవాకాలూ, కొంగలూ విహరిస్తున్నాయి. దాని గట్టుపై మఱ్ఱీ, తాడి, మామిడి, మద్దీ, పూలతీగలూ పొదరిండ్లూ ఉన్నాయి.

ఈ పద్యంలో 'నటదిందిర, రసాల సాల' అను పదాలు ఆవృత్తమైనాయి. కావున దీన్ని అనుప్రాసాలంకారమందురు.

2.6 తొండంబుల బూరించుచు
గండంబుల జల్లుకొనుచు గళగళరవముల్
మెండుకొన పలుదకడుపులు
నిండన్ వేదండకోటి వీరల ద్రాచెన్

**భావం :**

ఏనుగులు తొండాలతో నీళ్ళు నిపుంకొని చెక్కిళ్లపై చల్లుకున్నాయి. గళగళమనే శబ్దాలు చేస్తూ తమ కడుపుల నిండుగా నీళ్ళు త్రాగాయి.

ఈ పద్యంలో తొండంబుల, గండంబుల అనుచోట్ల అనుప్రాసాలంకారం కనిపిస్తుంది.

ఈ పద్యంలో ఏనుగులు తొండాలతో నీళ్ళు నింపుకొని, చెక్కిళ్ళపై చల్లుకోవడం స్వభావోక్తి అలంకారం.

2.7 కరి దిగుచు మకరి సరసికి
గరి దరికిని మకరి దిగుచు గరకరి బెరయన్
గరికి మకరి మకరికి గరి
భర మనచును నతల కుతల భటు లరుదు పడన్

**భావం :**

మొసలి ఏనుగు మడుగులోనికి ఈడ్చింది. ఏనుగు మొసలికి గట్టుపైకి లాగింది. రెండూ ద్వేషాన్ని పెంచుకొన్నాయి. 'ఏనుగు కంటే మొసలీ, మొసలి కంటే ఏనుగు బలమైనవి' అనుకుంటూ అతలకుతల లోకాల వీరులు ఆశ్చర్యపడినారు.

ఈ పద్యంలో కరి-మకరి-సరసికి వంటి పదాలలో క/ర ధ్వనులు పునరావృతం అయినాయి.

కావున అనుప్రాస అలంకారమగును.

2.8 విశ్వకరు విశ్వదూరుని
విశ్వాత్మకు విశ్వవేద్యు విశ్వు నవిశ్వున్
శాశ్వతు నజు బ్రహ్మ ప్రభు
నీశ్వరునిం బరమపురుషు నే భజియింతున్

**భావం :**

లోకాన్ని సృష్టిచేసి, లోకానికి దూరంగా ఉంటూ, లోకానికి అంతరాత్మయే, లోకానికి బాగా తెలుసుకో తడినవాడై, లోకమే బాగా తెలుసుకో తగినవాడై, లోకమే తానై, లోకాతీతుడై పుట్టుక లేకుండా ఎల్లప్పుడూ ఉంటూ, ముక్తికి నాకుడై, లోకాన్ని నడిపిస్తున్న పరమాత్ముని నేను ఆరాధిస్తాను.

ఈ పద్యంలో 'విశ్వ' అనే ధ్వని పునరావృతం అవుతుంది. కావున ఇది అనుప్రాసాలంకారం.

2.9 అడిగెద నని కడు వడి జను
నడిగిన దను మగుడ నుడుగ డని నడ యుడుగున్
వెడవెడ సిరిముడి తడబడ
నడు గిడు; నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్

**భావం :**

అప్పుడామె భర్తను ఎక్కడికి వెళ్ళుతున్నాడో ఎందుకు వెళ్ళుతున్నాడో అడగాలనుకొని వేగంగా ముందుకు అడుగులు వేసేది. అడిగితే మారు మాటాడకుండా వెనుకకు పొమ్మంటాడని నడక మానేది. చీకాకుతో తొట్రుపడుతూ మళ్ళీ మెల్లగా ముందుకు అడుగులు పెట్టేది. మళ్ళీ ఆగేది. అడుగులు కదలించలేక తడబడుతూ నడిచేది.

ఈ పద్యంలో 'డ' అనే అక్షరం పునరావృతం అయినది. కావున ఇది అనుప్రాసాలంకారం.

2.10 వినువీధిం జనుదేర గాంచి రుమరుల్ విష్ణున్ సురారాతి జీ
వనసంపత్తి నిరాకరిష్టు గరుణావర్ధిష్ణు యోగీంద్ర హృ
ద్వనవర్తిష్ణు సహిష్ణు భక్తజనబృంద ప్రాభవాలంకరి
ష్ణు నవోఢోల్లసదిందిరా పరిచరిష్ణున్ జిష్ణు రోచిష్ణునిన్

**భావం :**

రాక్షసుల బ్రతుకు తెరువులను తొలగద్రోసేవాడూ, నిండు దయతో యోగీంద్రుల మనస్సులలో నివాసం చేసేవాడూ, ఓర్పుతో భక్తుల గొప్పతనాన్ని పెంపొందించేవాడూ, తొలిప్రాయంతో చెలువొందే లక్ష్మీదేవిని సేవించేవాడూ, జయశీలుడా, కాంతిమంతుడూ అయిన విష్ణుదేవుడు ఆకాశమార్గంలో వస్తుండగా దేవతలు చూచినారు.

ఈ పద్యంలో విష్ణు, జిష్ణు, సహిష్ణు, రోచిష్ణునిన్ వంటి పదాలలో ధ్వని సౌందర్యం కనిపిస్తుంది.

కావున ఇది అనుప్రాస అలంకారం అవుతుంది.

2.11 పూరించెన్ హరి పాంచజన్యము గృపాంభోరాశి సౌజన్యమున్
భూరిధ్వాన చలాచలీకృత మహాభూత ప్రచైతన్యమున్
సారోదారసిత ప్రభాచకిత పర్జన్యాది రాజన్యమున్
దూరీభూత విపన్నదైన్యమును నిర్ధూతద్విషత్సైన్యమున్

**భావం :**

విజయ సూచకంగా విష్ణువు పాంచజన్య శంఖాన్ని ఊదినాడు. ఆ శంఖం దయారసానికి సముద్రం వంటిది. గొప్ప శబ్దంతో పంచభూతాలను పటాపంచలు చేసి సంచలింపజేసేది. అపారశక్తితో కూడిన శుభ్రమైన కాంతితో ఇంద్రాది ప్రభువులకు సైతం వెరపు పుట్టించేది. దీనుల దుఃఖాన్ని దూరంజేసేది పగవారి సైన్యాలను పారదోలేది.

ఈ పద్యంలో 'ర, ద అనే వర్ణాలు అనేక పర్యాయములు ఉపయోగించబడినందున దీనిని అనుప్రాసలంకారం అంటారు.

2.12 మెరసెన్ నిర్జరదుందుభుల్; జలరుహామోదంబులై వాయువుల్
దిరిగెం; బువ్వుల వానజలుల గురిసెన్; దేవాంగనాలస్యముల్
పరగెన్; దిక్కులయందు జీవజయ శబ్దధ్వానముల్ నిండె, సా
గర ముప్పొంగె దరంగ చుంబిత నభో గంగాముఖాంబోజమై

**భావం :**

పాంచజన్యం ధ్వనించగానే దేవతల నగారాలు మ్రోగినాయి. పద్మాల సువాసలతో గాలులు వీచినాయి. పూలవాన కురిసింది. దేవతాస్త్రీలు అందంగా నాట్యాలు చేసినారు. సకల ప్రాణుల జయ జయ శబ్దాలు అన్నివైపులా వ్యాపించాయి. సముద్రుడు తన తరంగాలతో ఆకాశగంగ ముఖపద్యాన్ని ముద్దాడి ఆనందాన్ని పొందినాడు.

ఈ పద్యంలో 'మెరసెన్, నిర్జర, దుందుభి వంటి పదాల్లో ధ్వని సౌందర్యం కనిపిస్తుంది. కావున దీనిలో అనుప్రాసాలంకారం ఉన్నది.

**3. ఉప సంహారం :**

ప్రాఙ్నన్నయ యుగం నుండి నేటి వరకు కవులు తమ సాహిత్యంలో అనేకచోట్ల శబ్దాలంకార ప్రయోగము చేస్తూనే ఉన్నారు. శబ్దాలంకారములు పాఠకునికి శబ్దమాధుర్యాన్ని చేకూరుస్తాయి. ఈ శబ్దాలంకారములు అనేక రచనల పట్ల పఠానసక్తిని పెంపొందిస్తాయి. మొత్తంగా చూస్తే పోతన కవిత్వంలో శబ్దాలంకారాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. భావ గాంభీర్యం, భక్తి, శబ్ద మాధుర్యం, భక్తి, శబ్ద మాధుర్యం ఈ మూడు కలిసి పోతన పద్యాలను అమరత్వం పొందేలా చేశాయి. అందుకే పోతనను తెలుగు సాహిత్యంలో గొప్ప భక్తి కవిగా మరియు శబ్ద సౌందర్యానికి ప్రతీకగా భావిస్తారు.

**ఆధార గ్రంథాలు :**


1. ఆంధ్ర మహాభాగవతం - బమ్మెర పోతన
2. ధ్వన్యాలోకము - ఆనంద వర్ధనుడు
3. పోతన భాగవత నీరాజనము - టి.టి.డి. ప్రచురణ
4. ఆంధ్ర మహాభాగవతోపన్యాసాలు - పుట్టపర్తి నారాయణాచార్యులు
4. ప్రహ్లాద చరిత్రము - గజేంద్రమోక్షము - డా॥. నండూరి గోవిందరావు


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

:

# వాడ్రేవు వీరలక్ష్మి దేవి 'వెల్లువ' నవలిక – సామాజికాంశాల పరిశీలన



**హిమబిందు వేదుల**
తెలుగు, పరిశోధక విద్యార్థిని,
ఆంధ్ర విశ్వ కళాపరిషత్,
విశాఖపట్టణం,
ఫోన్ నెం. 9492619495.

**- ఆచార్య జర్రా అప్పారావు**
పర్యవేక్షకులు, తెలుగు ప్రొఫెసర్
తెలుగు శాఖ, ఆంధ్ర
విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.



సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

రచన శిల్పం సమాజంలో జరిగే చిన్న చిన్న సంఘటన నుంచి ఉద్భవిస్తుంది. అందుచేతనే సాహిత్య ప్రక్రియలను పుట్టుకను పరిమాణాన్ని చారిత్రకంగా మాత్రమే అధ్యయం చేయవలసి ఉంటుంది. ఈ సాహిత్య ప్రక్రియలో నవలా సాహిత్య ప్రక్రియ ముఖ్యమైనది. తెలుగులో మొదటి నవల కందుకూరి రాసిన "రాజశేఖర చరిత్ర". ఆ తర్వాత కాలంలో నిందలు రక్షకులు ఎన్నో అద్భుతమైన నవలలు రాశారు. వారిలో శ్రీనివాస నవలా రచయిత వాడ్రేవు వీర లక్ష్మీదేవి ఒకరు. వీరు రచించిన "వెల్లువ" నవల ముఖ్యమైనది. దీనిలో ఒక స్త్రీ జీవితములో ఓడిపోయిన తర్వాత కూడా ఎలా ధైర్యంగా బ్రతకాలో వివరించారు. సమాజంలో స్త్రీ ఎదుర్కొనే సమస్యలను ఒడిదురుకులను కల్ల కట్టినట్టు వివరించారు. బీ బీ స్త్రీ యొక్క సమస్యలను కల్ల కట్టినట్టు వేరేచటమే కాకుండా వివరించడమే కాకుండా వాటికి పరిష్కార మార్గాలను కూడా రచయిత్రి ఈ నెలలో చూపించడం జరిగింది.

**కీలక అంశాలు :**

పురూరవుల కథలు, ఆలంబనం, సునామి, ఐతేరేయ బ్రాహ్మణ, సున సమస్య సున సేశేపోఖ్యానం .

## 1. ఉపోద్ఘాతం :

సాహిత్య ప్రక్రియలు సమకాలీన సామాజిక పరిస్థితులలో నుండి మాత్రమే ఉద్భవిస్తాయి. అందుచేత సాహిత్య ప్రక్రియల పుట్టుకనూ, పరిణామాన్నీ చారిత్రకంగా మాత్రమే అధ్యయనం చేయవలసి ఉంటుంది. తెలుగు నవల చరిత్రను రాయాలని ప్రయత్నించిన కొందరు ఋగ్వేదంతో ప్రారంభించారు. అందులోని ఊర్వశి పురూరవుల కథ,ఐతరేయ బ్రాహ్మణంలోని సునశ్శేపోఖ్యానం మొదలైన కథలతో ఆధునిక నవల ప్రారంభమైందన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

తెలుగులో నవల ప్రాదుర్భవించటానికి ముందు మహోజ్వలంగా వెలిగిన సాహిత్య ప్రక్రియ ప్రబంధం. విజయనగర రాజుల కాలంలో ఒక వెలుగు వెలిగింది.తదనంతరం తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు వచ్చాయి. ఆ తరువాత ఆధునిక కాలంలో పుట్టిన గొప్ప ప్రక్రియ నవల. తెలుగులో మొట్టమొదటి నవల కందుకూరి రాసిన రాజశేఖర చరిత్ర. ఆ తరువాతి కాలంలో ఎందరో ఎన్నో నవలలు రాశారు.రాజకీయ, ఆర్థిక, సామాజిక, స్త్రీవాద, చారిత్రక, పౌరాణిక ఇలా ఎన్నో రకాల నవలలు తెలుగులో వెలువడ్డాయి.అయితే ఏ ప్రక్రియైనా వైవిధ్యభరితంగా ఉండాలంటే ఖచ్చితంగా ఆ ప్రక్రియలో వస్తువులో విభిన్నతను చూపించాలి.

**2. నవలలోని ప్రధానాంశాలు :**

**2.1 కథ :**

కాలక్రమంలో దండగుచ్చిన సంఘటనల వరుసను కథ అనవచ్చు. దాదాపు అన్ని నవలలకు ఉన్న సాధారణ లక్షణం కథే.

**2.2 కథా వస్తువు :**

కథ మనకు పూర్తిగా తెలిసిన తరువాత 'ఈ కథ ఏం చెబుతుంది? అన్న ప్రశ్న వేసుకుంటే వచ్చే సమాధానం స్థూలంగా కథావస్తువు.

**2.3 పాత్రలు :**

కథా వస్తువును భరించేవారు, కథను నడిపించేవారు పాత్రలు.

**2.4 నేపథ్యం :**

కథతో, కథావస్తువుతో, పాత్రలతో విడదీయరాని మరొక అంశం నేపథ్యం. ఒక రకంగా మనిషికి ప్రాణవాయువు వంటిది.

**2.5 అంగాంగ సమన్వయం :**

ఇంత వరకు చర్చించిన కథ, కథా వస్తువు, పాత్రలు, నేపథ్యం నవలలోని అంగాలు స్వతంత్రమైనవి కావు. వీటిలో ఏ ఒక్కటి ఇతర అంగాలతో సమన్వయించకపోయినా నవల రూపం చెడిపోతుంది.

వాడ్రేవు వీరలక్ష్మీదేవి రాసిన నవలిక 'వెల్లువ'. ఈమె కథ, కవిత్వం, నవల అనే ప్రక్రియలను స్పృశించారు. వాటిలో నవల ప్రక్రియ గమనించినట్లయితే చాలా చక్కటి కథా కథనంతో నడిచింది. దీనిని నవలిక లేదా మినీ నవల అనవచ్చు. శ్రీమతి వాడ్రేవు వీరలక్ష్మి దేవి విశాఖపట్టణం జిల్లా కొయ్యూరు మండలంలో ఉన్న తోటలూరు అనే గ్రామంలో జన్మించారు. తన తల్లితండ్రులు వాడ్రేవు విశ్వేశ్వర వెంకట చలపతి, సత్యవతి దేవి. ఆమె బాల్యమంతా తూర్పు గోదావరి జిల్లా మన్య ప్రాంతమైనా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో గడిచింది.

ఈమె రాసిన నవల వెల్లువలో కథ కానీ, పాత్ర చిత్రణ లేదా కథావస్తువు కానీ ప్రతీది చాలా విభిన్నంగా ఆలోచించి రచించారు. ఒక స్త్రీ జీవితంలో ఓడిపోయిన తరువాత కూడ ఎలా ధైర్యంగా బ్రతకాలో చూపించారు. ఒక స్త్రీ జీవితంలో ఎదుర్కొనే పరిస్థితులు, ఒడిదుడుకులు, మంచి చెడులు అన్ని ఈ నవలలో ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే షడ్రుచుల మేలి కలయిక ఈ నవలిక.నవలలోని ప్రధానాంగాలను ఒక్కొక్కటిగా రచయిత్రి ఉద్దేశ్యం ప్రకారం ఈ నవలలో పరిశీలిద్దాం.

కథ : ఈ నవలలో పూలమాల గుచ్చినట్టుగా ఒక్కొ సంఘటన మన కళ్ళ ముందు కనపడతాయి.

> 'కథ వాస్తవిక జీవితాన్ని ఆలంబనంగా కలిగి ఉంటుంది.'[1]

నవలలోని ప్రతి అంశము వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. కానీ సహజమైనవీ కావు. వాస్తవమైనవీ కావు. వెల్లువ అనే నవల బీబీ అనే పాత్రతో కథ మొదలవుతుంది. ఈ కథలో ముఖ్యాంశం స్త్రీ పురుష సంబంధాలు , సమాజంలో స్త్రీల యొక్క పరిస్థితులు, సామాజిక పరిస్థితులు, నైతిక విలువలు ఇలా అన్ని సంఘటనలను దండగుచ్చిన చక్కటి పూలమాల ఈ వెల్లువ.

'బీబీ' నైతిక విలువల్ని పాటించలేక, పాటించక ఎదురు తిరిగిన వ్యక్తిని చూశారా? పుట్టుకతోనే కొంత మాలిన్యాన్ని సంతరించుకొని పుట్టిన స్త్రీ బీబీ'[2]

ఈ నవలలోని కథ ఒక స్త్రీ తను చేసిన తప్పుకు ఒక ఆడపిల్లని జన్మనివ్వడం. ఆమె చేసిన పాపానికి ఖరీదు ఆ ఆడపిల్ల జీవితం. ఆ చిట్టితల్లి ఈ సమాజాన్ని ఎలా ఎదుర్కొంది. పురుషాహంకార ధోరణిలో తను ఎలా నలిగిపోయింది అనేది కథాంశం.ఇక్కడ స్త్రీని సమర్థించడం కాదు. స్త్రీ పురుష సంబంధాలు ఎలా ఉన్నాయి అనేది గమనించాల్సిన అంశం.

**కథా వస్తువు :**

కథా వస్తువు అంటే అసలు కథలో ఏముంది? అనే ముఖ్య విషయాన్ని తెలియజేస్తుంది. ఇనాక్ రచించిన 'సర్కారు గడ్డి' నవలలో రైతుల స్థితిగతులు,అంటరానితనం అలాగే 'అసమర్థుని జీవయాత్ర'లోని సీతారామారావు అసమర్థుడు. తన తండ్రి నుంచి సంక్రమించిన హేతువాదాన్ని తన ఆలోచనల నుంచి వదిలించుకొనే ప్రయత్నమే అతడి జీవయాత్ర. ఇలా ఎన్నో అంశాలు కథావస్తువులే. జీవితానుభవం వలన రచయిత మరింత చక్కగా రచనను చేయగలడు.

'కానీ, ఆ రాత్రి తరువాత ఆమె ఆ యువకునికి తనని అర్పించుకుంది...ఈ రహస్య ప్రణయం అట్టేకాలం సాగలేదు. ప్రణయ రహస్యం రహస్యంగానే చాలా కాలం ఉండదు. పైగా ప్రణయం తాలూకు మాధుర్యం స్త్రీ, పురుషులిద్దరూ అనుభవించిన అది పైకి పొక్కినప్పుడు...శిక్ష అనుభవించేది మాత్రం స్త్రీ..అదే జరిగింది బీబీకి' [3]

ఈ వాక్యం అక్షర సత్యం. ప్రస్తుత సమాజం చాలా ఘోరంగా ఉంది. నేటి సమాజంలో ఇప్పటికి ఆడవాళ్ళపై అత్యాచారాలు జరుగుతున్నాయి. కొంత మంది స్త్రీలు నమ్మి మోసపోతే మరికొంతమందిని నమ్మించి మోసం చేస్తున్నారు. ఈ కథలో బీబీలానే ఎంతోమంది ఈ పురుషాహంకారానికి బలైపోతున్నారు. క్షణికావేశంలో ఇద్దరు చేసే తప్పుకి శిక్ష మాత్రం ఆడపిల్లకి మాత్రమే పడుతుంది. ఇది నేటి సమాజం తీరు. చదువులేని పిల్లలూ మోసపోయి, నాగరికత తెలిసిన వారు కూడా అనాగరికంగా ప్రవర్తిస్తే ఏం చెప్పాలి ఈ సమాజానికి? అప్పుడప్పుడు ఆడపిల్లలు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించడం తప్ప. కొత్తగా ప్రేమ అనే పదం మత్తులో చేస్తున్నది తప్పో, ఒప్పో కూడా తెలియని స్థితిలో ఉన్నారు నేటి యువత.మన కథలో బీబీలానే.

**పాత్రలు :**

కథను నడిపించేవారు అనవచ్చు. కథలో పాత్ర ఎంతవరకు ఉండాలి,ఎక్కడ ఆగాలి,మరలా ఎక్కడి నుండి కొనసాగించాలి అనే విషయాలు పాత్రల ద్వారా తెలుస్తాయి.

'అసమర్థుని జీవయాత్ర'లోని సీతారామారావు అసమర్థుడు. తన తండ్రి నుంచి సంక్రమించిన హేతువాదాన్ని తన ఆలోచనల నుంచి వదిలించుకొనే ప్రయత్నమే అతడి జీవయాత్ర.[4]

నవలైన, కథైన పాత్రలు ఖచ్చితంగా ఉండాలి. కథ లేని నవల ఉండవచ్చు. కథావస్తువులేని నవల ఉండవచ్చు. కానీ పాత్రలు లేని నవల ఉండదు. అదేవిధంగా వెల్లువ నవలలో కూడా కొన్ని ప్రముఖమైన పాత్రలున్నాయి. అందులో బీబీ, జలాలుద్దీన్ పాత్రలు చాలాచక్కగా అనిపిస్తాయి. ఈ కథలో బీబీ ఒకరు కాదు ఇద్దరు కాదు

ఎంతోమంది మగమహారాజుల చేతిలో నలిగిపోయిన గాజుబొమ్మ. సమాజం చేత ఛీ కొట్టించుకొని చావలేక బ్రతుకుతూ మనిషి అన్న పదమే భయంగా మారిన సమయంలో జలాల్ పరిచయం అందరూ చెడ్డవారు కాదని మగ మృగాళ్ళు తిరిగే ఈ సమాజంలో జలాల్‌లాంటి మహానుభావులు కూడా ఉంటారని, వారి వలన సమాజంలో అక్కడక్కడా మంచి జరుగుతుంది ఇలాంటి పాత్రలను చూసినపుడే మనకి తెలుస్తుంది.

'వద్దు నువ్వేమీ చెప్పవద్దు. నీ గురించి నాకు సమస్తమూ తెలుసు.తెలుసుకున్నాను. నీ కోసం - నువ్వు మళ్ళీ అంతా చెప్పాలనే ప్రయత్నం చేసి అలసిపోనక్కరలేకుండా నేనే తిరిగి తిరిగి తెలుసుకున్నాను.' [5]

ఈ ఒక్క వాక్యంలో రెండు విభిన్న పాత్రల మధ్య సంభాషణ మనకి సుస్పష్టంగా అర్థమవుతుంది. నవలలో ఉండే సారాంశం పాత్రల ద్వారా తెలుస్తుంది. ఒక మనిషిని ప్రేమిస్తే తన తప్పుల్ని కూడా పెద్ద మనసుతో అర్థంచేసుకోవచ్చు అన్న విషయాన్ని జలాల్ పాత్రతో చెప్పకనే చెప్పింది రచయిత్రి. ఇక్కడ బీబీ, జలాల్ ఇద్దరి పాత్రలు చాలా వైవిధ్యభరితంగా చిత్రీకరించబడింది. చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు అనుభవించిన బీబీ తన జీవితంలో వాళ్ళ అమ్మ చెప్పినట్టుగా ఒక మంచి అబ్బాయిని పెళ్ళి చేసుకొని పిల్లాపాపాలతో హాయిగా జీవితం సాగించాలనుకొంటే, తాను ఒకటి తలిస్తే, దైవం ఒకటి తలుస్తుంది అంటారు. అదే జరిగింది బీబీకి కూడా. ఆ తరువాత బీబీ జీవితంలో జరిగిన ప్రతి సంఘటన నేటి ఆడపిల్లలకు ఒక గుణపాఠం అనే చెప్పవచ్చు. పాత్రల స్వభావాన్ని బట్టి కథ సాగుతుంది. పాత్రలు అంటేనే కథని నడిపించేవారు. ఈ నవలలో పాత్రలన్ని సంఘటననుసరించి ఒక దాని తరువాత ఒకటి కథను ముందుకు నడిపిస్తాయి. నవల చదువుతున్నంతసేపు తరువాత ఏం జరుగుతుంది అనే కుతూహలం, ఉత్సుకత పాఠకునిలో ఏర్పడతాయి. అందుకే ఏ నవలకైనా పాత్రలు ప్రధాన భూమికను పోషిస్తాయి.

నేపథ్యం : ఈ నవలలో ముఖ్యాంశం స్త్రీ పురుష సంబంధాలు. ఆ దిశగానే ఈ కథ, కథావస్తువు, పాత్రలు నడుస్తాయి. ఈ నవలకి ఆయువుపట్టైనా నేపథ్యమే బీబీ కథ.

అంగాంగ సమన్వయం : నవలలో ఉండే సంఘటనల సమ్మేళనం అని చెప్పవచ్చు.

'బీబీ తల్లి తన భర్తను వదిలేసి సుందర్రావుతో వచ్చేయడం. దాని ఫలితం బీబీ జననం'[6]

ఈ నవలలో బీబీ తల్లి తనకి జన్మనివ్వడం అనే సంఘటనతో మొదలవుతుంది., బీబీ వయసుకు రాగానే తన తల్లి హఠాత్తుగా చనిపోయింది. తరువాత బీబీతనకి తెలిసిన వారి ఇంట్లో ఉండి, వాళ్ళ అబ్బాయిని ప్రేమించి తన సర్వస్వాన్ని అర్పించుకొంది.చివరకు ఎటు వెళ్ళిన ప్రతి పురుషుడి చేతిలో అమాయకంగా మోసపోయి, ఆఖరికి వ్యభిచారం అనే రొంపిలోకి ఆకలి బాధలు తట్టుకోలేక దిగి తన జీవితాన్ని సైతం కోల్పోయింది. ఆ తరువాత ఒక వృద్ధునికి భార్యగా మారింది.ఆయన చనిపోవడంతో బ్రతుకంటే విరక్తి కలిగి చావలేక బ్రతుకుతూ జీవచ్ఛవంలా మారిన బీబీ జీవితంలోకి జలాల్ అనే వెల్లువ వచ్చి ఆలోచనలు అనే అలల సుడిగుండాల నుండి బయటకు తెచ్చి ఒక మహారాణిలా చూసుకుంటున్నాడు. సునామీలా మంచెత్తిన కష్టాలన్ని ఒక్కసారే పటాపంచలయిపోయి వెలుగు వెన్నెలల వెల్లువ విరబూసినట్టయింది బీబీకి.సమన్వయం అంటేనే కలుపుకుపోవుట.ఈ నవలలోని ప్రతి సంఘటన ఒకదానితో ఒకటి సమన్వయించుకొని ఒక చక్కటి అక్షరాల పూలదండలా కూర్చినది రచయిత్రి.

**2. ముగింపు :**

నేటి సమాజంలో స్త్రీ పురుషులు సమానం అనే ధోరణి వినిపిస్తుంది. ఆడది అబల కాదు, సబల అనే నినాదం కూడా ఉంది. చదువుని బట్టి తెలివితేటలు మెండుగా ఉంటాయి అనే ఆలోచన విధానం ప్రతి తల్లితండ్రులలో కనపడుతున్నా సాధారణ విషయం. ఒక్కసారి ఆగి ఆలోచిస్తే వివాహ వ్యవస్థ ఏ కారణం చేత కుంటుపడుతుంది

అనే విషయం అవగతమవుతుంది.ఎందుకంటే స్త్రీ పురుషుల సమానత్వ ధోరణి వలన అహం పెరిగిపోయి చాలా తేలికగా విడాకులు వరకు వెళ్ళిపోతున్నారు. సమానత్వం కోరుకొవడం తప్పు కాదు. మనుషుల ఆలోచన ధోరణిలో మార్పు రావాలి. అప్పుడు ఇప్పుడు ఎప్పుడు కూడా తొందరపాటుతనంతో వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. అప్పట్లో బీబీలాంటి ఎంతోమంది అమాయకులు పురుషాహంకార ధోరణిలో నలిగిపోయారు. స్త్రీకి స్వేచ్ఛ ఉండేది కాదు. ఆడది కనపడితే చాలు ప్రేమ పేరుతో అత్యాచారాలు చేస్తున్నారు. తల్లితండ్రిలేని పిల్లల జీవితాలు మరి దుర్భరంగాఉన్నాయి. వీటన్నిటికి ఒకటే మార్గం. ఆడపిల్లలు ధైర్యంగా అడుగులు ముందుకు వేయాలి. మంచి చెడుల అవగాహన ఏర్పరుచుకోవాలి. రచయిత్రి ఈ నవలను కొంతమేర వైవిధ్యభరితంగా రచించారు. భవిష్యత్ తరాలలో స్త్రీ ఎంత ధైర్యంగా ఉండాలో చాలా చక్కగా చెప్పింది.ఏ పని చేసిన ఒకటికి పదిసార్లు ఆలోచించి చేయాలనేది ఈ నవల ద్వారా కొంతవరకు అర్ధమవుతుంది.

**అధ్యాయాంత సూచికలు :**

1. వల్లంపాటి వెంకటసుబ్బయ్య - 24 పుట  నవలాశిల్పం
2. వాడ్రేవు వీరలక్ష్మీ దేవి - 1 పుట - వెల్లువ
3. వాడ్రేవు వీరలక్ష్మీ దేవి - 8 పుట - వెల్లువ
4. వల్లంపాటి వెంకటసుబ్బయ్య - 108 పుట - నవలాశిల్పం
5. వాడ్రేవు వీరలక్ష్మీ దేవి - 61 పుట - వెల్లువ

**ఆధార గ్రంధాలు :**


1. కొలకలూరి ఇనాక్  నవలా సాహిత్యం
2. కొలకలూరి ఇనాక్  నవలా సాహిత్యతత్వం
3. వాడ్రేవు వీరలక్ష్మీ దేవి - వెల్లువ
5. వల్లంపాటి వెంకటసుబ్బయ్య - నవలాశిల్పం
6. వల్లంపాటి వెంకటసుబ్బయ్య - కథా శిల్పం
7. కొలకలూరి ఇనాక్ - నవలా - స్త్రీ దర్శనం


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/



# ఆదూరి సత్యవతీ దేవి కవిత్వం - శైలీ విశిష్టత



**నిర్మల ఒంగోలె**
పరిశోధక విద్యార్థి,
తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు -522510,
ఫోన్ నెం : 9989271889,
ఈ మెయిల్ : ogl.nirmala1@gmail.com

**డా॥. వి. నాగరాజ్య లక్ష్మి**
ప్రాచార్యులు (రిటైర్డ్),
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
చేబ్రోలు, గుంటూరు - 522510,
ఫోన్ నెం : 9394113848,
ఈ మెయిల్ : ogl.nirmala1@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

గత శతాబ్దం మొదటి పది (1900 - 1910) లోనే నవ్య కవితా శకస్థాపనం జరిగింది. కల్పలత, మంజువాణి, ఆంధ్రభారతి వంటి పత్రికల్లో నవ్యత్వ స్పర్శగల అనేక కవితా ఖండికలు ప్రచురింపబడ్డాయి. కల్పలత పత్రిక (30-12-1903) లో వేంకటపార్వతీశ్వరకవులు పద్యరూపంగా ఇచ్చిన ప్రత్యుత్తరాలు, 1904లో ప్రచురింపబడిన వీరి చాతకము, చంద్రవర్ణము, సూర్యకాంతపుష్పము అనే కవితాఖండికలు నవ్యత్వం గుణంగా కలవే. బండుమల్లె కవితాఖండిక, గురజాడ ముత్యాలసరానికి మార్గదర్శకమన దగిన మొదటి ముత్యాలసరము మొదలైనవి ఈ కాలంలో వచ్చినప్పటికి రాయప్రోలువారి లలిత (1909- హెర్మిటిక్ కు అనుసరణ), 1910లో గురజాడగారి 'ముత్యాలసరములు' (మొదటి తోకచుక్క పేర 'ఆంధ్రభారతి' లో ప్రకటింపబడినది) వచ్చిన తర్వాతనే నవ్యకవిత్వ గమనం వేగవంతం అయింది.

భావ, అనుభూతి కవుల వరసలో ఆదూరి సత్యవతీ దేవిది ఒక ప్రత్యేకధోరణి. భావకవులకు ప్రధానమైన భావచిత్రరచనలో కూడా ఆమెపోకడ ఆమెదే. సామాజికవైరుధ్యాల గూర్చి కవిత్వం రాసినప్పుడు కూడా, తన చైతన్యంలోంచి దర్శించి రాయడం ఆమె శైలీవిశిష్టత. సొంతముద్రగల కవయిత్రులలో సత్యవతీదేవి అగ్రశ్రేణిలో ఉంటారు.

**ప్రధాన అంశాలు :**

ఆదూరి సత్యవతీ దేవి భావ కవిత్వ శాఖల స్పర్శ, అనుభూతి, వర్ణన, రచనా తీరులు...

**1. పరిచయం :**

గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావుల ఖండకావ్యగీతికా రచనల ఖండకావ్య ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించింది. అయితే వీరికంటె ముందే వేంకటపార్వతీశ్వరకవులు ఈ ప్రక్రియకు పత్రికలలో కొంత ప్రాచుర్యం కల్పించారు. భావకవిత్వంలో సాధారణంగా కన్పించే పదలాలిత్యం, భావనా మార్ధత్వం వీరి ఏకాంతసేవ (1921), హారావళి (1953) భావసంకీర్తనం వంటి కవితా సంపుటాల్లో కనిపిస్తాయి. అయితే వీరి ప్రధాన కృషి నవలా ప్రక్రియతోనే ముడిపడివుంది. వంగభాష నుండి అనేక నవలలను తెనుగుభాషలోనికి పరివర్తితం చేశారు. వీరికి వంగభాషా ష్ణ?మజయంతో పరిచయం ఉన్నది. అందువల్ల వంగకవి రవీంద్రుని ప్రభావం, బకించంద్రుని ప్రభావం, వంగవైష్ణవ సిద్ధాంతాల ప్రభావం వీరి కవిత్వంపై ఉంది.

**2. ఆదూరి సత్యవతీదేవి కవిత్వం – శైలీ విశిష్టత :**

సౌందర్యం, ప్రేమ, ప్రాకృతిక చైతన్యం, కళానుభూతి - మొదలైనవన్నీ ఒక అత్యున్నత జీవన విధానానికి కావలసిన సామగ్రి. వీటిని చాలామంది తమ కవితావస్తువులుగా చేసుకుంటారు. అయితే వీటిని నిత్యజీవితంలో కూడా అన్వయించుకుని ప్రతిక్షణాన్ని ఉజ్వలం చేసుకునే కాంక్ష కొద్దిమందిలోనే ఉంటుంది. అలాంటి అరుదైన కవయిత్రి ఆదూరి సత్యవతీదేవి.

పై వస్తువుల్ని గూర్చి రాసేటప్పుడు, ఆమె ఆత్మాశ్రయ రచనారీతి, పాఠకునితో సూటిగా మాట్లాడుతూ, మనస్సును లీనం చేసుకుంటారు. భావకవులు, అనుభూతికవులు, ఎన్నో విధాలుగా ప్రాకృతిక జీవన సౌందర్యాన్ని రూపుకట్టి ఉండవచ్చు గాని, సత్యవతికి ఒక సమగ్ర జీవనచైతన్యంగా మారిపోయింది. సత్యవతీదేవి కవిత్వాన్ని ఎక్కడ స్పృశించినా, ఈ చైతన్యం ప్రధానరేఖగా కనిపిస్తుంది. ఇలాంటి అనుభూతుల్ని రూపు గట్టేటప్పుడు, ఆమె భావచిత్రాలు కూడా భావనిర్భరంగా సాగిపోతాయి. 'జీవన సౌందర్యం' అనే కవితలో ఒక ఉదాహరణ :

> "ఆకాశంనించి భూమికి తెల్లని పూలజడ కుట్టినట్లు
> సుతిమెత్తని చల్లని వల ఏదో విసిరినట్లు
> అలలు అలలుగా నదులు కదిలీ కదలక
> తేటబారిన కళ్లతో ఆకాశగీతాల్ని ఆస్వాదిస్తున్నప్పుడు
> భూమి ఒక ధ్యానతేజోరాశిలా తేజరిల్లినప్పుడు
> కళ్లు చెమ్మగిల్లి ఒడలు పులకరించి
> చెప్పరాని భావసాంద్రతలో ఊయలలూగి
> పిల్లిమొగ్గలేసి కుప్పిగంతులేసా
> అప్పుడే భాషకై, భావానికై ఆసరాకై
> తపన పడి విలపించా......"

ఆమె అనుభూతికి భాషగాని, భావంగాని ఆసరాకాలేదు. తపనపడి, విలపించేటంత అనుభూతి అది. ఈ సౌందర్యానుభూతి తపన మిగిలిన కవుల్లా, ఈమెకు మనస్సు పైపొరలో మాత్రమే గూడుకట్టుకుని లేదు. అంతరాంతరాల్లోకి ఇంకిపోయి, ఒక అనుస్యూతమైన ప్రవాహరూపం పొందినట్లు కనిపిస్తుంది. అందువల్లనే, రసదాహం, ప్రాణలిపి, జీవజలం, పాదరసముద్ర, శక్తి బీజం, పురాతనబిందుపుష్పం, రసచలనతోరణం మొదలైన ఎన్నో వినూత్న పదసంఘటనలు, ఆమె జీవన సౌందర్యానుభూతిలోని ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయి.

సత్యవతీదేవికి సౌందర్యానుభవం కేవలం ఆనందంలో పరవశించేది కాదు. అది ఒక చైతన్యకేంద్రం. ఉన్నత విలువల్ని సాధించడానికీ, వినూత్న మానవుణ్ణి నిర్మించడానికి అది పునాది. ఇక్కడే మిగిలిన భావానుభూతి కవులకూ,

ఆదూరి సత్యవతీదేవికి ఉన్న తాత్త్వికదృక్పథంలోని భేదం స్పష్టమౌతుంది. సౌందర్యాన్ని చైతన్యంగా భావించడం, శక్తిబీజాన్ని కదిలించడమే. 'మహత్‌కాంక్ష' అనే కవితలో ఈ చైతన్యాన్ని అక్షరీకరించిన శైలి గొప్పగా ఉంటుంది.

'ఎన్ని అలల్లో మునిగానో
ఎన్ని వలువల్ని వదిలానో
మళ్ళీ అదే స్పర్శ - అదే భ్రాంతి
నన్ను కాని నన్ను కమ్ముతుంది
భగ్నమైన ఏకాంతం, చిన్నదేహంలో యిమిడి
రసలాలసతో సముద్రాల, జలపాతాల లోయల
ఆకాశదీపాల అంచుల వరకూ పరుగులెత్తి
అడవుల సౌందర్యాల ఉగ్గు తాగి
మత్తుమత్తుగా లవంగలతల పొత్తిళ్ళలో శయనించి
రుద్రాక్షతీగల పొదలలోంచి స్ఫూర్తి నొంది
సూర్యకిరణాల గుండా పైకి లేస్తుంది
దశలవారీగా పరిణతి చెందిన ఆ శక్తిబీజం
విశ్వమానవ సౌహార్ద్రతా మణిదీపమై ప్రకాశించాలనీ
మనిషిగా మహాఋషిగా కొత్తరూపం ధరించాలనీ
ఎంతకాంక్ష... ఎంతకాంక్ష!"

ఇలాంటి అనుభూతుల్ని చెప్పేటప్పుడు, సత్యవతీదేవికి ఒక ప్రత్యేకమైన శైలి ఉంది. వాక్యాలు సుదీర్ఘంగా ఉండి, భావాలు లోలోపలికి దూసుకుపోతున్నట్లుగా ఉంటుంది. చాలా క్వార్థకాలు గొలుసుకట్టుగా సాగిపోతాయి. ఇవి ఆమె స్పందనకు ప్రతిబింబమైన శైలి.

కవిత్వాన్ని గూర్చి కూడా ఆమె ఎన్నో కవితల్ని రాశారు. ఈ కవితల్లో కూడా ఆమె లక్ష్యం స్పష్టంగా తెలుస్తుంది. 'సాఫల్యత' అనే కవితలో కవిత్వం ప్రారంభమయ్యే మానసికావస్థను గూర్చిచెప్తారు. ఇది తన సాధనను గూర్చి చెప్పడమే అవుతుంది. మళ్లీ లోతైన శైలీగమనంలోనే-

'ఎన్నో వంటరి రాత్రులను పిలుచుకొని
నీటితడికి జలదరించి
అంకురమై వుబికినట్లు
శ్వాసకీ ఆలోచనకీ మధ్య తీవ ఏదో అడ్డుపడి
ప్రాణం గిలగిల్లాడి
మనసు సమస్తప్రకృతిలోకీ జరజరప్రాకి
ఒక భావసారూప్యానికి ఒదిగి
మౌనరస ధ్యానచేతన లోంచి
పచ్చని ఎర్రని చిగురుపాదాల సమూహాలు
వడివడిగా వచ్చి సుడి చుడితేగాని
గుప్పెడుభావాల్ని ఒక్క ముక్కలోకి శిల్పీకరించే

యాతనానుభవం పొందితేగాని
ఎప్పుడంటే అప్పుడు కవిత్వం రాదు"

'ఎన్నో ఒంటరి రాత్రుల్ని పిల్చుకుని నీటితడికి జలదరించి అంకురమై ఉబికినట్లు' అనే పోలికలో కవిత రాయడానికి ఎంతో ముందునించే మనసులో ఆ ఆర్ద్రనేపథ్యం వికసించడానికి అనువైన పునాది కావాలన్నది సూచితమౌతోంది. ప్రాణం గిలగిల్లాడడం, యాతనానుభవం అనే మాటల్లో కవయిత్రి మనస్సులోని నిరంతర వేదనకీ, కవిత్వానికీ ఎడం లేదని అర్థమౌతుంది. ఇలాంటి కవితల్లోనే ఆమె సొంతముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. తన జీవితానుభవాల్నీ, కవిత్వాన్నీ, ఏకీభవింపజేసుకున్న, ప్రతిక్షణ మీమాంసావ సాధకురాలుగా సత్యవతీదేవి పాఠకులకు కనిపిస్తారు.

ఇంతగా ఆత్మాశ్రితమైన అనుభూతి లోకాల్లోంచి కవిత్వం రాసే సత్యవతీదేవి సామాజిక వేదనను కూడా చాలా కవితల్లో వ్యక్తంచేశారు. ఈ సామాజిక వేదనకు సిద్ధాంతపరమైన, రాజకీయమైన నేపథ్యం లేకపోవచ్చుగాని, గొప్ప సమష్టిలయను ఆశించే కవయిత్రికి, సామాజిక వైరుధ్యాలు ఎంత బాధ కలిగిస్తాయో, అర్థమౌతుంది. సామాజికవేదన వెలువరించడంలో కూడా, ఆమె అభివ్యక్తిలో విభిన్న కోణాలున్నాయి.

ఈనాడు మానవ అనుబంధాల మధ్య సిమెంటుగోడలు కడుతున్న నగరీకరణ ఎవరికీ ఆనందం కలిగించదు. ఇది ఆనందభ్రాంతి మాత్రమే. ఈ కృత్రిమ వాతావరణాల్ని 'కాగితం పువ్వుకన్నా' అనే శీర్షికతో ఒక విందును గూర్చి వర్ణిస్తూ వ్యక్తపరుస్తారు. ఇప్పుడన్నీ 'బఫే' విందులే. ఈ విందుల్లో నిజమైన మానవహృదయప్రసారం ఉండదు. కవయిత్రికి ఎలా ఉందంటే -

"ఎగ్జిబిషన్‌లో తప్పిపోయిన పిల్లవాడిలా
ఎంతగా తల్లడిల్ల జేశాయి!
మనిషిలోంచి మనిషిలోకి ప్రసారం కావలసిన
మధుర పరిమళంలేదు .."

ఇలా ఈ కృత్రిమ వాతావరణం గూర్చి ఎన్నిపోలికలైనా చెప్పవచ్చు. కాని కవయిత్రికి ప్రత్యేకమైన భావుకత ముగింపులో వస్తుంది. ఆమె అలా గిరగిరా తిరిగి, మనస్సు దిగులుపడి, ఒంటరితనంలో అభావమైపోయేవేళ, ఆమెకు ఒక చిన్న గరికపువ్వు ఆసరా దొరికింది.

"నవ్వులారబోసుకున్న రెప్పలమీద
సుర్యకిరణాల్ని హత్తుకుని
నీటిగాలి వసంతాన్ని తాగి
పక్షపాటల మాధుర్యానికి పరవశించి
సీతాకోకచిలుకల్ని చంకనెత్తుకొని
అమ్మతనంతో కమ్మదనాల ప్రోగై
నిలువెత్తు స్నేహంతో చేయిచాస్తూ
రంగుల దృశ్యకావ్యంగా
మత్తుగా ఎదపై హత్తుకుంది."

ఈ వర్ణనలోని విశేషమేమిటంటే, కృత్రిమ వాతావరణం గల విందులో ఏవి లోపించినయో, అవి ఈ భావచిత్రంలో ధ్వనితమౌతున్నాయి. నీటి గాలివసంతాన్ని తాగడం, కడుపు నింపుకోవడంలో ఎంత మంచి వాతావరణం కావాలో తెలియజేస్తుంది. చెవులు పగిలే అసభ్యగీతాల బ్యాండుబాజాల మోతకు విరుద్ధంగా పక్షిపాటల మాధుర్య పారవశ్యం

ఉంది. సీతాకోకచిలుకల్ని చంకనెత్తుకునే అమ్మతనం కమ్మదనంలో, భోజనం వడ్డించే అమ్మ ప్రత్యేకత వ్యక్తమౌతుంది. నిలువెత్తుస్నేహం కృత్రిమమైన విందుల్లో దొరికేది కాదు. ఇలా గరికపువ్వు వర్ణనంతా, పైన చెప్పిన విందుకి విరుద్ధమైన ప్రాకృతికతత్త్వాన్ని గూర్చి చెప్పడం, బాగా లోతుగా విశ్లేషించి చూస్తేగాని అవగాహనకు రాదు.

ఎక్కడ పడితే అక్కడ, ఎంత పడితే అంత, ఎప్పుడు పడితే అప్పుడు, ప్రజల్ని మద్యం తాగమని ప్రోత్సహిస్తూ, ఈ మద్యం లేనిదే అసలు ఆర్థికవ్యవస్థ నడవదని, ఎన్నో సంసారాల్ని, ఎందరో వ్యక్తుల్ని, అనారోగ్యంలోకి, అకాల మృత్యుగుహలోకి, భీకర హింసాత్మకతలోకి, ఉదాత్త సంస్కృతి విధ్వంసంలోకి నడిపిస్తున్న పాలకవర్గాల ప్రపంచీకరణ వైఖరి, శవాలమీద చిల్లర ఏరుకునే సందర్భమే కాని మరొకటి కాదు. సత్యవతీదేవి, 'మళ్ళీ ఇలాగే' అనే కవితలో తనకు సహజమైన వ్యక్తీకరణతో, మద్యపానం ఎలా సంసారాల్లోని ప్రేమబంధాన్ని విచ్ఛిన్నం చేస్తుందో, ఒక్క చిన్న సంఘటనతో నిరూపించడం, ఆమె సొంతముద్ర ద్వారా చెప్పే ధోరణికి బలమిస్తుంది. ఇది చాలా సున్నితమైన అంశం కావడం గమనించదగింది. తాగివచ్చి భార్యను తిట్టకపోవచ్చు, కొట్టకపోవచ్చు, కానీ, భార్యలోని ఏ అత్యంత ఉదాత్త ఆకాంక్షను చిదిమేస్తున్నాడో ఈ కవితలో కనిపిస్తుంది. ఆమె సౌందర్యప్రేమికురాలు. భర్త రాత్రి యింటికి రాగానే అతణ్ణి ఎంతో సంతోషింపజెయ్యాలని ఎదురుచూస్తూ ఉంటుంది. 'ప్రతిరాత్రినీ' వెన్నెల మొగ్గ చేసి, కుండీలో అలంకరించాలనుకుంటుంది. చెమ్కీ ఊహల యౌవనమోహాల్ని సుగంధధూపంలా గదంతా ఎగరవెయ్యడానికి గాలినెచ్చెలి సలహాలడుగుతూ ఉంటుంది. ఇంకా ఎన్నో సుకుమారమైన ఊహల్లో తేలిపోతూ, అతని మెప్పుదల ముందు ఇదంతా చిన్నదై పోతుందేమో అని భావిస్తుంది. తీవ్రమైన ప్రతీక్షలో రాత్రి చాలా భాగం గడిచిపోతుంది. ఆ ఏకాంత వాసం, ద్వీపాంతవాసంలా ఉంటుంది. అప్పుడు వస్తాడు అతడు.

'అప్పుడు నువ్వొస్తావు
అడుగు ముందుకీ అడుగులు వెనక్కి వెనక్కిగా తూలుకుంటూ...'

ఆమె ఎదురుచూసిన భావన అంతా అతనిలో ధ్వంసమైపోవడం ఒక సూక్ష్మమైన పరిశీలన. అయినా అతడు తన మీదకి రావడం, భావరహితంగా, బలవంతంగా అల్లుకోవడం భరించలేని విషయం.

'భావరహితజ్వలనంతో చుట్టుముడతావు'
'భావరహితజ్వలనం' ఎంతోలోతైన ఆలోచనతో కూడిన మాట! తాగిన మగవాడి
పశుత్వాన్నీ, అసమర్థమైన తపననీ వ్యక్తీకరించే పదసంఘటన. ఇది, ప్రేమించేభార్యకు ఒక ఓటమి.
'తిరగలి పిడిలా అవసరానికో, అర్థరహితబంధానికో కట్టుబడి
గిరగిరా గిరగిరాగా మిగుల్తుంది
నిస్సిగ్గు సాదా జీవితం
దానికే ఎన్నెన్నో నాజూకు అలంకారాలు తొడిగి
అద్దెవిలువల్తో మునకలవుతూవుంటా'..

రాజకీయాది నేపథ్యాలతో కాకుండా, జీవనలయను భగ్నంచేసే బీభత్సవస్తువుగా చెప్పిన ఈ కవిత, సత్యవతీదేవి ఉత్తమకవితల్లో ఒకటి.

**3. ముగింపు :**

తమ శక్తియుక్తులపట్ల, తమ పరిధుల పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన వాళ్ళు, తాము స్పందించే విషయాలనే ఆలంబన చేసుకుని కవిత్వం చెప్పి, తమ విధేయత 'వాదా' లకి గాక, కవిత్వానికే అని అనుకుని అనుసరించేవాళ్లూ, కవిత్వంతో పాఠకుడిని వ్యోమయానం చేయించగలరు, అలౌకికమైన అనుభూతిని అందించగలరు. సరిగ్గా అటువంటి

వాళ్లలో ఆదూరి సత్యవతీదేవి ఒకరు. ప్రకృతే ఆవిడ కవిత్వానికి చిరునామా. ఆమె కవిత్వచిత్రాలకు వెన్నెలా పువ్వులు- చిరుగాలీ - చెట్టు - పుట్ట - కోయిలా, Palette లోని రంగులు, కొందరు కవిత్వాన్ని శాసిస్తారు. ఆమె కవిత్వాన్ని శ్వాసిస్తుంది. భాషమీద అపరిమితమైన మమకారం, భావానికి తగిన పదాలు అలవోకగా ఇమిడిపోతాయి. ఒక కృష్ణశాస్త్రినీ, ఒక జాషువానీ, ఒక జంధ్యాల పాపయ్యశాస్త్రినీ మళ్లీ చదువుతున్నట్లు అనిపిస్తుంది ఫల సంపెంగపువ్వు చేతుల్లో దాచుకుంటే దాని వాసన మన చేతుల్ని చాలా సేపు వదలనట్లు సత్యవతీదేవి కవిత్వం మనల్ని ఒకసారి పలకరిస్తే పదే పదే గుర్తుకువస్తుంది. కవితా పేరంటంలో మనల్ని ముత్తైదువుల్ని చేస్తుంది.

**ఆధార గ్రంథాలు :**


1. వెన్నెల మొగ్గలు (కవిత్వసంకలనం)- ఆదూరి సత్యవతీదేవి
2. తెలుగు కవితా వికాసం(1947-1980)- కడియాల రామమోహన్ రాయ్
3. ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు ప్రయోగములు- సి. నారాయణ రెడ్డి
4. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న
5. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
6. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య
8. 'విశ్వసాహితి'(తెలుగు విజ్ఞానసర్వస్వం) - కుటుంబరాయశర్మ బడ్డపాటి, తెలుగు భాషాసమితి, మద్రాసు.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# వివాహ బంధాన్ని బలపరిచే సిరివెన్నెల సినీ గేయ సాహిత్యం



**జి. పద్మ కళ**
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522510, ఫోన్ నెం : 9912855195
ఈ మెయిల్ : padmakala.bhoomi@gmail.com

**ఆచార్య ఎన్. వి. కృష్ణారావు**
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522510, ఫోన్ నెం : 9490218173
ఈ మెయిల్ : vkraonarisetty@yahoo.com



సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి సినీ గేయ సాహిత్యం, భారతీయ వివాహ వ్యవస్థను మరియు కుటుంబ విలువలను ఎలా ప్రతిబింబిస్తుందో మరియు బలపరుస్తుందో ఈ పాటలు వివరిస్తున్నాయి. భారతీయ సంస్కృతిలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల అనుబంధం అని మూల గ్రంథం పేర్కొంటుంది. సిరివెన్నెల తన పాటల ద్వారా అసలైన పెళ్లి వేడుక ఎలా ఉండాలో అద్భుతంగా చిత్రించారు. "ఆకాశం దిగివచ్చి మబ్బులతో పందిరి వేయాలి" అనే ప్రయోగం ద్వారా సామాన్యుడి పెళ్లి కలను కూడా ఎంతో గొప్పగా ఆవిష్కరించారు. పెళ్లి ఇంట్లో కట్టే లేత మామిడి తోరణాలే శుభలేఖలని, కొత్త జంటను ఆశీర్వదించే బాధ్యత గాలులదని వర్ణించడంలో కవి యొక్క గొప్పతనం కనిపిస్తుంది . పెళ్లిలో జరిగే సందడిని, వియ్యాల వారి రుసరుసలను, సన్నాయి మేళాలను మరియు వధువు సిగ్గులను అత్యంత సహజమైన అచ్చ తెలుగు పదాలతో ఆయన వర్ణించారు. ప్రస్తుత కాలంలో పెళ్లిళ్లు ఆర్భాటాలకు, రాజకీయ లబ్ధికి మరియు వ్యాపార లావాదేవీలకు వేదికలుగా మారుతున్నాయని వనరులు విమర్శిస్తున్నాయి. డెస్టినేషన్ వెడ్డింగ్‌ల పేరిట పాశ్చాత్య సంస్కృతిని అనుకరిస్తూ, సంప్రదాయాలను బలహీనపరుస్తున్న తరుణంలో, సిరివెన్నెల సాహిత్యం పెళ్లిలోని అంతరార్థాన్ని గుర్తుచేస్తుంది . 'శుభలగ్నం' చిత్రంలోని "చిలుకా ఏ తోడు లేక"పాట ద్వారా కవి సమాజానికి గొప్ప హితబోధ చేశారు. డబ్బు కోసం మంగళసూత్రాన్ని, భర్తను అమ్ముకున్న ఇల్లాలి ప్రవర్తనను ఈ పాట నిలదీస్తుంది . మంగళసూత్రం అనేది అంగడి సరుకు కాదని, అనురాగం అమూల్యమైనదని కవి ఈ పాట ద్వారా హెచ్చరించారు. "దీపమున్నప్పుడే ఇల్లు చక్కదిద్దు

కోవాలి'' అనే సందేశంతో కుటుంబాలను అనుబంధాలతో నింపుకోవాలని సూచించారు. 'పవిత్ర బంధం' చిత్రంలోని "అపురూపమైనదమ్మ ఆడజన్మ'' పాట భార్యాభర్తల బంధంలోని గాఢతను వివరిస్తుంది. భర్త కోసం తన ఆప్తులను వదిలి వచ్చే స్త్రీని గౌరవించాలని, ఆమెను ఆదరించని పురుషుడి జీవితం "మోడు''గా మిగిలిపోతుందని కవి హెచ్చరించారు . కష్టసుఖాల్లో తోడుండే భార్యకు ప్రేమానురాగాలను పంచడమే మగవారి ధర్మమని కవి బోధించారు.

**ప్రధాన అంశాలు :**

వివాహ వైభవం, సంప్రదాయాల వర్ణన, ఆధునిక వింత పోకడలపై విమర్శ, బాధ్యతాయుతమైన వైవాహిక జీవితం...

## 1. పరిచయం :

సిరివెన్నెల సీతారామశాస్త్రి గా పేరు గాంచిన చేంబోలు సీతారామశాస్త్రి (మే 20, 1955 - నవంబరు 30, 2021) తెలుగు సినీ గీతరచయిత. ఈయన సిరివెన్నెల సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారు. 2019లో భారత ప్రభుత్వంచే ప్రదానంచేసే పౌరపురస్కారం  పద్మశ్రీ లభించింది. సిరివెన్నెల రాసిన 'శుభలగ్నం' చిత్రంలోని "చిలుకా ఏ తోడు లేక''పాట, 'పవిత్ర బంధం' చిత్రంలోని "అపురూపమైనదమ్మ ఆడజన్మ'' పాటలను ఈ వ్యాసంలో సమీక్ష చేయ దలిచాను.

## 2. సిరివెన్నెల సినీ గేయల్లో వివాహ బంధం విశిష్టత :

భారతీయ సంస్కృతికి కుటుంబ వ్యవస్థ ఒక మూల స్తంభమయితే ఆ స్తంభాన్ని నిలబెట్టే పునాది వివాహ వ్యవస్థ. ఏడడుగుల బంధంగా ఆలుమగలు కలిసి నడిచే పెళ్లి వేడుకతో రెండు హృదయాలేకాదు రెండు కుటుంబాలూ ఒక్కటవుతాయి. వధూవరులు ఒకరినొకరు తమ తమ జీవితాలలోకి స్వాగతించుకున్నట్లే ఇరుకుటుంబాలూ రెండు వైపులా స్నేహహస్తాలు చాపి కలిసిపోతాయి. అల్లారు ముద్దుగా పెంచుకున్న అమ్మాయిని ఓ అయ్యకిచ్చి కన్యాదానం చేసే ఆడపెళ్లివారు, తమ వంశాభివృద్ధికి మరొకరి బిడ్డను తమ గృహలక్ష్మిగా ఆహ్వానించి హారతులిచ్చి వెంటతెచ్చుకునే మగ పెళ్లివారు చేసే పెళ్లిసందడి అంతా ఇంతాకాదు.

వివాహమంటే కుటుంబమంతటికీ ఒక గొప్ప వేడుక. ఆ వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ఘనంగా చేయాలని కలలుగనని తల్లిదండ్రులుండరన్నది నిజం. పెళ్లిచూపులు, నిశ్చితార్థం, విఘ్నేశ్వరపూజ, పెళ్లితోరణం, పెళ్లికుమారుని, కుమార్తెను చేయటం, గౌరీపూజ, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, అరుంధతీ నక్షత్ర దర్శనం, అప్పగింతలు, వంటి మధురమయిన అంశాలు పెళ్లిలో ప్రధానమయిన ఘట్టాలు. ముఖ్యంగా మన తెలుగు వారింట పెళ్లిసందడిలో జరిగే ఏర్పాట్ల హడావుళ్ళు, చీరసారెలు, పెళ్లితంతులు, విందు భోజనాల వైభవాలు, వర్ణనాతీతాలు. తరతరాలుగా సంప్రదాయబద్ధంగా జరుగుతున్న వివాహ వేడుకలలో కాలానుగుణంగా ఎన్నో మార్పులు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఆర్భాటాలకోసం లక్షలకు లక్షలు, కోట్లు కుమ్మరించి పెళ్లిళ్లు చేసి డాంబికాలు పోయేవారు, రాజకీయ లబ్దికోసం పెళ్లి శుభలేఖల్ని వాడుకునే వారు, వ్యాపాం "లావాలదేవీలకు హేమాహేమీల రాకపోకలతో లేనిపోని ప్రగల్భాలు చెప్పుకునేవారు, అద్దెకు తెచ్చిన ముత్తయిదువలతో యాంత్రికంగా పెళ్లిని ఒక కృత్రిమ తంతుగా నడిపించి వార్తలకెక్కేవారు, ఈవెంట్ మానేజ్మెంట్ పేరుతో ప్రీ వెడ్డింగ్ పార్టీలతో, డెస్టినేషన్ వెడ్డింగుల పేరిట రోజుకో తీరున మారే పాశ్చాత్య వివాహ వింతపోకడల వెంట పరుగులెత్తే వారు ... ఇలా రకరకాలుగా మన ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు బలహీనపడుతున్న ఈ కాలంలో అసలైన పెళ్లి అంటే ఎలా ఉండాలో ఈ తరానికి తెలియజెప్పే సాహిత్యాన్ని అందించాడు గీత రచయిత. ఆ సాహిత్య లోతుల్ని పరిశీలిస్తే..

పాట మొత్తానికి మకుటాయమానమైనది పల్లవి. ఆకాశం దిగివచ్చి మబ్బులతో వేయాలీ మన పందిరి ఊరంతా చెప్పుకునే ముచ్చటగా జరగాలి పెళ్లంటే మరీ.. పెళ్లిళ్ల హంగులు ఆర్భాటాలు వారివారి ఆర్థిక స్థోమతలను బట్టి

ఉంటాయనేది మనకు తెలుసు. ప్రతి ఇంటిలో వారి శక్తిని బట్టి కొన్నిసార్లు శక్తికి మించి కూడా పెళ్లి ఖర్చులు పెడుతుంటారు. ఆకాశమంత పందిరి వేయాలన్నది తల్లిదండ్రుల ఆశ. ఆ పెళ్లిపందిరి చూస్తే చాలు పెళ్లివారి శక్తియుక్తులు ఇట్టే తెలిసిపోతాయి. కానీ అందరికీ ఆకాశాన్ని తాకే పందిరివేసే స్థోమత ఉండకపోవచ్చు అయినంతమాత్రాన ఆ పెళ్లి వైభవంగా జరగలేదు అనలేము ఇదే విషయాన్ని ధ్వనించేలా గీతరచయిత ఆకాశమే దిగివచ్చి మబ్బులతో పెళ్లిపందిరి వేయాలని చెప్పటం ఎంతో గొప్ప భావుకత గల ఒక చక్కని వ్యక్తీకరణ. ఈ కల సామాన్యుని ఊహకు కూడా సాధ్యమే. ఆ ఊహను అంత అందంగా చెప్పగలగటం మాత్రం అందరు కవులకు సాధ్యం కాని పని. ఇక పల్లవి ద్వితీయార్థంలో ఊరంతా చెప్పుకునే ముచ్చటగా పెళ్లి జరగటం సాధారణమే. మొదటి చరణంలో వధూవరుల మధ్య ఉంచే తెర రెండు విడివిడి మనసులను ఒకటికమ్మన్న సందేశమిస్తూ తెరుచు కుంటుందట అంతవరకు ఎవరెవరోగా అక్కడికి వచ్చిన ఆడుపెళ్లివారు, మగపెళ్లివారు వీరి బంధంలో బంధుత్వాలు కలుపుకుని మురిసిపోతారట. ఇక పెళ్లి శుభలేఖలు కూడా పెళ్లివారి డాబుదర్పాలకు ప్రతీకలుగా ధగధగలాడే సందర్భంలో అందుకు బదులుగా పెళ్లి ఇళ్ళలో కట్టే లేత మామిడి తోరణాలన్ని పెళ్లి శుభలేఖలే అనటంతో అత్యంత సహజంగా ఈ శుభలగ్నానికి ఆ లేతమామిడి తోరణాలు శుభలేఖలయ్యాయని కవి చెప్పాడు. కొత్తజంటను ఆశీర్వదించమని పిలిచే బాధ్యత గాలులకి ఇచ్చిన కవి ఎంత గొప్పగా ఉందోకదా. గతంలో వచ్చిన చాలా పెళ్లిపాటలు వధూవరులను, పెళ్లి మంత్రాలను వర్ణించడానికే పరిమితం కాగా ఈ పాటలో వాటితో పాటు అసలు పెళ్లి అంటే ఎలా ఉంటుంది? వధూవరులు, అమ్మాయి తరపువారు, అబ్బాయి తరపువారు, మేళాలవారు చేసే సందడి ఎలా ఉంటుందో వివరించిన తీరు అందుకోసం చేసిన అచ్చ తెలుగుపదప్రయోగాలు మళ్ళీ మళ్లీ చూడాలనిపించేటంత ప్రత్యేమయినవి.

వాన విల్లే వధువుగా మారి ఒదిగిన వేడుకలో ఆమె విల్లయి వరించిన వర్షించిన వేడుకలో ఆ ఇంట వారసుల పంట పండుతుందని కవి చేసే భవిష్యత్ సూచన ఇది పాటలో పొందుపరచిన కావ్య లక్షణం. ఆ విల్లు సిరుల వర్షంతో పాటు సంతోషాన్ని కూడా సూచిస్తుంది. తన సరసన విరిసిన సిరిసిరి సొగసుల కులుకుల కలువకు కానుకగా ఎద సరసన ఎగసిన అలజడి అలలే తాకగా ఇది వరుడి మనోభావాల చిత్రీకరణలో కవిచూసిన నేర్పు. అందరూ పెళ్లి హడావుడిలో కలయతిరుగుతుండగా అతిథులను మెప్పించేందుకు. వధూవరుల హృదయాల్లో గిలిగింతలు పెట్టేందుకు పడేపాట్లు ఎన్నో. ఆ విషయాన్ని కూడా కవి వదిలిపెట్టలేదు. విన్నవారెవరసలు సన్నాయి వారి సంగతులు సనసన్నగా రుసరుసలు వియ్యాల వారి విసవిసలు అమ్మాయి చెంపలో విరబూసే సిగ్గు దొంతరలు ఎరవేసే చూపు తొందరలు అందరిదీ ఒకదారయితే ఆ మగమహారాజులది మరోదారి. వారిని కూడా.. సందుచూసి చకచక ఆడే జూదశిఖామణులంటూ ఓ చమత్కారబాణం వేసేశాడు కవి. పెళ్లిలో అసలు హవా తరుణీమణులదేనన్న సంగతి మరోమారు గుర్తుచేస్తూ.. తమ నిగనిగనగలను పదుగురి ఎదురుగ ఇదిగిదిగో అని చూపెడుతూ తెగ తిరిగే తరుణుల తికమక పరుగులు చూడగా... నిజమే కదా మరి.

మొత్తం మీద ఈ పాట ప్రతి కుటుంబము వేడుకగా జరుపుకునే ఆనందోత్సాహాల కలలను ప్రతిబింబిస్తుంది. వధూవరులు తమ కొత్త జీవితాలను గురించి మునిగితేలిన ఊహలకు అద్దం పడుతుంది. బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల ఆశీర్వచనాలకు ప్రతీకగా ఉంటుంది. అతిథులంతా అక్షింతలేసి ఆశీర్వచనాలు పలికే అమృతవాక్కులు "శతమానం భవతి శతాయుః పురుషశ్శతేంద్రియ ఆయుష్యేవేంద్రియే ప్రతిష్ఠతి" అంటూ నిండునూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండమని చేసే దీవెనలతో పెళ్లివేడుకలు తియ్యని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. ఇంత వైభవంగా చేసుకున్న పెళ్లి వేడుకలు జంట నిత్మయూ గుర్తుంచుకుంటే అందుకోసం పడ్డ వారి కుటుంబాల ఆశలు మననం చేసుకుని కష్టనష్టాల్లోను కలిసే ముందుకు సాగాలన్న పెళ్లినాటి వాగ్దానము ఆజంటకు గుర్తుకొస్తుంది. ఆ పెళ్లి వైభవాలు

మూణ్ణాళ్ల ముచ్చట కాకుండా కలకాలం విడదీయరాని బంధంగా మిగిలిపోతే, చిన్నచిన్న విషయాలకే అలిగి, ఆ అలుక అహంగా ఎదిగి, అది పంతమై పోరాటంగా విజృంభించి, ఆ జంటల మనస్పర్థలతో ఆ బంధం బీటలువారి చీలకుండా బలమైన బంధంగా ఆ వివాహ బంధం శాశ్వతమవుతుంది.

వివాహ వేడుకలను ఇంత వైభవంగా అక్షరీకృతం చేసిన సిరివెన్నెల వారు ఆ బంధం బలంగా ఉండేటందుకు ఆలుమగలు ఎలా మసలు కోవాలో కూడా తెలిపిన మరో రెండు చిత్రగీతలు కూడా అశేష ప్రేక్షకాదరణపొందాయి. ఆ రెండుపాటల గురించి కూడా ఇక్కడ కొంత చర్చిద్దాము. ముఖ్యంగా అందులో శుభలగ్నం చిత్రానికి సిరివెన్నెల గారు రాసిన చిలకా ఏతోడు లేక ... చిత్రగీతానికి ప్రతిష్ఠాత్మక నందిపురస్కారము లభించడం విశేషం. శ్రీప్రియంకా పిక్చర్స్ బ్యానర్పై అశ్వినీదత్ నిర్వాణ సారథ్యంలో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో 1994 లో వచ్చిన సంచలనాత్మక చిత్రం శుభలగ్నం. సంతృప్తికి మించిన సంపదలేదన్న సత్యాన్ని పెడచెవిని పెట్టిన ఇల్లాలు అత్యాశకు పోయి కష్టాలు కొని తెచ్చుకున్న విధానాన్ని తెరకెక్కించిన ఆకథలో ఆమెను ఏ ప్రక్క ఓదార్చుతూనే మరో పక్క నిలదీసిన పదునైన సాహిత్యాన్ని సిరివెన్నెల వారు కథానాయకి వంటి ప్రవర్తన కలిగిన ఎందరో నారీమణులకు హితబోధ చేశారు. ఆ చిత్రగీతమే..

> "చిలుకా ఏ తోడు లేక ఎటేపమ్మ ఒంటరి నడక....
> తెలిసీ అడుగేసినావే ఎడారంటి ఆశల వెనుక.....
> మంగళ సూత్రం అంగడి సరుకా కొనగలవా చేయిజారాక...
> లాభం ఎంతొచ్చిందమ్మా సౌభాగ్యం అమ్మేశాక...."

"కోరికలు తీర్చే కొద్దీ ఊరతాయన్న" నానుడికి కొనసాగింపుగా హద్దుమీరిన ఆశలు ఎడారిలా మారి జీవితంలోని కళనను ఎండగడతాయనీ, తోడులేని జీవితం మోడులాంటిదనే వాస్తవాన్ని వక్కాణించాడు కవి. కోటి రూపాయలకు ఆశపడి తాళిగట్టిన భర్తను అమ్ముకున్న ఇల్లాలి ఆమాయకత్వం ఆరోజుల్లో ప్రతి ఇంటా చర్చనీయాంశమయిందన్న మాట వాస్తవం. ఆ చిత్రంలోనే చేతులారా చేసుకున్న ఆమె తప్పిదాల్ని వేలెత్తి చూపి ఆమెలాంటి మనస్తత్వమున్న మహిళలకు కనువిప్పు కల్గించటం మాత్రమే కాదు వారిచేత కంటతడి పెట్టించాడు కవి. ఇదే కదా సాహిత్యం పరమార్ధం. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఉపయోగం ఉండదని హెచ్చరించిన కవి దీపమున్నపుడే ఇల్లు చక్కదిద్దుకోమని జ్ఞానబోధ చేశాడు.

> "బతుకంతా బలి చేసే పేరాశను ప్రేమించావే.....
> వెలుగుల్నే వెలివేసే కలలోనే జీవించావే ....
> అంటుంది కదా అని కలలోనే జీవించలేము కదా .."

అనీ అనురాగం అమూల్యమనీ మమకారం విలువను మరచిపోవద్దనీ నిలువునా ముంచిన ధనమదాంధకారాన్ని ఇకనైనా దూరం చేసుకుని కాపురాలను అనుబంధాలతో నింపుకొమ్మని కవి తన నిఖార్సయిన సందేశాన్ని కూడా ఈ పాటతో ఇచ్చాడు కవి.

ఇక కవి కలం చేరుకున్న మరో లక్ష్యం కుటుంబ విలువలు, వివాహ బంధం గొప్పతనం తెలియజెప్పే మూడవ చిత్రగీతం. కుటుంబం రెండు చక్రాల బండి అయినపుడు భార్య ఉండవలసిన తీరును చెప్పిన గీతరచయిత జీవిత భాగస్వామిని అయిన భార్యను ఎలా చూసుకోవాలో కూడా పురుషునికి చెప్పిన గీతం ఈ మగీతం. గీత చిత్రా ఇంటర్నేషనల్ బ్యానర్పై ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో 1996 లో వచ్చిన పవిత్రబంధం చిత్రం కోసం సిరివెన్నెల పంచిన సాహిత్యం.

"మగవాని బ్రతుకులో సగపాలు తనదిగా
జీవితం సార్ధకం చేయగా.....
అపురూపమయినదమ్మ ఆడజన్మ
ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మా....."

అంటూ తాను పుట్టిపెరిగిన వాతావరణాన్ని తన ఆప్తులను విడిచి భర్తే సర్వస్వముగా భావించి వచ్చిన స్త్రీమూర్తిని అర్ధాంగిగా ఆదరించమని మగవారికి పలికే హితవు కనిపిస్తుంది.

"మగని మంచి కోసం పడే ఆర్తిలో
సతిని మించగలరా మరే ఆప్తులు
కలిమిలేములందు ఒకే తీరుగా
కలిసి పంచుకోదా సదదా తోడుగా.."

ఈ వాక్యాలు సతిని మించిన ఆప్తురాలు, హితైషి మరొకరుండరని చెబుతున్నాయి.

"సహధర్మ చారిణి సరిలేని వరమని
సత్యాన్ని కానలేని నాడు
మోడుగా మిగలడా పురుషుడు.."

ఈ చిత్రగీతం మొత్తానికి తలమానికమయిన సందేశం ఒక్క మాటతో పురుష జాతికిచ్చి జీవితాన వసంతమై శోభించే ఇల్లాలికి ప్రేమానురాగాల్ని ఆప్యాయతను పంచమని అలా చేయలేని మగవాడి జీవితం మోడుగా మిగిలిపోతుందని హెచ్చరించాడు కవి. కవి ఎల్లపుడూ క్రాంతదర్శిగానే ఉంటాడనీ, అన్ని కాలాల్లోనూ అలుముకునే అంధకారాన్ని గమనిస్తూనే అందుండి బయటపడే మార్గాలు శోధించి జాతికి దిశానిర్దేశం చేస్తాడనీ నిరూపించిన ఈ మూడు చిత్రగీతాలను అందించిన సిరివెన్నెల నిస్సందేహంగా తెలుగు ప్రేక్షకుల పాలిట పండువెన్నెల అనిచెప్పవచ్చు.

సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి సినీ గేయ సాహిత్యం, భారతీయ వివాహ వ్యవస్థను మరియు కుటుంబ విలువలను ఎలా ప్రతిబింబిస్తుందో మరియు బలపరుస్తుందో ఈ వనరులు వివరిస్తున్నాయి.

**3. వివాహ వైభవం మరియు సంప్రదాయాల వర్ణన :**

భారతీయ సంస్కృతిలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల అనుబంధం అని మూల గ్రంథం పేర్కొంటుంది. సిరివెన్నెల తన పాటల ద్వారా అసలైన పెళ్లి వేడుక ఎలా ఉండాలో అద్భుతంగా చిత్రించారు. "ఆకాశం దిగివచ్చి మబ్బులతో పందిరి వేయాలి" అనే ప్రయోగం ద్వారా సామాన్యుడి పెళ్లి కలను కూడా ఎంతో గొప్పగా ఆవిష్కరించారు. పెళ్లి ఇంట్లో కట్టే లేత మామిడి తోరణాలే శుభలేఖలని, కొత్త జంటను ఆశీర్వదించే బాధ్యత గాలులదని వర్ణించడంలో కవి యొక్క గొప్పతనం కనిపిస్తుంది.

పెళ్లిలో జరిగే సందడిని, వియ్యాల వారి రుసరుసలను, సన్నాయి మేళాలను మరియు వధువు సిగ్గులను అత్యంత సహజమైన అచ్చ తెలుగు పదాలతో ఆయన వర్ణించారు .

**4. ఆధునిక వింత పోకడలపై విమర్శ :**

ప్రస్తుత కాలంలో పెళ్లిళ్లు ఆర్భాటాలకు, రాజకీయ లబ్ధికి మరియు వ్యాపార లావాదేవీలకు వేదికలుగా మారుతున్నాయని వనరులు విమర్శిస్తున్నాయి. డెస్టినేషన్ వెడ్డింగ్‌ల పేరిట పాశ్చాత్య సంస్కృతిని అనుకరిస్తూ, సంప్రదాయాలను బలహీనపరుస్తున్న తరుణంలో, సిరివెన్నెల సాహిత్యం పెళ్లిలోని అంతరార్థాన్ని గుర్తుచేస్తుంది.

**5. బాధ్యతాయుతమైన వైవాహిక జీవితం 'శుభలగ్నం' :**

'శుభలగ్నం' చిత్రంలోని "చిలుకా ఏ తోడు లేక" పాట ద్వారా కవి సమాజానికి గొప్ప హితబోధ చేశారు. డబ్బు కోసం మంగళసూత్రాన్ని, భర్తను అమ్ముకున్న ఇల్లాలి ప్రవర్తనను ఈ పాట నిలదీస్తుంది. మంగళసూత్రం అనేది అంగడి సరుకు కాదని, అనురాగం అమూల్యమైనదని కవి ఈ పాట ద్వారా హెచ్చరించారు. "దీపమున్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి" అనే సందేశంతో కుటుంబాలను అనుబంధాలతో నింపుకోవాలని సూచించారు.

**6. స్త్రీ మూర్తి గౌరవం – 'పవిత్ర బంధం' విశ్లేషణ:**

'పవిత్ర బంధం' చిత్రంలోని "అపురూపమైనదమ్మ ఆడజన్మ" పాట భార్యాభర్తల బంధంలోని గాఢతను వివరిస్తుంది. భర్త కోసం తన ఆప్తులను వదిలి వచ్చే స్త్రీని గౌరవించాలని, ఆమెను ఆదరించని పురుషుడి జీవితం "మోడు"గా మిగిలిపోతుందని కవి హెచ్చరించారు. కష్టసుఖాల్లో తోడుండే భార్యకు ప్రేమానురాగాలను పంచడమే మగవారి ధర్మమని కవి బోధించారు .

**7. ముగింపు:**

సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు కేవలం పాటలు రాసే కవి మాత్రమే కాదు, సమాజ గమనాన్ని గమనిస్తూ దిశానిర్దేశం చేసే "క్రాంతదర్శి" అని ఈ వనరులు కొనియాడుతున్నాయి. వివాహ బంధం కేవలం "మూణ్ణాళ్ల ముచ్చట" కాకూడదని, అది కలకాలం నిలిచే బలమైన బంధం కావాలని ఆయన తన కలం ద్వారా ఆకాంక్షించారు. తెలుగు ప్రేక్షకుల పాలిట ఆయన సాహిత్యం నిజంగానే "పండు వెన్నెల" వంటిది.

**ఆధార గ్రంథాలు :**


1. సిరి వెన్నెల తరంగాలు- సిరివెన్నెల సీతారామశాస్త్రి
2. తెలుగు సినిమా చరిత్ర - బి. వెంకటేశ్వర్లు
3. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
4. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య
5. వికీ పీడియా


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# కొండముది శ్రీరామచంద్రమూర్తి 'కలియుగ స్త్రీ' నవల-సామాజిక చైతన్యం



సునీత దాసి
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522510, ఫోన్ నెం : 8247431536
ఈ మెయిల్ : suryajonnakuti21@gmail.com

ఆచార్య ఎన్. వి. కృష్ణారావు
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522510, ఫోన్ నెం : 9490218173
ఈ మెయిల్ : vkraonarisetty@yahoo.com



సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A): 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం :**

ప్రతి సమాజంలోనూ సామాజిక పరివర్తన సహజంగా జరుగుతుంది. మారుతున్న దేశకాల పరిస్థితులకు అనుగుణంగా సమాజం పరివర్తన చెందుతుందనేది జగమెరిగిన సత్యం. దానికి ప్రధాన కారణం సమాజానికి గమన శీలత ఒక లక్షణంగా ఉంటుంది. కానీ ఈ పరివర్తన అన్ని సమాజాలలోనూ ఒకే విధంగా ఉండదు. కొన్ని కొన్ని సమాజాలలో మందకొడిగాను, మరికొన్ని చోట్ల వేగంగానే ఉంటుంది. ఉదాహరణకు వెనుకబడిన సమాజాలలో మార్పు మందకొడి గాను, అభివృద్ధి చెందిన, చెందుతున్న సమాజాలలో మార్పు వేగంగాను ఉంటుంది. వేగం అధికంగా ఉన్నప్పటికీ సామాజిక సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు భావించాలి. కావున సామాజిక పరివర్తన వలన సమాజంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అర్థం చేసుకొని ఆ సమస్యలకు పరిష్కార మార్గం చూపడానికి ప్రయత్నించిన వారే సామాజిక దృష్టి కలిగిన వారిగా పరిగణించవచ్చు. అందులో కొండముది శ్రీరామచంద్రమూర్తి గారు కూడా ఒకరుగా చెప్పవచ్చు .

**కీలక అంశాలు :**

కుటుంబ వ్యవస్థ, స్త్రీల స్వావలంబన, అణగారిన వ్యవస్థలో రాజకీయ చైతన్యం, విద్య ...

## 1. పరిచయం :

మనిషి సంఘ జీవి. సంఘంలో ఒకడిగా జీవిస్తున్నాడు. ఒక ఉత్తమమైన సమాజానికి అనాది పునాది మానవుడే. ఒక సమాజంలోని ప్రజల జీవన విధానం వారు నివసించే భౌగోళిక వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. ఆ పరిస్థితులు సమాజంలోని వ్యక్తులపై సహజంగానే అధికమైన ప్రభావం చూపుతుంటాయి. మానవ జీవనంలోని

ప్రధాన అంశాలైన వేష భాషలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు, సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆశయాలు మొదలైనవి వారు నివసించే భౌగోళిక పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. కావున సమాజం మానవ జీవనానికి ఒక రంగస్థలం వంటిది.

**2. 'కలియుగ స్త్రీ' నవల – సామాజిక చైతన్యం :**

ఇది స్త్రీవాద నవలగా చెప్పవచ్చు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఒక అమ్మాయి తనకున్న సమస్యలను అధిగమించి, ఏ విధంగా అంచలంచలుగా ఎదుగుతుందనే విషయాలను రచయిత ఈ నవలలలో చక్కగా చిత్రీకరించారు. ప్రపంచంలో పైకి వచ్చిన మగవాళ్ళ కథలన్నీ ఒకలాగా ఉంటాయి కానీ ప్రయోజకురాలు అయిన ప్రతి మగువ జీవితము ఒక్కొక్క రకమైన కథ ఉంటుందని పెద్దల మాట. ఇటువంటి కథలు ఈ సమాజానికి ఎట్లా అన్వయించాలి? ఎలా ఉపయోగపడతాయని చెప్పడమే రచయిత ఉద్దేశం.

**2.1 కుటుంబ జీవన వ్యవస్థ :**

సమాజంలో కుటుంబానికి పెద్ద పీట ఉంటుంది. కుటుంబ పరిస్థితిని బట్టి వీరి స్థితిగతులు జీవన విధానం ఉంటుంది. రచయిత ఈ నవలలలో కూడా శర్వాణి యొక్క కుటుంబ పరిస్థితులను చిత్రీకరించాడు. మధ్యతరగతి కుటుంబ జీవనం ఎట్లా ఉంటుందో, ఆ కుటుంబంలోని వ్యక్తుల జీవన స్థితిగతులను గురించి సమాజానికి తెలియజేసే ప్రయత్నం ఈ నవలలలో కూడా చేశాడు రచయిత. ఈ లోకంలో అన్నింటికన్నా ముఖ్యమైనది చదువు. చదువుకోవాలనే కోరిక ఉన్న వ్యక్తులకు కుటుంబంలో ఉన్న ఆర్థిక సమస్యలు అడ్డుకావనేది ఈ నవలలో శర్వాణి పాత్ర ద్వారా రచయిత రుజువు చేశారు. శర్వాణి అనే అమ్మాయి చదువుకోవాలని ఆసక్తితో ఏ విధంగా ముందుకు అడుగులు పడ్డాయనే విషయాలను తెలియజేశారు.

శర్వాణి కుటుంబానికి ఆమెను చదివించే స్తోమత లేదు. తండ్రి చిరు ఉద్యోగి. అందులోను రెండవ భార్య అవడం వాళ్ళ మొదటి భార్యకు పుట్టిన కూతురు శర్వాణి మీద కొంచం చిన్న చూపు సహజంగానే ఉండేది. ముగ్గురు ఆడపిల్లల చదువు, పెళ్లి బాధ్యతల గురించి ఆలోచించే కుటుంబ సభ్యులు. వాటన్నిటినీఅధిగమించి శర్వాణి కష్టపడి చదువుకొని స్కాలర్షిప్‌తో లబ్ధి పొంది, తన లక్ష్యాన్ని తాను చేరుకొంది. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంది. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి ఉన్నతికి ఆ కుటుంబ సహకారం చాలా అవసరం. అలా సహకరించకపోతే అభివృద్ధిని సాధించలేదు.కుటుంబ సభ్యుల సహకారం లేకపోయినా తన స్వయం కృషితో ఎదిగిన స్త్రీ శర్వాణి.

ఈ నవలలో గమనించినట్లయితే శర్వాణిని చదివించాలనే ఆసక్తి ఆమె తండ్రికి ఉన్నా పిన తల్లి ప్రభావం వల్ల ఆ ఆలోచనను మానుకుంటాడు. ఆ అమ్మాయికి పెళ్లి చేయాలని భావిస్తారు కాదు.కాని ఆ అమ్మాయి తాను చదువుకోవాలని తన దృఢ నిశ్చయం చెబుతుంది. ఇంట్లో నుండి వెళ్ళిపోయి వసతి గృహంలో ఉండి చదువుకునేందుకు ప్రయత్నిస్తుంది. శర్వాణి తనకు వచ్చిన మంచి మార్కులు ఆధారంగా స్కాలర్షిప్ వస్తుంది. ఆ డబ్బులతో తన చదువు కొనసాగిస్తానని తన తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో చెప్పడానికి ప్రయత్నిస్తుంది.అయినా పిన తల్లి ప్రభావం వల్ల ఆమె తండ్రి నిరాకరిస్తాడు. అయినా తన నిర్ణయానికి ప్రాధాన్యతనిచ్చి ఆమె ఇంట్లో నుండి వెళ్లి పోయి చదువుకుంటుంది.

**2.2 స్త్రీ స్వావలంబన :**

అనాదిగా సమాజం స్త్రీని అబలగానే చూస్తూ వస్తున్నది. స్త్రీ బాల్యంలో తండ్రి మీద, యవ్వనంలో భర్త మీద, వృద్ధాప్యంలో కొడుకుల మీద ఆధారపడి బ్రతకాలని పూర్వీకులు స్త్రీ జీవితాన్ని శాసించారు. తమ జీవితాంతం ఎవరో ఒకరిపై ఆధారపడి జీవించడం అనేది ఈ సమాజంలో బలంగా పాతుకు పోయింది.ఈ అపోహ తరతరాల నుంచి వస్తున్నది. పురుషాధిక్యత కలిగిన ఈ ప్రపంచంలో ఆమెనొక ఆట వస్తువుగా, అంగడి బొమ్మగా భావిస్తున్నాడు.

ఈ అపోహను పటాపంచలు చేస్తూ రచయిత శర్వాణి పాత్రను చిత్రించాడు. కష్టపడి చదువుకొని జీవితంలో అభివృద్ధిని సాధించిందనే విషయం కళ్ళకు కట్టినట్లుగా చూపించాడు. శర్వాణి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కష్టపడి చదువుకొని స్కాలర్షిప్‌ను సాధించింది. మంచి మార్కులతో పాస్ అవుతుంది. కాలేజీలో చదువుకుంటునే యూనియన్ ప్రెసిడెంట్‌గా కూడా ఎన్నికయింది.తాను అన్నింటా ముందుకు దూసుకెళ్ళడం చూసి అసూయా పడిన కొందరు యువకులు ఆమెపైన దాడి చేసినా ఏమాత్రం నిరుత్సాహపడలేదు, ధైర్యం కోల్పోలేదు. స్త్రీ కూడా పురుషులతో అన్నిటిలో సమానమని, ఏ సమస్యనైనా ఎదుర్కోగల ధైర్యం కలిగినది స్త్రీ అని ఈపాత్ర ద్వారా తెలియజేశాడు. ఆ విధంగా ఎన్నికైన శర్వాణి ప్రెసిడెన్షియల్ గౌను వేసుకొని మైకు ముందు నిల్చోని వినసొంపుగా,తర్కబద్ధంగా, అధ్యక్షోపన్యాసం ఇస్తుంది. ఇలా అంచెలంచెలుగా ఎదిగి తన కాళ్ళపై తాను నిలబడుతూ పదిమందికి సేవ చేసే స్థితికి ఎదిగింది. పేదరికంలో పుట్టడం తప్పు కాదు, పేదరికంలో ఉండడమే తప్పు అని రచయిత తెలియజేశాడు

**2.3 మధ్యతరగతి కుటుంబం – ఆర్థిక స్థితిగతుల చిత్రణ :**

మధ్యతరగతి కుటుంబం అనేది ఒక నిర్దిష్ట సామాజిక-ఆర్థిక వర్గం.ఇది ఉన్నత తరగతి మరియు శ్రామిక వర్గాలకు మధ్యస్థ ఆదాయం కలిగి ఉంటుంది. ఆర్థిక స్థితిగతులు సమాజంలో అనేక రకాల కుటుంబాలను మనం చూస్తూ ఉంటాం. ఉన్నత కుటుంబం, మధ్యతరగతి కుటుంబం, పేదరికం ఇలా ఎన్నో రకాల కుటుంబాల వారి ఆర్థిక స్థితిగతులు, వారు గడిపే జీవన విధానం ఎలా ఎన్నో విషయాలను మనం ప్రతిరోజు సమాజంలో చూస్తూ ఉంటాం. వీటిలో ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలే తారసపడతాయి. ఉన్నంతలో గుట్టు చప్పుడుగా తమ జీవితాలను ముందుకు నెట్టుకు వస్తారు. ఉన్నదానితో సర్దుకుపోతూ సమాజంలో గౌరవంగా జీవించాలని భావిస్తారు. అదే సమయంలో ఉన్నత స్థాయి వర్గం వ్యక్తులుగా జీవించడానికి ప్రయత్నాలు చేస్తుంటారు. ఎందుకంటే వారికి వచ్చే రాబడి అంతంత మాత్రముగా ఉంటుంది. అయితే అటువంటి కుటుంబాలనుంచి కూడా గొప్పవాళ్ళుగా అభివృద్ధి పథంలోకి వచ్చినవాళ్లు లేకపోలేదు. అటువంటి కోవకు చెందిన వారే ఈ నవలలో శర్వాణి కుటుంబం.

తమ కుటుంబంలో సంతానం ఎక్కువమంది ఉన్నప్పటికీ అందర్నీ చదివించే ఆర్థిక స్తోమత ఆ కుటుంబానికి లేదు. అయితే సంకల్పం గట్టిదైతే ఏదైనా సాధ్యమవుతుందని నిరూపించింది శర్వాణి. కుటుంబ ఆర్థిక స్థితిగతులు వ్యక్తి అభివృద్ధికి అడ్డంకి కాదనే విషయాన్ని రచయిత తెలియజేశాడు.కొంచం కష్టపడి చదివి, మంచి మార్కులు సంపాదించింది. దానివల్ల స్కాలర్ షిప్ లభించింది.అంతే కాకుండా హాస్టల్ ఖర్చులు కూడా భరించలేని ఆమెకు కళాశాల ప్రిన్సిపాల్ తన ఇంట్లో ఆమెకు వసతి కల్పించాడు. ఐలా అన్ని విషయాల;ఆలో ఆర్థిక స్థితిగతులు ఆమె సంకల్పానికి అడ్డుకాలేదని చెప్పవచ్చు.

**2.4 మానవత్వ విలువల స్థాపన :**

ఆపదలోని ఉన్న వారిని ఆదుకోవడం, కష్టాలలో ఉన్న వారిని కనికరించడం కనీస మర్యాదని చెప్పవచ్చు. ఈ నవలలలో కూడా కష్టాలలో ఉన్న శర్వాణిని, ఆమెలోని చదువుకోవాలనే ఆసక్తిని గమనించి ప్రిన్సిపాల్ దంపతులు ఆమెను ఆదరించారు. చదువుకోవాలనే సంకల్పంతో ఇంట్లో నుండి పారిపోయి వచ్చిన శర్వాణి కో ఎడ్యుకేషన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ను కలుస్తుంది. ఆమె ఈ కళాశాలలో బి.ఎ డిగ్రీ చదవాలనుకుంది. కాలేజీ ప్రిన్సిపాల్ పరాంకుశం గారు ఆ అమ్మాయి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసి చాలా మెచ్చుకుంటాడు. గార్డియన్స్ సంతకం చేసేందుకు ఆమెకు ఎవరూ లేరనితెలుసుకొని తనే స్వయంగా ఆమెకు గార్డియన్ గా సంతకం చేస్తాడు. అంతేకాక అతనిలోని మానవత్వానికి, దయార్ద్ర హృదయానికి ప్రిన్సిపాల్ కాళ్ళ మీద పడి, కృతజ్ఞతలు తెలుపుకుంది.

ఆమె ఎన్నికలలో పాల్గోనాలనుకున్నప్పుడు ఆమెకు పోటిగా ఉన్న ఏసుపాదం అనే యువకుడు తానే స్వయంగా పోటి నుండి తప్పుకొని ఆమె విజయానికి కృషి చేసాడు. ఆడవాళ్ళు ఎన్నికలలో పాల్గొనడం వల్ల మరెందరో ఆడవాళ్ళకు

ఆమె ఆదర్శం కాగలదని, ఆడవాళ్ళు కూడా అన్ని రంగాలలో రానించాలనే ఆదర్శ భావాలు గల వాడు అతను. అందుకే శర్వాణి ఎన్నికల్లో గెలిచాక తన గెలుపుకి కారణమైన అతనికి కూడా ధన్యవాదాలు చెప్పుకుంది. శర్వాణి మంచితనం చూసి ప్రిన్సిపాల్ గారు అతని భార్య ఆమెను ప్రేమగా చూసుకునేవారు. అప్లికేషన్ మీద సంతకం కూడా పెట్టారు.తమ ఇంటి బిడ్డగా ఆదరించారు. ఆ విధంగా శర్వాణి చదువు సాగడానికి, ఆమె ఎదగడానికి అన్ని విధాలా సేవ చేస్తారు ఆ ప్రిన్సిపల్ దంపతులు. నేటి ఈ సమాజంలో కూడా ఆపదలో ఉన్నప్పుడు, కష్టంలో ఉన్నప్పుడు చేయి అందించే సేవాతత్పరత కలిగి జీవించాలని రచయిత ఉద్దేశం.

**2.5 దళిత నాయకత్వం :**

శర్వాణి చదువుతున్న కాలేజీలో యూనియన్ ప్రెసిడెంట్ పదవికి డైరెక్ట్ ఎలక్షన్ జరుగుతుంటాయి.ఆ కాలేజీలో చదివే విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఓటర్లు. అలాంటి విద్యార్థి నాయకుడు పదవికి పోటీ చేసే వాళ్ళలో ఏసు పాదం ఒకడు.ఇతడు దళిత జాతి తరపున నిలబడ్డాడు. దళితుల బాధలను, అగ్ర వర్ణాల వారి అరాచకత్వానికి గురికాబడిన వారిని ఎలాగైనా అభివృద్ధిలోకి తీసుకురావాలనిఏసు పాదం అనుకుంటాడు. మంచి నాయకత్వ లక్షణాలున్న అతను అందరికి మంచి పని చేస్తానని, తన మీద నమ్మకం ఉన్నవారు తనకు మద్దతు తెలియజేయాలని కోరాడు. ఉత్తమ లక్షణం గలవాడు ఏసు పాదం ఆడవాళ్ళ నుండి శర్వాణి కూడా ఎన్నికలలో పాల్గొంటుందని తెలుసుకొని ఆమెను విరమించుకోవాలని ముందుగా అడిగాడు. కాని ఆమెలో ఉన్న దృఢ సంకల్పం చూసి తనే విరమించుకొని ఆమెకు మద్దత్తునిచ్చాడు. ఆమె గెలుపుకి కారణమయ్యాడు. ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తి నేటి సమాజానికి ఎంతైనా అవసరమని రచయిత అభిప్రాయం.

**2.6 సమాజానికి ఎదురీత :**

సమాజంలో ఎన్నో సమస్యలు మనిషిని వెంటాడుతుంటాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి కాని వాటికి భయపడి జీవితాన్ని దుర్భరం చేసుకోకూడదు. శర్వాణి పాత్ర ద్వారా రచయిత అదే చెప్పాడు. శర్వాణి ఎన్నో సమస్యలను ఎదుర్కొని చదువుకొంది. ఆమె చదివే కాలేజిలో జరిగిన ఎన్నికలలో స్త్రీల తరుపున పోటీ చేసింది. ఈ క్రమంలో ప్రత్యర్థులకు ఆమె పట్ల ద్వేషం కలిగింది. ఆమె ప్రగతిని ఓర్చుకోలేక ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. కొందరు రౌడీలను పురమాయించి మానభంగం చేయిస్తారు. అయినా ఆమె ఏమాత్రం ధైర్యం కోల్పోలేదు. తన శీలం పోయిందని బాధపడక ఆ విషయాన్నీ గురించి ఆలోచించడం మానేసింది. తన లక్ష్యం మీద తన మనసుని నిలిపింది.

జరిగిన దారుణం వల్ల ఆమె ఆ పాపాన్ని కడుపున మోయాల్సి వచ్చినప్పుడు అటువంటి గర్భం తనకు అవసరం లేదని గర్భ స్రావం చేయించుకోవడానికి కూడా వెనుకాడ లేదు. ఈ విషయంలో ఈమెకు పరాంకుశం భార్య కూడా మద్దతునిచ్చింది."ఏవండీ! మాకు ధర్మపన్నాలు చెప్పకండి. ప్రభుత్వం వారి ధర్మమా అని ఇటువంటి సందర్భాల్లో గర్భస్రావం చట్టబద్ధం అయ్యింది. మమ్మల్ని ఆ హక్కును వినియోగించుకోనివ్వండి" అంటూ శర్వాణికి గర్భస్రావం చేయించేందుకు హాస్పటల్ కి తీసుకెళ్లింది.

తనపైన జరిగిన దారుణం గురించి తను ఎవరితోనూ చెప్పకపోయినా ఆ పని చేయించిన తన సహా విద్యార్థి కుమార రత్నం, అతని తండ్రి అని ఆమెకు తెలిసింది. వాళ్ళు జరిగిన విషయాన్ని అక్కడ ఉన్నవాళ్లకు చెప్పడం వల్లశర్వాణిని మహిళా వసతి గృహంలో ఉండటానికి నిరాకరించారు.ఆడవాళ్ళై ఉంది సాటి ఆడపిల్లకు అన్యాయం జరిగినప్పుడు తోడుగా ఉంది ధైర్యం చెప్పాల్సిన వాళ్ళే ఆమెను సూటిపోటి మాటలతో నిందించడం మొదలు పెట్టారు. అయినా సరే ఆమె ఏమాత్రం క్రుంగిపోకుండా తన లక్ష్యం దిశగా అడుగులు వేసింది.

**2.7 విద్యాలయాలలో రాజకీయాల ప్రభావం :**

నేటి సమాజాన్ని రాజకీయాలు అనేవి సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తుంటాయి. డబ్బు, అధికారం ఉన్నవాళ్లకే

సమాజంలో గౌరవం, మర్యాద అనేది అనాదిగా వస్తున్న అంశాలు. అగ్రవర్ణాల వారికి అధికారం కట్టబెడతారు. ఇది అనాదిగా సాగుతున్న విషయం.అందులో కూడా పురుషులకే ప్రాధాన్యతనిస్తారు. ఆడదానిని అబలగానే చూస్తారు. ప్రస్తుత నవలలో రచయిత దళితులకు, ఆడవాళ్లకు ఎన్నికలలో పోటి చేసే అవకాశం వస్తే ఎలా అభివృద్ధి చేసి చూపుతారో, ప్రజలను అభివృద్ధి పథంలోకి ఎలా తీసుకుపోతారో శర్వాణి పాత్ర ద్వారా నిరూపించారు.

యూనియన్ ప్రెసిడెంట్ పదవికి జరిగే ప్రత్యక్ష ఎన్నికలలో మేజర్ పంచాయతీ అధ్యక్షుల వారి ముద్దుబిడ్డ కుమార రత్నం ఒకవైపు నిలబడి పోటీ చేస్తాడు. కుమార రత్నానికి పోటీగా దళిత జాతుల తరపున ఏసు పాదం నిలబడతాడు. కాలేజీ అంతా అలా రెండు వర్గాలుగా విడిపోతుంది. మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న అంటురోగం కులతత్వం. విద్యార్థి లోకంలో దాని ప్రభావం ఎక్కువనే చెప్పాలి. అదే సమయంలో తానూ పోటీలో నుంచుంటున్నా నంటూ తన అభ్యర్థిత్వాన్ని విద్యార్థిని సమాజంలో ప్రసంగిస్తూ ప్రకటిస్తుంది శర్వాణి.అది వింటున్న విద్యార్థులందరూ హృదయపూర్వకంగా తమ హర్షం ప్రకటించారు."ఇన్నాళ్ళకు ఒక ఆడపిల్ల కో.ఎడ్. కాలేజీలో ప్రెసిడెంట్ పదవికి పోటీ చేస్తున్నది! అంటూ వాళ్లు చప్పట్లు కొట్టారు. ఏది ఏమైనా సరే శర్వాణిని గెలిపించి తీరాలి అంటూ కొందరు ప్రతినపెట్టారు. ఈ సంగతి వింటున్న కొందరు మగ పిల్లలు పళ్ళు కొరికారు. కాలేజీకి ఆడపిల్ల ప్రెసిడెంట్ కావడం ఎంతో అవమానం అంటూ ఎట్లా అయినా సరే ఆ అమ్మాయిని ఓడించేసి మగవాళ్ళ గౌరవం నిలబెట్టాలి అంటూ ఒకళ్ళకొకళ్ళు హెచ్చరికలు పలికారు. శర్వాణి ఎన్నికల ఖర్చులకు ఆడపిల్లలు తలో కాస్త చందాలు వేసుకున్నారు. ఆమెను ఓడించే పథకం కోసం కొందరు మగవాళ్ళు చాలా ఆలోచనలు చేస్తూ తమఅభ్యర్థి కుమార రత్నానికి చెబుతారు." మరొక ప్రక్క ఏసు పాదం వర్గం వాళ్ళు వచ్చి శర్వాణిని కలుసుకొని ఆమెను పోటీలో నుండి ఉపసంహరించుకొని తమతో చేతులు కలపమని అర్థిస్తారు.కాని శర్వాణి అతనితో మాట్లాడి వారిరువురు ఏకమై తమ ప్రత్యర్థి కుమారరత్నాన్ని ఓడించి కాలేజీ యూనియన్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతుంది.

### 3. ముగింపు :

ఆడవాళ్ళు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించుకున్నది. మైక్ ముందు నిలబడి ఆమె ఇచ్చిన ఉపన్యాసం విద్యార్థులందరినీ ఆకర్షించింది. ఆమె విద్యార్థులలో అలా పాతుకుపోవడం సహించలేని కుమార రత్నం తన తండ్రి పలుకుబడి,జన బలం ఉపయోగించుకొని ఆమెపై శారీరక దాడికి పాల్పడతాడు. ఇలాంటి రాజకీయ అంశాలునేటి కాలంలో కనిపించేవే. అసూయా, ద్వేషాలు మనిషి పతనానికి కారనమౌతాయనే విషయాన్ని కుమార రత్నం పాత్ర ద్వారా మరొకసారి తెలియజేశారు రచయిత. రాజకీయాలలో నాయకులు అవినీతి లేకుండా ధర్మబద్ధంగా ఉంటే ప్రజలు, సమాజం అభివృద్ధి చెందుతాయని రచయిత అభిప్రాయం.

**ఆధార గ్రంథాలు :**


1. 'కలియుగ స్త్రీ' నవల-కొండముది శ్రీరామచంద్రమూర్తి
2. 'కథానిక స్వరూప స్వభావాలు', - దక్షిణామూర్తి పోరంకి,
3. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న
4. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
5. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య
6. 'కథలెలారాస్తారు' - నాగేశ్వరరావు తాళ్ళూరు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2005.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# బేతాళ కథల్లోని "యజ్ఞభంగం" కథ – ప్రకృత శక్తుల ప్రాధాన్యత



ఆకురాతి వెంకటేశ్వర్లు
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522510, ఫోన్ నెం : 9182540879
ఈ మెయిల్ : sivadevoti@gmail.com



ఆచార్య ఎన్. వి. కృష్ణారావు
పరిశోధక విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522510, ఫోన్ నెం : 9490218173
ఈ మెయిల్ : vkraonarisetty@yahoo.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

**వ్యాస సంగ్రహం:**

బేతాళ పంచవింశతి కథల మూలాలు అత్యంత ప్రాచీనమైనవి. క్రీ. పూ. 1 వ శతాబ్దానికి చెందిన ఈ కథలు తొలిసారిగా శాతవాహనుల యుగానికి చెందిన గుణాఢ్యుని బృహత్కథలో ఒక భాగంగా చోటుచేసుకొన్నాయి. మొట్టమొదట పైశాచి భాష (ప్రాకృత భాషా భేదం) లో రాయబడిన ఈ కథలు తరువాతి కాలంలో సంస్కృత భాషలోనికి అనువదించబడ్డాయి. అయితే పైశాచి భాషలోని బృహత్కథ మూలగ్రంథం అలభ్యం కావడంతో సంస్కృత భాషలో అనువదించబడిన కథలే మిగిలాయి. వీటిని పోలిన బేతాళ కథలు అనేకం చందమామ పత్రికలో ప్రచురించబడ్డాయి. అందులోని ఒక కథ ఈ "యజ్ఞభంగం" కథ.

ఏదైనా ఒక గొప్ప కార్యాన్ని తలపెట్టినప్పుడు, మన శక్తిసామర్థ్యాలపై లేదా మనం చేసుకున్న కట్టుదిట్టమైన ఏర్పాట్లపై అతిగా ఆధారపడి అహంకరించకూడదు. దైవకృపను లేదా ప్రకృతి నియమాలను విస్మరించి, కేవలం మన సొంత రక్షణ కవచాలే మనల్ని కాపాడతాయని నమ్మడం వైఫల్యానికి దారితీస్తుంది అన్నదే ఈ కథ అంతరార్థం.

**కీలక అంశాలు :**

గొప్ప కార్యాలలో ఆలోచన, స్వశక్తి , ప్రకృత శక్తి, సామర్థ్యాల సమన్వయం. అసమర్థత..

## 1. పరిచయం :

చందమామ పత్రికలో బేతాళ కథలు అత్యంత ప్రజాదరణ పొందిన ధారావాహిక. విక్రమార్కుడి కథల తరహాలో, శవంలోని బేతాళుడు చెప్పే మాయా, నీతి కథలు, చివరలో విక్రమార్కుడికి బేతాళుడు వేసే ప్రశ్న, దానికి విక్రమార్కుడు

సమాధానం చెప్పడంతో కథ ముగియడం వీటి ప్రత్యేకత. 600 పైగా కథలు తెలుగులో ప్రచురితమయ్యాయి. విక్రమార్కుడు, బేతాళుడిని తీసుకువస్తూ కథ వింటాడు. ప్రశ్న తెలిసినా సమాధానం చెప్పకపోతే తల పగిలిపోతుందని బేతాళుడు హెచ్చరిస్తాడు. ఈ కథలు పిల్లలతో పాటు పెద్దలను కూడా ఆకట్టుకుంటాయి. ప్రతీకృతంగా, ఇవి గుణాఢ్యుని బేతాళ పంచవింశతి కథలను అనుకరిస్తూ వచ్చిన కొత్త కథలు. చందమామ పత్రికలో బేతాళ కథలు దశాబ్దాల పాటు పాఠకులను అలరించాయి. అటువంటి కథలలోని ఒక కథ "యజ్ఞభంగం" 2."యజ్ఞభంగం" కథ విశ్లేషణ:

ఈ కథలోని ఇతివృత్తం, పాత్రల స్వభావం, సామాజిక ప్రయోజనం, ఈ కథ ద్వారా తెలుసుకోవలసిన నీతి వంటి అంశాలను చర్చించడం జరిగింది.

**1.2 "యజ్ఞభంగం" కథ – ఇతివృత్తం :**

అయోధ్యను పాలించే 'శ్వేతకేతుడు' అనే రాజుకు పుత్ర సంతానం కలగాలని, ఆయన కులగురువైన 'వసిష్ఠుడు' యజ్ఞం చేయమని సలహా ఇస్తాడు. యజ్ఞం జరిగేటప్పుడు ఎలాంటి 'ఆశౌచం' (మైల) యజ్ఞశాలలోకి ప్రవేశించకూడదనే కట్టుదిట్టమైన నియమంతో యజ్ఞం ప్రారంభమవుతుంది. యజ్ఞంలో పాల్గొంటున్న 'ఖండుడు' అనే బ్రాహ్మణుడి దాయాది మరణిస్తాడు. ఆయువు తీరిన వారి ప్రాణాలు తీయడం తమ విధి అని, యజ్ఞం గురించి తాము ఆలోచించవలసిన అవసరం లేదని యమధర్మరాజు చిత్రగుప్తుడితో చెప్పి, ఖండుడి దాయాది ప్రాణాలు తీయమని యమదూతలను పంపుతాడు.

ఖండుడి భార్యకు ఈ విషయం తెలిసి, ఒక గొల్లభామ ద్వారా యజ్ఞశాల వద్దకు వార్త పంపిస్తుంది. అయితే, లోపలికి ఎవరినీ రానివ్వకూడదన్న రాజు ఆజ్ఞ వల్ల, కాపలావాడు ఆ వార్తను లోపలికి పంపడు.

అదే సమయంలో యజ్ఞకుండంలో ఒక నల్లని వస్తువు పడి అగ్ని చల్లారిపోతుంది. వసిష్ఠుడు విచారించగా, కాపలావాడి ద్వారా మైల వార్త బయట నిలిచిపోయిందని తెలుస్తుంది.

**బేతాళుడి ప్రశ్న విక్రమార్కుడి సమాధానం :**

బేతాళుడు ఈ కథ చెప్పి, "దేవతలు యజ్ఞాన్ని ఎందుకు భగ్నం చేశారు? యముడు వారం రోజులు ఆగలేడా?" అని విక్రమార్కుడిని అడుగుతాడు.

దానికి 'విక్రమార్కుడు' ఇలా సమాధానం ఇస్తాడు :

> "యజ్ఞాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసే భారాన్ని రాజు పూర్తిగా దేవతలకే వదిలి ఉంటే, యముడు ఖండుడికి మైల రాకుండా చూసేవాడు. కానీ, రాజు తన సొంత కట్టుదిట్టాలు (కాపలావాళ్ళు, కఠిన నియమాలు) చేసుకుని, దేవతలకు ఆ బాధ్యత లేకుండా చేశాడు. అందుకే యజ్ఞభంగానికి అసలు కారకుడు శ్వేతకేతుడే"

అని వివరిస్తాడు. విక్రమార్కుడు మౌనం వీడటంతో, బేతాళుడు మళ్ళీ శవంతో సహా మాయమై చెట్టెక్కుతాడు.

**2. పాత్రల స్వభావ చిత్రణ :**

**2.1. విక్రమార్కుడు:**

విక్రమార్కుడు అసాధారణమైన పట్టుదల, మేధస్సు కలవాడు. బేతాళుడు చెప్పే క్లిష్టమైన కథలను శ్రద్ధగా విని, చివరలో అడిగే చిక్కు ప్రశ్నకు సరైన న్యాయ నిర్ణయం చేయగల విజ్ఞాని.

**2.2 శ్వేతకేతుడు :**

అయోధ్యను పాలించే సూర్యవంశపు రాజు. పుత్ర సంతానం కోసం యజ్ఞం చేయ సంకల్పించిన భక్తిపరుడు. అయితే, ఈయన స్వభావంలో అతి జాగ్రత్త, కఠినమైన నియంతృత్వం కనిపిస్తాయి. యజ్ఞం నిర్విఘ్నంగా జరగడానికి దేవతలపై భారం వేయకుండా, తన సొంత కట్టుదిట్టాలపై (కాపలావాళ్ళు, ఆజ్ఞలు) అతిగా ఆధారపడటం వల్ల యజ్ఞభంగానికి ఈయనే ప్రధాన కారకుడయ్యాడు.

**2.3. యమధర్మరాజు :**

తన విధి నిర్వహణలో అత్యంత నిష్పాక్షికంగా వ్యవహరించే వ్యక్తి. మానవులు చేసే యజ్ఞాల కోసం ప్రకృతి నియమాలను లేదా ప్రాణాలు తీసే తన బాధ్యతను వాయిదా వేయడానికి ఆయన ఇష్టపడడు. "మన పని మనం చేసుకుపోదాం" అనే దృక్పథం ఆయనది .

**2.4. వసిష్ఠుడు :**

శ్వేతకేతుడి కులగురువు. రాజుకు తగిన సలహాలిచ్చే మార్గదర్శి . యజ్ఞం ఆగిపోయినప్పుడు ఆవేశపడకుండా, నిదానంగా విచారించి అసలు కారణాన్ని తెలుసుకునే శాంత స్వభావి .

**ఖండుడి భార్య :** ఈమె ధర్మనిరతి కలిగిన పాత్ర. తన భర్త యజ్ఞంలో ఉన్నప్పటికీ, మైల వార్తను తెలియజేయకపోతే తనకు పాపం చుట్టుకుంటుందని భావించి, వెంటనే కబురు పంపిన బాధ్యతాయుతమైన స్త్రీ .

**2.5. కాపలావాడు :**

రాజు ఆజ్ఞను జవదాటని విధేయుడు. అయితే, రాజు పట్ల ఉన్న భయం వల్ల మైల వార్త వంటి అత్యవసర విషయాన్ని కూడా లోపలికి పంపలేకపోయాడు. ఈయన నిరక్షరాస్యత లేదా అతి విధేయత యజ్ఞభంగానికి దారితీసింది.

**2.6. బేతాళుడు :**

కథలు చెప్పి విక్రమార్కుడిని పరీక్షించే చమత్కారి. మానవ నైజాలను, ధర్మ సూక్ష్మాలను ప్రశ్నిస్తూ విక్రమార్కుడి మౌనాన్ని భంగం చేయడానికి ప్రయత్నిస్తుంటాడు .

రాజు తన సొంత శక్తినీ, ఏర్పాటులనూ అతిగా నమ్మి, దైవచింతనను పక్కన పెట్టడం వల్ల కలిగే పరిణామాలను ఈ పాత్రల ద్వారా రచయిత వివరించారు .

**3. సామాజిక ప్రయోజనం :**

మనిషి తన సొంత తెలివితేటలు, కట్టుదిట్టమైన ఏర్పాట్లపై (కాపలావాళ్ళు, కఠిన నిబంధనలు) అతిగా ఆధారపడి, దైవచింతనను లేదా ప్రకృతి సహకారాన్ని విస్మరిస్తే ఆశించిన ఫలితం దక్కదు. శ్వేతకేతుడు యజ్ఞ రక్షణ భారాన్ని దేవతలకు వదలకుండా, తన సొంత ఏర్పాట్లపై నమ్మకం ఉంచడం వల్లే యజ్ఞం భగ్నమైందని విక్రమార్కుడు స్పష్టం చేశాడు .

యమధర్మరాజు పాత్ర ద్వారా "తమ విధిని ఎవరి కోసమూ ఆపకూడదు" అనే పాఠం తెలుస్తుంది. ఒక రాజు చేసే యజ్ఞం కోసం ప్రకృతి నియమమైన మరణాన్ని వాయిదా వేయలేమని, తమ పని తాము చేసుకుపోవడమే ధర్మమని యముడు నిరూపించాడు.

సమాజంలో లేదా వ్యవస్థలో నిబంధనలు అనేవి పని సజావుగా సాగడానికి ఉండాలి తప్ప, అవి అడ్డంకులుగా మారకూడదు. కాపలావాడు రాజు ఆజ్ఞను అక్షరాలా పాటించి, అత్యవసరమైన "మైల వార్తను" లోపలికి పంపకపోవడం వల్ల యజ్ఞం మధ్యలోనే ఆగిపోయింది . అంధ వినయం లేదా విచక్షణ లేని విధి నిర్వహణ వల్ల వ్యవస్థకే నష్టం వాటిల్లుతుందని ఇది సూచిస్తుంది.

ఖండుడి భార్య తన భర్త యజ్ఞంలో ఉన్నాడని తెలిసి కూడా, మైల వార్తను దాచకుండా వెంటనే కబురు పంపింది. వార్త చెప్పకపోతే తనకు పాపం చుట్టుకుంటుందని ఆమె భావించడం, వ్యక్తిగత ప్రయోజనం కంటే ధర్మానికే ప్రాధాన్యత ఇవ్వాలి అనే సామాజిక స్పృహను తెలియజేస్తుంది .

**4. "యజ్ఞభంగం" కథ ద్వారా మనకు లభించే నీతి :**

సంపూర్ణ శరణాగతి: ఒక పనిని నిర్విఘ్నంగా పూర్తి చేయమని దైవాన్ని ప్రార్థించినప్పుడు, ఆ పని భారాన్ని పూర్తిగా దైవానికే వదిలివేయాలి. శ్వేతకేతుడు యజ్ఞ రక్షణ కోసం దేవతలను ప్రార్థించినప్పటికీ, లోపలికి ఎవరూ రాకూడదని తన సొంతంగా కఠినమైన ఆజ్ఞలు జారీ చేశాడు. దీనివల్ల దేవతలకు ఆ బాధ్యత లేకుండా పోయింది, ఫలితంగా యజ్ఞం భగ్నమైంది.

విచక్షణతో కూడిన విధి నిర్వహణ: నియమాలు లేదా ఆజ్ఞలు అనేవి పని సజావుగా సాగడానికి ఉండాలి. కాపలావాడు రాజు ఆజ్ఞను అక్షరాలా పాటించి, విచక్షణ కోల్పోయి అత్యవసరమైన "మైల వార్తను" లోపలికి పంపలేదు. ఇలాంటి గుడ్డి విధేయత వల్ల మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని ఈ కథ హెచ్చరిస్తుంది.

బాధ్యతాయుతమైన నాయకత్వం: ఒక పని విఫలమైనప్పుడు దానికి ఇతరులను లేదా దైవాన్ని నిందించడం కంటే, తన నిర్ణయాల్లో ఉన్న లోపాలను వెతుక్కోవడమే ఉత్తమ లక్షణం. విక్రమార్కుడి తీర్పు ప్రకారం, యజ్ఞ భంగానికి అసలు కారకుడు రాజు శ్వేతకేతుడే.

ప్రకృతి ధర్మం : యమధర్మరాజు పాత్ర ద్వారా "కాలం ఎవరి కోసమూ ఆగదు" అనే సత్యం వెల్లడవుతుంది. ఒక వ్యక్తి చేసే యజ్ఞం కోసం ప్రకృతి సిద్ధమైన మరణాన్ని వాయిదా వేయడం సాధ్యం కాదని, ఎవరి విధిని వారు నిర్వహించడమే ధర్మమని ఈ కథ బోధిస్తుంది.

**5. ముగింపు :**

ఒక కార్యానికి నాయకత్వం వహించే వ్యక్తి (రాజు), ఆ కార్యపు వైఫల్యానికి కూడా బాధ్యత వహించాలి. శ్వేతకేతుడు చేసిన కఠినమైన ఆజ్ఞలే యజ్ఞభంగానికి దారితీశాయని విక్రమార్కుడు తేల్చి చెప్పడం ద్వారా, నాయకుడి నిర్ణయాలే ఫలితాలను శాసిస్తాయని అర్థమవుతుంది . ఈ కథ మానవ ప్రయత్నానికి దైవకృప తోడవ్వాలని, నిబంధనల అమలులో విచక్షణ అవసరమని బోధిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**

1. 'చందమామ' -- మాస పత్రిక
2. 'కథానిక స్వరూప స్వభావాలు', - దక్షిణామూర్తి పోరంకి,
3. తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య వెలమల సిమ్మన్న
4. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
5. తెలుగు సాహిత్య సమీక్ష - ఆచార్య జి.నాగయ్య
6. 'కథలెలారాస్తారు' - నాగేశ్వరరావు తాళ్ళూరు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2005
7. కథా శిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-3 | March 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*



# Reading Bama's Karakku : Intersecting Feminism, Caste and Religion

***Perumalla Mrunal Kumar Rana***
Doctoral Researcher, Department of Indian Languages and Literary Studies, Faculty of Arts, University of Delhi, New Delhi – 110007, Delhi, India. E-Mail : pmkrana7698@gmail.com

సమర్పణ (D.O.S) : 20-02-2026 ఎంపిక (D.O.A) : 28-02-2026 ప్రచురణ (D.O.P) : 01-03-2026

## 1. Abstract :

Karukku means Palmyra leaves, with their serrated edges on both sides; they are like a double-edged sword. The practice of patriarchy, along with caste hegemony, is a highly unjust suppression of Dalit women, as shown in the works of Bama. Karukku discusses various forms of oppression of Dalits, specifically of the Paraiyar caste. The important aspect of this work is that the church also oppresses the Dalit Christians. This paper critically examines Bama's autobiographical novel, Karukku, through the lens of intersectional feminist theory, specifically examining how Savarna feminism often overlooks the distinct struggles of Dalit women. Furthermore, it investigates the complex relationship between Christianity and Dalit identity, acknowledging Christianity's historical role in providing educational opportunities and a sense of dignity to some Dalit communities, while simultaneously critiquing how caste hierarchies have permeated and persisted within the religion. This analysis will highlight how *Karukku* serves as a foundational text in Dalit literature, offering profound insights into the reciprocal nature of caste oppression and the multifaceted experiences of Dalit women.

**Key Words :**
Christianity, Dalit identity, Dalit women, Intersectionality, Feminism.

## 1. Introduction :

### 1.1. Bama's encounter with caste, gender and religion :

In any case, even today, the Dalits are still exposed to extraordinary types of social and financial avoidance and segregation, physical and mental torment. When they endeavour to battle for their rights, they face torments and dangers from the higher ranks, which result in merciless assaults, slaughters, and different barbarities. Karukku highlights the oppression borne by Dalits at the hands

of the police, the Panchayat, the upper castes and the church. Bama also highlights how Dalit women are oppressed further by Dalit men at home. Karukkudepicts how Dalit Christians are not allowed to sing in the church choir, are forced to sit separately away from the upper caste Christians, and are not allowed to bury their dead in the cemetery within the village, behind the church, but are made to use a different graveyard beyond the outskirts.

Marginalisation experienced by Dalit women is central to Bama's narrative, illustrating the dual discrimination they face both within their own communities and in wider society In doing so, Bama utilises her personal and professional experiences to dissect the intricate ways in which these intersecting oppressions shape the lives of Dalit women, revealing the violence inflicted by dominant power structures when their hierarchies are challenged. This paper argues that Savarna feminist frameworks frequently fail to adequately address the specific challenges faced by Dalit women, whose experiences are shaped by both gendered and caste-based discrimination (Singh)

This oversight stems from a limited understanding of how caste operates as a fundamental axis of oppression, intertwining with gender to create unique forms of marginalisation that are often invisible to those outside of the Dalit experience. Bama's narrative frequently highlights the specific vulnerabilities of Dalit women, who are often subjected to exploitation and violence from both upper-caste men and men within their own community, challenging simplistic understandings of gender oppressionHer work powerfully demonstrates how their marginalised position is compounded by being "outsiders within," facing dehumanising treatment from both upper-caste individuals and even within their own community (Talat and Singh 162)

Indeed, the experiences of Dalit women, as meticulously detailed in Karukku, unequivocally demonstrate that their struggles are qualitatively different from those of upper-caste women, demanding a distinct and nuanced theoretical framework for analysis (Verma et al. 3) This gap in mainstream feminist discourse necessitates a focus on "representational intersectionality," as theorised by Kimberlé Crenshaw, to fully grasp the complexities of Dalit women's identities and experiences (Singh). First proposed by Kimberlé Crenshaw, the idea of intersectionality offers a conceptual structure for explaining how various forms of discrimination, including those based on gender and caste, overlap, resulting in distinct and intricate experiences of oppression.

While Christianity offered a pathway to education and perceived dignity for many Dalits, its institutionalisation did not eradicate the deeply entrenched caste system, demonstrating how this "monster of caste" extended its roots even into the new religious framework (Sharma 45; Emmadi 1625) This insidious continuation of caste practices within the Christian faith, as Bama meticulously illustrates, profoundly impacted the spiritual and social upliftment promised to Dalit converts, thereby weaponising their religious identity against them.The Paraiyars converted to Christianity to escape the caste oppression at the hands of the orthodox Hindus.

Bama points out that the church distorts the real image and teachings of Christ and preaches docility, meekness and subservience to the faithful while suppressing the radical, liberative teachings of Jesus. The disillusionment she experienced, witnessing the "lack of humanity" in the professed piety of those who discriminated against and exploited the poor, led her to re-evaluate her understanding of faith and ultimately interpret the Bible for herself (Emmadi 1626).

## 2. The Gaps in Savarna Feminist Theory: A Need for Intersectional Intervention :

The experiences described in Karukku go against the generalising tendencies of Savarna femi-

nist discourse, which frequently ignore the multifaceted oppressions endured by Dalit women as a result of the intersection of gender, caste, religion and class. This important gap in Savarna feminist analysis is brought to light by Bama's own early experiences with discrimination and abuse based on her gender and caste, even in educational settings. Such exclusionary frameworks often overlook the "triple marginalisation" of caste, class, and gender that intensifies the suffering of Dalit women, making their experiences qualitatively different from those of upper-caste women (Ghosh 2). This oversight manifests in the inability of Savarna feminism to adequately address issues such as economic adversity, social marginalisation, and restricted access to education and healthcare, which are profoundly shaped by caste hierarchies (Talat and Singh 159).

Bama's narrative, therefore, serves as a crucial intervention, necessitating a re-evaluation of feminist theory to embrace a truly intersectional perspective that incorporates the specific struggles of Dalit women. It highlights the necessity of dismantling both patriarchal and casteist structures to achieve genuine liberation for all women. Furthermore, Bama articulates the economic exploitation of Dalit labourers, exposing how their contributions are consistently devalued and underpaid, with a notable disparity in wages between men and women for identical work (Simon 114). This systemic issue, often overlooked by Savarna feminist critiques, underscores the deeply entrenched nature of caste-based discrimination that permeates even the labour market, further disadvantaging Dalit women.

Her observations reveal how Dalit men, despite experiencing caste oppression themselves, perpetuate patriarchal norms, adhering to Manuvadi principles concerning women's rights, thereby intensifying the subjugation of Dalit women within their own communities (Kaur 4932). These patriarchal attitudes, coupled with the existing caste hierarchies, create a complex web of oppression for Dalit women, rendering their struggles distinct and demanding a nuanced understanding beyond the scope of conventional feminist analyses (Ghosh). Anandita Pan, in her book, Mapping Dalit Feminism: Towards an Intersectional Standpoint, explores the intersection of caste and gender within the framework of Dalit feminism, emphasizing the marginalization faced by Dalit women in contemporary feminist movements, and therefore,leaving the scope for this paper to analyse the intricate intersection of caste, class, gender, religion and patriarchal norms within Dalit communities highlighting the urgent need for an intersectional feminist framework that explicitly addresses the multifaceted oppressions faced by Dalit women.

## 3. Locating Bama's Karukku within Dalit Discourse :

Dalit writing is not merely an underestimated literary tradition; it serves as a powerful voice of assertion and opportunity for marginalised communities historically denied the right to claim space, dignity, and representation.Unlike most of the caste-based novels, in Karukku, the fight is not directly against the Brahman community or their ideology. In fact, it is the middle castes like Naickers (merchant class) and the Backward Castes like Nadars who exercise power and control over the 'untouchable' lot. One is to assume that the caste movements in the initial stages failed to reach the bottom-most level in the hierarchy when the middle and lower castes in the hierarchy began to invent a new order, which fought to destroy casteism above them but sought to preserve casteism towards the castes below them. This can lead us to interpret that there is nothing like a caste ideology, but everything is based on sheer power play, where the community with more social, political, and economic privileges can create a stir in society. While several sociological, religious and economic interpretations are available about the superiority of Brahmanical ideology, hardly

any attempts have been made to theorise on the recent trend which has transformed some of the early victims into victimisers.

Dalit women's restricted inclusion in mainstream feminist discourse is evidence of the prejudice, which frequently takes the form of a monolithic perspective of women's problems that fails to recognise the profound ways in which caste impacts gender experiences. This exclusion fosters a systematic marginalisation in which the critical challenges of Dalit women, such as economic precarity, violence, and lack of agency, remain neglected, therefore undermining the fundamental purpose of inclusive feminist emancipation.Bama also crucially dismisses any monolithic notion of 'woman' or 'lower caste'. She clearly underlines the economic and cultural differences between upper and lower caste women as well as the lack of unity between lower castes, which is, to a certain extent, created and exploited by the land-holding upper castes. Her use of an unusual narrative strategy that departs radically from the accepted narrative norms is an example of Bama's firm faith in the collective voice of Dalits.

**3.1. Textual Analysis :**

Bama primarily discusses the pain and agony of Dalit women, who are twice marginalised, being a Dalit and being a woman. Bama depicts the terrible treatment given to Dalit women in the following lines:

> *"In North Street, while they were whipping Maariappa's kid, it shows up a five rupee note dropped out of his pocket. It shows that his mother stooped to lift it up, crying continually. Pronto, a policeman put his boot against her stomach, kicked her aside, and took the money himself" (37).*

She also focuses on the atrocities against women within her society and fights for the liberation of the entire community.

Her fierceness is clearly communicated in these words:

> *"I don't get the meaning when they called us 'Paraya'? Had the name turned into that foul? Be that as it may, we are also individuals. We should work in their fields, bring home our wages and abandon it at that" (16).*

Bama, as a Dalit, encountered many problems in her life; as a woman, she was rejected; faced the cruelty from her childhood and caste bias taught her the meaning of shame when she was in her seventh standard itself. Seeking a cure for her wounded heart, she indulged herself in spiritual development. She decided to join a nunnery to dedicate her life to serving God and society. She was shocked to see caste discrimination prevail even in the place of so-called holy people. In a position of sacredness, she could neither demonstrate her displeasure nor pull herself back from the place. She was made to carry on with a sort of fake life in the religious circle. They indicated passion towards the nuns as well as towards the school students.

> *"… individuals of my locale (Paraya) were taking care of a considerable number of occupations like clearing the premises, sweeping and washing the classrooms and wiping out the restrooms. What's more, in the religious community, they also talked insultingly about low-standing individuals" (25)*

Karukku does not present the occasions that have occurred in the life of Bama in a sequential order. The occasions in the life of Bama are gathered and delineated under alternate points of view.

The arrangement of episodes that occurred in the life of Bama empowered her to see herself as a woman, Dalit and Christian.As Lakshmi Holmstrom, the translator of Karukku, puts it, Bama's work is not only breaking a mainstream aesthetic but also proposing a new one, which is integral to her politics.

In a position of sacredness, she could neither demonstrate her displeasure nor pull herself back from the place. She was made to carry on with a sort of fake life in the religious circle. They indicated passion towards the nuns as well as towards the school students.

> *"... individuals of my locale (Paraya) were taking care of a considerable number of occupations like clearing the premises, sweeping and washing the classrooms and wiping out the restrooms. What's more, in the religious community, they also talked insultingly about low-standing individuals" (25).*

The fact that caste is still deeply ingrained in Indian Christian communities shows how the principles of equality and dignity have not been truly incorporated, allowing old social structures to adapt and endure within the new religious framework. In fact, critics have frequently used the continuation of caste divisions within the Christian community as a weapon to discredit the transformational potential of religious conversion for Dalits, claiming that it only substitutes one type of servitude for another without bringing about genuine emancipation. Any straightforward story of emancipation is complicated by this inherent conflict in Christianity, where the evil of caste finds fresh roots.

It also calls for a sophisticated understanding of how it affects Dalit life. For instance, Gidla's personal narrative reveals how her family, despite converting to Christianity to escape harassment, discovered that the caste system had infiltrated the new religion, leaving them at the bottom of the social hierarchy (Hari et al. 450). Such experiences are corroborated by observations that casteism was arguably more prevalent among Christians in South India, with Catholics exhibiting greater caste rigidity than Protestants (Ranjan 81).

Maintaining the subversive spirit, Bama takes up a fresh and new linguistic technique in Karukku. She knowingly chooses such language, as it represents the voice of her own people. It provides her people a platform to recognise their identity. Thus, Karukku explores the wounded self and dark territory of Dalit consciousness, which accepts their subordinate state in society and, thereupon, tries to subvert that subjugated consciousness into a strong, self-sufficient and respected one. This phenomenon subverts the Brahminicalconsciousness that labels the lower caste people as untouchables, contemptible, polluted and inferior. Karukku has enabled many suppressed voices to raise their voices and proclaim, "My language, my culture, my life is praiseworthy, it is excellent" (Ten Years Later X). It instils self-respect among Dalits. It indicates the transformation that has replaced humility with self-respect, from the victim's end to the survivor's end. Lakshmi Holmstrom opines, "Bama captures a moment that contains a paradox: she seeks an identity, but seeks a change which means an end to that identity" (Lakshmi Holmstrom, p. x).

## 4. Conclusion :

It is indeed a pleasure to find fine literature and social sensitivity blending seamlessly. Bama repeatedly emphasises the importance of education in the lives of Dalits. Karukku is evidence of the upper caste's social behaviour from the perspective of caste. Bama urges the empowerment of her community. In her writings, she celebrates Dalit women's life, resilience and creativity. As a

result of her humbling experiences as a Dalit, Bama realises that through the right type of education, the whole community of Dalits can be empowered and can gain human dignity. Karukku is a call to Dalits to liberate them from bondage based on caste, religion, and she reposits great faith in education as a possibility for deliverance from exploitative social structures.

The continued marginalisation of Dalit women's experiences within Savarna feminist discourse underscores a critical lacuna in its theoretical and practical frameworks, preventing the articulation of a truly inclusive and equitable feminist agenda. This oversight not only perpetuates the invisibility of Dalit women's unique struggles but also reinforces existing power hierarchies within the broader feminist movement, demanding a radical re-evaluation of its foundational principles (Kumar and Bakshi)

Future research should delve deeper into the specific theological interpretations and institutional practices within various Christian denominations that either perpetuate or challenge caste hierarchies, thereby providing a more granular understanding of this complex dynamic. This strategic weaponisation often deflects attention from the systemic caste discrimination still prevalent in other societal spheres, selectively spotlighting Christian communities while overlooking their significant role in fostering social mobility and educational opportunities for Dalits (Abraham and Oommen). More research could inform policy interventions aimed at dismantling caste-based discrimination within religious institutions and fostering greater equity and dignity for Dalit Christian women, which includes exploring how their resilience and intellectual contributions have historically been overlooked, and how contemporary scholarship can rectify these omissions by foregrounding their perspectives.

## Bibliography :


1. Abraham, Jose, and George Oommen. "Navigating the Margins: The Liminal Journey of Dalits and Women in the Early Pentecostal Movement in Kerala." Religions, vol. 17, no. 1, Jan. 2026, p. 123, https://doi.org/10.3390/rel17010123.
2. Bama, Karukku Trans. Lakshmi Holmstrom.2nd ed. New Delhi: Oxford University Press, 2012.
3. Emmadi, et. al. Swapna. "Dileanation And A Role Of Mainstream To Dalit Feminism." Türk Bilgisayar ve Matematik Eðitimi Dergisi, vol. 12, no. 2, Apr. 2021, p. 1619, https://doi.org/10.17762/turcomat.v12i2.1445.
4. Ghosh, Aditya. "Disciplinary Power and Practices of Body Politics: An Evaluation of Dalit Women in Bama's Sangati and P. Sivakami's The Grip of Change through Foucauldian Discourse Analysis." Humanities and Social Sciences Communications, vol. 8, no. 1, July 2021, https://doi.org/10.1057/s41599-021-00866-y.
5. Hari, Sree Harsha Sree, et al. "Caste, Impurity And Untouchability: Study Of Ants Among Elephants." Journal of Pharmaceutical Negative Results, Oct. 2022, p. 449, https://doi.org/10.47750/pnr.2022.13.s05.71.
6. Holmstrom, L. "Introduction To Karukku". Retrieved 12 August 2021, from https://www.outlookindia.com/website/story/introduction-to karukku/211413

7. Kaur, Komalpreet. "SELF-REFLEXIVE MODE OF NARRATIVE: AN ANALYSIS OF BAMA'S KARUKKU." *Türk Bilgisayar ve Matematik Eðitimi Dergisi*, vol. 12, no. 12, Dec. 2021, p. 4932, https://doi.org/10.61841/turcomat.v12i12.12381.
8. Kumar, Santvana, and Ekata Bakshi. "The Dominant Post-Constitutional Indian Feminist Discourse: A Critique of Its Intersectional Reading of Caste and Gender." *CASTE / A Global Journal on Social Exclusion*, vol. 3, no. 1, May 2022, p. 49, https://doi.org/10.26812/caste.v3i1.364.
9. Pan, Anandita. *Mapping Dalit Feminism: Towards an Intersectional Standpoint*. 2021, https://doi.org/10.4135/9789354792687.
10. Ranjan, Pramod. "Ambedkar and Ambedkarism: Foundation, Building Blocks and Relevance." *HAL (Le Centre Pour La Communication Scientifique Directe)*, Apr. 2022, https://hal.science/hal-03700564.
11. Sharma, Paulomi. "'Depressed Sufferings': Reading Dalit Life-Writings as Testimonies of Collective Resistance." New Horizons in English Studies, vol. 6, Oct. 2021, p. 36, https://doi.org/10.17951/nh.2021.6.36-50.
12. Simon, Surya. "Transformation From Aesthetics to Activism: An Analysis of Select Dalit Women Personal Narratives." *Contemporary Voice of Dalit*, vol. 15, no. 1, Oct. 2021, p. 109, https://doi.org/10.1177/2455328x211038986.
13. Singh, Harshul. "Reclaiming 'Othered' Epistemologies: Dalit Perspectives in Postcolonial Scholarship." *INTER- The Journal for Global Thought*, vol. 1, no. 1, Sept. 2025, p. 37, https://doi.org/10.15664/vjzz8t10.
14. Singh, Ravindra Kumar. "Examining the Intersectionality of Gender and Caste in Dalit Women's Narratives." *Stallion Journal for Multidisciplinary Associated Research Studies*, vol. 3, no. 5, Nov. 2024, p. 68, https://doi.org/10.55544/sjmars.3.5.8.
15. Talat, and Sukhdev Singh. "Dalit Women as Outsider Within: A Standpoint Exploration." *Asiatic IIUM Journal of English Language and Literature*, vol. 17, no. 2, Dec. 2023, p. 153, https://doi.org/10.31436/asiatic.v17i2.3003.
16. Thenmozhi, A. "Exploring the Dynamic Relationship Between Caste and Gender in Bama's Two Novels." *Theory and Practice in Language Studies*, vol. 14, no. 6, June 2024, p. 1796, https://doi.org/10.17507/tpls.1406.20.
17. Verma, Priya, et al. "'The Humble Mahar Women Fall at Your Feet, Master.' Portrayal of the Psyche and Suffering of Mahar Women in Baby Kamble's The Prisons We Broke." *Rupkatha Journal on Interdisciplinary Studies in Humanities*, vol. 16, no. 2, June 2024, https://doi.org/10.21659/rupkatha.v16n2.27g.


★★★

u2eMD
March 2026

Journal of Arts, Literary, Culture & Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253
Web : www.bhavaveena.com




Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, Cell : 7386529274, 7989781963, Web : www.bhavaveena.com, E-mail : parisodhanatelugu@gmail.com, Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 9494 660 509.